ఈనాడు తూర్పుగోదావరి

ఆదివారం 31 డిసెంబరు 2017 .. 16 పేజీలు



నృత్యోత్సాహం

రెవెన్యూ క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం రాత్రి కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో నృత్యం చేస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా, రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి మన్మోహన్‌సింగ్, ఆర్థిక శాఖ కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర తదితరులు -16లో

ఖనిజంపై ఖద్దరు కన్ను

- లాటరైట్ తవ్వకాల కోసం ఓ ప్రజాప్రతినిధి ప్రయత్నాలు
- గిరిజన సొసైటీ ముసుగులో 20 ఏళ్లకు లీజు పొందిన వైనం
- అటవీ శాఖ అభ్యంతరాలతో తరలింపునకు అడ్డుకట్ట
- రెవెన్యూ శాఖ భూమిగా చూపాలంటూ తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు

ఈనాడు, కాకినాడ



జిల్లాలో గిరిజన సొసైటీ ముసుగులో లాటరైట్ తవ్వకాలకు అనుమతి పొందిన ఓ ప్రజాప్రతినిధి తనకు అడ్డు వస్తున్న అధికారులపై వివిధ రూపాల్లో తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ, గనులు, సర్వే శాఖల అధికారులు కొందరు ఆ నేతకు అనుకూలంగా వ్యవహరిస్తుండగా అటవీ శాఖ ఉన్నతాధికారులు మాత్రం అభ్యంతరం తెలిపారు. మారేడుమిల్లి మండలం తాడేపల్లి పంచాయతీ పరిధిలోని మద్దివీడు గ్రామంలో సర్వే నంబరు 37, 38 పరిధిలో లాటరైట్ తవ్వకాలకు గతంలో ట్రైబల్ లేబర్ సొసైటీ పేరుతో 20 సంవత్సరాలకు లీజు పొందారు. 2013లో దీనికి సంబంధించి జీవో జారీ అయింది. సర్వే నంబరు 37లో 18.86 ఎకరాలు, సర్వే నంబరు 38లో 21.64 ఎకరాలు కలిపి మొత్తం 40.50 ఎకరాలకు (మిగతా 7లో)



లాలాచెరువులో మౌజన్ మహ్మద్ ఫరూక్ హత్య జరిగిన ప్రార్థనా మందిరాన్ని శనివారం పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, ఎంపీ మురళీమోహన్, శాసనమండలి విప్ షరీఫ్, ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, మేయర్ రజనీశేషసాయి తదితరులు -3లో

తెదేపా కృషితోనే పుష్కర ఆయకట్టుకు జలాలు: యనమల 3లో

మళ్లీ జన్మిస్తా... -8లో

ఈనాడు క్లాసిఫైడ్స్ 2, 11, 12, 13 పేజీలలో



పీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోలవరానికి పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం రాజమహేంద్రవరంలో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, పార్టీ నేతలు పళ్లంరాజు, కనుమూరి బాపిరాజు తదితరులు 3లో

ఊరూవాడ జన్మభూమి జాతర

- 2 నుంచి 11 వరకు పండుగలా నిర్వహణకు ఏర్పాట్లు
- నియోజకవర్గానికి రెండు వేల పింఛన్లు
- 15 వేల మందికి తెల్లకార్డుల మంజూరు

16లో

EENADU CLASSIFIEDS

THE EENADU WAY CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

4వ జన్మదిన శుభాకాంక్షలు



చి॥ షహర్షయోగ్యశ్రీ
కుతుకులూరు
నాన్న : వసంత్
అమ్మ : గౌతమి
నాన్నమ్మ: గౌరి

శివబాబా ఎలక్ట్రికల్స్
L&T SWITCHGEAR
పాత మున్సిపల్ కాంప్లెక్స్ షాపు నెం.3 (బాబు & బాబు ఆగ్రోస్ షాపు ప్రక్కన) మెయిన్‌రోడ్, మండపేట
సెల్: 93473 64999

AUTOMOTIVE

VEHICLES FOR SALE

బస్సు అమ్మకమునకు కలదు. 2014 మోడల్ TATA (టాటా) బస్సు మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది అమ్మబడును. ✆ 99896 86537, 91009 87908.

BUSINESS SERVICES

BUSINESS OFFER

బయో-డేటా కలెక్షన్ చేస్తూ షాపులకు అధిక ఆదాయం. నిరుద్యోగులు ఫ్రీటైంలో పెళ్ళి సంబంధాలకు ప్రచారం, యాడ్స్ కలెక్షన్ చేస్తూ సంపాదించండి. 8985811875

BEAUTY / PERSONAL CARE

WANTED

Wanted Female Staff: Beauty Therapists (10th, Age: 18 to 30), Receptionist (Inter), Incharge (Graduate), Accountant (DTP, Tally). Interview on 2-1-18, 11.00 am to 1.00 pm. JASMINES CMCC, Danavaipeta, Baby World Beside Street, Rajahmundry, Cell: 83411 88186.

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్ ఇవ్వబడును. కోర్సు అనంతరం జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ ఫ్రీ. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన, రాజమండ్రి. ✆ 99668 41177.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

బ్రహ్మతంత్ర జ్యోతిష్యకేంద్రం: విశాఖ సమాచార దినపత్రిక ఆధ్యాత్మిక జ్యోతిష్య విషయ సంగ్రాహకర్త శ్రీ సి.వి.చక్రపాణి గారు బ్రహ్మతంత్రం అను ప్రాచీన తాళపత్ర గ్రంధము ద్వారా మీ యొక్క పూర్వజన్మ జాతక చక్ర పరిశీలనచేసి పరిహారాలు వ్రాసి పంపబడును. V.P.P. పోస్టల్ సౌకర్యం కలదు. ✆ 77299 60094, 77300 52204.

REAL ESTATE

FLAT FOR SALE

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

HOUSE FOR SALE

RJY, మోరంపూడి జంక్షన్ పిట్టలవానిచెరువు సృజన డైరీ దగ్గర, 150 చ॥గ॥ ఇండివిద్యువల్ బిల్డింగ్స్ అమ్మకం. లోన్ సౌకర్యం కలదు. Cont: 94414 28215, 81064 11716.

PLOT FOR SALE

రాజమండ్రి చందావారిసత్రం వీధిలో దక్షిణం ఫేస్ 30 అ. రోడ్డు (18.7x56) 116 చ.గ. ఖాళీస్థలం అమ్మకం. ✆ 92475 35678.

Rjy, పోలీస్‌క్వార్టర్స్, బాలాజీనగర్, సాయిబాబా టెంపుల్ ప్రక్కన 338 చ॥గజములు స్థలం అమ్మకమునకు కలదు. ✆ 99519 77955, 99519 60011.


DTCP PLOTS FOR SALE
Velugubanda Rajanagaram
9355558899
9355777799

స్థలములు అమ్మకం
కాకినాడ, అచ్చంపేట జంక్షన్ నియర్ హోప్ హాస్పిటల్ దగ్గర్లో, Opp: లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ ఆనుకొని శ్రీనివాస నగర్‌లో ప్లాట్లు కలవు. బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. (నో మీడియేటర్స్)
క్లోజింగ్ ఆఫర్: 8,499/-
90598 01119
79975 93999

TOLET

COMMERCIAL

TO-LET కమర్షియల్



రాజమండ్రి, తిలక్‌రోడ్, 80 అ॥ల రోడ్‌లో 5 ఫ్లోర్‌ల బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 3000 Sft. తో లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో 1, 2 ఫ్లోర్లు బ్యాంక్‌లు, ఆఫీస్‌లకు, కమర్షియల్‌గా అద్దెకు, 3, 4, 5 ఫ్లోర్‌లు గెస్ట్ హౌస్, ఫైనాన్స్ కంపెనీలకు, సర్వీస్ అపార్ట్‌మెంట్లకు అద్దెకు ఇవ్వబడును.
94403 03556
94931 36618

JOBS

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లోపని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్ : 80961 83999. " గమనిక: విజిటింగ్ వీసా లేనిచో దయచేసి కాల్‌చేయవద్దు."

శ్రీవెంకట సుబ్రహ్మణ్యం ఇండస్ట్రీస్, పెనుగొండ ప॥గో॥జిల్లా రైస్‌మిల్‌లో మిల్లు, సాటెక్స్ అనుభవంగల డ్రైవర్ కావలెను. 99490 22335, 99490 22336.

RJY, ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పర్మినెంట్‌గా పనిచేయుటకు కృషి, పట్టుదల కలిగిన యువతీయువకులు, రిటైర్డ్ ఎంప్లాయిస్, LIC, పెరల్స్, అనుభవం ఉన్నా, లేకున్నా ఈ క్రింది పోస్టులకు పూర్తి బయోడేటాతో సంప్రదించండి. 1) మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, 2) మార్కెటింగ్ మేనేజర్స్. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ + టూర్ ప్యాకేజెస్ ఇవ్వబడును. Cont: 99486 85777, 90322 24455.

APలోని అన్ని పట్టణాలలో సుమధుర ఫుడ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు రిప్రజెంటేటివ్స్ కావలెను. sumadhurafoods@yahoo.com ✆ 90596 80822.

FACULTY / TEACHERS

WANTED MATHEMATICS, Science, KG & Asst. Teachers. Good Choice School, Duggirala St., Balajicheruvu, Kakinada. ✆ 6662799, 81255 55788.

AUTOMOTIVE

విజయ్ కార్ సేల్స్: అన్ని కంపెనీల లగ్గరి కార్లు కొన/అమ్మబడును. కార్‌వాష్, ఇంటీరియర్ క్లీనింగ్, టెప్లాన్ పాలిష్. సినిమా రోడ్, Kkd, J.N.రోడ్, Rjy. ✆ 9348 555 188.

మీ కారు అమ్మాలనుకుంటున్నారా. అయితే దానికి సరియైన ధర ఇవ్వగలము మరియు ఎక్చేంజ్ కూడా చేస్తాము. మీ కారు అమ్మాలన్నా కొనాలన్నా సంప్ర: 9866319454

VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

CRAZY CAR'S Rjy Duster, Innova, Scorpio, Swift, Dzire, Fiesta, Figo, Verna, Alto, Accent, Sumo, Nano Sales. ✆ 78933 64667.

2014 Fortuner-AT 70,000 Km, 21 Lacs, 2011 Tavera Silver (6+1) Lifetax Paid 1,00,000 Km Single Owner, Seald Tyres. Good Running Rs. 5.50 Lacs. ✆ 9866319454

2012 VISTA Quaterjet White Colour, Good Running Condition for Sale. Cont: 96522 22085, 99639 22235.

రవితేజ కార్స్: 15 హోండా అమేజ్ (P), 15 i10 గ్రాండ్ (P), 13 హోండా బ్రియో, 12 వెర్నా, 12 నిషాన్ మైక్రా (D) కార్లు కొన/అమ్మాలన్నా సంప్ర॥ రాజమండ్రి, ✆ 99126 36701, 99516 54444.

2016 డిసెంబర్ మోడల్ రెనాల్ట్ కిడ్ ఫర్ సేల్. కాంటాక్ట్ సెల్: 99123 05500, 82472 22263.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో... లక్ష్మీ హుండాయ్ రాజమండ్రి వారి మెగా పాతకార్ల మేళా మరియు అమ్మకం. అతి తక్కువ తగ్గింపు ధరలు. 65 కార్లు స్టాకు కలవు. Grand-7 కార్లు, I20-5, Santro-6 కార్లు, Eon-3, I10-2, Swift-2, Nano-1, Indica-1, Alto-8, Zen-4, Fordikon-2, Beat-1, Honda City-4, M-800-5, Ritz-3, Duster-2012, Tiago-2016, Micra-2012, Spark-2008, Xcent-2014, Indigo-1. ✆ 88866 53393, 80966 66196.

Bajaj Pulsar 2003 మోడల్ బ్లాక్ కలర్ కాకినాడలో ఉన్నది అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి: సెల్: 94900 47985.

05, 08 శాంత్రో, 07, 08 వ్యాగన్ ఆర్, 08 ఫోర్డ్ ఐకాన్, 14 ఇన్నోవా, 11 ఆల్టో, 11 విస్టా, 15 ఇతిగా అమ్మకం. రాజమండ్రి. ✆ 93469 41939.

Vehicle for Sale
2005 మోడల్ ఐషర్ కంపెనీ లారీ ఫుల్ కండీషన్, ఫుల్ కవర్ బాడి, 10 టన్నుల కెపాసిటితో అమ్మకమునకు కలదు.
సెల్: 94408 92932
93468 88989
93466 30393

BUSINESS SERVICES

10 రూ॥లు కాయిన్స్ మాత్రమే ఎన్ని అయినా తీసుకొని తక్షణం క్యాష్ to క్యాష్ ఇవ్వబడును. 10 వేల కాయిన్స్ మాత్రమే తీసుకొనబడును. Cell: 94401 43761, Rjy.

బెస్ట్ వన్ వాచెస్ & ఆప్టికల్స్
TITAN | Crizal
మల్టీ బ్రాండ్ మెగా స్టోర్స్
గత 108 సం॥లుగా వాచీలు - కళ్ళజోళ్ళ వ్యాపారంలో అగ్రగామిగా మీ అందరి ఆదరాభిమానములు చూరగొన్న మేము మీ అభిరుచులకు అనుగుణంగా సరికొత్త డిజైన్లతో ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ వాచీలు, కళ్ళజోళ్ళు అందరికీ అందుబాటు ధరలకే మీకు అందిస్తున్నాము.
• డాక్టరుగారి పరీక్ష ప్రకారం కళ్ళజోళ్ళు అమర్చబడును.
• త్వరలో కంప్యూటర్ కంటి పరీక్ష ప్రారంభం.
• అన్నిరకముల వాచీలు రిపేరు చేయబడును.
Opp. పెద్దమసీదు, మెయిన్‌రోడ్, కాకినాడ
ఫోన్: 0884-2349292, 2359292
Email: bestone3sis@gmail.com

WANTED DEALERS/AGENTS

శ్రీ సూర్య ఆయుర్వేద నిలయం, పిఠాపురం. సుప్రసిద్ధ ఆయుర్వేద & పేటెంట్ మందులకు, కీళ్ళ నొప్పుల నివారణకు, మహతి మాత్రలు ప్రాంతాలవారీగా ఏజెన్సీలు ఇవ్వబడును. ✆ 08869-251260.

TV11 న్యూస్ ఛానల్ డెవలప్‌మెంట్ కొరకు సీమాంధ్రలో ఫైనాన్షియల్ పార్టనర్ కావలెను. ఆసక్తి ఉన్నవారు మాత్రమే ✆ 9390888606/ 8142322214

BUSINESS OFFER

Deepa's Reading Room invites Franchisee for Rajahmundry. H.O: Vizag, Min. Investment Contact: ✆ 9866631468.

Investors Needed for Recycling and Product Design Company. Contact: ✆ 91829 69576.

అద్భుత అవకాశం, ప్రముఖ న్యూట్రిషన్ కంపెనీలో మీ ఏరియానుంచే బిజినెస్ చేసుకుంటూ అధిక ఆదాయం పొందవచ్చు, అందరూ అర్హులే, చలపతిరావు ✆ 93470 63794.

కంగన్ వాటర్, జపాన్ టెక్నాలజీ. ఆరోగ్యం కావాలంటే డబ్బులు అవసరం. పెట్టుబడి పెట్టాలి, పనిచెయ్యాలి, అవకాశం కావాలి, నన్ను కలవాలి, ఛేంజ్ యువర్ వాటర్, ఛేంజ్ యువర్ లైఫ్. కిషోర్, కాకినాడ, ✆ 98851 25325.

సువర్ణావకాశం!! కొద్దిపాటి పెట్టుబడితో ఎటువంటి రిస్క్ లేకుండా, అతితక్కువ సమయంలో మంచి ఆదాయ అవకాశం. సంప్రదించండి సెల్: 87907 52331.

రాజమండ్రిలో ఉమెన్ గార్మెంట్స్ - కుర్తీస్, టాప్స్, లెగ్గింగ్స్ మార్కెటింగ్ చేయడానికి ఉత్సాహకులకు ఆహ్వానం. మీ బంధువులకు, స్నేహితులకు మరియు ఇతరులకు తెలియజేయుట ద్వారా సంతోషకరమైన పారితోషికం లభించును. ఆలస్యం ఎందుకు సంప్ర॥ ✆ 97045 28128, 95502 11988.

ఖర్చు నుంచి అద్భుత ఆదాయం. FMCG బ్రాండెడ్ ప్రొడక్ట్స్ నిత్యవసర పశుపక్ష్యాదులకు ఎరువులు, దుస్తులు మరియు ఫుడ్ సప్లిమెంట్స్, అన్ని ఒకేచోట తగ్గింపు ధరలకు లభించును. ఏదికొన్నా ఆదాయం లభించును. వి. G.Y.రాజు. సంప్ర. ✆ 88867 45875.

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

SMD, బజార్ రీఛార్జ్ బపర్ ఆఫర్: 13,000/-లతో మీ ఇంటివద్దనే మా సర్వీస్ సెంటర్ ప్రారంభించండి. 21,000/- రీఛార్జ్ పొందండి. నెలకు 10,000/- సంపాదించండి. ★ షరతులు వర్తిస్తాయి ★ రీఛార్జ్. బ్యాంక్ ట్రాన్స్‌ఫర్, కరెంట్ బిల్స్, గ్యాస్ బిల్, బస్, ట్రైన్ టికెట్స్ బుకింగ్, 4 నెలల తరువాత మీ పెట్టుబడి లోన్ రూపంలో 1-50 వడ్డీకి ఇప్పించబడును. Cont: 91824 96336, Rjy.

శ్రీ లక్ష్మీగణపతి ఎంటర్‌ప్రైజెస్, మావద్ద ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు హైడ్రాలిక్ & హ్యాండ్ మౌల్డింగ్ మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. Rjy, ✆ 95054 06246, (నో ఛార్జెస్).

పుట్టగొడుగులు, తేనెటీగలు, కుందేళ్ళు, ఆక్వేరియయ్ ఫిష్స్ ముత్యాలు, బౌన్సాయి ఔషధ మొక్కలు పెంపకముపై శిక్షణ ఇవ్వబడును. మరియు స్వయం ఉపాధి పథకాలపై ట్రైనింగ్: 99129 38814.

2-5 లక్షలు పెట్టగల పార్టనర్స్/ స్లీపింగ్ పార్టనర్స్, మీ సేవ & Net Pointకి Kkdలో కావలెను. ✆ 97056 82142. మీ వ్యాపారాభివృద్ధికై లోన్సు చేయించబడును.

FOR SALE

రాజమండ్రి, గాంధీపురం -2 నందు మంచి రన్నింగ్‌లో ఉన్న కర్రీ & బిర్యాని పాయింట్ & మెస్, హాట్ బాక్సులు, టేబుల్స్, కుర్చీలు మొత్తంగా అమ్మకం. సెల్: 75694 33335, 80197 39499.

ఇంటర్‌నెట్ & జిరాక్స్ సెంటర్ మంచి రన్నింగ్‌లో ఉన్న బిజినెస్ అమ్మకమునకు కలదు. కంబాలచెరువు, రాజమండ్రి. Cont: 77940 85340.

PACKERS & MOVERS

★★ BABU PACKERS ★★★ Prfsnl Household Movers IBA Apr. 1000 Brnchs. 98481 42466, 93969 67656, 2346285, Kkd ★★★

RAGHAVENDRA PACKERS & MOVERS. Household Goods & Office Shiftings. Govt. Regd., All over India. ✆ 78422 11999, 85008 82905, 0884-2382905.

Anjali Packers & Movers. Specialist: Household Packing & Shiftings. Near Swapna Theatre, Kkd, ✆ 98480 60888, 95533 60888, 95534 60888.

SRISAI PACKERS & Movers Household Packers & Movers all Over India Loading, Unloading. Ph: 0883-6663378, 6664120, 98495 20155, Rjy.

Redefining Quality in Moving
Hassle free Shifting
Packing & Shifting Services to all over India
MADALA PACKERS & MOVERS

BUILDING & CONSTRUCTION

WATER PROOFING

గృహములోని బాత్‌రూమ్స్ పగల గొట్టకుండా శ్లాబ్స్, వాటర్ ట్యాంక్స్, గోడపగులు అత్యాధునిక పద్ధతుల ద్వారా వెంటనే నివారించబడును. ✆ 94921 69483.

COMPUTER

కంప్యూటర్ నాలెడ్జ్ ఉండి సర్టిఫికెట్స్ లేనివారు DCA మరియు PGDCA వంటి కోర్సులు సర్టిఫికెట్స్ కొరకై మమ్మల్ని సంప్రదించవచ్చును. సైబర్ వరల్డ్, Rjy, ✆ 94907 42049.

EDUCATION

D.Ed. స్పాట్ & మేనేజ్‌మెంట్ (2017-2018) బ్యాచ్ సీట్ల కొరకు సంప్రదించండి. దివ్య D.Ed. కాలేజ్, రాజానగరం, తూ॥గో॥ జిల్లా, Cell: 99481 42036.

స్పోకెన్ ఇంగ్లీష్, వెబ్ డిజైనింగ్, కంప్యూటర్ శిక్షణ, డిస్టెన్స్ ఎడ్యుకేషన్. ★ ఇవాంజిలిన్ ఇనిస్టిట్యూట్, S.K.జ్యూయలర్స్ ప్రక్కన, బొమ్మూరు. ✆ 91331 00031.

TUITIONS

Senior Most Faculty English full Grammar for 8th - 10th Classes and Inter. Samskruthi, Opp. Boat Club, Kakinada, Cont.: 98490 07435, 91008 99528.

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

JOB TRAINING

Online & Inhouse Medical Transcription Training along with placement assistance. Batch start: 2nd Jan 2018 www.medtranzacademy.com ✆ 8333843817, 8367665511.

FINANCIAL SERVICES

WANTED

రీఛార్జ్ మరియు ఆన్‌లైన్ సర్వీసులు స్టేట్ ఫ్రాంఛైజీ వ్యాపారానికి RJY, కోలమూరు పేపర్‌మిల్ లేఅవుట్‌లో 266 చ॥లు DTCP 15,00,000/- విలువ గల స్థలంపై లోన్ కావలెను. Cell: 91824 96336.

FOOD & RESTAURANT

RJY, అన్నిరకాల ఫంక్షన్స్‌కి నాన్‌వెజ్ ఐటమ్స్ (రెడీ to కుక్). ప్రాన్స్ Kg: 300, కముజు పిట్టలు, బొమ్మిడాయలు, పీతలు, అపోలో ఫిష్ తక్కువ ధరకే అమ్మకం. సెల్: 73862 02981.

HEALTH CARE

దీర్ఘకాలిక రోగాలతో రోజూ పదుల సంఖ్యలో మాత్రలు మింగుతూ జీవిస్తున్నారా? ఊబకాయం, మధుమేహం ఇలా ఏ సమస్య అయినా మంచి పరిష్కారం చూపించబడును. ✆ 95151 81281.

ఇప్పుడు మరింత ఆధునీకరణ
ఎమర్జన్సీ & క్రిటికల్ కేర్‌లో సరిక్రొత్త విధానంతో సరసమైన సరళిలో పునఃవ్యవస్థీకరింపబడి 24 X 7 స్పెషలిస్ట్ డాక్టర్స్‌చే నడపబడుచున్నది.
కేర్ ఎమర్జెన్సీ హాస్పిటల్
టూటౌన్ పోలీసు స్టేషన్ వద్ద, మెయిన్‌రోడ్, కాకినాడ.
Ph: 0884-2353577

AYURVEDIC

పిఠాపురం శ్రీ సూర్య ఆయుర్వేద నిలయం, Dr. P.సీతారామయ్య, G.C.I.M (ఆయుర్వేద), M.B.B.S. ఆధునిక ఆయుర్వేద వైద్య నిపుణులు, 60 సం॥ అపూర్వ అనుభవం, కీళ్ళ వ్యాధులు, అన్నిరకాల వ్యాధుల నివారణకు. ✆ 08869-251260.

DENTAL

ప్రేమతో దేవుడు పిలుపు, శ్రీ సాయి డెంటల్ క్లినిక్, కట్టుడు పళ్ళు దంత వైద్య నిపుణులు, Dr. సాయికిరణ్, Y.S.R.బ్రిడ్జి డౌన్, Kkd. ✆ 94406 97155, 99517 71599.

WEIGHT LOSS CENTERS

లక్కి ఫిట్‌నెస్ & వెయిట్ లాస్ జిమ్, Ladies & Gents. ఎటువంటి మిషనరీ సహాయం లేకుండా కేవలం 5 నెలలో మీ బరువును గ్యారంటీగా తగ్గించబడును. స్త్రీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును. గాంధీపార్క్ ఎదురు వీధిలో, జాబిల్లి హాస్పిటల్ ఎదురుగా, యేరుకొండలు బిల్డింగ్సనందు, Rjy. ✆ 96763 43333, 95730 71666. క్లాసులు: 5 a.m. to 9 p.m. జరుగును.

నేచురోపతి ట్రెడిషనల్ థెరపీ
డా॥షేక్ ఫర్హా కౌసర్, M.D (Accu), Accu Ratna Awardee గారిచే స్పెషల్ ట్రీట్‌మెంట్స్, ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా
Weight Reduction
Color Improvement
Body Shaping
Inch Loss
PCOD, Harmonal Problems and Hair Treatments
రమ్య హాస్పిటల్ రోడ్, కనక దుర్గమ్మ గుడి వద్ద, గాంధీనగర్, కాకినాడ.
సెల్: 85199-48115, 88860-93921

HOME NEEDS

MOSQUITO SCREENS

దోమలు రాకుండా అల్యూమినియం ఫ్రేమ్‌తో S.S.మెస్‌తో డోర్స్ & విండోస్, వాల్ పేపర్స్ అన్నిరకాల విండో బ్లైండ్స్ చేయబడును. Cell: 98668 33457, Rjy.

PEST CONTROL

చెదలు, బొద్దింకలు మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/9177567788.

MORE CLASSIFIEDS ON PAGE NO. 11, 12, 13

EENADU
For Advertisement Contact:
KKD: 99899 97642
RJY: 9177111602
AMP: 91771 11542
80085 97606

ముగిసిన విజ్ఞాన ప్రదర్శన

రాష్ట్రస్థాయికి 18 ప్రాజెక్టుల ఎంపిక

కాకినాడ నగరం, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే దిశగా విద్యాబోధన సాగాలని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. కాకినాడ ఏఎంజీ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండురోజులుగా జరిగిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా డీఈవో ఎస్.అబ్రహం అధ్యక్షతన జరిగిన ముగింపు సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వనమాడితోపాటు ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, నగర మేయర్ సుంకర పావని పాల్గొన్నారు. వనమాడి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థి దృక్పథాన్ని మార్చాలన్నారు. చదువుతోపాటు, సృజనాత్మక ఆలోచనలు చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఎమ్మెల్సీ సూర్యారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. తద్వారా ప్రభుత్వ విద్యను పరిరక్షించుకోవాలన్నారు. మేయర్ పావని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నుంచే భావి శాస్త్రవేత్తలు, మేధావులు తయారు కావాలన్నారు. కాకినాడ ఉప విద్యాశాఖాధికారి ఎల్.గణేష్‌బాబు మాట్లాడుతూ రెండురోజుల పాటు జరిగిన ప్రదర్శనలలో విద్యార్థులు రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారన్నారు. పూర్వ డీవైఈవో దడాల వాడపల్లి, అర్బన్ డీఐ వాణీకుమారి తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శనలో 18 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. వీటిని రూపొందించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందచేశారు.



రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు

ఎంపికైన ప్రాజెక్టులు ఇవే...

విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనకు 222 ప్రాజెక్టులు వచ్చాయి. రాష్ట్ర స్థాయికి ఎంపికైన 18 ప్రాజెక్టులు జనవరి 3 నుంచి 5 వరకూ నెల్లూరులో సెయింట్ జాన్స్ ఆంగ్లమాధ్యమ పాఠశాలలో జరిగే ప్రదర్శనలలో పాల్గొంటాయని డీఈవో ఎస్.అబ్రహం తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన పాఠశాలలు, రూపొందించిన ప్రాజెక్టుల వివరాలివి.

జడ్పీ ఉన్నత పాఠశాల, ద్రాక్షారామ(వైజ్ఞానిక గ్రామం), ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, వీరలంకపల్లి(మత్తు పదార్థాల నివారణ), ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల, భూపతిపాలెం (సౌందర్యపూరిత వృక్షశాస్త్రం), జడ్పీ ఉన్నత పాఠశాల, హసనాబాద్(పేదవాని రిఫ్రిజిరేటర్), జడ్పీ ఉన్నత పాఠశాల, ఎ.కొత్తపల్లి(ఆటోమెటిక్ చికిన్ ఫీడర్), ఎంపీ యూపీ పాఠశాల, చినజగ్గంపేట(పీతగుల్లల నుంచి ప్రోటీన్ తయారు), జడ్పీ ఉన్నత పాఠశాల, కరప(కోడి ఈకల నుంచి డీజిల్ తయారీ), ఏపీ రెసిడెన్షియల్ బాలికోన్నత పాఠశాల, ఏపీ రెసిడెన్షియల్ బాలికోన్నత పాఠశాల(జీవ వ్యర్థాల నుంచి ప్లాస్టిక్ తయారీ), జడ్పీ ఉన్నత పాఠశాల, కె.గంగవరం (కర్బన్ వ్యర్థపదార్థాల నుంచి విద్యుత్ తయారీ), చర్చిస్క్వేర్ మున్సిపల్ బాలికోన్నత పాఠశాల, కాకినాడ(టోమేటిక్ బ్రేక్ ఫెయిల్యూర్ ఇండికేట్ యంత్రం), ఎంపీ యూపీ పాఠశాల, పి.తిమ్మాపురం (వ్యర్థ ప్లాస్టిక్ సీసాలతో బోట్ల తయారీ), జడ్పీ ఉన్నత పాఠశాల, కాజులూరు(వైజ్ఞానిక దృష్టి నివారణ), జడ్పీ ఉన్నత పాఠశాల, చినబొడ్డు వెంకటాయపాలెం(ప్రమాదాల నివారణ వ్యవస్థ), జడ్పీ ఉన్నత పాఠశాల జొన్నాడ(సెల్‌ఫోన్ ద్వారా మైక్రోస్కోప్), జడ్పీ ఉన్నత పాఠశాల, ఉప్పలంక (గణితంలో వేర్వేరు రకాల వైశాల్యాలను కనుగొను విధానం), జడ్పీ ఉన్నత పాఠశాల, కె.వో.మల్లవరం (సౌరశక్తి ద్వారా డిజిటల్ సాంకేతికత), ఎంపీయూపీ పాఠశాల, ఎడిచర్లపాలెం(గణితంలో తేలిక పద్ధతులు, పరికరాలు), జడ్పీ ఉన్నత పాఠశాల, చింతలంక (వేర్వేరు కాలాలు, సమయాలలో ఒకేలా పనిచేసే యంత్రం).

పోలవరం సాధనే లక్ష్యం

పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: పోలవరం సాధనే కాంగ్రెస్ లక్ష్యమని, అందుకోసం చేపట్టిన పాదయాత్రలో ప్రజలు భాగస్వాములు కావాలని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి పేర్కొన్నారు. పాదయాత్ర నేపథ్యంలో రాజమహేంద్రవరంలో ఉభయగోదావరి జిల్లాల పార్టీ ప్రతినిధులతో శనివారం సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరానికి కాంగ్రెస్ పార్టీ శంకుస్థాపన చేసిందని, తిరిగి అదే పార్టీ ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి ఆయా నియోజకవర్గాల్లో మండలాల వారీగా పాదయాత్రపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. త్వరలో రూట్ మ్యాప్‌ను ప్రకటిస్తామన్నారు. మాజీ కేంద్ర మంత్రి పళ్లంరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం ఉందన్నారు. కృష్ణా, గోదావరి డెల్టాలు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమని అన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో చర్చించి, విభజన చట్టంలో ప్రాజెక్టును చేర్చడం జరిగిందన్నారు. మాజీ ఎంపీ బుచ్చి మహేశ్వరరావు మాట్లాడుతూ పోలవరంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు మాట్లాడుతూ పోలవరం బాధ్యతను కాంగ్రెస్ భుజాన వేసుకుందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఇప్పటి నుంచి కేంద్రం నిధులు ఇచ్చినా 2022, 23 వరకూ కూడా పోలవరం పూర్తి చేయలేరన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి రఫి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందన్నారు. తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ప్రసంగిస్తున్న రఘువీరారెడ్డి

మౌజన్ మృతదేహం స్వస్థలానికి తరలింపు

ఆనంద్‌నగర్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: హత్యకు గురైన మౌజన్ మహ్మద్ ఫరూక్ మృతదేహాన్ని పోలీసులు ఏర్పాటు చేసిన అంబులెన్స్‌లో అతడి స్వస్థలమైన బిహార్‌కు శనివారం తరలించారు. మృతదేహానికి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం ప్రక్రియ పూర్తిచేసిన అనంతరం కలెక్టరు ఆదేశాల మేరకు సిద్ధం చేసిన అంబులెన్స్‌లో లాలాచెరువు కూడలి వద్దకు తీసుకువచ్చారు. అప్పటికే అక్కడున్న మృతుడి వర్గీయులు జాతీయ రహదారిపైనే ప్రార్థనలు చేశారు. అక్కడికి చేరుకున్న పోలీసు బలగాలు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూశారు. అర్బన్ ఎస్పీ రాజకుమారి పర్యవేక్షించారు. ముందుగా అదనపు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఇతర పోలీసు అధికారులు లాలాచెరువు కూడలికి చేరుకున్నారు. ఆందోళనకారులతో మాట్లాడారు. ఎటువంటి నిరసనలు, ఆందోళనలు చేయవద్దని సూచించారు. మృతదేహం వద్ద ప్రార్థన అనంతరం కొద్దిదూరం ర్యాలీ నిర్వహించి అంబులెన్స్‌లో బిహార్‌కు తరలించారు. ఫరూక్ హత్యకు నిరసనగా జాంపేట వరకూ ద్విచక్రవాహన ర్యాలీ చేశారు.



మృతదేహం తరలిస్తున్న అంబులెన్స్ వద్ద జనం

అన్ని కోణాల్లో దర్యాప్తు

పోలీసు అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. వివిధ జిల్లాల నుంచి నైపుణ్యంగల పోలీసు సిబ్బంది నగరానికి చేరుకున్నారు. హత్య జరిగిన ప్రార్థనా మందిరం ఆవరణ, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆధారాలు సేకరించారు. హత్యకు ఉపయోగించిన కర్ర సమీపంలో నిర్మిస్తున్న భవన నిర్మాణానికి సంబంధించినదిగా గుర్తించారు. హంతకులు ఏ మార్గంలో వచ్చారనేది కీలకంగా మారింది. ఎంత మంది వచ్చారు? ఏ సమయంలో వచ్చారు? తదితర విషయాలను పరిశీలిస్తున్నారు. సమీపంలోని ఓ మిల్లు వద్ద ఉన్న సీసీ కెమెరా ఫుటేజీలను పోలీసులు పరిశీలించారు. మధ్యాహ్నం నగరానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎంపీ మురళీమోహన్, శాసన మండలి విప్ షరీఫ్ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, మేయరు రజనీశేషసాయి పోలీసు అధికారులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నిందితులను త్వరలోనే పట్టుకుని కఠినంగా శిక్షిస్తామన్నారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పళ్లంరాజు, గిడుగు రుద్రరాజు, బుచ్చి ఉమామహేశ్వరరావు, కనుమూరి బాపిరాజు, పంతం నానాజీ తదితరులు ఉన్నారు.



సంఘటన ప్రాంతంలో క్లూస్ టీంతో మాట్లాడుతున్న అర్బన్ ఎస్పీ రాజకుమారి

ఉద్యోగులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

సహకార శాఖ ప్రత్యేక కమిషనర్ మురళి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా సహకార శాఖ ఉద్యోగులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సహకార శాఖ ప్రత్యేక కమిషనర్ జె.మురళి సూచించారు. కంప్యూటీకరణపై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు(పీఏసీఎస్), జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉద్యోగులు, సిబ్బందికి కాకినాడ ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని ఓ కల్యాణ మండపంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ కామన్ అకౌంట్ సిస్టం అమలుకు త్వరలో కొత్త సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి రానుందన్నారు. దీని క్షుణ్ణంగా పరిశీలించి, ఆన్‌లైన్‌లో పద్దుల నిర్వహణ చేపట్టాలన్నారు. సహకార శాఖలో 35 రకాల మార్గదర్శకాలున్నాయని, వీటిన్నింటిని సక్రమంగా అమలు చేస్తే ఆడిట్ అభ్యంతరాలు ఉండవన్నారు. జిల్లాలో ఎక్కువగా కౌలు రైతులు ఉన్నారని, వీరికి రుణాలు కల్పించటానికి కృషి చేయాలన్నారు. చాలాచోట్ల భూమిలేని వారికి, ఇతరులకు రుణాలు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి అప్పులు తీసుకుని తిరిగి చెల్లిస్తున్నారని, పీఏసీఎస్‌ల ద్వారా ఇచ్చే రుణాలు రికవరీ చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారని అన్నారు. రుణాల రికవరీ విషయంలో ఉద్యోగులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. డీసీసీబీ ఛైర్మన్ వరుపుల రాజా, డీసీఎంఎస్ ఛైర్మన్ కేవీ సత్యనారాయణ రెడ్డి, సహకార ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టీవీ ఫణిపేర్రాజు తదితరులు మాట్లాడారు. అనంతరం మురళిని ఉద్యోగులు సత్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ ఛైర్మన్ దున్నా జనార్దనరావు, జిల్లా సహకార అధికారి పాండురంగారావు, డీసీసీబీ సీఈవో మంచాల ధర్మారావు, డీసీసీబీ డైరెక్టర్ గుడాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా కృషితోనే పుష్కర ఆయకట్టుకు జలాలు

మంత్రి యనమల రామకృష్ణుడు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వ హయాంలో రూ. 100 కోట్ల నిధులతో 35 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రారంభించిన పుష్కర ఎత్తిపోతల పథకాన్ని 1.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా రూ.298 కోట్ల నిధులతో విస్తరించి మెట్టప్రాంతానికి సాగునీరందిస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. గొల్లప్రోలు మండలంలోని 10 గ్రామాలకు రక్షితనీటి సరఫరాకు రూ.12 కోట్ల నిధులతో చేబ్రోలు శివారున నిర్మించిన నీటిపథకాన్ని శనివారం మంత్రి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వర్మ అధ్యక్షతన జరిగిన సభలో యనమల మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గతంలో ఏలేరు నీటితో ఒకపంట పండేదని, గోదావరి జలాలు పిఠాపురం బ్రాంచి కెనాల్ ద్వారా మళ్లించడంతో డెల్టాతో సమానంగా రెండు పంటలు పండుతున్నాయని, ఈ ఘనత ఆర్ ఆర్‌బి చెరువు తవ్వించిన పిఠాపురం రాజా, పీబీసీ కాలువ పనులు చేయించిన ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు. పీబీసీ తవ్వకం పనులు త్వరగా పూర్తయ్యేందుకు తాము కృషిచేసినట్లు వివరించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి రూ.1650 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు ఎమ్మెల్యే వర్మ కృషిచేశారని మంత్రి యనమల తెలిపారు. కొండకాలువ ఆధునికీకరణ, చేబ్రోలు - ఎ.వినగరం రోడ్డు విస్తరణ పనులకు మార్చి తరువాత నిధులు కేటాయిస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచామని వారి ఉద్యమాలను చూసి కాదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా ప్రజల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి అవకాశం కలిగిందని మంత్రి వివరించారు.



చేబ్రోలు శివారున రక్షితనీటి పథకాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే వర్మ

చలన చిత్రాలు కోరుకొండ: **శ్రీరామకృష్ణ:** ఒక్క క్షణం, **రాజమహేంద్రవరం:** **రాజమహేంద్రవరం: కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సినిమాస్:** ఒక్కక్షణం, **రంభ:** 2 కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీ రావా, **మేనక:** జువాంజీ, **స్వామి:** హలో, **అశోక్:** ఎంసీఏ, **గీతాఅప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** 2 కంట్రీస్, **నాగదేవి:** జవాన్, **సూర్యాప్యాలెస్:** ఒక్కక్షణం, **సూర్యమినీ:** జువాంజీ, **రాజా:** ఎంసీఏ, **విఐపీమహల్:** ఎంసీఏ.

నేటి నుంచి సచ్చరిత్ర పారాయణం

కోరుకొండ: స్థానిక పెట్రోలు బంకు సమీపంలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం నుంచి రెండు రోజుల పాటు సచ్చరిత్ర పారాయణం జరగనుందని ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సామూహికంగా బాబా జీవిత చరిత్రతో కూడిన పారాయణ జరుగుతుందన్నారు.

జన్మభూమి- మాఊరు గ్రామసభలు ఖరారు

కోరుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో జనవరి 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో గ్రామసభలు ఖరారయ్యాయని ఈవోపీఆర్డీ పోలిన రామకృష్ణ భగవాన్ తెలిపారు. 2న కోటికేశవరం, బొల్లెద్దుపాలెం, కణుపూరు, గాదరాడ, 3న దోసకాయలపల్లి, నిడిగట్ల, నరసాపురం, జంబూపట్నం, 5న కాపవరం, మునగాల, జగన్నాథపురం, బుచ్చెంపేట, 6న శ్రీరంగపట్నం, కోటి, గాడాల, బూరుగుపూడి, 8న కోరుకొండ, మధురపూడి, పశ్చిమగోనగూడెం, రాఘవాపురం గ్రామాల్లో గ్రామసభలు జరగనున్నాయని తెలిపారు.

విద్యుత్తు బిల్లుల చెల్లింపునకు ప్రత్యేక ఏర్పాటు

కోరుకొండ, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లుల చెల్లింపునకు ఆదివారం ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేసినట్లు రాజమహేంద్రవరం డివిజనల్ విద్యుత్తు శాఖ అధికారి ఎస్.రాజబాబు తెలిపారు. నెలాఖరు కావడంతో వసూళ్ల కేంద్రాల్లోనూ, మండల కేంద్రాల్లో నిర్దేశించిన ప్రత్యేక కౌంటర్లలో, మీ సేవా కేంద్రాల్లో కట్టించుకుంటారని తెలిపారు. ఇప్పటి వరకు బిల్లులు చెల్లించని వినియోగదారులు సంబంధిత బిల్లులపై సూచించిన కేంద్రాల్లో చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

ఉపాధ్యాయుడికి సత్కారం

కోటికేశవరం(కోరుకొండ): ఉద్యోగ విరమణ అనేది జీవితంలో ఒక వరం వంటిదని వక్తలు పేర్కొన్నారు. మండలంలోని కోటికేశవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల హిందీ పండిట్ కోసూరి ఆదినారాయణాచార్యుల ఉద్యోగ విరమణ సభ శనివారం ఇక్కడ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం.నిర్మలకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు కోర్పు నరేంద్రకుమార్, అడపా సుధీర్‌కుమార్ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొని సన్మాన గ్రహీత సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నూలు దుర్గాదేవి, ములగాడ గాంధీ, భూపతిరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ప్రమాద బాధితుడికి పరామర్శ

సీతానగరం, న్యూస్‌టుడే: మండలంలోని ముగ్గళ్ల పంట పొలాల్లో 11 కేవీ విద్యుత్తు తీగలు తెగిపడి తీవ్రంగా గాయపడిన సూర్యారావును శనివారం వైకాపా నియోజకవర్గ బాధ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పరామర్శించారు. క్షతగాత్రుడికి నష్టపరిహారం చెల్లించాలని విద్యుత్తు శాఖ ఏఈ త్రిమూర్తులును ఆమె కోరారు. ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వలవల రాజా, చళమళ్ల సుజీరాజు, విష్ణుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం చూపరూ..



సమస్య: శ్రీరంగపట్నం గ్రామం మధ్యలో ఉన్న చెరువు రక్షణ గోడ శిథిలమైంది. గ్రామస్థుల నీటి వసతికి ఉపయోగపడే ఈ చెరువు గట్టు పిచ్చి మొక్కలతో అధ్వానంగా మారింది. చెరువుపై పర్యవేక్షణ కరవవడంతో రక్షణ గోడ శిథిలమై మరమ్మతులకు నోచుకోవడం లేదు. దీనిపై స్థానిక నాయకులు చొరవ తీసుకుని మరమ్మతులు చేపట్టాలి.

-శ్రీను, గ్రామస్థుడు

సమాధానం: గ్రామంలో అందరికీ ఉపయోగపడే ఈ చెరువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం. స్థానిక పంచాయతీ పాలకవర్గసభ్యులతో చర్చించి, చెరువు రక్షణ చర్యలు తీసుకుంటాం. అవసరమైన నిధులు సమకూర్చి రక్షణ గోడకు మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

-పీఆర్ భగవాన్, ఈవోపీఆర్డీ, కోరుకొండ

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబరు:
రాజానగరం - 91775 06086
కోరుకొండ - 80085 74213
సీతానగరం - 80085 74215



సమస్య: స్థానిక శివాలయం పక్కన చెత్తాచెదారంతో అధ్వాన పరిస్థితి నెలకొంది. ఈ రహదారిలో రైతులు, జనం తరచూ వెళ్తుంటారు. శివాలయానికి వచ్చే భక్తులతో పాటు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ పరిశుభ్రత పాటించే ఏర్పాట్లు చేయాలి.

-సుబ్రహ్మణ్యం, గ్రామస్థుడు


సమాధానం: శివాలయం పక్కన తరచూ చెత్తాచెదారం వేస్తున్నారు. ఇక్కడ చెత్త వేయవద్దని ఎప్పటికప్పుడు చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం చెత్తాచెదారం తొలగించే ఏర్పాట్లు చేస్తాం. శివాలయం వద్ద పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటాం.

-టి.సుబ్రహ్మణ్యం, కార్యదర్శి

-న్యూస్‌టుడే, కోరుకొండ, రాజానగరం గ్రామీణం

సమస్య: దివాన్‌చెరువు ప్రధాన కూడలిలో జాతీయ రహదారిపై ఉన్న బస్ షెల్టర్ వద్ద ఉన్న డ్రెయిన్‌లో పూడికలు తీయకపోవడంతో మురుగు ముందుకు కదలడం లేదు. దోమలు పెరిగి స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

-రాజేష్, స్థానికుడు



సమాధానం: సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి, డ్రెయిన్‌లలో వెంటనే పూడిక తీత చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. దోమల మందు పిచికారీ చేయించి సమస్యను పరిష్కరిస్తాం.

- జానీమిల్టన్, పంచాయతీ విస్తరణాధికారి, రాజానగరం

సమస్య: కలవచర్ల, గాదరాడ, మురారి గ్రామాల మధ్య పోలవరం కాలువ గట్టుపై ఉన్న గ్రావెల్‌ను అక్రమంగా పలువురు ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. దీంతో రహదారిపై వెళ్లేవారి కళ్లలో మట్టిపడుతోంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మట్టి మాఫియా చెలరేగిపోతోంది.



-చల్లా శివనారాయణ, స్థానికుడు

సమాధానం: ఆయా ప్రాంతాలలో తనిఖీలు చేపట్టి కాలువపై గ్రావెల్‌ను తరలించే వారిపై చర్యలు తీసుకుంటాం. స్థానిక రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షించేలా ఆదేశిస్తాం.

-సత్యవతీదేవి, తహసీల్దారు, రాజానగరం

శ్రీరంగపట్నంలో కుట్టు శిక్షణపై ర్యాలీ

శ్రీరంగపట్నం(కోరుకొండ), న్యూస్‌టుడే: మండలంలోని శ్రీరంగపట్నం గ్రామంలో కుట్టు శిక్షణపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. బత్తిన ప్రసాదరావు ఫౌండేషన్ ద్వారా కేంద్రంలో శిక్షణ పొందుతున్న 3వ బ్యాచ్‌కు చెందిన మహిళలు గ్రామంలోని ప్రధాన రహదారుల్లో కుట్టు శిక్షణతో ఉపాధి పొందవచ్చని తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టరు బత్తిన ప్రసాదరావు మాట్లాడుతూ 4వ బ్యాచ్ కుట్టు శిక్షణ తరగతులు వచ్చే ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి ఐఎస్‌వో గుర్తింపు సర్టిఫికెట్ ఇస్తామని, నిరుపేద మహిళలు శిక్షణ పొంది ఉపాధికి ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆయన కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న డెయిరీ మేనేజర్ రామారావు

పాఠశాలకు దాతల వితరణ

సీతానగరం: మండలంలోని వెలంపేట మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు బ్యాగులు పంపిణీచేశారు. ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు ఆర్ఎల్ఎన్ దేవి ప్రోత్సాహంతో రాజమహేంద్రవరానికి చెందిన దాతలు సప్పా రామకృష్ణ, సుమలత ఈ బ్యాగ్‌లు బహూకరించారు. చిన్నకొండేపూడి ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు ఈర్పిన సుధాకర్, ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు ప్రోత్సాహంతో మచ్చా అచ్చిమాంబ, గోగాడ కుసుమ ఎల్ఈడీ టీవీని బహూకరించారు. వీటిని మండల విద్యాశాఖాధికారి స్వామినాయక్, తహసీల్దారు చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆ పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ కార్యదర్శి నాగేశ్వరరావు, షేక్ పాతిమా, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



పాఠశాలకు టీవీని అందజేస్తున్న దాతలు

పాల ఉత్పత్తిదారులకు అండగా విశాఖ డెయిరీ

సీతానగరం: రాజమహేంద్రవరం విశాఖ డెయిరీ అధికారులు శనివారం మండలంలోని రఘుదేవపురం బీఎంసీ పరిధిలోని ముగ్గళ్ల గ్రామ పాల ఉత్పత్తిదారులతో సమావేశమయ్యారు. సంక్రాంతిని పురస్కరించుకుని ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డెయిరీ సీనియర్ మేనేజర్ వేగి రామారావు పాల ఉత్పత్తిదారులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సంవత్సరం పాలలో నాణ్యతను ఆధారంగా తీసుకుని లీటరుకు 2 చొప్పున బోనస్ అందజేస్తున్నామన్నారు. 56 సంవత్సరాలలోపు వయసున్న రైతులకు జనరల్ ఇన్సూరెన్స్ అందిస్తున్నామన్నారు. పశువులకు బీమా పాలసీ చేస్తున్నామని, డెయిరీ ఆధ్వర్యంలో శ్రీనిధి బ్యాంకు ద్వారా ప్రతి రైతుకు రూ.50 వేల వరకు వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పెద్దిరాజు, ఏజెంట్ సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.

రాజానగరం

'పూలదండలు వద్దు పుస్తకాలే ముద్దు'

సీతానగరం: నూతన సంవత్సరాది రోజున శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ రాజానగరం తెదేపా కార్యాలయంలో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు అందుబాటులో ఉంటానని ఆయన శనివారం విలేకరులకు తెలిపారు. తనను కల వాలనుకున్న నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు వారి వెంట పూలదండలు వద్దని పెన్నులు, పుస్తకాలు తీసుకురావాలని కోరారు.

ఘనంగా క్రిస్మస్ సంబరాలు

కోటి(కోరుకొండ): మండలంలోని కోటి గ్రామంలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని బైబిలు మిషను మోరియా ప్రార్థనా మందిరంలో చర్చి నిర్వాహకుడు నక్కా ఆనంద్‌కుమార్, సుందరి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు ఆధ్యాత్మికతను సంతరింపజేశాయి. గుంటూరుకు చెందిన బైబిలు మిషను అధ్యక్షుడు డా.నక్కా సత్యానందం ముఖ్య అతిథిగా పాల్గొని క్రీస్తు సందేశాన్ని అందించారు. క్రీస్తు మార్గాన్ని అనుసరించాలన్నారు. చర్చి స్థలదాత అడపా కనకరాజు, స్థానిక నాయకుడు అడపా కుమార్‌లను నిర్వాహకులు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వీరి చేతుల మీదుగా వృద్ధులకు చీరలు, దుప్పట్లు వితరణ చేశారు. ఎన్.డేవిడ్, జాన్, పి.షెఫీనా, కె.రవివర్మల ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాలకు చెందిన చిన్నారులు అందించిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన క్రీస్తు బోధకులు, సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాపునాడు నాయకుల పరామర్శ

కోరుకొండ: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎదురుగా ఉన్న కాలచర్ల వారి కుటుంబాన్ని కాపునాడు నాయకులు శనివారం పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన కాపునాడు నాయకుడు కాలచర్ల వేంకటేశ్వరరావుకు సంతాపంగా ఆయన కుటుంబ సభ్యులను జిల్లా కాపునాడు అధ్యక్షుడు పురంశెట్టి మంగారావు కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మండల కాపునాడు అధ్యక్షుడు మారిశెట్టి రమణ, మండపాక వెంకట్రాజు, భద్రం తదితరులు వేంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అల్లంపల్లి సత్తిరాజు, కాలచర్ల వేంకటేశ్వరరావు, నీరుకొండ బాబ్జి, జనసేన నాయకుడు బదిరెడ్డి దొర, తెదేపా నాయకులు మాతా సీతారాముడు, తెలగంశెట్టి శ్రీను, పరస శ్రీనుతో పాటు కాలచర్ల చిన్నారావు, అయిల రామకృష్ణ పాల్గొన్నారు.

అటవీ సంరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

లాలాచెరువు(రాజానగరం), న్యూస్‌టుడే: అటవీ సంపదను పరిరక్షించడంలో శిక్షణ పూర్తిచేసుకున్న సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర ముఖ్య అటవీ సంరక్షణాధికారి, రాష్ట్ర అటవీ దళాధిపతి పి.మల్లికార్జునరావు అన్నారు. లాలాచెరువులోని ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ అటవీ సెక్షన్ అధికారుల స్నాతకోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లికార్జునరావు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలపై ప్రభావం చూపే కీలకమైన శాఖలో విధులు నిర్వహిస్తున్నామన్నారు. అడవులు లేకపోతే అభివృద్ధి లేదన్నారు. అటవీ అకాడమీలో చక్కటి వాతావరణం ఉందని, నెల రోజుల్లో దీనిని ఉత్తమ అకాడమీగా తీర్చిదిద్దేందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. సీసీఎఫ్ (రాజమహేంద్రవరం), డైరెక్టర్ ఆఫ్ ఫారెస్ట్ అకాడమీ జేఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ సిబ్బంది ఆత్మస్థైర్యంతో పనిచేయాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధి నిర్వహణలో అమలు చేయడం ద్వారా బాధ్యత గల సిబ్బందిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. నూతనంగా ఏర్పాటైన అకాడమీలో కొన్ని అసౌకర్యాలున్నప్పటికీ వాటిని అధిగమించి శిక్షణను విజయవంతం చేసుకున్న అటవీ సెక్షన్ అధికారులను అభినందించారు. కోర్సు డైరెక్టర్ వైఎస్ నాయుడు మాట్లాడుతూ ఎఫ్ఎస్‌వో మొదటి బ్యాచ్‌లో 26 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారన్నారు. బోధన సిబ్బంది విషయంలో ఉన్న ఇబ్బందులను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ సంరక్షణాధికారి(కాకినాడ) నందని సలారియా, వన్యప్రాణి విభాగ డీఎఫ్‌వో అనంత శంకర్, రామారావు, ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. శిక్షణ పొందినవారిలో ఆరుగురికి బంగారు పతకాలను అటవీ దళాధిపతి మల్లికార్జునరావు అందజేశారు.



శిక్షణ పొందిన ఎఫ్ఎస్‌వోకు బంగారు పతకం అందజేస్తున్న మల్లికార్జునరావు



దివాన్‌చెరువులో సమస్యలు తెలుసుకుంటున్న రాజా

'మోసకారి పాలనకు చరమగీతం పాడాలి'

దివాన్‌చెరువు(రాజానగరం), న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజావ్యతిరేక పాలనకు రానున్న ఎన్నికలలో చరమగీతం పాడాలని వైకాపా రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. దివాన్‌చెరువు గ్రామంలో శనివారం గడపగడపకూ వైకాపా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి రాజా వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మండారపు వీర్రాజు, దేశాల శ్రీను, దూలం పెద్ద, కోలా పాంబవులు, కుంచె వీర్రాజు, బోయిడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం మండల అభివృద్ధి అధికారి డి.శ్రీనివాస్‌రావు చేతుల మీదుగా యూటీఎఫ్ నూతన సంవత్సర డైరీని, మండల విద్యాశాఖాధికారి స్వామి నాయక్ చేతుల మీదుగా క్యాలెండర్‌ను, రఘుదేవపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి చేతుల మీదుగా పదో తరగతి మోడల్ పేపర్స్, సర్వీస్ సంబంధిత సమాచారాన్ని, ఎ.మల్లికార్జునరావు చేతుల మీదుగా అధ్యాపకదర్శినిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.అప్పారావు, కె.నాగేశ్వరరావు, జిలా కార్యవర్గ సభ్యులు ఎస్.త్రిమూర్తులు, షేక్ నాగీన్‌షా, ఎస్.స్వర్ణలత, బి.శేషప్రభ, ఎమ్.తాతాజీ, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న మండల అధికారులు

కరికాల సంఘం...

రాజానగరం గ్రామీణం: రాజానగరంలోని గోగులమ్మ ఆలయంలో కరికాల భక్తుల సేవా సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షుడు పీతా శ్రీనివాస్, అధ్యక్షుడు ఆదిన వీరబాబు, కార్యదర్శి ఆదిన మల్లేష్, ఎస్.రామకృష్ణ, కె.రాము, కె.దుర్గారావు, బి.మల్లిబాబు, ఎ.రాజా, పి.మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి అందాలు నిత్య నూతనం

రాజానగరం, న్యూస్‌టుడే: గోదావరి అందాలు ఎన్ని పర్యాయాలు చూసినా తనివి తీరవని, ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా కనిపిస్తూ, పులకింపజేస్తుంటాయని వర్ధమాన నటి మెహరీన్ కౌర్ అన్నారు. గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆమె శనివారం సందడి చేశారు. విద్యార్థులతో సంభాషించారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కళాశాల జీవితం ఎంతో మధురమైందన్నారు. విద్యార్థులతో ఇలా కలసి మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తెలుగును దాదాపుగా నేర్చుకున్నానని, మళ్లీ ఈ ప్రాంతానికి వచ్చే సరికి పూర్తిగా నేర్చుకుని తెలుగులోనే మాట్లాడతానన్నారు. కృష్ణగాడి వీర ప్రేమగాథ చిత్రం షూటింగ్ సమయంలో తాను ఈ ప్రాంతానికి వచ్చానని ఇక్కడికి రావడం ఇది రెండోసారన్నారు. తన మొదటి సినిమా కృష్ణగాడి వీర ప్రేమగాథ తనకెంతో తృప్తినిచ్చిందన్నారు. మహానుభావుడు, రాజా ది గ్రేట్ వంటి చిత్రాలు మంచి హిట్ అయ్యాయన్నారు. 2017 తనకు ఎంతో కలిసివచ్చిందని మంచి హిట్ సినిమాలు వచ్చాయని గుర్తు చేసుకున్నారు. 2018లో కూడా మంచి చిత్రాలతో కలసి వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె చిరునవ్వుతో సమాధానాలిచ్చారు. చైతన్య విద్యా సంస్థల ఛైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు(చైతన్యరాజు) మెహరీన్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. గైట్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.సూర్యనారాయణ రాజు, సీఈవో డా.డీఎల్ఎన్ రాజు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న మెహరీన్ కౌర్



చంద్రన్నబీమా చెక్కును అందజేస్తున్న గ్రామపెద్దలు

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

రాజానగరం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కానవరం గ్రామానికి చెందిన లావేటి లక్ష్మి ఇటీవల పాము కాటుతో మృతిచెందడంతో ఆ గ్రామ ఉప సర్పంచి సంగిత సత్యనారాయణ చేతుల మీదుగా ఆమె భర్తకు శనివారం చంద్రన్నబీమా పరిహారం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పలువురు గ్రామ తెదేపా నాయకులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ: నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిలో భాగంగా ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ పేర్కొన్నారు. సీతానగరం మండలానికి చెందిన నాగంపల్లి గ్రామానికి చెందిన అడపా గణేశ్వరరావుకు మంజూరైన ట్రాక్టర్‌ను ఎంపీ శనివారం ఆయన నివాసం వద్ద అందించారు. మొత్తం రూ.5.61 లక్షలు ఖరీదు చేయగా, ప్రభుత్వ రాయితీ రూ.1.50 లక్షలు వర్తించింది.

కాకినాడ నగరం

చలనచిత్రాలు **తిరుమల** - జుమాంజీ, **వీర్‌కమల్**- 2 కంట్రీస్, **ఆనంద్**- 2 కంట్రీస్, **అంజని** - ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్**- ఒక్కక్షణం, **గీత్**- జుమాంజీ(మార్నింగ్ షో, మ్యాట్నీ), టైగర్ జిందాహై(ఫస్ట్ షో, సెకండ్ షో), **దేవీస్క్రీన్ 1**- ఎంసీఏ, **దేవీస్క్రీన్ 2**- ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 3**- 2 కంట్రీస్, **శ్రీప్రియ**- ఎంసీఏ, **పద్మప్రియ** - హలో, **సిఅండ్‌సి 1**- ఎంసీఏ, **సిఅండ్‌సి 2**- హలో, **లక్ష్మి** - ఒక్కక్షణం, **సత్యగౌరి** - గృహం.

నిన్నటి మార్కెట్ ధరలు (కిలో 1కి ధర రూ.లలో)

టమోటా-10, వంకాయలు-32, బెండకాయలు-38, బీరకాయలు-40, దొండకాయలు-30, కాకరకాయలు-26, పచ్చిమిరప-32, 24, క్యాబేజీ-20, క్యారెట్-40, కాలీఫ్లవర్-10, 20, బీట్‌రూట్-36, చిక్కుడు-28, గోరు చిక్కుడు-24, దోసకాయ-24, ఆనపకాయ-16, 20, ఉల్లి- 42, బంగాళా దుంపలు-15, అల్లం-48.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

గాంధీనగర్: భారత విద్యార్థి సమాఖ్య(ఎస్ఎఫ్ఐ) 48వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం పీఆర్ కళాశాలలో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.రాజా, పిఆర్ కళాశాల కమిటీ అధ్యక్షుడు డి.నళినిలు పాల్గొని సమాఖ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శేఖర్ అధ్యక్షత వహించగా, టి.రాజా మాట్లాడారు. అధ్యయనం-పోరాటం నినాదంతో నిరంతరం రాజీలేని పోరాటం చేస్తున్న దేశవ్యాప్త విద్యాసంస్థ ఎస్ఎఫ్ఐ అన్నారు. విద్యార్థులకు అన్ని కళాశాలల్లోనూ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ విద్యారంగం ఉండాలని, అందరికీ విద్య, ఉపాధి లభించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. కార్యక్రమంలో నగర నాయకులు శ్రీసూర్య, వరుణ్, వినయ్, కుమార్, దేవి, సింధు తదితరులు పాల్గొన్నారు.







సంబరానికి సన్నద్ధం

- నూతన సంవత్సరం వేడుకలకు నగరం ముస్తాబు
- పటిష్ట కార్యాచరణతో సిద్ధమైన వివిధ శాఖలు

న్యూస్‌టుడే, బాలాజీ చెరువు(కాకినాడ)

తీపి, చేదు గురుతులను తనలో ఇనుమడింపజేసుకొని వీడ్కోలు చెబుతూ పాత ఏడాది పయనమవుతుంటే కొంగొత్త ఆశలూ, కొండంత ఆహ్లాదం నడుమ నూతన సంవత్సరం మన ముందుకొచ్చేస్తోంది. కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పాత ఏడాదిని సాగనంపేందుకు ఊరువాడా సన్నద్ధమైంది. సంబరం అవధులు దాటకుండా, వేడుక మధురానుభూతిగా మిగిల్చేందుకు తమవంతు పాత్ర పోషించేందుకు సిద్ధమయ్యాయి ప్రభుత్వ శాఖలు.

పోలీస్ శాఖ...

భానుగుడిని ప్రధాన సున్నిత ప్రాంతంగా గుర్తించిన పోలీసులు ఆ కూడలితో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలోనూ గట్టి భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. మెయిన్ రోడ్డు నుంచి జగన్నాథపురం వరకు రాత్రి వేళల్లో రహదారి ఖాళీగా ఉండటంతో మితిమీరిన వేగంతో వాహనాలను నడిపే అవకాశం ఉండటంతో ఇనుప బోర్డులు, ప్లాస్టిక్ కోన్ల రూపంలో వేగనిరోధకాలను ఏర్పాటు చేయనున్నట్లు నగర ట్రాఫిక్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ తెలిపారు. సమస్యాత్మక, సున్నిత ప్రాంతాలతో పాటు గుర్తించిన హోటళ్ల వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేయనున్నట్లు డీఎస్పీ రవివర్మ తెలిపారు. రణగొణ ధ్వనులు, మహిళలు, యువతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నగరంలో అన్ని ప్రాంతాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేడుకల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు, మత్తుమందుల వాడకం చేపడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

పోలీస్ సాయం అవసరమైతే...

ప్రజలు పోలీస్ సహాయం కోసం 100 నంబరుతో పాటు

ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్	94407 96539
రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్	94407 96541
మూడో పట్టణ పోలీస్ స్టేషన్	94407 96542
పోర్టు పోలీస్ స్టేషన్	94407 96543

ఈ నంబర్లకు ఫోన్ చేయవచ్చును.


మంటలను అదుపు చేసే ప్రక్రియను వివరిస్తున్న అధికారులు

అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖ...

అగ్నిప్రమాద నియంత్రణ మార్గదర్శకాలను జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సీహెచ్ రత్నబాబు, ఎస్ఎఫ్‌వో రాజాల బృందం వివిధ హోటళ్లు, రెస్టారెంట్లు, మాళ్లకు అందించింది. డీఎఫ్‌వో, ఎస్ఎఫ్‌వో ఆధ్వర్యంలోని బృందం శనివారంనగరంలో వేడుకలకు సన్నద్ధమవుతున్న హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లకు వెళ్లి ప్రమాదం చోటు చేసుకుంటే చేపట్టవలసిన తక్షణ చర్యలపై ప్రత్యేక శిక్షణనిచ్చింది. వేడుక జరిగే ప్రాంతానికి కనీసం నాలుగు నుంచి ఆరు బయటకు వెళ్లే ద్వారాలను ఏర్పాటు చేయాలని డీఎఫ్‌వో రత్నబాబు సూచించారు.

- మద్యం దుకాణాలు రాత్రి 12 గంటలకు, బార్లు రాత్రి ఒంటి గంటలకు మూసివేయాలని నిర్వాహకులకు మద్య నియంత్రణ అధికారులు సూచించారు.
- ఆరుబయట బాణసంచా నిషేధించారు. బైక్ రేసుంగులు, మోటార్ సైకిల్ ర్యాలీలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టనున్నారు.
- పోలీస్ శాఖలో కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారులు సభ్యులుగా 28 పెట్రోలింగ్ పార్టీలు ఏర్పాటు చేశారు.
- నగరవ్యాప్తంగా మొత్తం 20 పోలీస్ పికెట్లను ఏర్పాటు చేయనున్నారు.
- రాత్రి ఒంటి గంట వరకు మాత్రమే సంబరాలకు అనుమతిస్తామని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు.

అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటే...

101, 99899 91056, 99637 26854, 0884-2376058, 2374571 నంబర్లకు సమాచారాన్ని అందించాలి.

మద్య నియంత్రణ, అబ్కారీ శాఖ...

నూతన సంవత్సర వేడుకల్లో జోరుగా సాగే మద్యం అమ్మకాలపై మద్య నియంత్రణ, అబ్కారీ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని శాఖ పర్యవేక్షణాధికారి పి.రామచంద్రరావు తెలిపారు. సాధారణ సమయాల కంటే రెండు గంటలు అదనంగా మద్యం దుకాణాలు, బార్లు తెరిచి ఉంచేందుకు అనుమతినిచ్చామన్నారు.



భారత ఆహార సంస్థ
జిల్లా కార్యాలయం, కాకినాడ

లేఖ నెం. Genl.32(1)/MISC/MDKKD/ Canteen/HK తేది: 31-12-2017

టెండర్ ఆహ్వాన ప్రకటన

భారత ఆహార సంస్థ, కాకినాడ, మెయిన్‌డిపో ఆవరణలో గల క్యాంటీన్ అద్దెకు తీసుకొని నిర్వహించుటకై ఔత్సాహికులైన, క్యాంటీన్ నిర్వహణలో అనుభవం గల వ్యక్తులు మరియు సంస్థల నుండి భారత ఆహార సంస్థ, జిల్లా కార్యాలయం కాకినాడ వారు సీల్డు టెండర్లను ఆహ్వానిస్తున్నారు. ఎఫ్.సి.ఐ. కార్యాలయంలో టెండర్ దాఖలు పరచవలసిన ఆఖరి తేది 08-01-2018. టెండర్లు తెరచు తేది: 11-01-2018. మరిన్ని వివరములకు ఎఫ్.సి.ఐ. జిల్లా కార్యాలయం కాకినాడ వారిని నిర్ణీత పనివేళల్లో (10 AM to 5 PM) సంప్రదించగలరు. Ph: 0884-2362129

సం/- **ఏరియా మేనేజర్,** జిల్లా కార్యాలయం, కాకినాడ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మెయిన్‌బ్రాంచ్, బాలాజీచెరువు, దేవాలయం వీధి, కాకినాడ
తూర్పుగోదావరి జిల్లా, ఫోన్: 0884-2376140

బంగారు నగల వేలం ప్రకటన


మా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాకినాడ మెయిన్ బ్రాంచ్, కాకినాడ నందు దిగువ తెలియజేసిన వ్యక్తుల తాలూకు బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణం పొందియున్నారు. తేది 31-08-2017 నాటికి గడువు తీరినప్పటికీ/నిరర్థక ఆస్తులుగా ప్రకటింపబడినప్పటికీ ఋణం తీసుకున్న ఖాతాదారులు మిగులు వడ్డీతో సహా మొత్తం చెల్లించనందున వారు తాకట్టు ఉంచిన బంగారు నగలు తేది 23-1-2018 ఉ॥ 11 గం॥ నుండి బ్యాంక్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును.

వ.	ఖాతాదారుని పేరు చిరునామా	ఖాతా సంఖ్య	నికరం
1.	సిద్దా సుధీర్‌కుమార్, రామకృష్ణారావుపేట, కాకినాడ	328406540068265	155
2	గుడ్ల శ్రీనివాసరెడ్డి, గంజామ్ వారివీధి, వార్ఫ్‌రోడ్, కాకినాడ	328406540067959	5

వేలం నిబంధనలు: 1) వేలంలో పాల్గొను వ్యక్తులు రూ.10,000/- ధరావతు సొమ్ము బ్యాంక్‌లో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చు. 2) పై నగలను వేలం తేదీ నాటికి ఉన్నటువంటి బంగారు ధరను బట్టి రిజర్వు ధర నిర్ణయించబడును. 3) వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ, పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంక్ బాధ్యత వహించదు. 4) ఏ కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంక్ వారికి సర్వహక్కులు కలిగియున్నవి. 5) వేలంలో పాల్గొను పాటదారులు పాటపాడుకొన్న వెంటనే సొమ్ము మొత్తం చెల్లించి వస్తువులను తీసుకొనవలెను. అట్లు చెల్లించనిచో ధరావతు సొమ్ము జప్తు చేయబడును. 6) బ్యాంక్ సంతృప్తి మేరకు KYC Document తప్పనిసరిగా సమర్పించవలెను. 7) ఇతర వివరములకు బ్రాంచి మేనేజర్‌ను సంప్రదించవలెను.

Dt: 30-12-2017.
Kakinada.

మెయిన్‌బ్రాంచ్ మేనేజర్, బాలాజీచెరువు
దేవాలయం వీధి, కాకినాడ



కాకినాడ నగరం

10న తెదేపా జిల్లా కార్యాలయం ప్రారంభం

కాకినాడ నగరం: కాకినాడ కచ్చేరిపేటలో నూతనంగా నిర్మించిన తెదేపా జిల్లా కార్యాలయ భవనాన్ని జనవరి 10న సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు సూచన ప్రాయంగా తెలిపారు. ఇందుకు సీఎం పర్యటన అధికారికంగా ఖరారు కావాల్సి ఉందన్నారు. శరవేగంగా జరుగుతున్న భవన నిర్మాణ తుది పనులను పార్టీ నాయకులతో కలిసి శనివారం రాంబాబు పరిశీలించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ విగ్రహ పనులను ఆయన పరిశీలించారు. లోపల సమావేశపు హాలు, ఆయా విభాగాల ఛాంబర్లు, డైనింగ్ హాలు, మీడియా గది, తదితర విభాగాలను రాంబాబు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరిలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు రానున్న సీఎంతో తెదేపా జిల్లా కార్యాలయ భవనాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. నామన వెంట పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొత్త ఏడాదికి మద్యం లేకుండా స్వాగతం

గాంధీనగర్, న్యూస్‌టుడే: ప్రపంచమంతా సంతోషంగా ఆహ్వానించే నూతన సంవత్సరాన్ని మద్యం లేకుండా స్వాగతించాలని జనవిజ్ఞాన వేదిక(జవివే) నేతలు పిలుపునిచ్చారు. శనివారం జవివే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెఎంఎంఆర్ ప్రసాద్, కేవీవీ సత్యనారాయణల నేతృత్వంలో భానుగుడి సెంటర్‌లో మానవహారం, ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జవివే నేత పి.చిరంజీవినికుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందన్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వీటిలో ఎక్కువగా యువత ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. నూతన సంవత్సరానికి కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సంతోషంగా స్వాగతం పలకాలని జవివే ఆకాంక్షిస్తుందన్నారు. యువత తమ జీవిత లక్ష్యాన్ని సాధించడంలో సంవత్సర ప్రణాళిక రూపొందించుకోవడానికి నూతన సంవత్సర ప్రారంభం ఉపయోగపడాలన్నారు. జవివే జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలపై జవివే అనేక రూపాల్లో పోరాడుతోందన్నారు.



నూతన సంవత్సరానికి మద్యం లేకుండా స్వాగతం పలకాలని కోరుతూ జవివే ఆధ్వర్యంలో ఎగుర వేస్తున్న బెలూన్లు

విద్యార్థులు వ్యాపారంలోనూ రాణించారు...

భానుగుడిసెంటర్: విద్యాంజలి స్కూల్లో బిజ్‌టాక్, బిజినెస్ టాక్టిక్స్ 'ద జువెనెల్ షో' శనివారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ మేయరు కె.సత్తిబాబు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో సృజన వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఏడో తరగతి, ఎనిమిదో తరగతి విద్యార్థులు నేర్చుకునే అంశాలకు సంబంధించిన బిజ్‌టాక్ పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్కూలు సెక్రటరీ వి.సంధ్య తెలిపారు. స్టేషనరీ, విద్యార్థులు తయారు చేసిన గ్రీటింగ్స్, క్యారీ బ్యాగ్‌లతో చేసిన ఏకో ఫ్రెండ్లీ ఫ్లవర్స్, పూలు, పండ్ల మొక్కల నర్సరీ, మెహందీ, నెయిల్ ఆర్ట్సు, క్రాఫ్ట్స్, స్కిల్ గేమ్స్, హెల్త్‌చెకప్‌లో బీపీ, బరువు, పల్స్ చూడటం, స్వీట్స్ ప్రదర్శన, అమ్మకం తదితర 23 స్టాల్స్ నిర్వహించారు. విద్యార్థులే స్వయంగా కొనుగోలు, అమ్మకాలు నిర్వహించారు.

బాలసదన్‌కు వాషింగ్ మెషిన్ బహూకరణ

గాంధీనగర్: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని రవీంద్రభారతి పాఠశాల(అశోక్‌నగర్) విద్యార్థులు భానుగుడిసెంటర్‌లో గల బాలసదన్‌లో వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా బాలసదన్‌లో గల చిన్నారులతో కేక్‌ను కట్‌చేయించి, పాటలు, పద్యాలను ఆలపించారు. బాలల అవసరాలకు ఉపయోగపడేలా వాషింగ్‌మెషిన్‌ను బహూకరించారు.

జన్మభూమిని విజయవంతం చేయండి: ఎమ్మెల్యే

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి 12 వరకూ జరిగే జన్మభూమి గ్రామ సభలను విజయవంతం చేయాలని అధికారులను ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు కోరారు. నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో శనివారం జన్మభూమి నోడల్ అధికారులు, ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ నాలుగో విడత జన్మభూమిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ప్రజలకు ప్రయోజనకరంగా ఉండేలా ఈ సభలను నిర్వహించాలని ఆదేశించిందన్నారు. సామాజిక పింఛన్ల మంజూరు, కొత్త రేషన్ కార్డుల జారీ, తదితర సంక్షేమ కార్యక్రమాలను జన్మభూమి సభలలో అందించటం జరుగుతుందని వనమాడి వివరించారు. జన్మభూమి గ్రాస భలను ఎటువంటి ఇబ్బందుల్లేకుండా సజావుగా జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ సుంకర పావని, కమిషనర్ కె.శివపార్వతి, అర్బన్ తహసిల్దార్ బాలసుబ్రహ్మణ్యం, ఎంహెచ్‌వో అనంతకుమార్, టీపీఆర్‌వో భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతి

కాకినాడ క్రైం: కాకినాడ బాలాజీ చెరువు కూడలి సమీపంలో ఓ మద్యం దుకాణం ఎదురుగా రోడ్డుపై వ్యక్తి మృతి చెందాడు. కుటుంబసభ్యులకు సమాచారం తెలియడంతో వారు వచ్చి మృతదేహాన్ని తీసుకెళ్లారు. మద్య నియంత్రణ శాఖ అధికారులు తెలిపిన వివరాల మేరకు... నగరానికి చెందిన 40 ఏళ్ల వ్యక్తి బాలాజీ చెరువు కూడలిలో ఓ మద్యం దుకాణంలో శనివారం రాత్రి మద్యం తాగాడు. అనారోగ్యంతో ఉన్న అతడికి ఫిట్స్ వ్యాధి ఉండటంతో మృత్యువాత పడ్డాడని కుటుంబసభ్యులు చెబుతున్నారు. మద్యం తాగిన అనంతరం రోడ్డు దాటి అవతలి వైపునకు వెళ్లగా ఫిట్స్ వచ్చిందని, తక్షణ వైద్య సేవలు అందక మృత్యువాత పడ్డాడని కుటుంబసభ్యులు అధికారులకు తెలిపారు. ఈ ఘటనపై ఎటువంటి కేసు నమోదు కాలేదని ఒకటో పట్టణ పోలీసులు చెప్పారు.

రిజర్వు పోలీస్ క్వార్టర్స్‌ను సందర్శించిన ఎస్పీ

కాకినాడ క్రైం: పోలీస్ సంక్షేమ కార్యాక్రమాల అమలులో భాగంగా జిల్లా ఎస్పీ విశాల్ గున్ని శనివారం భానుగుడి కూడలిలోని పోలీస్ క్వార్టర్స్‌ను సందర్శించారు. నివాస సముదాలలోని సమస్యలను తెలుసుకున్నారు. పరిష్కరించాలని ఆర్ఐని ఆదేశించారు. పాక్షికంగా పాడైన భవనాల మరమ్మతులను చేపట్టాలన్నారు.



నివాసితుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ విశాల్‌గున్ని

రాజకీయ ఒత్తిళ్లు తీసుకు వస్తే చర్యలు

అంతర్గత బదిలీల విషయంలో ఈవో ఆదేశాలు

అన్నవరం, న్యూస్‌టుడే : దేవస్థానంలో పనిచేసే ఉద్యోగులకు కాస్తంత రాజకీయ పలుకుబడి ఉంటే చాలు, వారికి నచ్చిన విభాగంలో నియామకం చేయించుకునే విధంగా అధికారులపై రాజకీయంగా ఒత్తిడి తీసుకువస్తూ కాలం వెలిబుచ్చుతున్నారు. ఇది కొన్ని సందర్భాల్లో అధికారులకు తలనొప్పిగా మారింది. అంతర్గత బదిలీల విషయంలో కార్యాలయానికి ఎవరైనా రాజకీయ ఒత్తిళ్లు తీసుకువస్తే సీసీఏ రూల్స్ ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఉద్యోగులకు ఈవో ఆదేశాలు జారీచేశారు. ఈవో బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా వివిధ వసతి సముదాయాలు, ప్రసాదం కౌంటర్లు, ఇతర విభాగాల్లో పని చేస్తున్న సుమారు 63 మంది దిగువ స్థాయి సిబ్బందిని అంతర్గత బదిలీలు చేస్తూ ఆదేశాలిచ్చారు. పరిపాలనా సౌలభ్యంలో భాగంగా ప్రతి మూడునెలలకోసారి రొటేషన్ పద్ధతిలో అంతర్గత బదిలీలు చేస్తామని పేర్కొనడంపై దేవస్థానంలో చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా మిగిలిన కేడర్లలోని ఉద్యోగులను కూడా విభాగాల మార్పులు చేయడానికి కసరత్తు చేస్తున్నారని తెలుస్తోంది.

నేడు ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపికలు

భానుగుడి సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు జిల్లాస్థాయి సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారుల జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా నిర్వాహక కార్యదర్శి సేరా గంగాధరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను జనవరి 3, 4 తేదీల్లో విజయవాడ మైనవరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

'మతమార్పిడులను నిరోధించాలి'

అన్నవరం, న్యూస్‌టుడే : మతమార్పిడులను నిరోధించాలని, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల సంఖ్యను పెంచే ప్రయత్నం చేయాలని పరిషత్ అఖిల భారత సహకార్యదర్శి సత్యంజీ సూచించారు. రాజమహేంద్రవరం విభాగ్‌లోని విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలకు ప్రశిక్షణ తరగతులు అన్నవరంలోని పంపా సత్రంలో శనివారం ప్రారంభమయ్యాయి. రెండ్రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు వక్తలు పరిషత్ స్థాపనా పరిస్థితులు, లక్ష్యాలను కార్యకర్తలకు వివరించారు. సత్యంజీ మాట్లాడారు. సత్సంగాల నిర్వహణ ఆవశ్యకత, విధానాన్ని ప్రాంత సహ సత్సంగ్ ప్రముఖ్ చిక్కం సత్యనారాయణ వివరించారు. కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి అప్పాజీ, తిరుపతిరావు, ఉదయభాస్కర్, రామానుజాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 1:30, సా. 6:30, రా. 08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవి (ఉ. 9:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగమహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 º, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 º, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360º, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360º, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360º, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360º, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం–3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

Star Movies: **ఉదయం:** 06-16 పెర్సి జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

PIX: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, **రాత్రి:** 09-14 లూపి, 11-00 హిట్స్.

StarGOLD: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, **మధ్యాహ్నం:** 01-35 హౌజ్‌ఫుల్ 2, **సాయంత్రం:** 05-00 సన్ ఆఫ్ సర్దార్, **రాత్రి:** 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వేరుశనగలో తిక్కా ఆకుమచ్చ తెగులు నివారణ
2. నాణ్యమైన బెల్లం తయారీ - అధిక బెల్లందిగుబడికి సూచనలు
3. పాలీహౌస్‌లో చామంతి సాగుతో లాభాలు పొందుతున్న రైతు దంపతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

టొమాటోలో నులిపురుగుల నివారణ: డైకోఫాల్ 2 మి.లీ. నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే వ్యాధి కారకాలను నియంత్రించేందుకు.. నేలను ఒక నెల ముందు 37 శాతం ఫార్మాల్డిహైడ్‌తో సూక్ష్మజీవి రహితం (స్టెరిలైజేషన్) చేయాలి. మొజాయిక్ వైరస్ బారిన పడిన మొక్కలను వెంటనే పీకి కాల్చి వేయాలి.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వ్యవసాయ పరిజ్ఞానం - క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
   ఎ) మాంగనీసు బి) బోరాన్
   సి) సోడియం డి) సున్నం
2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
   ఎ) పంటల సాగుకు అవసరమైనవి
   బి) పునరుత్పత్తి చేయలేనివి
   సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు
3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
   ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
   సి) అనంతపురం డి) జోధ్‌పూర్
4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
   ఎ) వేసవి లోతు దుక్కులు చేసి రెండు, మూడు సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంటమార్పిడి చేయాలి సి) లోతు దుక్కులు చేయాలి డి) పంట విరామం పాటించాలి
5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
   ఎ) బయో అక్క్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్ డి) బయోమ్యాగ్నిఫికేషన్
6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం ఏది?
   ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు
   బి) డిసెంబరు నుండి జనవరి
   సి) జనవరి నుండి మార్చి డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు
7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
   ఎ) వర్షాకాలం బి) మాఘీ పంట కాలం
   సి) చలి కాలం డి) వేసవి కాలము
8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
   ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం
9. అగాకర జాతి మొక్కల వ్యాప్తి ప్రత్యుత్పత్తి ఎలా చేస్తారు?
   ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా డి) వీలును బట్టి అన్ని విధానాలలో
10. వేసవి పొద్దుతిరుగుడు పంటలో ముదురు ఆకులు లేత ఆకుపచ్చరంగులోఉండి– మచ్చలుఏర్పడితే సూక్ష్మ పోషక ధాతువు లోపాన్ని సూచిస్తుంది?
   ఎ) యశదం బి) మాలిబ్డినం
   సి) బోరాన్ డి) సున్నం
11. ఆపిల్ బేర్ ప్రవర్ధనం ఎలా చేస్తారు?
   ఎ) మొగ్గంట్ల ద్వారా బి) ఛేదనములు (కట్టింగ్స్) సి) విత్తనముల ద్వారా డి) వేర్లద్వారా

సమాధానాలు:
1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి 6) బి 7) డి 8) బి 9) డి 10) బి 11) ఎ

– కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

రబీ మొక్కజొన్న సాగులో మెలకువలు



జిల్లాలోని మెట్ట మండలాల్లో ఈ రబీలో దాదాపు 50 వేల హెక్టార్లలో మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. అక్టోబరు నుంచి జనవరి రెండో వారం వరకు విత్తుతారని పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ పిజి.బుజ్జిబాబు తెలిపారు. మొక్కజొన్న విత్తే సమయంలో, పంటదశలో పాటించాల్సిన మెలకువలను వివరించారు.

సాధారణ రకానికి 7 కిలోలు, పాప్‌కార్న్ మాధురి రకాలకు 4 కిలోల విత్తనాలు విత్తనశుద్ధి చేసి ఎకరాలో విత్తాలి. 48 కిలోలు నత్రజని, 24 కిలోలు భాస్వరం, 20 కిలోలు పొటాష్‌ను ఎకరా పైరుకు వెయ్యాలి. పంట 45 రోజులప్పుడు కల్టివేటర్‌తో అంతరకృషి చేసి ఆ తర్వాత బోదె నాగలితో సాలు చేసుకోవాలి. రబీలో చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి.

★ **గులాబీరంగు పురుగు:** ఇది పత్రహరితాన్ని తినేస్తుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ గుళికలు ఎకరాకు మూడు కిలోలు వాడాలి.

★ **రసంపీల్చే పురుగులు:** 30 రోజులు పైబడిన పైరులో నల్లి, పేనుబంక పురుగు ఆశిస్తాయి. పంట ఎదిగే భాగం నుంచి ఇవి రసాన్ని పీల్చేస్తాయి. వీటి నివారణకు డైమిథోయేట్ లేదా మోనోక్రోటోఫాస్ 2 మి.లీ., నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.

★ **ఆకుమాడు తెగులు:** ఇది ఆశించిన ఆకులపై మచ్చలు కనిపిస్తాయి. నివారణకు 2.5 గ్రా. మాంకోజెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

★ **మసికుళ్లు:** నివారణకు.. పుష్పించే దశ నుంచి పంటకు నీటిఎద్దడి రాకుండా చూడాలి. పూతదశలో ముందుగా పొడతెగులు ఆశిస్తుంది. దీని నివారణకు.. ఒక గ్రాము కార్బెండిజమ్, లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాలి.

★ కండెపైగల పొరలు విడిపోయి గింజ మొదట్లో నల్లటి చారికలకు ఏర్పడటం పంట పరిపక్వతకు సూచన. ఈ దశలో కండెలను మొక్కల నుంచి వేరు చేసి 3, 4 రోజులు ఎండలో ఆరబెట్టాలి. తర్వాత విత్తనాలను యంత్రం సహాయంతో ఒలుచుకుంటే మేలు.

– న్యూస్‌టుడే, చింతలపూడి (ప.గో.జిల్లా)

వ్యక్తిత్వంతోనే వైద్యుల రాణింపు: డాక్టర్ కర్రి రామారెడ్డి



తనకు లభించిన జాతీయస్థాయి పురస్కారం 'డాక్టర్ ఆర్యేమెండా'ను చూపుతున్న కర్రి రామారెడ్డి.

రాజమహేంద్రవరం నగరం: గతంలో వైద్యులను భగవంతులుగా భావించేవారని, సామాజిక పరిస్థితుల్లో మార్పురావడంతో డబ్బులు ఇస్తున్నాం వైద్యం చేస్తున్నారనే భావన రోగుల్లో పెరుగుతోందని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ కర్రి రామారెడ్డి అన్నారు. నిత్యవిద్యార్థిగా పేరుగాంచిన ఆయన ఇటీవల ముంబాయిలో మరో జాతీయస్థాయి పురస్కారం 'డాక్టర్ ఆర్యేమెండా'ను అందుకున్న సందర్భంగా శనివారం పలువురు వైద్యులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రూపొందిస్తున్న నూతన చట్టాల వల్ల వైద్యులకు ఇబ్బందులు తప్పవన్నారు. అయితే ఈ పరిస్థితుల్లో వ్యక్తిత్వం పెంపొందించుకోవడం ద్వారా వారు రాణించగలరని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యుడికి, రోగికి ఉండాల్సిన సంబంధాలు అనే అంశంపై ప్రసంగ పాఠాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ గన్ని భాస్కరరావు, భారతవైద్య మండలి నగర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వేలూరి రామచంద్ర, డాక్టర్ గురుప్రసాద్, పి.వి.ఎస్.కృష్ణారావు, ఫణి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అటవీ వైశాల్యాన్ని 50 శాతానికి పెంచేందుకు చర్యలు

లాలాచెరువు(రాజానగరం): రాష్ట్రంలో ప్రస్తుతం 22.4గా ఉన్న అటవీ వైశాల్యాన్ని 50 శాతానికి పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి పి.మల్లికార్జునరావు అన్నారు. లాలాచెరువు ప్రాంతీయ అటవీ పరిశోధన కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి రేంజ్‌లో ఒక కొండను గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. కొత్త అడవిని తయారు చేయడం కోసం పాత అడవిని నాశనం చేయకూడదన్నారు. అడవిని అభివృద్ధి చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి సలహాలు తీసుకుంటామన్నారు. లాలాచెరువులోని ఫారెస్ట్ అకాడమీకి సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

ద్విచక్రవాహనాల అపహరణ కేసులో నిందితుల అరెస్టు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం, పామర్రు తదితర పోలీసుస్టేషన్ల పరిధులలో మోటారువాహనాల కేసులో నిందితులైన అయిదుగురిని అరెస్టుచేసి వారి నుంచి 22 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ జె.వి.సంతోష్ తెలిపారు. ఆయన శనివారం రామచంద్రపురం పోలీసుస్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరప మండలం వడ్డిపాలెం గ్రామానికి చెందిన దడాల వేణు, దడాల సత్యనారాయణ(సతీష్), జి.భావవరంలోని రెడ్డ లోవరాజు(బుజ్జి), వేళంగికి చెందిన సోడదాసుల రవీంద్ర ప్రసాద్(బుజ్జి), రాయవరం మండలం పసలపూడిలోని కర్రి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి(ప్రవీణ్)లను అరెస్టు చేశామన్నారు. వారి నుంచి రామచంద్రపురం పోలీసుస్టేషన్ పరిధిలో అయిదు, ద్రాక్షారామ పోలీసుస్టేషన్ పరిధిలో అయిదు, పామర్రు పోలీసుస్టేషన్ పరిధిలో రెండు, కాకినాడ స్టేషన్ పరిధిలో ఆరు,



పోలీసుస్టేషన్ ఎదుట నిందితులు, బైక్‌లను చూపిస్తున్న డీఎస్పీ, సీఐ తదితరులు

రాయవరం స్టేషన్ పరిధిలో ఒకటితోపాటు ఇంకా వివరాలు తెలియని మరో మూడు మోటారు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. సీఐ కె.శ్రీధర్‌కుమార్ ఆధ్వర్యంలో క్రైమ్ పోలీసులు సుబ్బారావు, లోవరాజు, శేఖర్‌లు ఎంతో చాకచక్యంగా నిందితులను అరెస్టు చేశారంటూ వారిని డీఎస్పీ సంతోష్ అభినందించారు. ఇలా ఉండగా రామచంద్రపురంలోని సూర్యానగర్ మోడరన్ విద్యాసంస్థల్లో హడావుడిగా పరీక్షలు రాసి వచ్చే వారిని అదను చూసి సెల్‌ఫోన్లు కాజేసే వానపల్లి బ్రహ్మేశ్వరరావు(28)ను శనివారం అరెస్టు చేసినట్లు రామచంద్రపురం సీఐ కె.శ్రీధర్‌కుమార్ తెలిపారు. అతడి నుంచి రూ. లక్ష విలువజేసే యాపిల్ ఐఫోన్-7, యాపిల్ ఐఫోన్-5 రెండు ఫోన్లను స్వాధీనపరచుకున్నామన్నారు. పరీక్ష రాసే కంగారులో ఉన్న వారిని ఎంచుకుని మరీ సెల్‌ఫోన్లు అపహరిస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులు, పరీక్ష రాసే అభ్యర్థులు ఆదమరచి ఉండొద్దని సీఐ పేర్కొన్నారు.

రవిచంద్రను కలిసిన ఏపీఎన్జీవోలు

కాకినాడ కలెక్టరేట్: రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి ముద్దాడ రవిచంద్రను శనివారం కాకినాడలో ఏపీఎన్జీవో సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఉద్యోగులకు రావాల్సిన పదో వేతన సవరణ బకాయిలు, రెండు డీఏలపై చర్చించారు. త్వరగా వీటిని విడుదల చేయటానికి కృషి చేయాలని కోరారు. ఆయనను కలిసిన వారిలో ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్ ఉన్నారు.

ఆధునిక హంగులతో పేదలకు పక్కాగృహాలు: మంత్రి నారాయణ

పెద్దాపురం, న్యూస్‌టుడే: ఆధునిక హంగులతో పేదలకు పక్కాగృహాలు నిర్మించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని, దీనికనుగుణంగానే ఎంత వ్యయమైనా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణాలు చేపడుతున్నామని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. పెద్దాపురం మున్సిపల్ పరిధిలోని వాలుతిమ్మాపురం రహదారిలో నిర్మిస్తున్న జీప్లస్-3 ప్రధానమంత్రి ఆవాజ్ యోజన గృహసముదాయాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 110 పురపాలక సంఘాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. పురపాలక సంఘాల కమిషనర్లను కూడా ఇతర రాష్ట్రాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రారంభించిన భవనాలను చూసి రమ్మని పంపించామన్నారు. 2005 కాంగ్రెస్ హయాంలో ప్రారంభించి మధ్యలో వదిలేసిన గృహసముదాయాలకు నిధులు వెచ్చించి ఇప్పుడు పూర్తి చేస్తున్నామన్నారు. పెద్దాపురం పట్టణ చరిత్రలో 4వేల 169 ఇళ్లు నిర్మించడం ఇదే ప్రథమమన్నారు. ఏప్రిల్



సభలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

నాటికి లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇళ్లను మంత్రి స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు, వైస్ ఛైర్మన్ కొరిపూరి రాజు, ఏపీటిక్కో ఎస్ఈ వెంకటేశ్వరరావు, పట్టణ ప్రణాళిక విభాగం ఆర్డీ సాయిబాబా, ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

అదనపు భూముల సేకరణ

వివిధ మున్సిపాల్టీల్లో పట్టణ గృహనిర్మాణాలు చేపట్టే ప్రాంతాల్లో గృహాల విస్తీరణం కోసం అదనంగా 5 నుంచి 10 ఎకరాల భూములు సేకరించాలని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం పెద్దాపురం మున్సిపల్ ఛైర్మన్ స్వగృహంలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పతో కలిసి జిల్లాలో అమలు జరుగుతున్న గృహనిర్మాణాలపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధంగా అదనపు భూములు సేకరించడం ద్వారా భవిష్యతులో నిర్మించబోయే అదనపు గృహాలకు ఈ భూములను వినియోగించవచ్చున్నారు. కాకినాడ నగరంలో గృహనిర్మాణ పథకాన్ని వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ శివపార్వతిని ఆదేశించారు. కాకినాడ నగరానికి తొలివిడతగా 4,600 గృహాలు మంజూరయ్యాయన్నారు. స్మార్ట్‌సిటీగా రూపొందనున్న కాకినాడలో ఈ పనులు చురుగ్గా సాగాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు, ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, ఆర్డీ సాయిశ్రీకాంత్, పట్టణ ప్రణాళిక విభాగం ఆర్డీ సాయిబాబా, మున్సిపల్ కమిషనర్ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఖనిజంపై ఖద్దరు కన్ను

(మొదటి పేజీ తరువాయి) లీజు మంజూరు చేశారు. ఇది అటవీ భూమి కాదంటూ పేర్కొంటూ వచ్చిన సర్వే, రెవెన్యూ, గనులు శాఖలు, ఐటీడీఏ అధికారులు లాటరైట్ తవ్వకాలకు నిరభ్యంతర పత్రం ఇచ్చేశారు. దీనిపై అటవీ శాఖ ఉన్నతాధికారులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తవ్విన ఖనిజాన్ని తరలించేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో సొసైటీ నిర్వాహకులు దీనిపై కోర్టును ఆశ్రయించారు. అయినా అటవీ శాఖ తమ వాదనకు కట్టుబడి ఉండడంతో కోర్టు ఆదేశంతో ఈ విషయంపై విచారణకు సీసీఎల్ఏ, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వేకి బృందాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు వారు వేరువేరుగా నివేదికలు ఇవ్వగా వీటిని పరిశీలించిన జేసీ ఇది బినామీలకు సంబంధించిన వ్యవహారమని తన నివేదికలో పేర్కొన్నారు. అటవీ శాఖ నుంచి పరిగణనలోకి తీసుకోవాల్సిన అభ్యంతరాలు ఉన్నాయంటూ పొందుపరిచారు. మరో వైపు అటవీ శాఖ అధికారులు మాత్రం ఈ భూములు అటవీ సంరక్షణ చట్టం పరిధిలోకే వస్తాయని స్పష్టీకరిస్తూ నివేదికలో పేర్కొన్నారు.

మళ్లీ విచారణ

జేసీ ఇచ్చిన నివేదికను పరిశీలించిన సీసీఎల్ఏ దీనిపై మరోసారి విచారణ చేపట్టాలని సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో లీజుకు పొందిన భూమి రెవెన్యూ శాఖకు చెందినదిగా చిత్రీకరించేందుకు సొసైటీకి బినామీగా ఉన్న ప్రజాప్రతినిధి ఉన్నతాధికారులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. ఈ భూమి అటవీ శాఖకు చెందినది కాదు అని నివేదికను తయారు చేయించేందుకు ఆ ప్రజాప్రతినిధి పలు రూపాల్లో ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. గతంలోనే లీజుకు పొందిన ఈ భూమిలో లాటరైట్ తవ్వకాలకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం ఇవ్వడంపై అటవీ శాఖ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఎన్‌వోసీ ఇచ్చినా దానికి సంబంధించి సమాచారాన్ని తమ కార్యాలయానికి అసలు తెలియజేయలేదని కాకినాడ డీఎఫ్‌వో తన నివేదికలో పేర్కొన్నారు. గిరిజనుల ముసుగులో ఇతరులు మైనింగ్ కార్యక్రమాలు చేపడుతుండడం వల్ల లాటరైట్ నిక్షేపాల వెలికితీతకు తుది అనుమతి ఇవ్వవద్దని రంపచోడవరం సబ్‌కలెక్టర్ తన నివేదికలో పేర్కొన్నారు. డీఎఫ్‌వో నందని సలారియా ఇచ్చిన నివేదికలో మైనింగ్ కోసం కేటాయించిన సర్వే నంబరు 37, 38లో ఉన్న 40 ఎకరాల భూములు అటవీ చట్టం పరిధిలోకే వస్తాయని స్పష్టీకరించారు. మైనింగ్‌కు అడ్డు తగులుతున్న తమ సిబ్బందిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని నివేదికలో పేర్కొనడం గమనార్హం.

వస్తున్నారు.. వారధులు

● ప్రభుత్వ పథకాల అమల్లో లోటుపాట్ల గుర్తింపే లక్ష్యం

● ప్రతి 35 కుటుంబాలకు ఒక 'సాధికార మిత్ర'

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరం

ప్రభుత్వ అధికారుల నుంచి పనులు చేయించుకోవడం ప్రజల హక్కు. తొందరగా తమ పనులు అవ్వాలనో, నిబంధనలు పాటించకపోయినా అధికారులు ఇబ్బందులు పెట్టకూడదనే నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయంలో ప్రతి పనికీ ఒకరేటు అనే దృక్పథం ఏర్పడింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి టోల్‌ఫ్రీ నంబరు 1100ను ప్రవేశపెట్టింది. తాజాగా 'సాధికార మిత్ర' పేరుతో ప్రభుత్వం ప్రతి 35 కుటుంబాలకు ఒకరిని నియమించింది. ఈ నేపథ్యంలో వారి విధులు, జిల్లాలో ఎంతమంది ఉన్నారు తదితర వివరాలతో 'న్యూస్‌టుడే' కథనం.



రాజమహేంద్రవరం కాయర్‌బోర్డులో జరుగుతున్న శిక్షణలో పాల్గొన్న 'సాధికార మిత్ర'లు(దాచిన చిత్రం)



సాధికార మిత్రకు వివరాల నమోదుకు అందించిన పుస్తక ముఖచిత్రం

కనీస అర్హతలు

● సాధికార మిత్రగా గుర్తించడానికి కొన్ని కనీస అర్హతలను నిర్దేశించారు. విధిగా స్వయం సహాయక సభ్యురాలై ఉండాలి.

● సేవాభావం కలిగి నిస్వార్థంగా పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయడానికి ఆసక్తి కలిగి ఉండాలి.

● ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే స్వభావం కలిగి ఉండాలి. 35 సంవత్సరాల కన్నా తక్కువ వయసు,కనీసం 8వ తరగతి చదివిన విద్యార్హత, స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారికి ప్రాధాన్యం.

మహిళలే ఎందుకంటే

✦ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమల్లో పేదలకు అవసరమైన సమాచారం, సలహా సంప్రదింపులు అందించడానికి.

✦ పథకాలు అమలును దగ్గరగా గమనించి లోటుపాట్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం. కుటుంబంతో ముడిపడిన వ్యవహారం అయినందువల్ల మహిళలను ఇందులో భాగస్వాములను చేస్తున్నారు.

జిల్లా సమాచారం

■ జిల్లాలో సుమారు 17.50 లక్షల కుటుంబాలు ఉన్నాయి. సాధికార మిత్రకు ఎంపికైన డ్వాక్రా మహిళలు 50,475 మంది.

■ గ్రామీణ మండలాల నుంచి 39 వేలు, పట్టణ ప్రాంతాల నుంచి 11,475 మంది సేవలను అందించనున్నారు.


ఇవీ బాధ్యతలు

సాధికార మిత్రగా నియమితులైనవారు సంబంధిత క్లస్టర్‌లోని కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేయాలి. ప్రభుత్వ పథకాల అమల్లో ఉన్న లోపాలు, ప్రజల సమస్యలు గమనించి ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాల్‌సెంటర్ (టోల్‌ఫ్రీ నంబరు 1100)కు తెలియజేయాలి. వారికి రెండు పుస్తకాలను అందిస్తున్నారు. మొదటి పుస్తకంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు ఉంటాయి. రెండో పుస్తకంలో 35 కుటుంబాల వివరాలు, వారి సమస్యలను నమోదు చేస్తారు.

స్వయం సహాయక సభ్యురాలే ఈ మిత్ర

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి మాసపత్రిక వెలుగు ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతోందనేది ఆయనతోపాటు అధికార యంత్రాంగానికి ఓ నమ్మకం. ఈ నేపథ్యంలో స్వయం సహాయక సంఘాలకు చెందిన సభ్యులను 'సాధికార మిత్ర'లుగా నియమించి, వారికి ప్రభుత్వ పథకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ శిక్షణ తరగతులను జిల్లా వ్యాప్తంగా ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ప్రజాసాధికార సర్వే (ఎస్‌పీఎస్)లో నమోదైన వివరాల ఆధారంగా ప్రతి 35 కుటుంబాలను ఒక క్లస్టర్‌గా విభజించి సాధికార మిత్రను నియమిస్తున్నారు. ఉదాహరణకు ఒక గ్రామంలో 350 కుటుంబాలు ఉంటే ఆ గ్రామాన్ని 10 క్లస్టర్లుగా విభజిస్తారు.

అవగాహన అనంతరం సేవలు



జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక బృందాల నుంచి స్వచ్ఛందంగా సేవలందించే వారిని గుర్తించి సాధికార మిత్రలుగా నియమించాం. ప్రస్తుతం వారికి శిక్షణ అందిస్తున్నాం. ఈ నెల 31తో తరగతులు ముగుస్తాయి. జనవరిలో మొదటి వారం రోజులపాటు ప్రాయోగికంగా అవగాహన కల్పిస్తాం. అనంతరం వీరు తమ సేవలను ప్రారంభిస్తారు. ఇప్పటికే వారికి కావాల్సిన సామగ్రిని అందించాం. ఎప్పటికప్పుడు వీరి ప్రగతిని తెలుసుకుంటూ సూచనలను అందిస్తాం. పథకాల అమల్లో ఉన్న ఇబ్బందులు, ఇతర వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఈ విధానం సహాయపడుతుంది. **-ఎస్.మల్లిబాబు, ప్రాజెక్టు అధికారి, డీఆర్‌డీఏ**

మళ్లీ జన్మిస్తా...

భౌతికంగా లేకున్నా అవయవ దానంతో చిరంజీవే

న్యూస్‌టుడే, అమలాపురం



నక్కా రాజా (దాచిన చిత్రం)

అనేక అవయవాలతో కలిసిన అద్భుత నిర్మాణం మానవ దేహం.. దాన్ని గడ్డిపువ్వుతో పోల్చాడో కవి.. నిజమే.. ఆ దేహంలో ప్రాణమున్నంత వరకే విలువ.. ఆ తరువాత మట్టిలో కలిసిపోవాల్సిందే.. లేకుంటే కాలి బూడిదవ్వాల్సిందే.. అందివచ్చిన అధునాతన వైద్యవిజ్ఞానంతో జీవచ్ఛవంగా మారిన స్థితిలో మరికొందరు అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది.. అందుకు ముందుకొచ్చేవారిలోనే అంతులేని ఆవేదనను సైతం దిగమింగుకుని ధైర్యంగా నిర్ణయం తీసుకోగల సాహసం.. ఔదార్యం.. అన్నింటికంటే తమ బిడ్డను మరో నలుగురిలో చూసుకోగలమన్న నమ్మకం ఉండాలి.. అనేక అపోహలు, అనుమానాల నేపథ్యంలో కొంతకాలం క్రితం వరకు అవయవ దానానికి అంగీకరించకపోగా ఇప్పుడు చాలా మందిలో మార్పు వస్తోంది. దీనికి ఆలంబనగా అయినవారిని వదిలి అనంతలోకాలకు వెళ్లిపోయిన చిరంజీవుల ఆకాంక్ష పురిగొల్పుతోంది. వారిని అందరిమదిలో పునరుజ్జీవులుగా నిలుపుతోంది....

అమ్మా...నేను చనిపోతే అవయవదానం చేస్తా...

ఈ మాట తల్లిఎదుట ఆ కుమారుడు అన్నవెంటనే... అవేం మాటలురా.. ఇంకెప్పుడూ సరదాగానైనా అనబోకు... తల్లి ఆవేదనతో చిన్నపాటి మందలింపు... నిజమేనమ్మా.. మనం చనిపోయాక మన దేహం మట్టిలో కలిసిపోతుంది.. అది ఎవరికీ ఉపయోగం..? నేనే కాదు మా కళాశాలలో నాస్నేహితులను సైతం ఒప్పించా.. మీరు కూడా దానికి తీర్మానించుకోండి.. నెల క్రితం తమ కుమారుడి నోటవెంట వచ్చిన ఈ మాటలు తలచుకుని కన్నీరు మున్నీరవుతున్న ఆ తల్లిదండ్రులు గద్గద స్వరంతోనే... నా కుమారుడు ఏది ఆకాంక్షించాడో.. వాడు కోరుకున్నట్లుగానే చేశామన్న సంతృప్తి మాకు మిగిల్చాడు.. భౌతికంగా దూరమైనా కొందరి జీవితాల్లో వెలుగులు నింపాడు.. మా కుమారుడు నిజంగా గొప్పవాడు.. ఇదీ పుట్టెడు దుఃఖంలోనూ వారు అంటున్న మాటలు..

అమలాపురం పట్టణం శ్రీరామ్‌నగర్‌కు చెందిన బ్యాంకు ఉద్యోగి నక్కా గణేశ్వరరావు, సీతారత్నం దంపతులకు ఏకైక కుమారుడు నక్కా రాజా.. చిన్ననాటి నుంచి అల్లారు ముద్దుగా పెంచారు.. తన అభీష్టం మేరకే విజయవాడకు సమీపంలోని తాడేపల్లిలో కేఎల్ యూనివర్సిటీలో బీబీఏ(బ్యాచిలర్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు.. ఇంతలోనే ఆకుటుంబాన్ని తీరని విషాదంలో నింపేసే సంఘటన చోటు చేసుకుంది.. ఈనెల 21న మీ కుమారుడు రాజా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మణిపాల్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నాడని కళాశాల నుంచి సమాచారం. ఉన్నఫళంగా ఆసుపత్రికి వెళ్లిన కుటుంబికులు ఐసీయూలో అపస్మారక స్థితిలో చికిత్స పొందుతున్న కుమారుడిని చూసి తల్లడిల్లిపోయారు. దుఃఖాన్ని దిగమింగుకునే తమ కుమారుడు సజీవంగానే తిరిగి వస్తాడని ఆశించారు.. కానీ విధి మరొకటి తలంచింది.. ఈనెల 28న భరించలేని మాట వైద్యుల నుంచి అందింది.. మీ కుమారుడు బ్రెయిన్‌డెడ్‌కు గురయ్యాడు. ఇక బతకడం కష్టం. అన్నమాటలు వినీ వినగానే భరించలేని వేదనలో నిండిపోయారు. మీ కుమారుని అవయవాలను దానం చేస్తే మరికొందరికి జీవితాన్ని ఇవ్వవచ్చు.. దానికి మీరు సిద్ధమేనా అన్న మాటలు మరింత గుండెల్ని పిండేశాయి.. బతికి ఉండగా తన కుమారుడు అన్నమాటలు గుర్తుకొచ్చాయి.. సోదరి వైద్యురాలు కాగా ఆమె కన్నవారిని చైతన్యపరిచింది.. తనయుని కోరికనైనా తీర్చాలన్న సంతృప్తితో దానం చేసేందుకు అడుగులు పడ్డాయి.. తమ కుమారుని దేహం నుంచి మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, కళ్లు, ఇతర భాగాలు మూడు ఆసుపత్రులకు దానం చేసినట్లు తల్లిదండ్రులు గణేశ్వరరావు, సీతారత్నం దంపతులు తెలిపారు. తమ సోదరుడు మరణిస్తూ కూడా మరి కొందరు జీవితాల్లో వెలుగులు నింపాడన్న సంతోషం కొంత దుఃఖాన్ని తప్పించిందని అక్కలు విద్యశ్రీ, గౌతమి కన్నీటితోనే చెప్పారు.



కుమారుని ఫొటోతో విషణ్ణ వదనంతో రాజా తల్లిదండ్రులు, సోదరిలు

మోగింది వీణ

పిల్లల్లో ప్రతిభకు కొదవుండదు... సృజనకు హద్దుండదు. వాటిని బయటకు తీసి సరైన మార్గంలో నడిపిస్తే ఒకటేంటి ఎన్ని రంగాల్లోనైనా అవలీలగా రాణిస్తారు. వారి సృజన... జిల్లా, రాష్ట్రం దాటి జాతీయ స్థాయిలో మెరుస్తుంది. అద్భుతహ...! అంటూ అందరి మన్ననలు పొందుతుంది. కాకినాడకు చెందిన రావుల దేవి శ్రీప్రియ అలాంటి ప్రతిభే చూపి జాతీయ స్థాయి ప్రతిభ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైంది. వీణా వాయిద్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎంపికైన ఏకైక బాలికగా గుర్తింపు పొందింది. అంతేనా... సంగీతం, చిత్రలేఖనంలోనూ రాణిస్తోంది.

– న్యూస్‌టుడే, గాంధీనగర్(కాకినాడ)

జాతీయస్థాయి స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన శ్రీప్రియ



గురువు పుష్పారామ్మోహన్‌తో కలిసి వీణా సాధన చేస్తున్న శ్రీప్రియ

రావుల దేవి శ్రీప్రియ తల్లిదండ్రులు వెంకట స్వామినాయుడు, కాశీఅన్నపూర్ణలు. తండ్రి విదేశాల్లో ఉద్యోగం చేస్తుండగా, తల్లితో కలిసి శ్రీప్రియ కాకినాడలో ఉంటోంది. చిన్ననాటినుంచి సంగీతం అంటే ప్రాణం. టీవీల్లో వచ్చే సంగీత కార్యక్రమాలను ఆసక్తిగా చూస్తుండటంతో తల్లి, మేనమామలు శ్రీప్రియను నాలుగో ఏటనే సంగీత శిక్షణలో చేర్చారు. తొలుత గాత్ర సంగీతంలో, అనంతరం వీణాగానంలో చేరిన శ్రీప్రియ తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ బాలిక ఎనిమిదో తరగతి చదువుతోంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వీణా వాయిద్య విభాగంలో ఉపకార వేతనం సాధించింది. శ్రీప్రియకు ఇరవై ఏళ్లు వచ్చే వరకు కేంద్ర ప్రభుత్వం ఏటా ఈ ఉపకారం అందజేస్తుంది. ఆమె వీణా శిక్షణకు అవసరమైన ఖర్చునూ కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.

సాధించిన బహుమతులెన్నో...

శ్రీప్రియ వీణ, గాత్రంలో పలు పోటీల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచింది. 2013లో క్రియ బాలల జిల్లాస్థాయి పోటీల్లో వీణా వాయిద్యంలో ప్రథమ స్థానం సాధించింది. 2014లోనూ మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లాస్థాయి పోటీల్లో గాత్రంలో మొదటి బహుమతిని, బాలభవన్ జిల్లా సాంస్కృతిక ప్రతిభా పాటవ పోటీల్లో వీణలో మొదటి స్థానంలో నిలిచింది. తాటిపాకలో జరిగిన కొచ్చర్లపాటి రామారావు సంగీత పోటీల్లోనూ గాత్రంలో మొదటి స్థానం సాధించింది. విశాఖలో విజయత్యాగరాజు సంగీతసభ ఆధ్వర్యంలో 2016లో జరిగిన పోటీల్లో రాష్ట్రస్థాయి బంగారు పతకాన్ని గాత్రంలో చేజిక్కించుకుంది. సంగీత విద్వత్సభ ఆధ్వర్యంలో 2016లో జరిగిన రాష్ట్రస్థాయి సంగీత పోటీల్లో గాత్రంలో రెండోస్థానం, 2017లో జరిగిన పోటీల్లో వీణలో మొదటి బహుమతిని పొందింది.

చిత్రలేఖనంలోనూ...

శ్రీప్రియ వీణ, గాత్రంలోనే కాదు కుంచె పట్టి బొమ్మ గీయడంలోనూ దిట్టే. పీస్ పోస్టర్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతిని సాధించింది. ఈ ఏడాది నవంబర్ 14న హైదరాబాద్‌లో ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో విద్యుత్తు వినియోగంపై నిర్వహించిన జాతీయస్థాయి చిత్రలేఖన పోటీల్లో మూడోస్థానంలో నిలిచింది. త్వరలో ఢిల్లీలో జరిగే అంతర్జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. చిత్రలేఖనంలో జిల్లాస్థాయిలో పొందిన బహుమతులకు లెక్కేలేదు.

సైంటిస్టునవుతా... పరికరాలు కనిపెడతా...

సైంటిస్టు కావాలనేది నా లక్ష్యం. తద్వారా సంగీతంలో కొత్త పరికరాలను కనిపెడతా. వీణలో కొత్త ఎలక్ట్రానిక్ వీణలను కనిపెట్టాలనుకుంటున్నా. అలా సంగీతానికి నావంతు సేవ చేయాలనేది ఆశయం.

- రావుల దేవి శ్రీప్రియ

హోరాహోరీగా క్రికెట్ పోటీలు



సూపర్ ఓవర్‌లో విజయోత్సాహంతో అఖిల్, సాయిదీప్

రాజానగరం, న్యూస్‌టుడే: ఈనాడు- ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో నారాయణ విద్యాసంస్థల సహకారంతో స్ప్రైట్ సమర్పించు ఈసీసీ కప్-2017 పోటీలు రాజానగరం సమీపంలోని గైట్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో హోరాహోరీగా సాగుతున్నాయి. శనివారం జరిగిన పోటీల్లో క్రికెటర్లు పరుగుల వరద పారించారు. బీవీసీ పాలిటెక్నిక్ కళాశాల(పాలచర్ల), సీఐఎస్‌టీ పాలిటెక్నిక్ కళాశాల (కాకినాడ), శ్రీచైతన్య జూనియర్ కళాశాల (రాజమహేంద్రవరం) జట్టు విజయం సాధించాయి.

◗ బీవీసీ పాలిటెక్నిక్ కళాశాల (పాలచర్ల), మాతృశ్రీ జూనియర్ కళాశాల (రాజమహేంద్రవరం) మధ్య పోరు హోరాహోరీగా జరిగింది. రెండు జట్లు నిర్ణీత 10 ఓవర్లకు 60 పరుగుల వంతున చేయడంతో అంపైర్లు సూపర్ ఓవర్ ఇచ్చారు. సూపర్ ఓవర్‌లో టాస్ గెలిచిన మాతృశ్రీ కళాశాల జట్టు తొలుత బౌలింగ్ చేసి ఆరు బంతులకు నాలుగు పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన బీవీసీ కళాశాల జట్టు ఆరు బంతుల్లో అయిదు పరుగులు చేసి ప్రతిష్ఠాత్మకమైన విజయాన్ని సాధించారు. ఆట ప్రారంభంలో బీవీసీ కళాశాల జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.

◗ జీఆర్‌సీ మోడ్రన్ కళాశాలకు, చైతన్య కళాశాలకు మధ్య జరిగిన పోటీలో చైతన్య కళాశాల జట్టు 49 పరుగుల ఆధిక్యంతో విజయం సాధించింది. జీఆర్‌సీ కళాశాల జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ ప్రారంభించిన చైతన్య కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 116 పరుగులు సాధించింది. ఈ జట్టులో సురేంద్ర 20 బంతుల్లో 51 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. శివతేజ 18 బంతుల్లో 30 పరుగులు, సతీష్ 11 బంతుల్లో 23 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన జీఆర్‌సీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 67 పరుగులు మాత్రమే చేయగలిగింది. చైతన్య కళాశాల జట్టు 49 పరుగుల ఆధిక్యంతో విజయం సాధించింది.

◗ శ్రీప్రకాష్ డిప్లొమా కళాశాల(తుని), చైతన్య జూనియర్ కళాశాల (రాజమహేంద్రవరం) మధ్య జరిగిన పోరులో శ్రీచైతన్య కళాశాల జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. శ్రీప్రకాష్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ జట్టు 10 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 61 పరుగులు సాధించింది. శ్రీచైతన్య జట్టు బౌలింగ్‌లో మూర్తి 10 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు, ప్రమోద్ రెండు పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన శ్రీచైతన్య కళాశాల జట్టు తొమ్మిది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 62 పరుగులు సాధించింది. ఈ పోటీలకు అంపైర్లుగా బి.వి.డి.ఎస్.ప్రకాష్, సాయితానంద్ వ్యవహరించగా, స్కోరర్‌గా బి.దినేష్ వ్యవహరించారు. కిమ్స్ ఆసుపత్రి అమలాపురం అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించింది.

భానుగుడి సెంటర్(కాకినాడ): కాకినాడలోని ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల, రంగరాయ వైద్యకళాశాల క్రీడామైదానాల్లో జరుగుతున్న శనివారం ఏడు మ్యాచ్‌లు జరిగాయి. ఈ పోటీలకు ట్రస్టు ఆసుపత్రి అంబులెన్స్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసింది.

రంగరాయ వైద్య కళాశాల మైదానంలో....

◗ శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ(చెయ్యేరు)తో జరిగిన మ్యాచ్‌లో జేఎన్‌టీయూ(కాకినాడ) జట్టు విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన శ్రీనివాస జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 6 వికెట్ల నష్టానికి 49 పరుగులు చేసింది. ఈ జట్టులో కల్యాణ్ 19 పరుగులు చేయగా జేఎన్‌టీయూ జట్టులోని ఆదిత్య 2, సందీప్, దినేష్ చెరో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన జేఎన్‌టీయూ 20 బంతుల్లో 30, జగదీష్ 20 బంతుల్లో 19 పరుగులు చేసి 6.4 ఓవర్లకు వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసి విజయం సాధించారు.

◗ మోహన్ డిగ్రీ కళాశాల(కాకినాడ)తో జరిగిన మ్యాచ్‌లో కైట్(కోరంగి) జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కైట్ జట్టు 10 ఓవర్లకు 4 వికెట్ల నష్టానికి 103 పరుగుల భారీ స్కోరు చేసింది. జట్టులో రాజా 37, బాబి 28, సాయికుమార్ 19 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మోహన్ డిగ్రీ కళాశాల జట్టు 62 పరుగులు చేసి ఓటమి పాలైంది. ఈ జట్టులో రమణ 25 అత్యధికంగా పరుగులు చేశారు. కైట్ జట్టులోని రాజ్‌కుమార్ 3, వెంకటరాజ్ 2 వికెట్లు తీసి జట్టుకు విజయాన్నందించారు.

◗ రాజీవ్‌గాంధీ డిగ్రీ కళాశాల(రాజమహేంద్రవరం)తో జరిగిన మ్యాచ్‌లో రంగరాయ వైద్య కళాశాల(కాకినాడ) జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజీవ్‌గాంధీ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 6 వికెట్ల నష్టానికి 76 పరుగులు చేశారు. ఈ జట్టులో క్రాంతి 16, అచ్యుత్ 16 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రంగరాయ జట్టు 7.4 ఓవర్లకు ఒక వికెట్ నష్టానికి 79 పరుగులు చేసి సునాయాసంగా విజయం సాధించింది. ఈ జట్టులో సురేంద్ర 40(30 బంతులు), కృష్ణవర్ధన్ 15 పరుగులతో నాటౌట్ బ్యాట్స్‌మెన్లుగా నిలిచి జట్టుకు విజయాన్నందించారు.



వికెట్ల మధ్య పరుగు పెడుతున్న ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (సూరంపాలెం) బ్యాట్స్‌మేన్లు రాజు, సాయిచరణ్

◗ ప్రసిద్ధ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్(అమలాపురం)తో జరిగిన మ్యాచ్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల జట్టు విజయం సాధించింది. టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ప్రసిద్ధ కళాశాల జట్టు 10 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 60 పరుగులు చేసింది. ఈ జట్టులో మణికంఠ 17 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఆర్ట్సు కళాశాల జట్టు 5.5 ఓవర్లకు 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయం సాధించింది. మహేష్ 18, రవీంద్ర 16 పరుగులు చేసి జట్టుకు విజయాన్నందించారు.

ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో...

◗ మహారాణి డిగ్రీ కళాశాల(పెద్దాపురం)తో జరిగిన మ్యాచ్‌లో ఎస్‌కేవీటీ రాజమహేంద్రవరం కళాశాల జట్టు విజయం సాధించింది. టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎస్‌కేవీటీ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 97 పరుగులు చేసింది. ఈ జట్టులో చంద్రపాల్ 37 పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మహారాణి జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 53 పరుగులే చేయగలిగింది.

◗ గైట్(రాజమహేంద్రవరం)తో జరిగిన మ్యాచ్‌లో కైట్ పీజీ(కోరంగి) జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గైట్ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 9 వికెట్ల నష్టానికి 74 పరుగులు సాధించింది. ఈ జట్టులో కుమార్ 12, అవినాష్ 12 పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కైట్ పీజీ జట్టు 6.4 ఓవర్లకు 1 వికెట్ నష్టానికి 75 పరుగులు సాధించి విజయం సాధించింది. ఈ జట్టులో వీరబాబు 45, శివాజీ 18 పరుగులు సాధించి జట్టుకు విజయాన్నందించారు.

◗ ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల(కాకినాడ)తో జరిగిన మ్యాచ్‌లో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల(సూరంపాలెం) జట్టు విజయం సాధించింది. టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఐడియల్ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 64 పరుగులు సాధించింది. ఈ జట్టులో సిలార్ 22 పరుగులు సాధించారు. ఆదిత్య జట్టులోని కాళి 3, సుధీర్ 2 వికెట్లు తీసి జట్టును దెబ్బతీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆదిత్య జట్టులో పవన్ 27, రాజు 18 పరుగులు చేయడంతో 9 ఓవర్లకు 4 వికెట్లు నష్టపోయి 65 పరుగులు చేసి విజయం సాధించింది.

31-12-2017 ఆదివారం తలపడనున్న జట్ల వివరాలు....

ఐడియల్ ఇంజనీరింగ్ కాలేజి, విద్యుత్తునగర్, కాకినాడ గ్రౌండ్‌లో...

● ఉదయం 9 గంటలకు: బివిసి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి అండ్ సైన్స్, భట్లపాలెం × జెఎన్‌టియు, కాకినాడ

● ఉదయం 10.30 గంటలకు: గైట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, రాజమహేంద్రవరం × గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్, రాజమహేంద్రవరం

● మధ్యాహ్నం 1.30 గంటలకు : ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, సూరంపాలెం × గైట్ ఇంజినీరింగ్ కాలేజ్, రాజమహేంద్రవరం.

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల గ్రౌండ్‌లో...

● ఉదయం 9 గంటలకు: పి.ఆర్. డిగ్రీ కాలేజి, కాకినాడ × ఎస్.కె.వి.టి. డిగ్రీ కాలేజ్, రాజమహేంద్రవరం

● ఉదయం 10.30 గంటలకు: వి.ఎస్.ఎమ్. కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్, రామచంద్రపురం × రంగరాయ మెడికల్ కాలేజి, కాకినాడ

రాజానగరం గైట్ కళాశాల గ్రౌండ్‌లో...

● ఉదయం 9 గంటలకు: ప్రగతి విద్యాలయ, పెద్దాపురం × గైట్ పాలిటెక్నిక్, రాజమహేంద్రవరం

● ఉదయం 10.30 గంటలకు: ప్రసిద్ధ డిప్లొమా కళాశాల, అమలాపురం × సీఐఎస్‌టీ పాలిటెక్నిక్ కళాశాల, కాకినాడ

● మధ్యాహ్నం 1.00 గంటలకు : కైట్ డిప్లొమా కళాశాల, కోరంగి × బీవీసీ పాలిటెక్నిక్ కళాశాల, పాలచర్ల

1-1-2018 సోమవారం తలపడనున్న జట్ల వివరాలు....

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల-ఎ గ్రౌండ్‌లో...

● ఉదయం 9 గంటలకు: 31-12-2017 1వ మ్యాచ్ విన్నర్ × 31-12-2017 3వ మ్యాచ్ విన్నర్

● ఉదయం 10.30 గంటలకు: కైట్ కోరంగి × 31-12-2017 2వ మ్యాచ్ విన్నర్

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల-బి గ్రౌండ్‌లో...

● ఉదయం 9 గంటలకు: 31-12-2017 2వ మ్యాచ్ విన్నర్ × కైట్ పి.జి., కోరంగి

● ఉదయం 10.30 గంటలకు: 31-12-2017 1వ మ్యాచ్ విన్నర్ × ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్, సూరంపాలెం



మోహన్ డిగ్రీ కళాశాల బ్యాట్స్‌మెన్ చంద్రశేఖర్‌ను రన్ అవుట్ చేస్తున్న కైట్ కోరంగి క్రీడాకారుడు

హాయ్! బుజ్జీ!!

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!



మెరిశాడు!

హాలీవుడ్ హీరో...

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!



కొత్త కొత్త చాక్లెట్!



ఊరించింది!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.



ఆటాడించింది!

గిరగిరా తిప్పేసింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైంది ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.

ఆకు కాదిది జీవి..

మాయ చేసింది!

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.



అలరించింది!



ఎమోజీల సందడి..

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావ భావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

పే...ద్ద ఫెర్రిస్ వీల్!



కిక్కిచ్చింది!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఎంత పనిచేసింది!



భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్కులతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

EENADU THE WAY CLASSIFIEDS

INDUSTRY

MACHINERY FOR SALE

BM 3 (1 Ton) Capacity Rollar pulveriser Grinding Mill for sale. with 2 No.s 30 HP Motores & Accessories. ✆ 83091 85792.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

మహంకాళి జ్యోతిష్యలయం కుటుంబం, ఆరోగ్యం, వివాహం, ఉద్యోగం, మనశ్శాంతి స్త్రీ, పురుషులకు ఏ విధమైన సమస్య అయిన పరిష్కారం చేయబడును. 72880 33150.

PAYING GUEST ACCOMODATION

LADIES HOSTEL

Deepa's Reading Room Providing Paying Guest House for Women Complete Security Homely atmosphere & more. Nr. Subbayya Hotel, Ramaraopeta, Kakinada. ✆ 8885531468.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీ సౌత్ ఇండియా గ్రూప్ ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ సర్వీస్. చివరి దశలో ఉన్న పేషెంట్స్‌ను మా హోమ్‌లో జాయినింగ్ & అటెండర్లను మీ ఇంటికి పంపబడును. రాజమండ్రి, ✆ 99851 25809.

చేయూత హోంకేర్ & ఓల్డేజ్ హోమ్ వృద్ధులకు, మంచాన వున్న వార్కి 24 గం॥ నర్సులు, ఆయాలు, అటెండర్స్‌తో సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 89779 27555, 94936 36855.

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవచేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

క్రిస్మస్ శుభాలతో... రాజమండ్రి పరిసర ప్రాంతాలలో SBI Housing Loanతో మీ బడ్జెట్‌లో Individual House, Flats, Plots కొరకు సం॥ప్ర ✆ 85550 54565.

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎలీస్ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.




30 మే

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



6 సెప్టెంబరు

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



5 అక్టోబరు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.



Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.


6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.

7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో
Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

VOCABULARY



1. Expedite = Speed up. (వేగవంతం చేయడం)
Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).
Eg: The progress of the work on the bridge has slowed down.

2. Interrupt = To cause a break (అంతరాయం కలిగించడం).
Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).
Eg: They continued the programme without any interruption.

3. Sedentary = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)
Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).
Eg: A police constable's job is mobile.

4. Transparent = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).
Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).
Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. Adequate = Enough (చాలినంత)
Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).
Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

Wish strongly for something...

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something. Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.

6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English
ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా
Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).
Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.
Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense:
a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

ఓవరాల్ ఛాంపియన్ అమలాపురం డివిజన్

ముగిసిన రెవెన్యూ క్రీడోత్సవాలు



క్రికెట్‌లో విజేతగా నిలిచిన కలెక్టరేట్ జట్టుకు హోంమంత్రి చినరాజప్ప అందించిన జ్ఞాపికను చూపుతున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మూడు రోజులపాటు కాకినాడలోని జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించిన రెవెన్యూ ఉద్యోగుల జిల్లా క్రీడా పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. జిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, రామచంద్రపురం, రంపచోడవరం, పెద్దాపురం, ఎటపాక డివిజన్లు, కలెక్టరేట్‌కు చెందిన రెవెన్యూ ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటారు. కలెక్టర్ స్థాయి నుంచి వీఆర్‌ఏ వరకూ ఈ పోటీల్లో పాల్గొన్నారు. రెవెన్యూ ఉద్యోగుల కుటుంబాలకు కూడా ఆఖరి రోజు వివిధ పోటీలు నిర్వహించారు. ఒక్కో డివిజన్ నుంచి 100 మంది వరకూ క్రీడాకారులు పాల్గొన్నారు. చక్కటి ప్రతిభ చూపిన అమలాపురం డివిజన్ జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ జట్టు 102 పాయింట్లతో ఛాంపియన్ షిప్‌ను ఎగేరసుకుపోయింది. 101 పాయింట్లతో రాజమహేంద్రవరం డివిజన్ రెండో స్థానంలో నిలిచింది. 79 పాయింట్లతో కలెక్టరేట్ మూడో స్థానం పొందింది. శనివారం రాత్రి ముగింపు ఉత్సవాలకు వచ్చిన అతిథి సమక్షంలో మహిళల 100 మీటర్లు, పురుషులు 100 మీటర్లు, గజిటెడ్ అధికారుల 100 మీటర్ల పరుగు పందేలను నిర్వహించారు. అప్పటికి అమలాపురం డివిజన్ 97 పాయింట్లతో ఉంది. రాజమహేంద్రవరం డివిజన్ 91 పాయింట్లతో ఉంది. ఈ పోటీల్లో అమలాపురం డివిజన్‌కు 5 పాయింట్లు వచ్చాయి. రాజమహేంద్రవరంకు 10 పాయింట్లు వచ్చాయి. దీంతో అమలాపురం డివిజన్ 102 పాయింట్లు, రాజమహేంద్రవరం డివిజన్ 101 పాయింట్లు సాధించాయి. ఒక్క పాయింట్‌లో రాజమహేంద్రవరం డివిజన్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కోల్పోవాల్సి వచ్చింది.



టగ్ ఆఫ్ వార్ మహిళల విభాగంలో మొదటి స్థానం సాధించిన రాజమహేంద్రవరం జట్టు

వేడుకగా ముగింపు

ఉద్యోగులు క్రీడలు, యోగా అలవర్చుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప సూచించారు. ముగింపోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నిత్యం పనిఒత్తిడితో ఉండే ఈ శాఖ ఉద్యోగులకు ఇటువంటి క్రీడలు మానసిక ప్రశాంతత చేకూరుస్తాయన్నారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధ్యక్షతన జరిగిన ఈ ఉత్సవంలో రెవెన్యూశాఖ ప్రధాన కార్యదర్శి మన్మోహన్‌సింగ్, రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసా శామ్యూల్ దివాకర్, యువ ఐఏఎస్ అధికారులు అభిషిక్త్ కిషోర్, వినోద్‌కుమార్, సాయికాంత్ వర్మ తదితరులు ప్రసంగించారు. అనంతరం సంగీత విభావరి, క్యాంపైర్ నిర్వహించగా, ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్, కాకినాడ ఎపీ తోట నరసింహం, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు బుచ్చిబాబు, పిల్లి అనంతలక్ష్మి, సంయుక్త కలెక్టర్ మల్లికార్జున, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు పితాని త్రినాథ్, కె.చంద్రశేఖర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాల్‌బ్యాడ్మింటన్‌విజేతగా బహుమతి అందుకుంటున్న అమలాపురం జట్టు



కార్యక్రమాన్ని తిలకిస్తున్న వివిధ డివిజన్ల క్రీడాకారులు

సమన్వయంతో పనిచేస్తే పార్టీకి ప్రయోజనం

దూరదృశ్య సమావేశంలో సీఎం చంద్రబాబు



దూర దృశ్య సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, పురపాలకశాఖా మంత్రి నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, ఎమ్మెల్యేలు నెహ్రూ, అనంతలక్ష్మి, తదితరులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే పార్టీకి ప్రయోజనం ఉంటుందని సీఎం చంద్రబాబు సూచించారు. అమరావతి నుంచి శనివారం పార్టీ నేతలతో ఆయన దూరదృశ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, మున్సిపల్ మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు పిల్లి అనంతలక్ష్మి, జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు చంద్రబాబు పలు సూచనలు చేశారు. ఇంటింటికీ తెదేపాలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యమిస్తామన్నారు. జనవరి 2 నుంచి జరగనున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు విధిగా పాల్గొని ఆయా పథకాలను దరఖాస్తుదారులకు అందేలా కృషిచేయాలని సూచించారు. నియోజకవర్గాల పనితీరుపై గ్రేడ్‌లు కేటాయించామని, ఇందులో సీ, డీ గ్రేడ్‌లు వచ్చిన ఇన్‌ఛార్జులను అవసరమైతే అమరావతి పిలిచి మాట్లాడుతానని చెప్పారు. గ్రామ, మండల, నియోజకవర్గ సమావేశాలు షెడ్యూలు ప్రకారం సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం పార్టీ కార్యాలయ నిర్మాణ పనులపై జిల్లా అధ్యక్షుడు రాంబాబుతో మాట్లాడారు. పనులన్నీ పూర్తయ్యాయని రాంబాబు వెల్లడించారు. సమావేశంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, బీసీ, కాపు కార్పొరేషన్ల డైరెక్టర్లు పెచ్చెట్టి చంద్రమౌళి, యర్రా వేణుగోపాలరాయుడు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గన్‌మెన్ల కుదింపుపై సుబ్రహ్మణ్యం అసంతృప్తి

కాకినాడ నగరం: శాసన మండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం పోలీసు ఉన్నతాధికారులపై తీవ్ర అసంతృప్తి వెళ్లగక్కినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మొత్తం గన్‌మెన్లను సరెండర్ చేస్తానంటూ సాక్షాత్తు హోం మంత్రి చినరాజప్ప వద్ద ఆయన తేల్చిచెప్పినట్లు సమాచారం. ప్రభుత్వం ఇటీవలే శాసన మండలి వైఎస్ ఛైర్మన్, విప్‌లకు కేబినెట్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రస్తుతం అదే హోదాలో ఉన్న సుబ్రహ్మణ్యానికి 2+2 గన్‌మెన్లు మాత్రమే ఉన్నారు. గన్‌మెన్లను పెంచాల్సింది పోయి ఉన్నవారిని వెనక్కి రమ్మనటంతో ఆయన ఒకింత అసంతృప్తికి గురైనట్లు సమచారం. సుబ్రహ్మణ్యం వద్ద ఉన్న గన్‌మెన్లలో ఒకరిని వెనక్కి రావాల్సిందిగా పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు తెల్సింది. దాంతో తీవ్ర అసంతృప్తికి గురైన సుబ్రహ్మణ్యం మొత్తం గన్‌మెన్లను వెనక్కి ఇచ్చేస్తానంటూ హోంమంత్రి వద్ద వ్యాఖ్యానించినట్లు తెల్సింది. జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలకు 2+2 గన్‌మెన్లను ఇచ్చిన పోలీసుశాఖ తన విషయంలో వివక్ష చూపుతోందంటూ ఆయన హోంమంత్రి వద్ద వ్యాఖ్యానించినట్లు తెల్సింది.

ఊరూవాడ జన్మభూమి జాతర

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని జిల్లాలో వచ్చే నెల 2 నుంచి 11వ తేదీ వరకూ పండుగలా నిర్వహించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. పార్టీలకు అతీతంగా నిజమైన పేదలకు లబ్ధిచేకూరేలా కార్యక్రమాలు ఉండాలని ప్రకటించారు. కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశం మందిరంలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధ్యక్షతన ప్రజాప్రతినిధులు, అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ముందుగా జేసీ-2 రాధాకృష్ణమూర్తి కార్యక్రమ మార్గదర్శకాలను వివరించారు. జిల్లాకు జన్మభూమి కార్యక్రమం కింద కేటాయించిన ప్రయోజనాలను జేసీ మల్లికార్జున తెలియజేశారు. జిల్లాలో ఒక్కో నియోజక వర్గానికి 2 వేల పింఛన్లు మంజూరు చేశారని తెలిపారు. జిల్లాలో 34 వేల మంది తెల్లకార్డుల కోసం దరఖాస్తులు చేశారని, వీరిలో అన్ని అర్హతలు ఉన్న 15 వేల మందికి జన్మభూమిలో కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజాసాధికార సర్వేలో వివరాలు ఆధారంగా వీటిని మంజూరు చేశారన్నారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ జిల్లాకు మంజూరు చేసిన పింఛన్లు అర్హులకు అందేలా ఎమ్మెల్యేలు, జన్మభూమి కమిటీ సభ్యులు చొరవ చూపాలని కోరారు. జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహణకు సీపీవో, డీపీవో, జేసీ-2, జడ్పీ సీఈవోతో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ నిర్వహించాలని సూచించారు. జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులను యాప్‌లో అప్‌లోడ్ చేసి, ప్రతి రోజూ నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వాటిని ప్రజాప్రతినిధులకు అందజేస్తామన్నారు. సమావేశంలో జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, కాకినాడ ఎంపీ తోట నరసింహం, ఎమ్మెల్యేలు దాట్ల బుచ్చిబాబు, వేగుళ్ల జోగేశ్వరరావు, వనమాడి కొండబాబు, తోట త్రిమూర్తులు, రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ, చింతూరు ఐటీడీఏ పీవో అభిషిక్త్‌కిషోర్, రంపచోడవరం సబ్‌కలెక్టర్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

10న సీఎం చంద్రబాబు రాక: జిల్లాలోని ముమ్మిడివరం నియోజకవర్గంలో నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు జనవరి 10న వస్తారని శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం తెలిపారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి ముందు వచ్చే ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ వృద్ధుల విషయంలో ఎక్కువ వయసున్నవారికి పింఛన్లలో తొలి ప్రాధాన్యమివ్వాలని కోరారు. ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు మాట్లాడుతూ పక్షవాతంతో మంచాన పడ్డవారికి సదరమ్ ధ్రువపత్రం లేకుండా పింఛను మంజూరు చేయాలని కోరారు. దీనిని పరిశీలించి సీఎం దృష్టికి తీసుకువెళతామని రెడ్డి సుబ్రహ్మణ్యం చెప్పారు.

నోడల్ అధికారి పూల్‌లో పింఛన్లు: ప్రతీ మండలంలో అదనంగా 50 నుంచి 100 పింఛన్లు అత్యంత అర్హులకు అక్కడికక్కడే మంజూరు చేయడానికి మండల నోడల్ అధికారి పూల్‌లో ఉంచనున్నారని అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. జన్మభూమి కార్యక్రమం వద్ద ఇటువంటి నిరుపేదలు దరఖాస్తులు తీసుకువస్తే, వాటిని పరిశీలించి పింఛన్లు మంజూరు చేసే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోకపోయినా, అర్హులైతే అక్కడికక్కడే పింఛను మంజూరు చేసే విధంగా నోడల్ అధికారి పూల్‌లో పింఛన్లు ఉంచనున్నారు.

నిన్నటి రైతుబజారు ధరలు (కిలో ఒక్కంటికి)

కె.అగ్రహారం: రైతుబజారు ఎస్టేటు అధికారి సి. హెచ్. రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం శనివారం రైతుబజారు ధరలిలా ఉన్నాయి. టమోటా 14, వంకాయలు 30, బెండకాయలు 36, పచ్చిమిర్చి 28, బీరకాయలు 50, దొండకాయలు 27, బంగాళాదుంపలు 14, క్యారెట్ 60, ఉల్లిపాయలు 35, 40 కంద 30, క్యాబేజీ 25, అల్లం 50, ఆనపకాయ 15, దోసకాయ 28, చిలకడదుంపలు 35, బీట్‌రూట్ 35, క్యాలీఫ్లవర్ 15, చిక్కుడుకాయలు 30

చలనచిత్రాలు అమలాపురం: **శ్రీ వెంకటరమణ (ఏసీ):** 2 కంట్రీస్, **వెంకటరామా(ఏసీ):** జుమాంజీ, **వెంకట పద్మావతి సినిప్లెక్స్ (వి.పి.సి): స్క్రీన్: 1** ఎంసీఏ, **స్క్రీన్:2** జవాన్ **శేఖర్ (ఏసీ) స్క్రీన్: 1** హలో, **స్క్రీన్:2** ఎంసీఏ, **రమా(ఏసీ):** ఒక్కక్షణం, **శ్రీ గణపతి:** ఆక్సిజన్.

జన్మభూమిని విజయవంతం చేయండి

అల్లవరం, న్యూస్‌టుడే: 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో వి.శాంతామణి కోరారు. అల్లవరం మండల పరిషత్తు కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలతో మండలాధ్యక్షురాలు చింతా రూప్లీలక్ష్మి గౌరి అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జనవరి 2 నుంచి 11 వరకు జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తామని చెప్పారు. తొలిరోజు తాడికోన, గూడాల గ్రామాల్లో ఉంటాయని వివరించారు.

పేరూరులో క్రిస్మస్ ఆరాధన వేడుకలు

పేరూరు (అమలాపురం గ్రామీణం): పేరూరు గ్రామంలోని ఇందిరానగర్ కాలనీలో పాస్టర్ సి. హెచ్. షడ్రక్ అధ్యక్షతన క్రిస్టస్ ఆరాధన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచి పెచ్చెట్టి చంద్రమౌళి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచి చొల్లంగి సుబ్బిరామ్, మాజీ ఎంపీటీసీ పల్లి సుబ్బారావు, సూరిబాబు, ఏసుబాబు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థుల ప్రతిభ

భట్లపాలెం (అమలాపురం గ్రామీణం): భట్లపాలెం బోణం వెంకటచలమయ్య ఇంజినీరింగ్ కళాశాలలో ప్రముఖ బహుళజాతీయ కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు. జాతీయ కంపెనీలైన గ్లెన్‌ఉడ్ సిస్టమ్స్ వేదిక సాఫ్ట్‌లో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న 23 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్లేస్‌మెంట్ అధికారులు రామ కృష్ణ, అడబాల కుమార్, మధుకుమార్‌లు తెలిపారు.

శేషశయునికి ప్రత్యేక పూజలు

కె.అగ్రహారం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణంలోని గండు వీధిలో శేషశయని ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి పూజలు చేసిన అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన చేశారు. భక్తులు భారీగా హాజరయ్యారు. కళాశాల రోడ్డులోని అప్పారివారి పాలెం వద్ద శ్రీకోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నసమారాధన చేశారు.

పట్టుదలతో ముందుకు సాగాలి

కామనగరువు (అమలాపురం గ్రామీణం), న్యూస్‌టుడే : విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగితే విజయాలను అలవోకగా సాధించవచ్చని ప్రముఖ మనోవైజ్ఞానిక శాస్త్రవేత్త ఎమ్.సతీష్ అన్నారు. కామనగరువు ఆదిత్య పాఠశాలలో మనోవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధించాలనే కాంక్షతో ముందుకు సాగితే విజయం చేరువవుతుందని సూచించారు. విద్యార్థుల లక్ష్యాలను సాధించేందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం అధికంగా ఉండాలన్నారు. ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎన్.శృతి రెడ్డి, ప్రిన్సిపల్ కె.జయలక్ష్మి, ఐఐటీ ప్రిన్సిపల్ టి.వి.రమేష్, కళాశాల ప్రిన్సిపల్ పి.చలపతిరావు, పి.విజయగౌరి, కె.లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

అతి వద్దు.. మితమే ముద్దు..!

✦ అత్యుత్సాహంతో 31 రాత్రి ప్రమాదాలు ✦ మృత్యువాత పడుతున్న వారంతా యువకులే



అల్లవరం మండలం గోడిలంక వద్ద లోగడ చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం(దాచిన చిత్రం)

అమలాపురం, న్యూస్‌టుడే: అత్యుత్సాహం ఆయువు తీస్తోంది.. మితిమీరిన వేగం కన్నవారికి కడుపు కోత మిగుల్చుతోంది. నూతన సంవత్సర వేళ సంతోషంగా గడపాల్సిన కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతోంది.. ప్రతిఏటా డిసెంబరు 31న జరుగుతోన్న ప్రమాదాలను పరిశీలిస్తే అంతా స్వయంకృతాపరాధమే ఉంటోంది. ప్రమాదాల రూపంలో మృత్యుదరి చేరుతున్న వారంతా యువకులే కావడం విచారకరం. దీనికితోడు కొన్ని సంఘటనల్లో రోడ్లపై రాకపోకలు సాగించే వారు వీరి చర్యల వల్ల అనుకోని ప్రమాదాల బారిన పడాల్సి వస్తోంది. నియోజకవర్గంలో గతేడాది అమలాపురం పట్టణ పరిధిలో ఓ యువకుడు ద్విచక్ర వాహనంతో జారిపడి మృత్యువాత పడ్డాడు. అల్లవరంలో ఇద్దరు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఉప్పలగుప్తం మండలంలోనూ మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇవన్నీ పరిశీలిస్తే వీటిలో ప్రమాదాల బారిన పడ్డవారంతా యువకులే. మరికొన్ని గంటల్లో నూతన సంవత్సరానికి స్వాగతం పలికే ఉత్సాహంతోనే మితిమీరి ప్రవర్తించడం ఈప్రమాదాలకు కారణంగా నిలుస్తోంది. నియోజకవర్గంలో ఐదేళ్ల గణాంకాలను పరిశీలిస్తే డిసెంబరు 31 రాత్రి జరిగిన ప్రమాదాల రేటు ఆందోళన కలిగిస్తోంది. 2014లో డిసెంబరు 31న కొంకాపల్లిలో చోటు చేసుకున్న ప్రమాదంలో ఓ ఉద్యోగి మృత్యువాత పడగా ఆమె కుమారుడు తీవ్రగాయాలతో బయటపడ్డాడు. అల్లవరంలో అదే ఏడాదిలో గోడిలంక వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. ఇలా ఈప్రమాదాలకు కారణంగా నిలుస్తోంది మాత్రం యువతేనని పోలీసులు చెప్తున్నారు.

మత్తులో చిత్తు..

డిసెంబరు 31న చోటు చేసుకుంటున్న ప్రమాదాలకు మద్యం మత్తు ప్రధాన కారణంగా నిలుస్తోంది. గతేడాది ముగింపు, నూతన సంవత్సర ప్రారంభం ఇదే కారణంగా భావిస్తున్న యువత పార్టీల్లో మద్యం మత్తులో మునిగి తేలుతున్నారు. ఈ క్రమంలోనే విచక్షణ కోల్పోయి మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ ప్రమాదాలు కొనితెచ్చుకుంటుండగా వీటికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. మద్యం విక్రయాలను ఎలాగూ నియంత్రించలేని స్థితి ఉండగా కనీసం మద్యం తాగి వాహనాలను నడుపుతున్నవారికి అడ్డుకట్టవేయాలని ప్రజలు కోరుతున్నారు.

కొట్లాటలు.. అల్లర్లు..

నూతన సంవత్సరానికి స్వాగత ఏర్పాట్లు చేస్తున్న యువకులు పలు వివాదాలకు కారణంగా నిలుస్తున్న సందర్భాలు లేకపోలేదు. చిన్న చిన్న వివాదాలే కొట్లాటలకు దారితీస్తున్నాయి. రోడ్ల మీద లౌడ్ స్పీకర్లు ఏర్పాటుచేసి మరీ సామాన్యులకు ఇబ్బందులు కలిగిస్తున్న పరిస్థితులు పలుచోట్ల లోగడ చోటుచేసుకున్నాయి. వీటిని గుర్తించి రాత్రివేళ గస్తీల ద్వారా నియంత్రించాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

బలవుతున్న అమాయకులు..

మద్యం పూటుగా తాగుతున్న కొందరు కేరింతలు కొడుతూ చక్కర్లు కొడుతూ గాలిలో తేలిపోతుండగా రోడ్లపై రాకపోకలు సాగించే సామాన్యులకు మాత్రం పెద్ద సంకట స్థితి ఎదుర్కోవలసిన దుస్థితి కలుగుతోంది. లోగడ చోటుచేసుకున్న పలు ప్రమాదాల పరంపరను పరిశీలిస్తే చాలామంది అమాయకులే ఇబ్బందులు పడిన సందర్భాలు కనిపిస్తాయి. రోడ్డు చెంతనే నిల్చుని మాట్లాడుతున్న ఓ యువకుని పూటుగా మద్యం తాగిన తరువాత వాహనం నడుపుతూ ఢీకొట్టిన పరిస్థితులున్నాయి. ఈ నేపథ్యంలో డిసెంబరు 31 రోజున ప్రధాన రోడ్డు మార్గంలో పోలీసులు మద్యపాన నిర్ధారణ పరీక్షలు చేయాలని పలువురు కోరుతున్నారు. అలాంటి వారిని బ్రీత్‌ఎనలైజర్లతో గుర్తించి కఠిన చర్యలు తీసుకోగలిగితే కొంతవరకైనా ప్రమాదాలు తగ్గే ఆస్కారముందని హితవు పలుకుతున్నారు.

మద్యం మత్తులో నడిపితే కఠిన చర్యలు..



డిసెంబరు 31 సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. అదేవిధంగా రాత్రి వేళల్లో బహిరంగ ప్రదేశాల్లో సౌండ్ బాక్సులు పెట్టి అల్లర్లు చేస్తే సహించేది లేదు. ఎక్కడైనా ఆహ్లాదకరమైన వాతావరణంలో పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలి తప్ప లేనిపోని అల్లర్లు, కొట్లాటలు సృష్టించినా, కారణంగా నిలిచినా వారిపై కేసులు నమోదుచేస్తాం.

- ఏఎల్‌వీ ప్రసన్నకుమార్(డీఎస్పీ, అమలాపురం)

యాంత్రీకరణ దిశగా రైతులకు ప్రోత్సాహం: ఎంపీ



రైతు రథం ట్రాక్టర్లను అందజేస్తున్న ఎంపీ

అమలాపురం, న్యూస్‌టుడే: రైతులను యాంత్రీకరణ దిశగా ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు నందిస్తోందని అమలాపురం ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబు అన్నారు. అల్లవరం మండలం గూడాల గ్రామానికి చెందిన రైతులు బొలిశెట్టి వీరరాఘవ, రాకుర్తి మాణిక్యాలకు రైతు రథం పథకంలో మంజూరైన ట్రాక్టర్లను ఎంపీ రవీంద్రబాబు శనివారం అందజేశారు. ఎంపీ కోటాలో మంజూరైన ఈ ట్రాక్టర్లను కాకినాడ ఎంపీ కార్యాలయంలో అందించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలిశెట్టి భాస్కరరావు, బొలిశెట్టి వేణు, నూకల పండు, ముత్తాబత్తుల సత్తిపండు, వక్కా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి: ఎమ్మెల్యే

అమలాపురం, న్యూస్‌టుడే: మత్స్యకారులందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని మత్స్యకారులతో వారికి అందే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మత్స్యశాఖ కాకినాడ ఉపసంచాలకుడు పి.జయరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో 15మత్స్యకార గ్రామాలుండగా మత్స్యశాఖ ద్వారా అమలుచేసే పథకాల్లో అమలాపురం నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 75 శాతం రాయితీతో వలలు, సైకిళ్ల యూనిట్లు రూ.8.25 లక్షల విలువైనవి 55 మంజూరయ్యాయని మత్స్యశాఖ ఉపసంచాలకుడు జయరాజు తెలిపారు. ఏరియేటర్లు 240 మంజూరయ్యాయన్నారు. వాటి సంఖ్యను నియోజకవర్గానికి మరింత పెంచాలని ఎమ్మెల్యే సూచించారు. మత్స్యకారుల అభివృద్ధికి ఓడలరేవులో రూ.5.50 కోట్లు నిధులతో జెట్టీ నిర్మాణం, పలు మార్కెట్‌షెడ్లు నిర్మాణాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో కోనసీమ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు లంకే భీమరాజు, ఎస్.కొత్తపల్లి సర్పంచి లంకే రామకృష్ణవర్మ, అమలాపురం మత్స్యశాఖ సహాయ సంచాలకుడు ఆనందరావు, అమలాపురం, ఉప్పలగుప్తం, అల్లవరం ఎఫ్‌డీవోలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గ్లిడ్జ్ వేడుకలు



నగదు బహుమతి చెక్కు అందజేస్తున్న చిత్రం

కామనగరువు (అమలాపురం గ్రామీణం): అక్కడ ఓ పక్క కేరింతలు.. మరోపక్క నృత్యాలు.. ఇదంతా కిమ్స్ వైద్యకళాశాలలో నిర్వహించిన గ్లిడ్జ్ వేడుకల్లో నెలకొన్న సందడి. కామనగరువు కిమ్స్ వైద్య కళాశాలలో గ్లిడ్జ్ 2017 ముగింపోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కిమ్స్ ఛైర్మన్ కె.వి.వి.సత్యనారాయణరాజు అధ్యక్షతన నిర్వహించిన వేడుకలకు డిప్యూటీ స్పీకర్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎంపీ పండుల రవీంద్రబాబు, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత 2017లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వర్ణ పతకాలు, నగదు పురస్కారాలతో పాటు ఛైర్మన్ ఎక్స్‌గ్రేషియేషన్ పురస్కారాన్ని కిమ్స్ ఛైర్మన్ చైతన్యరాజు చేతుల మీదుగా రూ.50 వేల నగదు బహుమతిని అందించారు. అనంతరం అతిథుల సమక్షంలో కిమ్స్ ఛైర్మన్‌తో పాటు ఎండీ కె.రవికిరణ్‌వర్మ చైతన్య హెల్త్ సిటీ మాసపత్రికను ఆవిష్కరించారు. కళాశాల డీన్ ఎ.కామేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ క్షయ, శ్వాసకోస వ్యాధుల అవగాహన సదస్సును ఈ ఏడాదిలో విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గైట్ కళాశాల వైస్ ఛైర్మన్ కె.శశికిరణ్‌వర్మ, వైస్ ప్రిన్సిపల్ జి.కె.వి.ప్రసాద్, డాక్టర్ ఆనంద ఆచార్య, మెడికల్ సూపరింటెండెంట్ పి.సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ మోహనరాజు, సీఈవో కె.రఘు, వైద్యులు కె.వాణిమాధవి, రంగారావు, రవిశంకర్, డాన్‌గుప్తా, పవన్, ఆశ, విష్ణు, డి.రేఖాకుమారి తదితరులు పాల్గొన్నారు.

సందడి చేసిన మెహరీన్ కౌర్

కిమ్స్ వైద్యకళాశాలలో జరిగిన గ్లిడ్జ్-2017 వేడుకల్లో సినీనటి మెహరీన్ కౌర్ సందడి చేశారు. మహానుభావుడు, రాజా ది గ్రేట్ చిత్రాల్లో నటించిన మెహరీన్ కౌర్‌ను చూడగానే యువత కేరింతలు కొట్టారు. తరువాత సినీ నేపథ్య గాయకుడు సాయికార్తీక్ తన గీతాలాపనతో ఉర్రూతలూగించారు. దీంతో కిమ్స్ ప్రాంగణమంతా సందడిగా మారింది.

అమలాపురం

హౌసింగ్ బోర్డు కాలనీలో చోరీ

అమలాపురం, న్యూస్‌టుడే: అమలాపురం హౌసింగ్‌బోర్డు కాలనీలో శుక్రవారం రాత్రి రెండు ఇళ్లల్లో చోరీ జరిగిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. జిల్లాలో చెడ్డీబ్యాచ్ తిరుగుతోందని ఇప్పటికే పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు కలవరపాటుకు గురవుతున్నారు. చోరీకి పాల్పడిన ఓ ఇంటిలో కిటికికి ఏర్పాటు చేసుకున్న మెస్‌ను కత్తిరించి ఆపై ఇనుప ఛత్రాలను తొలగించి లోనికి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. మరో ఇంటిలో ఇంటి తలుపున్న గడియలను తొలగించి ఇళ్లలోకి ప్రవేశించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న యాళ్ల అబ్బులు, ఆక్వారైతు చింతా సుబ్బరాజులకు చెందిన ఇళ్లల్లో జరిగిన ఈ చోరీల్లో రెండున్నర కాసుల బంగారం, రూ. 20 వేల నగదు, కొంతమేర అమెరికా డాలర్లు చోరీకి గురయ్యాయి. ఓ ఇంట్లో చోరికి విఫలయత్నం చేశారని, మరో ఇంట్లో మాత్రం గడియను కిటికీ ద్వారా కర్రసాయంతో తొలగించి లోనికి ప్రవేశించారని పోలీసులు చెబుతున్నారు. ఇంట్లో వ్యక్తులు నిద్రిస్తుండగానే ఈ చోరీ జరగడం గమనార్హం. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వైఆర్కే శ్రీనివాస్ తెలిపారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం

అమలాపురం, న్యూస్‌టుడే: అమలాపురం ప్రధాన పంటకాలువలో మహిళ మృతదేహం శనివారం వెలుగు చూసింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మహిళ సుమారు 35 నుంచి 45 ఏళ్ల లోపు నడి వయస్కురాలై ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఎరుపు, నలుపు రంగు వస్త్రాలతో ఆమె మృతదేహం బాగా ఉబ్బిపోయి కనిపిస్తోంది. మృతదేహాన్ని బయటకు తీయించి శవపరీక్షలు చేయించారు. ఆమె సంబంధికులు ఎవరైనా ఉంటే అమలాపురం పట్టణ పోలీసులను సంప్రదించాలని పట్టణ సీఐ వైఆర్కే శ్రీనివాస్ కోరారు.

విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

ఈదరపల్లి (అమలాపురం గ్రామీణం): అమలాపురం మండలశాఖ రూపొందించిన ఎస్టీయూ సమాచారవాణి ఆవిష్కరణ కార్యక్రమాన్ని మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. మండలాధ్యక్షుడు ఈశ్వరరావుతో పాటు జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, ఎంపీడీవో అంబటి శారారాణి సంయుక్తంగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ అధ్యక్షుడు వి.వి.వి.సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు కె.కె.వి.నాయుడు, కె.వి.వి.సత్యనారాయణ, జిల్లా నాయకులు నిమ్మన సత్యనారాయణ, ఎ.ఎస్.డి.ప్రసాదరావు, నల్లా రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కె.రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

✦ యూటీఎఫ్ క్యాలెండర్‌ను మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. సమాచారవాణి పుస్తకాన్ని ఎంపీడీవో అంబటి శారారాణి ఆవిష్కరించి పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు పెన్నాడ శ్రీనివాసరరావు, ప్రధాన కార్యదర్శి ఎమ్.ఈశ్వరరావు, కోశాధికారి బిళ్ల శ్రీనివాస్, కాంప్లెక్స్ కార్యదర్శి ఎమ్.శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ బలోపేతానికి చర్యలు

అమలాపురం, న్యూస్‌టుడే: అమలాపురం పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల్లో నూతన కమిటీలు నియామకం చేసి తద్వారా ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కృషిచేస్తున్నట్లు ఆ సంఘం తెలుగు రాష్ట్రాల ఉపాధ్యక్షుడు సబ్బతి ఫణేశ్వరరావు తెలిపారు. అమలాపురంలో శనివారం మోటారు కార్మిక సంఘం అధ్యక్షుడు కొప్పుల బాబి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శులు ఒంటెద్దు బాబి, రాయుడు వెంకటరమణ, డీసీసీ ఉపాధ్యక్షుడు ములపర్తి సత్యనారాయణ, పఠాన్‌ఇబ్రహీం, కట్టోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

✦ లాలాచెరువులోని ముస్లిం మత గురువును హత్య చేయడం దారుణమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు. అమలాపురం గాంధీబజారులోని పీసీసీ కార్యదర్శి ఒంటెద్దు బాబీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆ పార్టీ నాయకులు ఘటనను ఖండించారు.

తీపి చేదు అనుభవాల సంగమం!

అమలాపురం, న్యూస్‌టుడే: తీపి చేదు కలయికల అనుభవ సారమే కాలగమనంలో కలిసిపోతున్న 2017 సంవత్సర ప్రస్థానం.. కొన్ని సంతోషించదగ్గ పరిణామాలు, విషాదంలో నింపిన చేదు అనుభవాలు నియోజవర్గంలో కనిపించాయి.. తొలకరి పంటకు సకాలంలో సాగు నీరం దివ్వడాన్ని అన్నంపెట్టే అన్నదాతలంతా హర్షించారు. ఏడాది చివరి రోజుల్లో కోనసీమ రైలు మార్గం సుగమం అయిందన్న తీపి వార్త అంతే సంతోషాన్ని నింపింది.

విద్య, ఉపాధిలోనూ ముందడుగు..

పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్ ఇలా అన్ని పరీక్షల్లోనూ నియోజకవర్గం మంచి స్థానంలోనే నిలదొక్కుకుంది. పదోతరగతి పరీక్షా ఫలితాల్లో 98 శాతం ఉత్తీర్ణతను సాధించగా ఉపాధి అవకాశాలు బాగానే అందిపుచ్చుకున్నారు. పలు కళాశాలల్లో పదుల సంఖ్యలో ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థులు కొలువులు సంపాదించగా ఇటీవల వెల్లడైన ఇంజనీరింగ్ పరీక్షా ఫలితాల్లోనూ పలువురు విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఇక ఐఐటీ, ఇతర కోర్సుల్లోనూ నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు అగ్రభాగాన నిలిచారు. ఎంతో మంది నిరుద్యోగులకు వరంలా ప్రకటించిన డీఎస్సీ ప్రకటన వెలువడడం మరింత ఉత్సాహాన్ని నింపింది. ఇక ఉపాధి కల్పనలో భాగంగా నియోజకవర్గంలో ఆయా కార్పొరేషన్ల ద్వారా సుమారు 1000 మందికి స్వయం ఉపాధి అవకాశాలు చేరువ అయ్యాయి.

2017 సింహావలోకనం



కొమరగరిరిపట్నంలో జరిగిన అండర్-17 బాల, బాలికల వాలీబాల్ పోటీలు ప్రారంభోత్సవం(దాచిన చిత్రం)

ఉత్సాహాన్ని నింపిన క్రీడలు..

2017 సంవత్సరం క్రీడాకారుల్లో మరింత ఉత్సాహాన్ని, అవకాశాన్ని నింపిన సంవత్సరం. గొల్లవిల్లిలోని జాతీయస్థాయి వాలీబాల్‌పోటీలు లోగడ కంటే ఘనంగా నిర్వహించారు. కొమరగిరిపట్నంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి అండర్-17 వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఇక గొల్లవిల్లిలోనే అండర్-14 వాలీబాల్‌పోటీలు జరిపారు. చెస్, సైకిలింగ్, కరాటే, ఫుట్‌బాల్, టేబుల్‌టెన్నిస్, బ్యాడ్మింటన్ తదితర క్రీడలు అమలాపురం పట్టణంలో సమర్థంగా నిర్వహించారు.

కోనసీమకు తీపికబురు..

కోనసీమ ప్రజల చిరకాల వాంఛ కోనసీమ రైలు. ఇది సాకారమైనట్లు శుభవార్త వినిపించిన ఏడాది 2017. గౌతమీ నదిపై వంతెన నిర్మాణానికి టెండర్లు ఖరారు, కోనసీమ రైలు ప్రాజెక్టు నిర్మాణ శంకుస్థాపనకు ప్రధాని మోదీ వస్తారని ప్రకటించడం, అమలాపురం పట్టణ ఆధునికీకరణ ఇలా అనేక అంశాలు సంతోషించదగ్గ విధంగా ప్రజలకు వినిపించాయి.

రైతు ధరహాసం..

ఏటా నష్టాల బాటన దెబ్బతింటున్న రైతులకు ఈ ఏడాది బాగానే కలిసొచ్చింది. ప్రతి తొలకరి పంటలో తుపాన్ల తాకిడి లాగానే ఈఏటా కూడా తుపాన్ల గండంపై గడగడ లాడారు. వాతావరణం అనుకూలించడంతోపాటు ఖరీఫ్ పంట అనుకున్న స్థాయిలో దిగుబడులు లభించడంతో అన్నదాతల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇక ఖరీఫ్‌కు ముందస్తుగానే సాగునీరు ఇవ్వడం సాగుచక్రాన్ని కాస్త గాడిలో పడేటట్టు చేసింది.

విషాదాన్ని నింపిన ప్రమాదాలు..

కొత్తపేట మోడేకుర్రు వద్ద చోటుచేసుకున్న ప్రమాదంలో అల్లవరం మండలం ఒకే ప్రాంతానికి చెందిన ఆరుగురు మహిళలు మృత్యువాతపడడం తీరని విషాదాన్ని నింపింది. నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదంలో 12 మంది వరకు మృతిచెందగా పలు ప్రమాదాల్లో గాయాల పాలయ్యారు. గతేడాదితో పోలిస్తే 2017లో నేరరేటు తగ్గుముఖం పట్టిందని పోలీసులు చెబుతున్నారు.

మరెన్నో సందర్భాలు...

ఎస్.యానాం సినీ నటుడు, హిందుపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సందడిచేశారు. ఎస్.యానాం బీచ్‌లో సాగర సంబరం అంబరాన్నంటింది. పలు కళాశాలల్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమాలకు సిని ప్రముఖులు సందడి చేశారు.

వశిష్ట క్షేత్రం ఎదుట రిలే నిరాహార దీక్షలు

ఓడలరేవు(అల్లవరం): ఓడలరేవు గ్రామాభివృద్ధికి 2015లో ఓఎన్జీసీ ఇచ్చిన 18 హామీలను వెంటనే నెరవేర్చాలని ఆ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కొందరు గ్రామస్థులు సంయుక్తంగా శనివారం నుంచి రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. శిబిరంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొల్లు సత్యనారాయణమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు నాతి వినీల లెనిన్‌బాబు, మధుర కుమారస్వామి, అవనిగడ్డ శేషగిరిరావు, పెచ్చేట్టి నరసింహారావు, మల్లాడి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రిలేనిరాహార దీక్షలు చేస్తున్న గ్రామస్తులు

✶ ఓడలరేవు గ్రామాభివృద్ధిని ఓఎన్జీసీ విస్మరిస్తోందని స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు గత కొన్నిరోజులుగా చేస్తున్న రిలేనిరాహార దీక్షలు శనివారం నాటికి పదకొండో రోజుకు చేరుకున్నాయి. తమ డిమాండ్లు నెరవేర్చేవరకు ఉద్యమాన్ని వేడేది లేదని ఆందోళనకారులు తేల్చిచెప్పారు.

జన్మభూమి- మాఊరు విజయవంతానికి పిలుపు

ఉప్పలగుప్తం(గడియారస్తంభం): ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జన్మభూమి మండల ప్రత్యేకాధికారి, ఉద్యానశాఖ సహాయ సంచాలకుడు సీహెచ్ శ్రీనివాసులు అన్నారు. ఉప్పలగుప్తం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జన్మభూమి కార్యక్రమంపై ఇన్‌ఛార్జి ఎంపీడీవో జేఎల్‌ఎన్ దీక్షితులు అధ్యక్షతన అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జనవరి 2 నుంచి 11 వరకు ఆయా గ్రామాల్లో నిర్వహించే సభల్లో ప్రభుత్వం నిర్దేశించిన పది అంశాలపై చర్చిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, మండలాధ్యక్షుడు శిరంగు సత్తిరాజు, జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

శ్రీరామ వైభవం అపురూపం

ఉప్పలగుప్తం(గడియారస్తంభం): అపురూపమైన శ్రీరామ వైభవాన్ని నిత్యం జపిస్తూ ఉండాలని, ఆధ్యాత్మిక విలువలను అందించి ఆదర్శంగా నిలిచిన శ్రీరామ పట్టాభిషేకం ప్రాముఖ్యత ఎనలేనిదని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. ఉప్పలగుప్తం మండలంలో శ్రీ పట్టాభిరామ సప్తసప్తాహ మహోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం శ్రీరామ వైభవంపై ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో శ్రీరాముని ప్రాశస్త్యాన్ని చాగంటి తన ప్రవచనంలో తెలిపారు. మహోత్సవాల్లో భాగంగా తొలుత ఉదయం పండితులు సుదర్శనం జనార్ధనచార్యుల ఆధ్వర్యంలో శ్రీరామపట్టాభిషేకం, కల్యాణమహోత్సవం, కుంభాభిషేకం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. 48 రోజులుగా నిర్వహిస్తున్న ఈ సప్తాహ మహోత్సవాలలో భాగంగా కోనసీమ భజన సమాజం గౌరవ అధ్యక్షుడు కుంపట్ల భాపన్నాయుడును సువర్ణ సింహతలాట సన్మానాన్ని నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిపారు. నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో పలువురిని ఘనంగా సత్కరించారు.



ప్రవచిస్తున్న చాగంటి కోటేశ్వరరావు

చలనచిత్రాలు అనపర్తి: సత్యగౌరి: 2 కంట్రీస్, సూర్యశ్రీ - ఎం.సి.ఎ, రంగంపేట: జానకీరామా: ఒక్క క్షణం, మండపేట: సప్తగిరి: ఒక్కక్షణం, సప్తగిరి మినీ: ప్రొజెక్ట్, అంబిక: ఎం.సి.ఎ, సత్యశ్రీ: 2 కంట్రీస్, విజయ: 2 కంట్రీస్, రాజరత్న: హలో, రాజరత్న మినీ: జుమాంజీ.

అనపర్తి

ముగిసిన ఏకాహ భజనలు

రంగంపేట, న్యూస్‌టుడే : ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని రంగంపేట మండలంలోని రంగంపేట, వడిశలేరు, చంద్రేడు రామాలయాల్లో చేపట్టిన ఏకాహ భజన కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. శుక్రవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ఈ భజన కార్యక్రమాలు శనివారం ఉదయం 6 గంటలకు ముగించారు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో చక్రధరరావు

'జన్మభూమి' విజయవంతానికి పిలుపు

పెదపూడి, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో పి.చక్రధరరావు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో మండలశాఖ అధికారులు, ప్రజాప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్నిశాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం ఆయా గ్రామాల్లో సభలను నిర్వహించాలని సూచించారు. సమయపాలన పాటించాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ జన్మభూమి కార్యక్రమంలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. మండలంలోని 18 గ్రామాలకు సంబంధించి రెండు బృందాలను ఏర్పాటు చేశామని, ఒక బృందానికి ఎంపీడీవో, రెండో దానికి తహసీల్దారు ప్రధానంగా హాజరవుతారని చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడు చిర్లా వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను జన్మభూమిలో ప్రజలకు పూర్తిగా వివరించాలన్నారు.

ఇదీ ప్రణాళిక

పెదపూడి: జనవరి 2న పైన, రాజుపాలెం, 3న రామేశ్వరం, అచ్యుతాపురత్రయం, 4న కరకుదురు, దోమాడ, 5న పెదపూడి, పెద్దాడ, 6న కుమారప్రియం, కైకవోలు, 7న వేంద్ర, చింతపల్లి, 8న కాండ్రేగుల, చింతపల్లి, 9న పుట్టకొండ, సంపర, 10న జి.మామిడాడ, 11న గండ్రేడు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎంపీడీవో చెప్పారు.

విద్యాశాఖ ప్రత్యేకత కనిపించాలి..

బిక్కవోలు: జన్మభూమి కార్యక్రమంలో విద్యాశాఖ ప్రత్యేకత కనిపించాలని ఎంఈవో శివరామకృష్ణయ్య అన్నారు. శనివారం మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి గ్రామంలో నోడల్ అధికారులుగా ఆయా గ్రామాల్లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యవహరించాలని సూచించారు. విద్యాశాఖ తరపున జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఫ్లెక్సీ రూపంలో తెలపాలన్నారు. 31న సెలవు దినం అయినప్పటికీ ఉపాధ్యాయులంతా అందుబాటులో ఉండాలన్నారు.

ప్రశాంతంగా జీవించాలి: ఎస్సై

కాండ్రేగుల(పెదపూడి), న్యూస్‌టుడే: గ్రామాల్లోని ప్రజలు ప్రశాంతంగా జీవించాలని పెదపూడి ఎస్సై కె.కిషోర్‌బాబు సూచించారు. శనివారం పెదపూడి మండలం కాండ్రేగుల శివారు గుబ్బలవారిపాలెంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచితుల ఫోన్ల ద్వారా ప్రజలు మోసపోవద్దన్నారు. అపరిచితులు బ్యాంకు ఉద్యోగస్తులమని ఫోన్ చేసి ఏటీఎం కార్డుల నంబర్లు చెప్పాలని కోరితే వారిని నమ్మి వివరాలు చెప్పొద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి వాహనాలు నడపాలని సూచించారు. దోమాడలోని ఎంపీపీ పాఠశాలను దత్తత తీసుకున్నానన్నారు. గ్రామంలో ఎమైనా సమస్యలుంటే స్థానికంగా పరిష్కరించుకోవాలన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో చెడ్డీ గ్యాంగ్ తిరుగుతోందని, నిక్కర్లు వేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు తక్షణం సమాచారం అందించాలని కోరారు. గ్రామాల్లో కోడిపందేలు, జూదం నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

మట్టిలో మాణిక్యాలు

రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్న జి.మామిడాడ విద్యార్థులు

జి.మామిడాడ(పెదపూడి), న్యూస్‌టుడే: పేదరికం చిన్న చూపు చూసినా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో తమకు తామే సాటి అని నిరూపిస్తున్నారు. పెదపూడి మండలంలోని జి.మామిడాడ జిల్లా పరిషత్తు బాలుర పాఠశాల విద్యార్థులు మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో విజయాలు సాధిస్తూ రాణిస్తున్నారు. వయసులో చిన్నవారైనా క్రీడల్లో సత్తా చాటుతున్నారు. వివిధ పోటీల్లో అరుదైన విజయాలు సాధించి పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర క్రీడా వసతులున్నా, ఆడుకోవడానికి ఆటస్థలాలు లేకపోయినా అవేమీ తమకు అడ్డురావని నిరూపిస్తున్నారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి మెరుగైన క్రీడాకారులను తీర్చిదిద్దాలన్న ధ్యేయంతో ప్రభుత్వ పాఠశాలల్లోని వ్యాయామోపాధ్యాయులు కృషి చేస్తుండడంతో లక్ష్యాన్ని అలవోకగా ఛేదిస్తున్నారు. వీరికి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అరకొర క్రీడాప్రాంగణాల్లోనే శిక్షణ ఇస్తున్నా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల్లో జరిగే వాలీబాల్ పోటీల్లో జి.మామిడాడ విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారు.



జి.మామిడాడలో వాలీబాల్ ఆడుతున్న విద్యార్థినులు

జాతీయస్థాయిలో రాణిస్తా..



చిన్ననాటి నుంచి వాలీబాల్ అంటే చాలా ఇష్టం. పాఠశాల స్థాయిలో క్రీడలు ఆడినప్పుడు బహుమతులు అందుకోవడంతో దీనిపై ఆసక్తి పెరిగింది. ఉపాధ్యాయుల కృషితో ఇప్పటికి 11 సార్లు రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించా. సబ్ జూనియర్ విభాగంలో నాలుగు సార్లు పాల్గొన్నా. క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించి మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకుంటా.

– వాసంశెట్టి దేవీప్రియ, 10వ తరగతి విద్యార్థిని

క్రీడా కోటాలో ఉద్యోగం



మాది పేద కుటుంబం. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ వాలీబాల్‌పై మక్కువ పెంచుకున్నా. ఇప్పటి వరకూ రాష్ట్ర స్థాయిలో ఐదు సార్లు వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నా. క్రీడ కోటాలో ఉద్యోగం సంపాదించడానికి మరింత శ్రమిస్తా. దీంతో పాటు గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని ఉంది.

– కురందాసి భవానీ, 10వ తరగతి విద్యార్థిని

వాలీబాల్ అంటే ఇష్టం



చిన్నతనం నుంచి వాలీబాల్ అంటే ఇష్టం. 6వ తరగతి నుంచి వాలీబాల్ క్రీడలో శిక్షణ పొందాను. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఇప్పటివరకూ ఎనిమిది సార్లు పాల్గొన్నా. మండల, జిల్లా స్థాయిలో ఉత్తమ బహుమతులు పొందా. పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సాధన చేస్తున్నా.

– కాదా తేజస్విని, 10వ తరగతి విద్యార్థిని

వ్యాయామ ఉపాధ్యాయురాలినవుతా..



వాలీబాల్ క్రీడలో జాతీయస్థాయిలో రాణించి వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సంపాదించాలనేది నా కోరిక. మా పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నా. వాలీబాల్ క్రీడకు సంబంధించి అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తే మరింత మంది క్రీడాకారులు తయారవుతారు.

– గంటా సీతాదేవి, 10వ తరగతి విద్యార్థిని

పారిశ్రామిక ప్రగతి సాధించాలి: ఎమ్మెల్యే

అనపర్తి, న్యూస్‌టుడే : అనపర్తి పరిసర ప్రాంతాలు పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అనపర్తి ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాలులో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక ప్రగతిని సాధించాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి స్పష్టమైన సంకల్పంతో ఉన్నారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను సద్వినియోగం చేసుకుని నిరుద్యోగ సమస్య పరిష్కారానికి విద్యావంతులు కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలోని బలభద్రపురంలో ఎలిప్ ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామిక పార్కు ఏర్పాటు కానుందని చెప్పారు. ఈ పార్కు రావడానికి ఎంపీ మురళీమోహన్ కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎలిప్ ఛైర్మన్ రమాదేవి మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు మహిళలు ముందుకురావాలని కోరారు. అనంతరం పరిశ్రమల శాఖ ప్రతినిధి రాజు మాట్లాడుతూ కొబ్బరి ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు. ఎంపీపీ ఉమామహేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లక్ష్మీఅండాళమ్మ, విమల ప్రియ, మాగంటి రూప, బిక్కవోలు ఎంపీపీ వేణమ్మ, జడ్పీ ఉపాధ్యక్షుడు నళినీకాంత్, పారిశ్రామిక వేత్తలు పాండురంగారెడ్డి, కొవ్వూరి పాపారెడ్డి, రామలింగారెడ్డి, పడాల సుబ్బారెడ్డి, కొవ్వూరి అప్పారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

రామవరం(అనపర్తి): డైరీ, జీవోల అనుబంధ పుస్తకం ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం రామవరంలో అనపర్తి రాష్ట్రోపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ, సెలవు దరఖాస్తు పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడు కొవ్వూరి పోలిరామారెడ్డి, ప్రధాన కార్యదర్శి నిడదవోలు సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శి కొవ్వూరి రవి భాస్కరరెడ్డి, టి.ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

బిక్కవోలు: జనవరి 2 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. తొలుత తొస్సిపూడి నుంచి జన్మభూమి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ప్రతి అధికారి ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, వివిధ కార్యక్రమాల గురించి పూర్తిస్థాయి అవగాహనతో హాజరుకావాలన్నారు. గత జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారం తదితర విషయాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం మండలంలోని ఊలపల్లి, కొమరిపాలెం తదితర గ్రామాలకు చెందిన 27 మంది చేనేత కార్మికులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఎంపీపీ బేరా వేణమ్మ, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు నళినీకాంత్, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, అన్నవారం దేవస్థానం పాలకవర్గం సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సురేష్ కుమార్‌రెడ్డి, సూరారెడ్డి పాల్గొన్నారు.



పెదపూడి వెలుగు కార్యాలయంలో శిక్షణ పొందుతున్న సాధికార మిత్రలు

ముగిసిన సాధికార మిత్రల శిక్షణ

పెదపూడి, న్యూస్‌టుడే: అయిదు రోజులుగా పెదపూడి వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సాధికార మిత్రల శిక్షణ శనివారంతో ముగిసిందని వెలుగు ఏపీవో అనిల్ కుమార్ తెలిపారు. మండలంలోని కైకవోలు, జి.మామిడాడ, రామేశ్వరం, పుట్టకొండ, పెదపూడి గ్రామాలకు సంబంధించి 245 మందికి శనివారం శిక్షణ ఇచ్చామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు సాధికార మిత్రల పాత్ర కీలకమైందన్నారు. మండలంలోని 811 మంది సాధికారమిత్రలను ఎంపిక చేయగా వారందరికీ శిక్షణ ఇచ్చామన్నారు.

591 మందికి అవగాహన

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట ఇందిర క్రాంతి పథకం కార్యాలయంలో నిర్వహిస్తున్న సాధికార మిత్రల శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. మండలంలోని 591 మంది సాధికార మిత్రలకు నాలుగు రోజులుగా వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై 35 కుటుంబాలకు ఒక్కొక్క సాధికార మిత్ర ప్రజలకు వివరించనున్నట్లు వెలుగు పథకం ఏపీఎం నాయుడు చెప్పారు.

అనపర్తి

చికిత్స పొందుతున్న అంగన్‌వాడీ ఉద్యోగి

రంగంపేట, న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రంగంపేట మండలం జి.దొంతమూరు అంగన్‌వాడీ ఉద్యోగి అనంతలక్ష్మి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి చెరుకూరి లక్ష్మి శనివారం తెలిపారు. అనంతలక్ష్మి ఆమె ఇంటి వద్దనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు చెప్పారని, రంగంపేట కార్యాలయంలో జరిగిందన్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

ప్రజాప్రతినిధుల పరామర్శ

జి.మామిడాడ(పెదపూడి), న్యూస్‌టుడే: పెదపూడి మండలం జి.మామిడాడ గ్రామానికి చెందిన కర్రి బామిరెడ్డి ఇటీవల మృతి చెందడంతో శనివారం పలువురు ప్రజాప్రతినిధులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యుడు నల్లమిల్లి శేషారెడ్డి తదితరులు సంతాపం తెలిపారు.



వడిశలేరులో కేక్‌ను కోస్తున్న ఎంపీ మురళీమోహన్, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తదితరులు

ప్రయాణాల్లో నిబంధనలు పాటించాలి

వడిశలేరులో నూతన సంవత్సర సంబరాలు

రంగంపేట, న్యూస్‌టుడే: నిబంధనలు పాటిస్తూ ప్రయాణం సాగించాలని, నిండు ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎంపీ మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం రాత్రి రంగంపేట మండలం వడిశలేరులో తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆళ్ల గోవిందు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. అధిక సంఖ్యలో ఆటో యూనియన్ ప్రతినిధులు, ప్రయాణికులు, తెదేపా కార్యకర్తలు దీనికి హాజరయ్యారు. చిన్న చిన్న లోపాలతో ప్రాణాలు కోల్పోతున్న కొన్ని వాస్తవ కథనాలను ఎంపీ, ఎమ్మెల్యే, పెద్దాపురం డీఎస్పీ రామారావు వివరించారు. రూ.15 చెల్లించి ప్రతిఒక్కరూ చంద్రన్న బీమాలో చేరాలని సూచించారు. 2017లో సాధించిన విజయాలను గుర్తు చేసుకోవడంతోపాటు 2018లో మరిన్ని విజయాలు సాధించాలని జిల్లా తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఆళ్ల గోవిందు అన్నారు. అనంతరం నూతన సంవత్సర కేక్‌ను ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు కోసి అందరికీ పంచారు. జడ్పీటీసీ సభ్యుడు కర్రి ధర్మారెడ్డి(దొరబాబు), డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు పోతుల వెంకట్రాజు, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, సీఐ వీరయ్యగౌడ్, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ నీలపాల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల క్రీడాపోటీల్లో విజేతలు వీరే

న్యూస్‌టుడే, కలెక్టరేట్: రెవెన్యూ ఉద్యోగుల జిల్లా స్థాయి క్రీడాపోటీలు శనివారం ముగిశాయి. వివిధ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. మహిళల బాల్‌బ్యాడ్మింటన్: రామచంద్రపురం డివిజన్, పెద్దాపురం డివిజన్, పురుషుల బాల్‌బ్యాడ్మింటన్: అమలాపురం డివిజన్, పెద్దాపురం డివిజన్, పురుషుల చదరంగం: ఎంఎస్ రాయుడు(అమలాపురం డివిజన్), ఎ.నాగమల్లేశ్వరరావు, మహిళల చదరంగం: ఆర్.శ్రావణి(పెద్దాపురం డివిజన్), ఐ.కమలకుమారి(రాజమహేంద్రవరం డివిజన్), క్యారమ్స్ మహిళల డబుల్స్ విభాగం: ఎన్‌ఎస్‌ఆర్‌ఎస్ పూర్ణిమ, సీహెచ్.రేణుక(అమలాపురం), పి.విజయకుమారి, ఎస్‌ఎన్‌వీడీ శ్రీదేవి(కాకినాడ డివిజన్), మహిళల సింగిల్స్: పి.విజయకుమారి(కాకినాడ డివిజన్), పి.యామిని(రామచంద్రపురం డివిజన్), క్యారమ్స్ పురుషుల సింగిల్స్: వైదినేశ్(ఎటపాక), కె.కిరణ్‌కుమార్‌రెడ్డి(కలెక్టరేట్), పురుషుల డబుల్స్ విభాగం: ఎంఎస్ రాయుడు, డి.ప్రభాకరరావు(అమలాపురం), కె.అన్నవరం, ఎం.విజయకుమార్(కలెక్టరేట్), టేబుల్ టెన్నిస్ మహిళల సింగిల్: బి.సుగుణ(కాకినాడ డివిజన్), వి.సీత(రామచంద్రపురం), డబుల్స్: బి.సుగుణ, శ్రీదేవి(కాకినాడ డివిజన్), వి.సీత, కె.విజయరేఖ(రామచంద్రపురం), స్లోసైక్లింగ్ పురుషుల విభాగం: టి.అబ్బులు(రాజమహేంద్రవరం), కె.రాజశేఖర్(అమలాపురం), 45 ఏళ్లు పైబడిన పురుషుల విభాగం: ఆర్.శ్రీనివాస్(పెద్దాపురం), కె.శ్రీనివాస్(పెద్దాపురం), పురుషుల టగ్ ఆఫ్ వార్: రాజమహేంద్రవరం, అమలాపురం, మహిళల విభాగం: రాజమహేంద్రవరం, కలెక్టరేట్, కబడ్డీ పురుషులు: రాజమహేంద్రవరం, అమలాపురం, బాస్కెట్ బాల్ పురుషులు: రాజమహేంద్రవరం, అమలాపురం.

అథ్లెటిక్స్‌లో..

★ 100 మీటర్ల 45 ఏళ్లలోపు పరుషుల పరుగు పందెం: బి.గంగరాజు(రంపచోడవరం), కె.చంద్రరావు(రామచంద్రపురం), జి.బాపిరాజు(రాజమహేంద్రవరం)

సారూ.. సమస్యలు పరిష్కరించరూ...



ఆక్రమణలు తొలగించాలి

సమస్య: మెళ్లూరు వద్ద ర.భ.శాఖ రహదారి పక్కన ఇరువైపులా వేసిన గడ్డిమేట్లు రోడ్డుపైకి రావడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. పెద్దవాహనాలు పక్క పక్క నుంచి వెళ్లేందుకు వీలులేకపోవడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. రహదారి ఆక్రమణలను తొలగించాలి.

– సూర్యారావు, మెళ్లూరు

సమాధానం: సర్పంచి, పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై అక్కడ రోడ్డుపై ఇరువైపులా వేసిన గడ్డిమేట్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

– సాయిబాబారెడ్డి, ఏఈ, ర.భ.శాఖ

– న్యూస్‌టుడే, బిక్కవోలు

రాకపోకలకు ఇక్కట్లు

సమస్య: పెదపూడి మండలం చింతపల్లి, కరప రోడ్డులో పుట్టకొండ వంతెన నుంచి చింతపల్లి లాకు వరకు ఉన్న రోడ్డు గతుకులమయంగా మారింది. దీంతో రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు సమస్యను పరిశీలించి చర్యలు తీసుకోవాలి.

– ఎ.వి.ఎస్.రావు, చింతపల్లి

సమాధానం: రహదారికి ఇటీవల తాత్కాలిక మరమ్మతులు చేయించాం. మళ్లీ సమస్యను పరిశీలించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

– కె.శ్రీనువాసు, ర.భ.శాఖ, జేఈ

– న్యూస్‌టుడే, పెదపూడి





రోడ్డు ధ్వంసం

సమస్య: పొలమూరు ఎంపీపీ పాఠశాల నుంచి ఎస్సీపేటకు వెళ్లే సీసీ రోడ్డు చివర్లో కాలువ వద్ద శిథిలమైంది. దీంతో మురుగు నిలిచిపోయి స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– శ్రీనివాసరెడ్డి, పొలమూరు

సమాధానం: ఆ ప్రాంతంలో సమస్యను గుర్తించి డ్రైనేజీలో మురుగు నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటాం.

– మూర్తి, కార్యదర్శి

– న్యూస్‌టుడే, అనపర్తి



మురుగుతో వెతలు

సమస్య: ముకుందవరం ప్రాథమికోన్నత పాఠశాల సమీపంలో మురుగు కాలువను శుభ్రం చేయడం లేదు. దీంతో దుర్గంధం వ్యాపించి విద్యార్థులు, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి కాలువను శుభ్రం చేయించాలి.

– రాము, రంగంపేట

సమాధానం: ఎప్పటికప్పుడు గ్రామంలో మురుగు కాలువలను శుభ్రం చేయిస్తున్నాం. పాఠశాల చెంత మురుగు కాలువను పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం.

– కామేశ్వరి, కార్యదర్శి, ముకుందవరం

– న్యూస్‌టుడే, రంగంపేట

సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబరు: 91000 20947

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

పొలమూరు(అనపర్తి), న్యూస్‌టుడే: అనపర్తి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు శిక్షణ కేంద్రం ఏవో ఝాన్సీ శనివారం వరి సాగుకు సంబంధించి రైతులకు పలు సూచనలు, సలహాలను అందించారు. శనివారం పొలమూరులో జరిగిన కార్యక్రమంలో రైతులకు తొలి దశ గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా విత్తన శుద్ధి ఎలా చేయాలి, ఎరువుల వాడకం తదితర అంశాలను వివరించారు. ఎకరానికి కేజీ సుడోమోనాస్ చల్లడం వల్ల వరికి దుబ్బు కుళ్లు తెగులును అరికట్టవచ్చన్నారు. ఎరువులను తగిన మోతాదుల్లో వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి శ్రీలక్ష్మి, ఎంపీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

కంటి, దంత సంరక్షణ తక్షణావసరం

జి.మామిడాడ(పెదపూడి), న్యూస్‌టుడే: విద్యార్థులు, పెద్దలు దంత సంరక్షణలో జాగ్రత్తలు పాటించాలని జి.మామిడాడ రోటరీ క్లబ్ అధ్యక్షుడు సబ్బెళ్ల రామచంద్రారెడ్డి సూచించారు. జి.మామిడాడలో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషి దేహంలో అతిముఖ్యమైనవి కళ్లు, దంతాలేనన్నారు. వాటి సంరక్షణకు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే నష్టం జరుగుతుందని, వాటిని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుని రక్షణ కల్పించాలన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజానగరానికి చెందిన జీఎస్ఎల్ ఆసుపత్రి దంత వైద్యులు గ్రామంలోని ప్రజలకు, జిల్లా పరిషత్తు బాలురు, బాలికల పాఠశాలల విద్యార్థులకు ఆయా పాఠశాలల వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి హాజరైన వారందరినీ పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా॥ ప్రవీణ, డా॥డిసౌజ, జి.మామిడాడ రోటరీ క్లబ్ వ్యవస్థాపకుడు నల్లమిల్లి బుజ్జిరెడ్డి, ఉపాధ్యక్షుడు నల్లమిల్లి సుబ్బారెడ్డి, కార్యదర్శి మేడపాటి సత్తిరాజు, కోశాధికారి సబ్బెళ్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జి.మామిడాడలో విద్యార్థులకు దంతవైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న రుత్వికులు

కొంకుదురులో వేంకటేశ్వరుని కల్యాణం

కొంకుదురు(బిక్కవోలు), న్యూస్‌టుడే: కొంకుదురు బుడతలమామిడి వద్ద వెలసిన పద్మావతి, బీబీనాంచారీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణ కర్తలుగా గ్రామానికి చెందిన దర్భా కృష్ణచైతన్య దంపతులు వ్యవహరించారు. రుత్వికులు భాస్కరశర్మ, రమణశర్మల ఆధ్వర్యంలో కల్యాణం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కొవ్వూరి వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట

చలనచిత్రాలు జగ్గంపేట: **కృష్ణవేణి** - ఒక్క క్షణం, **జె.వి.ఆర్. సినిమాస్ స్క్రీన్ I** - ఎం.సి.ఎ., **జె.వి.ఆర్. సినిమాస్ స్క్రీన్ 2-** హలో, **నాగేశ్వర:** 2 కంట్రీస్, **గోకవరం: పద్మప్రియ** - ఎం.సి.ఎ., **శ్రీనివాస:** ఒక్క క్షణం.

ఉల్లాసంగా... ఉత్సాహంగా...

జగ్గంపేట: నూతన సంవత్సర వేడుకలను జగ్గంపేటలోని రవీంద్రభారతి పాఠశాలలో శనివారం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సుధారాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సరదాగా గడిపారు. కొత్త సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

2 నుంచి జన్మభూమి గ్రామసభలు

కిర్లంపూడి: కిర్లంపూడి మండలంలో జనవరి 2వ తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమి గ్రామసభల వివరాలను నోడల్ అధికారిణి రత్నప్రశాంతి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో రామాచారి తెలిపారు. మొదటిరోజు ఉదయం 10 గంటలకు సింహాద్రిపురం గ్రామంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం 2గంటలకు రామకృష్ణాపురం గ్రామంలో జన్మభూమి గ్రామసభను నిర్వహిస్తామన్నారు. 3న రాజుపాలెం, ముక్కొల్లు, 4న గెద్దనాపల్లి, భూపాలపట్నం, 5న ఎస్.తిమ్మాపురం, శృంగరాయునిపాలెం, 6న రామచంద్రపురం, తామరాడ, 7న గోనేడ, సోమరాయణింపేట, 8న వేలంక, జగపతినగరం, 9న పాలెం, వీరవరం, 10న సోమవరం, కృష్ణవరం, 11న బూరుగుపూడి, కిర్లంపూడిలోని మండల పరిషత్తు కార్యాలయం వద్ద గ్రామసభలు జరుగుతాయని తెలిపారు.



జగ్గంపేటలో ప్రార్థనలు చేస్తున్న రఘురామ్, విద్యార్థులు

ఫరూక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు

జగ్గంపేట, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం లాలాచెరువులోని ప్రార్థనా మందిరంలో హత్యకు గురైన మహ్మద్ ఫరూక్ ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక స్వామివివేకానంద విద్యా సంస్థలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఫరూక్‌ను హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పనుల వివరాలు సేకరిస్తున్న అధికారులు

అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ

గండేపల్లి: స్థానిక మండల పరిషత్తు కార్యాలయం వద్ద శనివారం ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని 18 పంచాయతీల్లో చేసిన ఉపాధి తదితర పనులకు రూ.8.15 కోట్లు ఖర్చు చేయగా రూ.7.25 లక్షల వరకు అక్రమాలకు పాల్పడినట్లు ఇతర జిల్లాల నుంచి వచ్చిన అధికారులు గుర్తించారు. విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాల్లో రూ.1200, సామాజిక పింఛన్ల పంపిణీలో రూ.2.55 లక్షల అక్రమాలు జరిగినట్లు నిర్ధారించారు. ఈ మేరకు తప్పు చేసిన క్షేత్ర సహాయకుల నుంచి రూ.7,500 చొప్పున రూ.1.47 లక్షలు రికవరీ రాసి మిగతాది డ్రాపింగ్ కింద రాసినట్లు ఏపీవో భ్రమరాంబ తెలిపారు. ఈ తనిఖీ తూతూ మంత్రంగా జరిగినట్లు పలువురు విమర్శలు గుప్పించారు. ప్రజాప్రతినిధులు, ప్రజలకు తెలియకుండానే కార్యక్రమాన్ని ముగించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్యామల, విజిలెన్స్ అధికారి శర్మ, ఎంపీడీవో రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పట్టించుకోండి... సమస్యలను తీర్చండి



తాగునీటి వృథా

సమస్య: స్థానిక పద్మనాభనగర్ కాలనీలో పైపులైను పాడైంది. నీరు వృథాగా పోతోంది. అధికారులు స్పందించి తాగునీటి వృథాను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి.

- సత్తిబాబు, జగ్గంపేట

సమాధానం: స్థానిక కాలనీలో తాగునీటి వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

- సత్యరమేష్, గ్రామీణ నీటిసరఫరా అధికారి, జగ్గంపేట

మీరూ... పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబర్లు:
జగ్గంపేట: 80085 74201
గోకవరం: 80086 22066
కిర్లంపూడి: 80085 74203
గండేపల్లి: 79950 67052



మురుగు పారేదెలా?

సమస్య: జగ్గంపేటలోని మురుగు కాలువలో తుప్పలు పెరిగిపోయాయి. నీరు ముందుకు పారడంలేదు. కాలువలో తుప్పలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి.

- ప్రసాద్, జగ్గంపేట

సమాధానం: మురుగు కాలువలో పెరిగిన తుప్పల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.

-వై.గణేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి, జగ్గంపేట

–న్యూస్‌టుడే, కిర్లంపూడి

చేతిపంపును బాగుచేయండి



సమస్య: కృష్ణవరం గ్రామంలో చేతి పంపు పనిచేయక తాగునీటికి అవస్థలు పడుతున్నాం. చాలా రోజుల నుంచి ఇదే పరిస్థితి ఉంది. చేతిపంపును బాగు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

-బొదిరెడ్ల సుబ్బారావు, కృష్ణవరం

సమాధానం: అక్కడి చేతి పంపునకు మరమ్మతులు చేయిస్తాం. స్థానికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.

-వెంకటేశ్వరరావు, కార్యదర్శి, కృష్ణవరం

వేలాడుతున్న విద్యుత్తు తీగలు



సమస్య: రామకృష్ణాపురం గ్రామంలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయి. ఇటుగా వెళ్లేవారికి ఇబ్బందిగా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నాం. ఈ తీగలను సరి చేయించాలి.

- కంఠా శ్రీనివాసరావు, రామకృష్ణాపురం

సమాధానం: రామకృష్ణాపురంలో విద్యుత్తు తీగలను సరిచేసేందుకు చర్యలు తీసుకుంటాం.

-నాగేశ్వరరావు, ట్రాన్స్‌కో ఏఈఈ, కిర్లంపూడి


కోతులు... కొంప ముంచుతున్నాయ్!

✦ గుల్లవుతున్న ఇళ్లు ✦ ఇబ్బంది పడుతున్న ప్రజలు



ఎస్.తిమ్మాపురంలో ఇంటిపై పెంకులు ధ్వంసమై..

కిర్లంపూడి, న్యూస్‌టుడే: అమ్మో కోతులు... ఎక్కడ చూసినా అదే మాట. వీటి ధాటికి రెండు గ్రామాల ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఇవి ఇంటి పైకప్పులను ధ్వంసం చేస్తున్నాయి. ఇంట్లోకి ప్రవేశించి దొరికిన వస్తువులను పట్టుకుపోతున్నాయి. ఇటువంటి ఘటనలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కిర్లంపూడి మండలం ఎస్.తిమ్మాపురం, శృంగరాయునిపాలెం గ్రామాలు రహదారులకు ఇరువైపులా ఉంటాయి. ఇవి ఏలేరు ప్రధాన కాలువను ఆనుకుని ఉండటంతో చెట్లు, తోటలు అధికంగా విస్తరించాయి. దీంతో కోతుల గుంపులు పెరిగాయి. ఇవి ఊళ్లపై పడుతున్నాయి. ఈ గ్రామాల్లో పెంకుటిళ్లు ఎక్కువగా ఉండటంతో వాటికి అనుకూలంగా మారింది. ఇంటి పైకప్పునకు ఉన్న పెంకులను తొలగించి లోపలకు చొరబడుతున్నాయి. చెట్ల పైనుంచి నివాసాల పైకి దూకుతుండటంతో పెంకులు పగిలిపోతున్నాయి. ఈ సంఘటనలతో నివాసితులకు కంటి మీద కునుకు ఉండటం లేదు. నివాసాలను పరిరక్షించుకోవడం పెనుభారంలా మారింది. వండిన అన్నం పాత్రలనూ ఎత్తుకెళ్లిపోతున్నాయి. ఒంటరిగా ఉన్నవారిపై దాడిచేసి మరీ వస్తువులను తీసుకెళ్లిపోతున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో స్థానికంగా పనులు దొరకక గ్రామాంతరం వెళ్లేవారు చాలామంది ఉన్నారు. కోతుల గుంపుల దాడితో వారిళ్లు పనికిరాకుండా పోతున్నాయి. కష్టపడి సంపాదించుకుని తెచ్చుకున్న డబ్బులతో మళ్లీ నివాసాలను బాగు చేయించుకోవాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు. పెంకులు ఊడిరాకుండా ఉండేందుకు ఖాళీల మధ్య సిమెంటు పూత పెట్టిస్తున్నామని స్థానికులు అంటున్నారు. అయినా పైనుంచి పెంకుల మీదకు దూకడంతో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ప్రయోజనం ఉండటం లేదని వాపోతున్నారు. గ్రామాల్లో సంచరిస్తున్న కోతులను దూర ప్రాంతాలకు తరలించాలని కోరుతూ రెండు గ్రామాల ప్రజలు జిల్లా అటవీశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గత ఏడాది జన్మభూమి గ్రామసభల్లో అధికారులకు వినతులు అందించారు. గ్రామంలో కోతుల బెడద ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి రెండు గ్రామాల సమస్యను పరిష్కరించాలని ప్రజలు విన్నవిస్తున్నారు.



ఇంటి పెంకులు కదలకుండా ఖాళీల మధ్య సిమెంటు పూత

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

కిర్లంపూడి: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు, కోడిపందేలు వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కిర్లంపూడి ఎస్సై ఎ.బాలాజీ తెలిపారు. కృష్ణవరం గ్రామంలో శనివారం రాత్రి మన ఊరు- మన పోలీసు కార్యక్రమాన్ని కిర్లంపూడి పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను కుటుంబ సభ్యులతో సరదాగా గడపాలన్నారు. అంతేతప్ప పేకాట, గుండాటలు, కోడిపందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సుబ్బిరెడ్డి, గ్రామ నాయకులు చాగంటి వీరబాబు, బొదిరెడ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట

ఆలయం వద్ద అన్నసమారాధన

కృష్ణునిపాలెం(గోకవరం): కృష్ణునిపాలెం గ్రామంలోని సీతారాముల ఆలయం వద్ద శనివారం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధా చంటి, మలిరెడ్డి బులికృష్ణ, మండిగ గంగాధర్, మండిగ రామన్‌జీ, బోలగొండ రాజారెడ్డిలతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

గోకవరం: విద్యుత్తు బిల్లుల చెల్లింపునకు ఏర్పాటు చేసిన కేంద్రాలు ఈ ఆదివారం అన్నిచోట్లా యథావిధిగా పనిచేస్తాయని ఆ శాఖ ఏఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. నెలాఖరు కావడంతో ఏవిధమైన సెలవు లేదని, వినియోగదారులు ఆయా కేంద్రాలు, మీసేవ కేంద్రాల వద్ద చెల్లించవచ్చని తెలిపారు.



వెంకటేష్ దంపతులకు జ్ఞాపికను అందిస్తున్న తమ్మనదొర, చినబాబు

సేవలు అభినందనీయం

గోకవరం: ఇంటర్ విద్య ప్రాంతీయ పర్యవేక్షణాధికారిగా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఎ.వెంకటేష్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శివకుమార్ అధ్యక్షతన వెంకటేష్, సంపూర్ణ దంపతులను సన్మానించి జ్ఞాపికను అందించారు. అనంతరం ఆర్ఐవో టేకి వెంకటేశ్వరావు, అధ్యాపకులు తదితరులు మాట్లాడుతూ ఆర్ఐవోగా ఆయన జిల్లాలోని జూనియర్ కళాశాల అభివృద్ధికి సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోకవరం సొసైటీ అధ్యక్షుడు దాసరి తమ్మనదొర, మాజీ అధ్యక్షుడు దాసరి చినబాబు, నాయకులు వరసాల ప్రసాద్, సుంకర వెంకటరమణ, ముత్యం నాని, పులపర్తి బుజ్జి, కరాసు శివప్రసాద్, విశ్రాంత ప్రిన్సిపల్ చంద్రరావు, జగదీశ్వరరావు, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ సూర్యమోహన్, బాల మురళీకృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

కిర్లంపూడి, న్యూస్‌టుడే: జనవరి 2వ తేదీ నుంచి కిర్లంపూడి మండలంలో నిర్వహించే జన్మభూమి గ్రామసభలను విజయవంతం చేయడానికి అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పెద్దాపురం డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు, కిర్లంపూడి జన్మభూమి నోడల్ అధికారిణి ఎం.రత్నప్రశాంతి కోరారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం జన్మభూమి గ్రామసభల నిర్వహణపై మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నప్రశాంతి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో అన్ని ప్రభుత్వశాఖల పరంగా ప్రజలకు అవగాహన కలిగేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. గత జన్మభూమి గ్రామసభల్లో వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కారమయ్యాయి... ఎన్ని పరిష్కరించాలనే దానిపై శాఖల వారీగా సమీకరించి వివరాలు వెల్లడించాలని కోరారు. గ్రామసభల నిర్వహణలో అధికారులు సమయపాలన పాటించాలన్నారు. లోపాలు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో రామాచారి మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో గ్రామసభ నిర్వహణ అనంతరం ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, ఇతర అంశాలను ఓఎంఆర్ షీటుపై నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు మండల పరిషత్తు కార్యాలయానికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ ఏఈఈ సత్యనారాయణ, వైద్యాధికారి చంద్రకిరణ్‌బాబు, విద్యాశాఖాధికారి జోసఫ్, వెలుగు ఏపీఎం వై.వెంకట్రావు, ఉపాధి ఏపీవో నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గోకవరం: జనవరి 2 నుంచి ప్రారంభమయ్యే 'జన్మభూమి మాఊరు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి చిట్టిబాబు కోరారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో శనివారం ప్రజా ప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో సభల నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరమణారావు మాట్లాడుతూ 2న ఉదయం 10 గంటలకు మల్లవరం, 3న ఉదయం కొత్తపల్లి, మధ్యాహ్నం ఇటికాయలపల్లి, 4న ఉదయం తంటికొండ, మధ్యాహ్నం గాదెలపాలెం, 5న ఉదయం తిరుమలాయపాలెం, మధ్యాహ్నం గంగంపాలెం, 6న ఉదయం వెదురుపాక, మధ్యాహ్నం రంపయర్రంపాలెం, 7న కామరాజుపేట, 8న ఉదయం గుమ్మళ్లదొడ్డి, మధ్యాహ్నం అచ్యుతాపురం, 9న ఉదయం గోకవరం, 10న ఉదయం కృష్ణునిపాలెంలలో గ్రామసభలు నిర్వహించనున్నట్టు తెలిపారు. 11న ఉదయం మండల పరిషత్తు కార్యాలయంలో కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులకు రుణాలు అందించడంతో ఈ కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పాలూరి బోసుబాబు, మండల తెదేపా అధ్యక్షుడు దొడ్డా విజయ్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, జన్మభూమి కమిటీ సభ్యులు, పలు శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.



కిర్లంపూడిలో మాట్లాడుతున్న జన్మభూమి నోడల్ అధికారిణి రత్నప్రశాంతి

రోడ్లు... తూట్లు

గండేపల్లి: రూ.కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తుంటే... దమ్ము చక్రాల ట్రాక్టర్లతో కొందరు తూట్లు పొడుస్తున్నారు. ప్రస్తుతం రబీ వరి నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. పొలంలో దమ్ములు చేసే హడావుడిలో రైతులు నిమగ్నమయ్యారు. ఇదిలా ఉంటే ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రోడ్లపై ఇనుప చక్రాలతో ఉన్న దమ్ము ట్రాక్టర్లను తిప్పుతున్నారు. దీనివల్ల రహదారులకు తూట్లు పడుతున్నాయి. కొన్నేళ్లు సేవలందించాల్సిన రోడ్లు నెలలకే పాడవుతున్నాయి. తాళ్లూరు నుంచి కె.గోపాలపురం, జడ్.రాగంపేట నుంచి నాయకంపల్లి, తాళ్లూరు నుంచి యల్లమిల్లి, నాయకంపల్లి నుంచి సూరంపాలెం వెళ్లే రోడ్లు, సూరంపాలెం నుంచి జగ్గంపేటకు వెళ్లే రహదార్లు ఇనుప చక్రాల ట్రాక్టర్ల కారణంగా పాడవుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రైతులు అవగాహన లేమితో రోడ్లు గుంతలు పడేందుకు కారకులుగా మారుతున్నారు. దీనిపై అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.



దమ్ము చేసే ట్రాక్టరుతో రోడ్డుపై వెళ్తున్న రైతు



జగ్గంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న జేవీవీ నాయకులు

మద్యపాన రహిత సమాజమే లక్ష్యం

జగ్గంపేట: మద్యపాన రహిత సమాజమే జేవీవీ ధ్యేయమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. జనవిజ్ఞాన మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం జగ్గంపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారి మీదుగా ర్యాలీ సాగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యపానం కారణంగా అనేక కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. అంతా మద్యపానానికి దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జె.వి.వి. గౌరవ అధ్యక్షుడు రఘురామ్, వర్మ, ప్రభాకరరావు, రెడ్డి, ఎం.వి.సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుతో ఆర్టీసీ అభివృద్ధి

గోకవరం: ఆర్టీసీ డ్రైవర్లు అప్రమత్తతతో బస్సులను నడపాలని, ఇంధన పొదుపు పద్ధతులు పాటించి అభివృద్ధికి పాటుపడాలని ఆ సంస్థ రీజినల్ మేనేజర్ సిద్ధా రవికుమార్ అన్నారు. స్థానిక ఆర్టీసీ గ్యారేజ్‌లో శనివారం రాత్రి డిపో మేనేజర్ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కేఎంపీఎల్ అవార్డు దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపోలోని డ్రైవర్లు ఇంధన పొదుపును పాటిస్తూ డిపోను 2016-17లో కేఎంపీఎల్‌లో రాష్ట్రస్థాయిలో నిలబెట్టారన్నారు. దీనికి కృషిచేసిన డ్రైవర్లను ఆయన అభినందించడంతోపాటు ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం డిపోలో ఉత్తమ కేఎంపీఎల్ సాధించిన సీహెచ్.అప్పారావు, కె.బాలరాజు, జె.యు.ఎం.రావు, ఎ.ఎన్.రావులను సన్మానించి బహుమతులను అందించారు. తొలుత సంవత్సరం కేఎంపీఎల్ లక్ష్యాల సాధనకు సహకరించిన సుమారు 40 మంది డ్రైవర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎం ఆర్.వి.వి.ఎస్.నాగేశ్వరరావు, సీఎంఈ విజయకుమార్, డిపో సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



అప్పారావుకు జ్ఞాపికను అందిస్తున్న ఆర్ఎం రవికుమార్ తదితరులు

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

కాట్రావులపల్లి(జగ్గంపేట), న్యూస్‌టుడే: మండలంలోని కాట్రావులపల్లిలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు జ్యోతుల చంటిబాబు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో అల్లాడి లక్ష్మి, సత్యనారాయణలకు చెందిన తాటాకిళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. బాధితులకు బియ్యం, నగదును చంటిబాబు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రాంబాబు, కట్టమూరి బంగారం, బొదిరెడ్డి చక్రరావు తదితరులు పాల్గొన్నారు.

తప్పిన ప్రాణాపాయం

గండేపల్లి: లారీ ఢీకొన్న సంఘటనలో ఓ కారు కాలువలోకి దూసుకుపోయింది. స్థానికుల వివరాల ప్రకారం... రాజమహేంద్రవరం నుంచి జగ్గంపేట మండలంలోని మల్లిశాలకు శనివారం ఓ వేడుకకు కారులో నలుగురు వెళ్తున్నారు. బొర్రంపాలెం వద్దకు వచ్చేసరికి ఈ కారును వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొని వెళ్లిపోయింది. కారు రహదారి పక్కన కాలువలోకి దూసుకుపోయింది. ఎవరికీ గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఎందుకింత నిర్లక్ష్యం...?

- అందుబాటులోకి రాని వసతిగృహ భవనం
- అవస్థలు పడుతున్న గిరిజన విద్యార్థులు

గోకవరం, న్యూస్‌టుడే: రూ.కోటికి పైనే ఖర్చు చేశారు... భవనాన్ని నిర్మించారు... వినియోగంలోకి తేకుండా వదిలేశారు... మైదాన ప్రాంతాల్లో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థుల కోసం నిర్మించిన ఈ భవనం ఏళ్లు గడుస్తున్నా అందుబాటులోకి మాత్రం రావడం లేదు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యార్థులు పదో తరగతి పూర్తిచేసిన తర్వాత ఉన్నత చదువుల కోసం మైదాన ప్రాంతాలకు వస్తుంటారు. ప్రైవేటు కళాశాలలో చదువుకునేందుకు వస్తున్న వీరికి అక్కడ ఉండేందుకు తగిన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు. వీరి కోసం గోకవరం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని ఖాళీ స్థలంలో వసతి గృహం నిర్మించారు. ఐటీడీఏలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.కోటితో నాలుగేళ్ల కిందట ఈ భవన నిర్మాణం ప్రారంభించారు. నిధులు సరిపోక మధ్యలో పనులు నిలిచిపోవడంతో మరో రూ.25 లక్షలు కేటాయించి పూర్తి చేశారు. విద్యార్థులు ఉండేందుకు విశాలమైన గదులతో పాటు భోజనశాల, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. దీనికి రంగులు వేసి సిద్ధం చేసి నెలలు గడుస్తున్నా నేటికీ అందుబాటులోకి తేవడం లేదు. అక్కడ రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. పలువురు మద్యం తాగి వీరంగం సృష్టిస్తున్నారు. తలుపులు, విద్యుత్తు వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారు. ప్రస్తుతం గోకవరంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో అద్దె భవనంలో వసతిగృహాన్ని నిర్వహిస్తున్నారు. అక్కడ విద్యార్థులుండి చదువుకుంటున్నారు. కొత్త భవనం భవనం ప్రారంభోత్సవానికి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారో తెలియడం లేదని ప్రజలు అంటున్నారు. దీనిపై గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్ విభాగం జేఈ వేణుగోపాల్‌ను వివరణ కోరగా త్వరలోనే ఈ భవనాన్ని ప్రారంభించి అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపడతానన్నారు.



కిటికీలో నుంచి వస్తున్న మొక్కలు



వినియోగంలోకి రాని వసతి గృహ భవనం

చలనచిత్రాలు **తిరుమల** - జుమాంజీ, **వీర్‌కమల్**- 2 కంట్రీస్, **ఆనంద్**- 2 కంట్రీస్, **అంజని** - ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్**- ఒక్కక్షణం, **గీత్**- జుమాంజీ(మార్నింగ్ షో, మ్యాట్నీ), టైగర్ జిందాహై(ఫస్ట్ షో, సెకండ్ షో), **దేవీస్క్రీన్ 1**- ఎంసీఏ, **దేవీస్క్రీన్ 2**- ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 3**- 2 కంట్రీస్, **శ్రీప్రియ**- ఎంసీఏ, **పద్మప్రియ** - హలో, **సిఅండ్‌సి 1**- ఎంసీఏ, **సిఅండ్‌సి 2**- హలో, **లక్ష్మి** - ఒక్కక్షణం, **సత్యగౌరి** - గృహం.

కాకినాడ గ్రామీణం

నిన్నటి మార్కెట్ ధరలు (కిలో 1కి ధర రూ.లలో)

టమోటా-10, వంకాయలు-32, బెండకాయలు-38, బీరకాయలు-40, దొండకాయలు-30, కాకరకాయలు-26, పచ్చిమిరప-32, 24, క్యాబేజీ-20, క్యారెట్-40, కాలీఫ్లవర్-10, 20, బీట్‌రూట్-36, చిక్కుడు-28, గోరు చిక్కుడు-24, దోసకాయ-24, ఆనపకాయ-16, 20, ఉల్లి- 42, బంగాళా దుంపలు-15, అల్లం-48.





విపక్షాలు అసూయపడేలా అభివృద్ధి పనులు

ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప


వంతెన నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే అనంతలక్ష్మి

తూరంగి, న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలను అందించి వారి అభ్యున్నతికి కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శనివారం కాకినాడ గ్రామీణంలోని గంగనాపల్లి గ్రామంలో ఎన్టీఆర్ వారధికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చినరాజప్ప మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగానే ప్రతి పల్లెకు, ఇంటింటికీ తెదేపా పథకాలు అందేలా కృషిచేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేయలేని ఇంద్రపాలెం వంతెన పనులను అధికారంలోకి వచ్చిన వెంటనే తాముచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని, అదే విధంగా గ్రామీణ మండలంలో ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సహకారంతో మరిన్ని పనులు చేస్తున్నామని, పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారని, ప్రతిపక్షాలు అసూయ పడేలా అభివృద్ధి చేసి చూపిస్తామని ఉపముఖ్యమంత్రి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనంతలక్ష్మి మాట్లాడుతూ ఈ వారధిని రూ.4,93,50,000 నిధులతో నిర్మిస్తున్నట్లు, పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు సౌకర్యం కల్పిస్తామని, కాకినాడ ఏడీబీ రోడ్డు అభివృద్ధి పనులు పూర్తయితే ఇంద్రపాలెం, స్వామినగర్, కొవ్వాడ, రేపూరు, గంగనాపల్లి గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు. శంకుస్థాపనకు ముందు గ్రామానికి చెందిన ముమ్మిడి రాజుబాబు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 400 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎస్సీపేటలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ఉపముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్‌గౌడ్, ఎంపీపీ పుల్లా సుధాచందు, మండల మాజీ ఉపాధ్యక్షుడు ముమ్మిడి రాజుబాబు, ఇన్‌ఛార్జి సర్పంచి అంబటి జీవన్ కుమార్, ఎంపీటీసీ సభ్యురాజు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

కొంగోడులో రూ.5.13 కోట్ల నిధులతో వంతెన

కొంగోడు(కరప): కరప మండలంలోని కొంగోడు గ్రామంలో రూ.5.13 కోట్ల నిధులతో చేపడుతున్న వంతెన నిర్మాణానికి శిలాఫలకాన్ని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప శనివారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే అనంతలక్ష్మి కృషితో తుల్యభాగ డ్రెయిన్‌పై వంతెన నిర్మిస్తున్నట్లు, ఈ వంతెన నిర్మాణంతో రైతులు తమ పంట ఉత్పత్తులు సులువుగా తరలించేందుకు అవకాశముంటుందన్నారు. అనంతరం గ్రామస్థులు హోంమంత్రి, ఎమ్మెల్యేలను ఘనంగా సత్కరించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డీఎల్‌వో సాంబశివరావు, బ్రాహ్మణ సంఘాల నాయకులు చినరాజప్పను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, ఎంపీపీ జి.శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బి.సింహాద్రి, సర్పంచి వింత అప్పారావు, ఉప ఎంపీపీ ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు ఆట్ల గోవిందరాజు, నీటిసంఘం డీసీ ఛైర్మన్ కె.మహేంద్రబాబు, మండల కోఆప్షన్ సభ్యుడు గండి వెంకటేశ్వరరావు, చుంద్రు వెంకన్నరాయ్‌చౌదరి, మండల తెదేపా అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచి మేడిశెట్టి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ఉచిత నమోదు కార్యక్రమం

సర్పవరంజంక్షన్: ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులాల అవివాహితులైన యువతీ యువకులు ఉచితంగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవటం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ,యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు సందేహాల నివృత్తికి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించవచ్చు. శివాలయం, రమణయ్యపేట, సర్పవరంజంక్షన్, కాకినాడ. ఫోన్: 8008550135, వాట్సాప్: 9100058122. రిజిస్ట్రేషన్‌కు వచ్చే యువతీ/యువకుల Biodata, ID Proof- (Aadhar/-Vote-r ID/-Dr-i-ving Li-ce-n-ce-/-Passpo-rt) & Photo తప్పక వెంట తీసుకురాగలరు. నిరంతరం ప్రత్యక్ష సేవలు, సమాచారం కోరుకునేవారికి నిర్ణీత రుసుంతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లోను చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

భక్తులకు ఆర్టీసీ సేవలు

కరప, న్యూస్‌టుడే: ధనుర్మాసంలో భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ నూతనంగా ప్రవేశపెట్టిన సప్తశ్రీనివాసుల దర్శన యాత్రను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ ప్రతినిధి భోగిరెడ్డి రామచంద్రరావు కోరారు. కరప నుంచి శనివారం అయిదు బస్సులలో భక్తులు యాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ కార్పొరేషన్ డీఎల్‌వో సాంబశివరావుతో కలిసి ఆయన యాత్రను ప్రారంభించారు.

ఎల్ఈడీ బల్బులతో విద్యుత్తు ఆదా

తూరంగి, న్యూస్‌టుడే: ఎల్ఈడీ బల్బులతో విద్యుత్తు ఆదా అవుతుందని తూరంగి కార్యదర్శి నరసింహారావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రస్తుతం 1255 ఎల్ఈడీ బల్బులు వినియోగంలో ఉన్నాయని, కొత్తగా 4వేల వీధి దీపాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఇకనుంచి మొత్తం ఎల్ఈడీ బల్బులనే వినియోగిస్తామన్నారు.

రేపట్నుంచి ఉచిత ధ్యాన శిక్షణ

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని శాంతినగర్‌లోగల శ్రీరామచంద్రమిషన్ ప్రాంగణంలో జనవరి 1వ తేదీ నుంచి మూడురోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 వరకూ ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు జరుగుతాయని నిర్వాహకులు ఎన్.సాయిరాం తెలిపారు. ధ్యానంతో శారీరక, మానసిక ఒత్తిడుల నుంచి ఉపశమనం కలగడంతోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. సంస్థ ఆధ్యాత్మిక గురువు కమలేష్ ఈ తరగతులు నిర్వహిస్తారన్నారు.

భారత ఆహార సంస్థ
జిల్లా కార్యాలయం, కాకినాడ

లేఖ నెం. Genl.32(1)/MISC/MDKKD/ Canteen/HK తేది: 31-12-2017

టెండర్ ఆహ్వాన ప్రకటన

భారత ఆహార సంస్థ, కాకినాడ, మెయిన్‌డిపో ఆవరణలో గల క్యాంటీన్ అద్దెకు తీసుకొని నిర్వహించుటకై ఔత్సాహికులైన, క్యాంటీన్ నిర్వహణలో అనుభవం గల వ్యక్తులు మరియు సంస్థల నుండి భారత ఆహార సంస్థ, జిల్లా కార్యాలయం కాకినాడ వారు సీల్డు టెండర్లను ఆహ్వానిస్తున్నారు. ఎఫ్.సి.ఐ. కార్యాలయంలో టెండర్ దాఖలు పరచవలసిన ఆఖరి తేది 08-01-2018. టెండర్లు తెరచు తేది: 11-01-2018. మరిన్ని వివరములకు ఎఫ్.సి.ఐ. జిల్లా కార్యాలయం కాకినాడ వారిని నిర్ణీత పనివేళల్లో (10 AM to 5 PM) సంప్రదించగలరు. Ph: 0884-2362129

సం/- **ఏరియా మేనేజర్,** జిల్లా కార్యాలయం, కాకినాడ

పబ్లిక్ నోటీస్

మా క్లయింట్ తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం, డోర్ నెం.2-81/ B కాపురస్తులు మాగాపు నారాయణరావు గారి కుమారుడు మాగాపు సోమన్నదొర గారు ఇచ్చిన సంజాయిషీమేరకు యావన్మందికి ఇచ్చుచున్న పబ్లిక్ నోటీస్.

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని టేకి గ్రామ కాపురస్తులు ముష్టి సూర్యనారాయణమూర్తి గారి కుమారుడు రఘునాయకశాస్త్రి గారు వలసపాకల కాపురస్తులు వైభోగుల వెంకటరావు వగైరాల వద్ద నుండి ది.26-07-1985 తేదీన కాకినాడ రిజిస్ట్రార్ వారిఆఫీస్ నందు ద.నెం.8619/85గా రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు రీత్యా క్రయం పొందియున్నారు. రఘునాయకశాస్త్రి గారు ఇంటస్టేట్‌గా కాలంచేయగా సదరు ఆస్తి వారి భార్య శ్యామల సుబ్బలక్ష్మి, కుమారులు కృష్ణ ప్రభాకర్ మరియు వెంకట జగన్నాథం గార్లకు దఖలు పడినదని వారు ముగ్గురు దరిమిలా వెంపరాల వెంకటేశ్వర్లు గారికి ది.24-06-2004 తేదీన కాకినాడ రిజిస్ట్రార్ వారిఆఫీసు నందు ద.నెం.5830/2004గా రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు రీత్యా విక్రయించియున్నారు. దరిమిలా సదరు వెంపరాల వెంకటేశ్వర్లు గారు సదరు ఆస్తిని వెంపటి శివరామకృష్ణ, వారి భార్య నాగలక్ష్మి గార్లకు ది.24-12-2013 తేదీన సర్పవరం రిజిస్ట్రార్ వారి ఆఫీసు నందు ద.నెం.4341/2013గా రిజిస్టర్ కాబడిన క్రయదస్తావేజు రీత్యా విక్రయించియున్నారు. వీరిరువురి వద్ద నుండి మా క్లయింట్ సదరు ఆస్తిని క్రయం పొందుటకు ఏర్పరచుకొనియున్నారు.

పైన పేర్కొన్న ముష్టి రఘునాయక శాస్త్రి గారికి పైన తెలిపిన భార్య, ఇరువురి కుమారులు తప్ప ఇతర ఎట్టి స్త్రీ, పురుష సంతతి లేరని, కావున రఘునాయక శాస్త్రి గారి ఆస్తి మారి ముగ్గురికి మాత్రమే దఖలు పడినదని, ఆ రీత్యా వెంపటి శివరామకృష్ణ, వారి భార్య నాగలక్ష్మి గార్లకు సదరు ఆస్తి యందు సంపూర్ణ హక్కులు దఖలు పడినవని మా క్లయింట్‌కు తెలిపియున్నారు. కావున పైన పేర్కొన్న క్రయ వ్యవహారం పట్ల ఎవరికి ఎట్టి ఆక్షేపణలు ఉన్ననూ, ఈ నోటీసు ప్రచురణ తేదీ లగాయతు 7 రోజులు లోగా మాకు తగిన ఆధారములతో లిఖిత పూర్వకముగా తెలియపరచవలెను. లేనియెడల సదరు ఆస్తిని వెంపటి శివరామకృష్ణ, వీరి భార్య నాగలక్ష్మి గార్ల వద్ద నుండి మా క్లయింట్ క్రయం పొందెదరు. తదుపరి ఎట్టి క్లెయిమ్‌లు మా క్లయింట్‌ను బైండు చేయజాలవు. సదరు ఆస్తి పట్ల చెల్లనేరవు.

షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం సర్పవరం సబ్-రిజిస్ట్రార్ వారిఆఫీస్, వాకలపూడి గ్రామం నందలి స.నెం.50/1 నందలి భూమి యందు LP.నెం.41/84 నందలి ప్లాట్ నెం.8 దాఖలా 337 చ॥గ॥ల స్థలముకు హద్దులు.

తూర్పు: 66' ప్లాట్ నెం.9స్థలము; **దక్షిణం:** 46' 33 అ.ల వెడల్పు గల రోడ్డు; **పడమర:** 66' 33 అ.ల. వెడల్పు గల రోడ్డు; **ఉత్తరం:** 46' ప్లాట్ నెం.4 స్థలం.

సదరు హద్దుల మధ్యస్తమైన 337 చ॥గ॥ల స్థలము అందలి సర్వం సహా.

Place: Kakinada
Date: 30-12-2017.

PEPAKAYALA RAMAKRISHNA
MALLIPUDI SATYANARAYANA
MAGAPU CHAITANYA KUMAR
Advocates
Meher Bhavan, Ramaraopeta,
Kakinada-533004, Ph: 94401 78750

అగ్నిప్రమాద బాధితులకు శాసనసభ్యుడి పరామర్శ

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలం ఈతకోటలో గ్యాస్ సిలిండర్ లీకై మంటల్లో చిక్కుకుని గాయాలపాలైన బాధితులను కొత్తపేట శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి శనివారం పరామర్శించారు. తీవ్రగాయాలతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెనుమాక వెంకటేశ్వరరావు, సత్యవతి, చిక్కం సరోజిని, దూలం లక్ష్మి, వెంకటేశ్వరరావును శనివారం జగ్గిరెడ్డి పరామర్శించి సంఘటన జరిగిన తీరుపై ఆరా తీశారు. తనవంతుగా రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని బాధితులకు ఆయన అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట చెల్లయ్య తదితరులు ఉన్నారు.

చలనచిత్రాలు

కొత్తపేట: శ్రీలక్ష్మీనారాయణ: ఎంసీఏ, శ్రీ సత్య: 2 కంట్రీస్, సత్యచంద్ర: ఒక్క క్షణం, **రావులపాలెం:** పద్మశ్రీ: ఎంసీఏ, అక్షర స్క్రీన్1: హలో, అక్షర స్క్రీన్2: ఒక్క క్షణం, వెంకటేశ్వర: 2 కంట్రీస్

బ్రహ్మాండనాయకునికి నీరాజనం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వర స్వామికి భక్తజనం నీరాజనం పలికారు. శనివారం ఏడు వారాల నోము ఆచరించే వేలాది మందితో ఆలయం కిటకిటలాడింది. తెల్లవారుజామున 4 గంటలకు తిరుప్పావై సేవాకాలం అనంతరం భక్తుల దర్శనాలకు అనుమతి ఇచ్చారు. దర్శనాలు రాత్రి 8 గంటల వరకు కొనసాగాయి. అన్నదానం, ఉచిత ప్రసాదం పంపిణీ చేశారు. రావులపాలెం, గోకవరం, ఏలేశ్వరం తదితర ప్రాంతాల నుంచి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి, ఉమాకమండలేశ్వర స్వామి, ఆత్రేయపురం లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం కూడా భక్తులతో కిటకిటలాడాయి. దేవస్థాన ఈవో ముదునూరి సత్యనారాయణరాజు, సభ్యులు పడాల పద్మావతి, ఏపుగంటి వెంకన్న, పి.పి.రాజ్‌గోపాల్, తూము వెంకటరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


మందేశ్వరాలయ ప్రాంగణంలో తైలాభిషేకాలు చేస్తున్న భక్తులు

మందేశ్వరుడికి ప్రత్యేక పూజలు

మందపల్లి(కొత్తపేట): శనివారం, పౌర్ణమి ముందు త్రయోదశి కలసిరావడంతో మందపల్లిలోని మందేశ్వరస్వామిని సుమారు 5 వేల మంది భక్తులు తరలివచ్చి దర్శించుకుని తైలాభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు ఏర్పడకుండా ధర్మకర్తల మండలి అధ్యక్షుడు బండారు సూర్యనారాయణమూర్తి, ధర్మకర్తలు, ఈవో వి.వి.వి.ఎస్.ఎన్.మూర్తిలు పర్యవేక్షించారు. ఆలయానికి టికెట్ల ద్వారా రూ.1,31,100, గేట్‌వే రుసుం ద్వారా రూ.55 వేలు, వ్యక్తిగత రశీదుల ద్వారా రూ.18 వేలు, తంతితపాల ఎంవోల ద్వారా రూ.3,534 మొత్తం రూ.2,07,034 లక్షలు సమకూరినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు శీలం శ్రీనివాసరావు, పినిశెట్టి దేవి తదితరులు పాల్గొన్నారు.


వేంకటేశ్వరస్వామికి హారతి ఇస్తున్న అర్చకుడు

సంక్రాంతికి కబడ్డీ పోటీలు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగకు రావులపాలెం సీఆర్సీ ఆధ్వర్యంలో కోనసీమ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు సీఆర్సీ అధ్యక్షుడు మల్లిడి కనికిరెడ్డి, కార్యదర్శి అశోక్‌రెడ్డి తెలిపారు. రావులపాలెంలోని సీఆర్సీలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జనవరి 14 నుంచి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు కోనసీమ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తామన్నారు. పురుషులు, మహిళల విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పురుషులు అండర్-25, మహిళలు అండర్-20 విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే ఆసక్తి ఉన్నవారు ఆయా మండలాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పీడీలను సంప్రదించాలన్నారు. జనవరి 5న ఆయా మండలాల్లో ఎంపికలు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 98492 56222, 99897 69148కు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మంతెన రవిరాజు, కర్రి సుబ్బారెడ్డి, మల్లిడి ఆంజనేయరెడ్డి, కుడుపూడి శ్రీనివాసరావు, చెక్కల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి దేవస్థాన ఈవో యర్రా వెంకటేశ్వరరావు అన్నారు. అక్కడి దేవస్థానంలో ఆఫీస్ సబార్టినేట్‌గా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన చొల్లంగి నాగేశ్వరరావును శనివారం తోటి ఉద్యోగులు, అర్చకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈవో మాట్లాడారు.

రూ.5 వేలు వితరణ

రావులపాలెం గ్రామీణం: తాను చదువుకున్న బడికి తనవంతు చేయూతనందించేందుకు ముందుకు రావడంతోపాటు పాఠశాలలో క్రీడా పరికరాల కొనుగోలుకు రూ.5 వేలు సాయం అందించాడు. ఈతకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన చిట్టూరి అర్జున్ సోదరులు బడి రుణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయినికి రూ.5 వేలు నగదు అందించారు. దాతను సర్పంచి మాసాబత్తుల సుమతి తదితరులు అభినందించారు.

నదుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

చెముడులంక(ఆలమూరు): నదుల పరిరక్షణ బాధ్యత అందరిపైనా ఉందని విద్యార్థి దశ నుంచి ఇటువంటి వాటిపై పిల్లలకు అవగాహన కల్పించాలని రామచంద్రపురం డీఎస్పీ జె.వి.సంతోష్ పేర్కొన్నారు. ఆలమూరు మండలం చెముడులంక శ్రీషిర్డీసాయి విద్యానికేతన్‌లో శనివారం నదుల పరిరక్షణకు సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ నీటిని వృథా చేయకుండా సంరక్షించుకోవడానికి దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట సి.ఐ. లక్ష్మణరెడ్డి, ఎస్.ఐ. దొరరాజు, షిర్డీసాయి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు తంబాబత్తుల పాలేశ్వరరావు, ఛైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.


నదుల ప్రాధాన్యాన్ని వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూపకం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వెదిరేశ్వరం శాఖ, Ph: 08855-255384

బంగారు నగల వేలం ప్రకటన

దిగువ ఉదహరించిన బంగారు నగలపై అప్పుతీసుకున్న ఖాతాదారులు గడువు దాటినప్పటికీ అప్పు చెల్లించనందువలన బ్యాంకు వారు వేలము వేయుటకు నిర్ణయించినారు.

వేలం తేది: **10-01-2018** సమయం: సాయంత్రం **3** గం॥లకు
స్థలం: యూనియన్ బ్యాంక్ ఆవరణనందు

క్రమ సంఖ్య	అప్పు ఖాతా నెం.	ఖాతాదారుని పేరు/ చిరునామా	బంగారం స్థూల బరువు గ్రాముల్లో
1	400306630000929	సత్తి హైమావతి, W/o కృష్ణారెడ్డి, D.No.1-142, వెదిరేశ్వరం	7
2	400306540139689	సత్తి హైమావతి, W/o కృష్ణారెడ్డి, D.No.1-142, వెదిరేశ్వరం	25
3	400306540140265	సత్తి హైమావతి, W/o కృష్ణారెడ్డి, D.No.1-142, వెదిరేశ్వరం	19
4	400306540140264	సత్తి హైమావతి, W/o కృష్ణారెడ్డి, D.No.1-142, వెదిరేశ్వరం	18
5	400306630000866	సత్తి హైమావతి, W/o కృష్ణారెడ్డి, D.No.1-142, వెదిరేశ్వరం	19
6	400306630000587	పిల్లి వరలక్ష్మి, W/o P.V.V.సత్యనారాయణ, D.No.5-10/11, జగ్గిరెడ్డికాలనీ, పెంకులపాటి గరువు, వెదిరేశ్వరం శివారు	17
7	400306630000450	దూనబోయిన శ్రీదుర్గ, W/o శ్రీనివాసరావు, స్కూలు దగ్గర, మూలగూడెం, వెదిరేశ్వరం	7

వేలము షరతులు, నిబంధనలు: 1) వేలంలో పాల్గొనువారు రూ.10,000/-లు ధరావతు చెల్లించవలెను. 2) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీచేసిన నోటీసులకు (అవి అందిననూ లేక ఏ కారణము చేతనైనను తిరిగివచ్చిననూ) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. 3) ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 4) విజయవంతమైన పాటదారుడు వేలం తేది సాయంత్రం 5 గం॥లలోగా ధరావతు మినహా మిగిలిన మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. 5) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకోవలెను. అందుకు బ్యాంకు బాధ్యత వహించజాలదు. 6) ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండగానే వేలంను పాక్షికముగా గానీ, పూర్తిగా గాని రద్దుచేయు అధికారం బ్యాంకుకు కలదు. 7) పాటదారుడు సరైన ఫొటో మరియు చిరునామా ఋజువులను, పాన్‌కార్డుకాపీ ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి. 8) ఇతర పూర్తి నియమనిబంధనల కొరకు వెదిరేశ్వరం బ్రాంచి నందు సంప్రదించగలరు.

గమనిక: ఈ వేలంలో వచ్చిన మొత్తం వారి యొక్క బాకీకి సరిపడని యెడల మిగిలిన మొత్తానికి ఖాతాదారుల ఖర్చుతోనే లీగల్‌గా చర్యలు తీసుకొనబడును.

తేది: 30-12-2017, వెదిరేశ్వరం — సం/- సీనియర్ మేనేజర్

అమృతమూర్తికి అశ్రునివాళి



శ్రీమతి సలాది రంగాయమ్మ గారు
W/o (లేటు) సత్యనారాయణమూర్తి, మాజీ మునసబు, కొత్తపేట

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి, మార్గదర్శకులు
శ్రీ సలాది వీరవెంకట బ్రహ్మానందరావు (మునసబు బాబ్జి) గారి మాతృమూర్తి
శ్రీమతి సలాది రంగాయమ్మ గారి మరణానికి చింతిస్తూ...
వారి పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..

రెడ్డి సుబ్రహ్మణ్యం
శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్

బండారు సత్యానందరావు
కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి

చిర్ల జగ్గిరెడ్డి
శాసనసభ్యులు, కొత్తపేట

ఆకుల రామకృష్ణ
కొత్తపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, గోపాలపురం

సలాది రామకృష్ణ
ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, కొత్తపేట

మిద్దె అనురాధ ఆదినారాయణ
సర్పంచి, కొత్తపేట

బండారు వెంకట సత్తిబాబు
Ex. మార్కెట్ కమిటీ ఛైర్మన్, కొత్తపేట

బండారు సూర్యనారాయణమూర్తి
ఛైర్మన్: శ్రీ మందేశ్వర (శనీశ్వర) స్వామివారి దేవస్థానం, మందపల్లి

గొల్లపల్లి డేవిడ్ రాజు
YSRCP సంయుక్త కార్యదర్శి, కొత్తపేట

విళ్ళ వీర మారుతి ప్రసాద్
పంచాయతీ మెంబర్, కొత్తపేట, సెల్: 99492 43666

చోడపనీడి భాస్కరరావు
పంచాయతీ మెంబర్, కొత్తపేట

చింతం విజయకృష్ణమోహన్
Ex. ఛైర్మన్: శ్రీమందేశ్వర స్వామి వారి దేవస్థానం, మందపల్లి

ముసునూరి వెంకటేశ్వరరావు
YSRCP రాష్ట్ర ప్రచార కార్యదర్శి, కొత్తపేట

మార్గన గంగాధరరావు
జిల్లా YSRCP సేవాదళ్ ఛైర్మన్, పలివెల

బండారు శ్రీనివాసరావు
సత్యచంద్ర థియేటర్, కొత్తపేట

మద్దింశెట్టి సత్యప్రసాద్
అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, కొత్తపేట

ధరణాల వెంకటరెడ్డి (దొరబాబు)
ధరణాల కన్‌స్ట్రక్షన్స్, కొత్తపేట

కొప్పుల వీరవెంకట సత్యనారాయణమూర్తి (బూరిబాబు)
కొత్తపేట

డా॥ మెంటే ఉదయ భాస్కరరావు & ఫ్యామిలీ
కొత్తపేట

N.V.V.S.S.రెడ్డియ్య
అన్ని వర్తక సంఘముల అధ్యక్షులు
లయన్స్ క్లబ్ అధ్యక్షులు, కొత్తపేట

రంకిరెడ్డి సత్యవతి వెంకటేశ్వరరావు
సర్పంచి, కేదార్లంక, సెల్: 98491 86397

సంపతి కనకేశ్వరరావు
మే॥పా॥ హిమపుత్ర ఫైనాన్స్, కొత్తపేట

శ్రీలక్ష్మీనారాయణ జ్యూయలర్స్
సుతాపల్లి లక్ష్మీనారాయణరావు
మెయిన్‌రోడ్, కొత్తపేట, సెల్: 93 93 916 916

బెజవాడ నారాయణరావు
ఖండ్రిగ, సెల్: 98662 45569

మోటూరి వాసు
కొత్తపేట, సెల్: 90008 45899

సలాది వీరస్వామినాయుడు
పాత రామాలయం వీధి, కొత్తపేట

చోడపనీడి అచ్యుతరామయ్య (అబ్బులు)
కొత్తపేట

సలాది వీరవెంకట సూర్యస్వామికుమార్
కొత్తపేట, సెల్: 94410 66999

నవనిధి ITI
సెక్రటరీ & కరస్పాండెంట్
రుద్ర మురళీమోహన్
కొత్తపేట, సెల్: 98496 07709

ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థలు
నరేంద్రపురం, కొత్తపేట

గవర వెంకటేశ్వరరావు
కేదార్లంక, సెల్: 98668 35958

బొరుసు పెద్దకాపు & బ్రదర్స్
కొత్తపేట

గిడుగు కృష్ణ
మారుతి స్వీట్స్, రావులపాలెం
బైరిశెట్టి శ్రీను, కొత్తపేట

ముత్యాల బాబ్జి
జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, కొత్తపేట

బండారు బుల్లితాత
Ex. సర్పంచి, వాడపాలెం

రెడ్డి శ్రీరామకృష్ణమోహన్
కొత్తపేట

బూసి జయలక్ష్మి భాస్కరరావు
Ex. MPP, కొత్తపేట

కడియం భాస్కరరావు
సొసైటీ అధ్యక్షులు, కొత్తపేట

సలాది బాబ్జి
అడ్వకేట్, ఏనుగుమహల్, సెల్: 94917 67777

పేపకాయల సుబ్బారావు
కొత్తపేట

ముద్రగడ సుబ్బారావు
MPTC, కొత్తపేట, సెల్: 99497 85777

బీర ఇస్సాక్
TDP మండల SC సెల్ అధ్యక్షులు, కొత్తపేట

గాలిదేవర పుల్లయ్యనాయుడు
AGP, కొత్తపేట

దేవపాటి వెంకటేశ్వరరావు
MPTC-5, కొత్తపేట

విళ్ళ రామారావు
పోతుల కొండలరావు
కొత్తపేట

ఫ్యాన్సీ వర్తక సంఘం
అధ్యక్షులు: T.V.V.సత్యనారాయణమూర్తి (అన్నవరం)
కొత్తపేట

గూడేల వెంకన్నబాబు
పలివెల వంతెన వద్ద సిమెంట్ షాపు, కొత్తపేట

రొట్టా వెంకటరమణ, టౌన్ మెంబర్
రొట్టా లావణ్య, 5వ వార్డు పంచాయతీ మెంబర్, కొత్తపేట

సలాది బాబ్జి
శ్రీనివాసా ఫైనాన్స్, కొత్తపేట

ఆలపాటి కృష్ణమూర్తి
జిల్లా TDP వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు, కొత్తపేట, సెల్: 99482 82888

సలాది బ్రహ్మాజీరావు
YSRCP నాయకులు
కొత్తపేట, సెల్: 99892 44676

సాయిబ్ డాక్టర్ (S.హైదర్), కొత్తపేట

ధరణాల వీరరాఘవులు
Retd. పోస్టుమాస్టర్, కొత్తపేట

శ్రీ బాలాజీ క్లినికల్ లేబొరేటరీ
టెక్నీషియన్: సిద్దంశెట్టి నారాయణ ప్రసాద్, DMLT
మెయిన్‌రోడ్, కొత్తపేట, సెల్: 98499 23729

S.V.V.S.N.మూర్తి
డవలప్‌మెంట్ ఆఫీసర్: LIC Of India
కొత్తపేట, సెల్: 96187 37353

శ్రీనివాసా ఫైనాన్స్
లలిత జ్యూయలర్స్, కొత్తపేట

కొప్పుల సూర్యనారాయణ
కొత్తపేట

బొరుసు సత్తిబాబు
కొత్తపేట

డా॥ చోడపనీడి వెంకట్రావు
ప్రిన్సిపాల్: B.PEd. కాలేజ్, జంగారెడ్డిగూడెం, కొత్తపేట

బండారు సూరన్నదాసు
S/o వెంకట్రాజు, న్యూఢిల్లీ

శ్రీ సిద్ధివినాయక మెడికల్స్
శ్రీనివాసమూర్తి & శేషుకుమార్
కొత్తపేట

సలాది నరశింహమూర్తి
ఉపసర్పంచి, కొత్తపేట
సలాది వెంకటేశ్వరరావు
మండల TDP కార్యనిర్వాహక సెక్రటరి

చోడపనీడి గోవిందు
కొత్తపేట

సలాది వెంకటానందం (మామాజీ బ్రదర్స్)
కొత్తపేట, సెల్: 94924 54668

సలాది సత్యనారాయణమూర్తి (చిన్నబ్బులు)
కొత్తపేట, సెల్: 90304 46111

సలాది గణేష్
తూ॥గో॥ జిల్లా మెట్రో T.V. స్టాఫ్ రిపోర్టర్
కొత్తపేట, సెల్: 95424 82333

శ్రీ సరస్వతి ఫెర్టిలైజర్స్
ప్రొ: సలాది సాయి & సుబ్రహ్మణ్యం
కొత్తపేట

కొత్తపల్లి సూరిబాబు
సొసైటీ డైరెక్టర్, B.సావరం

అడబాల ప్రభాకరరావు
అడ్వకేట్, కొత్తపేట

బొబ్బిలి ప్రసాద్
రైతుబజార్, కొత్తపేట

అన్నం వీరవెంకట రామారావు & బ్రదర్స్
కేదార్లంక

బయ్యే రాంబాబు
అధ్యక్షులు: మండల యాదవ సంఘం, కొత్తపేట

సూరంపూడి కృష్ణ
ఛైర్మన్: శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, కొత్తపేట

శ్రీలక్ష్మి గణపతి లారి సర్వీసు
సయ్యద్ అబ్‌జానీ
బోడిపాలెం, సెల్: 95505 27666

బండారు రమేష్‌నాయుడు
గ్రామ TDP అధ్యక్షులు
కేదార్లంక, సెల్: 98663 75116

యర్రంశెట్టి నాగేశ్వరరావు
S/o పనసరామన్న, కేదార్లంక, సెల్: 98669 51561

గవర నాగరాజు
ఆంజనేయ రైతు సంఘం ఉపాధ్యక్షులు
కేదార్లంక, సెల్: 95021 05369

సలాది వీరస్వామినాయుడు (బాబులు)
SBI కొత్తపేట, సెల్: 83744 60722

విద్యా బాలమందిర్
CBSE స్కూల్, కొత్తపేట

R.K.ఆచార్యులు
అడ్వకేట్, కొత్తపేట

శిరిగినీడి శివ
శివపార్వతి డైరీఫాం
సంతోష్‌నగర్, కొత్తపేట, సెల్: 99891 86772

కనకాల నాగ బంగారం
కొత్తపేట, సెల్: 97047 32277

బైరిశెట్టి సతీష్
కొత్తపేట

E.O. మరియు పంచాయతీ సిబ్బంది, కొత్తపేట

ముద్రగడ ఫణి
కొత్తపేట

సలాది బాబ్జి (చంటి)
కార్ డ్రైవర్, కొత్తపేట

చోడపనీడి వెంకట్రామయ్య & బ్రదర్స్
కిరాణా షాపు, కొత్తపేట

మండపేట

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

అచ్యుతాపురం(అంగర), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేలా వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పనిచేయాలని వైద్యాధికారి శివరంజని, హెచ్‌ఈ శ్రీకృష్ణ పేర్కొన్నారు. శనివారం అచ్యుతాపురం, అంగర ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఆశ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రాధాన్యాన్ని వివరించాలన్నారు. జనవరి 18న నిర్వహించనున్న పల్స్‌పోలియో, తదితర అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ ఎస్ఎల్ కుమారి, ఎంపీహెచ్ఎస్, పి.సురేష్, ఏఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయుడు ఆనందరావు దంపతులను సన్మానిస్తున్న చిత్రం

సేవలతోనే గుర్తింపు

అంగర, న్యూస్‌టుడే: సమాజ నిర్దేశకుడు గురువేనని, సేవలే ఉద్యోగికి గుర్తింపునిస్తాయని సర్పంచి బట్టా షణ్ముఖ శ్రీనివాసు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.వి. రాఘవులు అన్నారు. ఇన్‌ఛార్జి ఎంఈవోగా, అంగర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి కె.ఆనందరావు పదవీ విరమణ సన్మాన సభను శనివారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు దంపతులను సన్మానించారు. పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ చింతా వీరరాఘవులు, బలుసు జానకిరామయ్య, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మభూమి షెడ్యూల్ వివరాలు

మండపేట, న్యూస్‌టుడే: జనవరి 2వ తేదీ నుంచి 11 వరకు మండపేట పట్టణంలో 29 వార్డుల పరిధిలో నిర్వహించే అయిదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం షెడ్యూల్ వివరాలను కమిషనర్ తెలియజేశారు. రెండో తేదీ 28, 29 వార్డుల పరిధిలో సర్దార్ వేగుళ్ల వీర్రాజు మున్సిపల్ పాఠశాల ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 26, 27 వార్డులకు 27వ వార్డు బహిరంగ ప్రదేశంలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 3వ తేదీ 22వ వార్డు వీవీఎస్ఎస్ చౌదరి మున్సిపల్ పాఠశాల ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 23, 24, 25 వార్డులకు సంబంధించి టౌన్‌హాలు వద్ద ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నారు. 4వ తేదీ 18, 19 వార్డులకు వల్లూరిరామస్వామి పార్కు వద్ద, ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 20, 21 వార్డుల పరిధిలో జనార్దన మున్సిపల్ పాఠశాల వద్ద ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 5వ తేదీ 16, 17 వార్డులకు బాలత్రిపురసుందరి మున్సిపల్ పాఠశాల వద్ద ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 13, 14, 15 వార్డులకు సంబంధించి తహసీల్దారు కార్యాలయం వద్ద ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 9వ తేదీ 8, 11, 12 వార్డులకు ప్రకాశం మున్సిపల్ పాఠశాల వద్ద ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 7, 9 వార్డులకు వివేకానంద మున్సిపల్ పాఠశాల వద్ద ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, పదో తేదీ 3, 10 వార్డులకు బాలత్రిపురసుందరి మున్సిపల్ పాఠశాల వద్ద ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 4, 5, 6 వార్డులకు శ్రీరామాహిందూ మున్సిపల్ పాఠశాల వద్ద ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 11వ తేదీ ఒకటో వార్డు వీరభద్రపురం జంక్షన్ వద్ద ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, రెండో వార్డుకు పిరమిడ్ కేంద్రం వద్ద ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మహిళలకు సంక్షేమ పథకాలు

మండపేట, న్యూస్‌టుడే: మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. స్థానిక డొక్కా సీతమ్మ మహిళా స్వశక్తి భవనంలో మెప్మా ఆధ్వర్యం మూడో వార్డు పరిధిలోని మహిళా సంఘాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ అధ్యక్షత వహించగా వైస్ ఛైర్‌పర్సన్ గడి సత్యవతి, కౌన్సిలర్ బండి గోవింద్, చిట్టూరి వీరభద్రరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

చలనచిత్రాలు

మండపేట: **సప్తగిరి:** ఒక్క క్షణం, **సప్తగిరి మినీ:** సప్తగిరి ఎల్ఎల్‌బి, **అంబిక:** ఎంసీఏ, **సత్యశ్రీ:** 2 కంట్రీస్, **విజయ:** 2 కంట్రీస్, **రాజరత్న:** హలో, **రాజరత్న మినీ:** జుమాంజీ, అంగర: **శ్రీ భీమేశ్వర థియేటర్:** ఎంసీఏ, **వెంకట మాణిక్యాంబ:** 2 కంట్రీస్

స్వచ్ఛ పట్టణానికి సహకరించండి

✦ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

✦ 'ఈనాడు- మండపేట పురపాలకసంఘం' సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పుట్టిన గడ్డపై మమకారం పెంచుకోవాలని, ఆరోగ్యానికి, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. 'ఈనాడు- మండపేట పురపాలక సంఘం' ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై స్థానిక విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడారు. మన ఇంటితోపాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం యువత వల్లే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛాంధ్ర అవార్డు దక్కించుకున్న మండపేట పట్టణానికి దేశవ్యాప్తంగా నిర్వహించే



సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

స్వచ్ఛ సర్వేక్షణ్-2018 కార్యక్రమంలో ఉత్తమ పురస్కారం దక్కేందుకు ప్రజలు తోడ్పాటు అందించాలని కోరారు. తడి చెత్త ద్వారా వర్మీకంపోస్టు తయారవుతుందని, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు ఉపయోగించవచ్చన్నారు. వాటితో స్థానిక సంస్థలకు ఆదాయం, పట్టణానికి పరిశుభ్రత, ప్రజలకు ఆరోగ్యం లభిస్తుందన్నారు. రాష్ట్రంలో పంచాయతీల ద్వారా చెత్త విక్రయించి రానున్న రోజుల్లో రూ.1000 కోట్లు ఆదాయం పొందే విధంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారాలోకేష్ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. యువత ఘన వ్యర్థాల నిర్వహణపై అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 4,041 పట్టణాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పురస్కారానికి జనవరిలో ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారని, ఇందులో మండపేట పట్టణానికి అత్యధిక మార్కులు దక్కి ఉత్తమ పురస్కారం పొందేందుకు సహకరించాలని కోరారు. ఈ ప్రక్రియలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని రోడ్లు, డ్రైన్లపై చెత్త వేయకుండా పురపాలక సంఘం అందించిన ఆకుపచ్చ, ఎరుపు రంగు చెత్త బుట్టల్లో వేరువేరుగా వేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని కోరారు. ప్రజలు మార్కెట్‌కు వెళ్లే సమయంలో చేతిసంచి తీసుకెళ్లాలని కోరారు. పట్టణంలో ఇప్పటికే ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు నిషేధించామని చాంబర్ ఆఫ్ కామర్స్ స్వయంగా ప్రకటించడమే కాకుండా పట్టణంలో రిక్షా ద్వారా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. తోపుడు బండ్ల వ్యాపారులు సైతం కవర్లు వినియోగించమని స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని వారందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు. పురసేవ యాప్ తమ మొబైల్‌లో డౌన్‌లోడు చేసుకోవడం ద్వారా 94 రకాల సమస్యలకు ఇంటి వద్ద నుంచే 24 గంటల్లో పరిష్కారం పొందవచ్చన్నారు. యాప్‌లపై విద్యార్థులు తమ సమీపంలో ఉండే వారికి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపల్ బాబి మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్-18 కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ స్వయంగా కళాశాలకు వచ్చి అవగాహన కల్పించి విద్యార్థుల్లో ఎంతో స్ఫూర్తిని నింపారన్నారు. మున్సిపల్ ఛైర్మన్ పిలుపుతో ఇటీవల 400 మొబైల్స్‌లో పురసేవ యాప్ డౌన్‌లోడు చేయించినట్లు తెలిపారు. విద్యార్థులందరూ తమ నైతిక బాధ్యగా భావించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బండి గోవింద్, డిఈ శ్రీనివాసప్రసాద్, ఏఈ దుర్గాప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్.వెంకటరామిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం



పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగువుతుంది. ఈ విషయంపై పరిసర గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పిస్తాను.

-బి.పరమేష్, డిగ్రీ విద్యార్థి

ప్లాస్టిక్ నష్టాలపై అవగాహన కల్పిస్తా



ప్లాస్టిక్ నిషేధం వల్ల కలిగే లాభాల గురించి అందరికీ అవగాహన కల్పించాలి. ప్లాస్టిక్ కవర్లు రోడ్లపై వేడయడం వల్ల డ్రైన్లలో చిక్కుకుని మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి దోమలు పెరుగుతున్నాయి. ఈ విషయాలపై అవగాహన కల్పిస్తాను.

-నవీన్, విద్యార్థి

ప్రజలందరి కృషితో సాధ్యం



తడి, పొడి చెత్త వేరువేరుగా చేసి డంపింగ్ యార్డుకు నేరుగా తరలించడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇది ప్రజలందరి సమష్టి కృషివల్ల సాధ్యమవుతుంది.

-టి.మహేశ్వరి, విద్యార్థిని

ఆరోగ్యంతోనే ఉత్పాదకత



అందరూ ఆరోగ్యంగా ఉంటే ఉత్పాదక సామర్థం పెరుగుతుంది. అపరిశుభ్ర వాతావరణం కారణంగా అంటువ్యాధులు ప్రబలి అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో అధిక భాగం వైద్యానికే ఖర్చు చేస్తున్నారు. దీనివల్ల ఉత్పాదక సామర్థ్యం తగ్గిపోతోంది. అందరూ కలిసి నైతిక బాధ్యతగా భావించి పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తే ఆరోగ్యం మెరుగువుతుందనడంలో సందేహం లేదు.

-యినపకోళ్ల గణేష్ చౌదరి, డైరెక్టర్, విజ్ఞాన్ విద్యాసంస్థలు

నైతిక బాధ్యత



పరిసరాల పరిశుభ్రతలో అందరికీ నైతిక బాధ్యత ఉంది. ప్రతి ఒక్కరూ చెత్త బుట్టలు ఉపయోగించాలి. ఈ విషయంపై అన్ని వర్గాల్లో నిరంతరం చర్చ జరగాలి.

-జి.అంకిత, విద్యార్థిని

సామూహిక స్వచ్ఛ ఉద్యమం

వాకతిప్ప(కపిలేశ్వరపురం), న్యూస్‌టుడే: వాకతిప్ప గ్రామంలో శనివారం గ్రామస్థాయి ఉద్యోగులతో స్వచ్ఛ ఉద్యమం నిర్వహించారు. గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం వద్ద ఏడు రోజులుగా జిల్లా రీసోర్సు పర్సన్ ఎం.ఎస్.రెడ్డి, సోమేశ్వరం నుంచి వచ్చిన స్వచ్ఛభారత్ శిక్షకులు స్థానికంగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ ఇచ్చారు. శనివారం గ్రామంలో సర్పంచి గుత్తుల ఆదిలక్ష్మి, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల ఉద్యోగులు, సిబ్బంది గ్రామ పర్యటన చేశారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడలిలో జిల్లా రీసోర్స్‌పర్సన్ ఎం.ఎస్.ఎన్ రెడ్డి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి కె.శివచక్రవర్తి పాల్గొన్నారు.



ర్యాలీలో సర్పంచి, ఉద్యోగులు

ముగిసిన సాధికార మిత్రల శిక్షణ

రాయవరం, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు గ్రామ సభల్లో అర్జీదారుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని వెలుగు ప్రాంతీయ సమన్వయకర్త మహబూబ్ వలీ సాధికార మిత్రలకు సూచించారు. శనివారం స్త్రీ శక్తి భవనంలో సాధికారిక మిత్రల శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వెలుగు ఏపీఎం కె.త్రిమూర్తులు మాట్లాడుతూ 564 మంది తొలి బ్యాచ్ శిక్షణ పూర్తి చేశారని, మిగిలిన వారికి సంక్రాంతి అనంతరం శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పి.వీరకుమారి, సీసీలు కృష్ణ, ప్రసాద్, రవిరాజాలు పాల్గొన్నారు.

మండపేట విద్యార్థుల ప్రతిభ

మండపేట, న్యూస్‌టుడే: అమలాపురంలో నిర్వహించిన అబాకస్ పోటీల్లో భాష్యం విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు ప్రిన్సిపల్ ఎ.జయకుమార్ తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు.

విభిన్న బోధనాపద్ధతులను అనుసరించాలి

రాయవరం, న్యూస్‌టుడే: విభిన్న బోధనా పధతులను అనుసరిస్తేనే విద్యాభ్యాసనంపై విద్యార్థులకు ఆసక్తి ఉంటుందని రాయవరం పాఠశాలల సముదాయ ఛైర్మన్ పప్పు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక శ్రీరామయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు.


వార్డుల్లో పర్యటిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ తదితరులు

తడి, పొడిచెత్త వేరుచేయండి

మండపేట, న్యూస్‌టుడే: తడి పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలని మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ కోరారు. భూమిలో కలిసిపోయే తడి చెత్త ద్వారా తయారైన వర్మీకంపోస్టుతో భూసారం పెరుగుతుందని, పొడి చెత్త రీసైక్లింగ్‌కు ఉపయోగపడుతుందన్నారు. వీటి ద్వారా పురపాలక సంఘానికి ఆదాయం సమకూరుతుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్-18 కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 23, 24, 25 వార్డుల్లో పర్యటించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చింతల రాజేశ్వరి, ముక్కా లోవలక్ష్మి, బండి గోవింద్, కో-ఆప్షన్ సభ్యులు జొన్నపల్లి సూర్యారావు, అల్తాఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్.వెంకటరామిరెడ్డి, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మందుబాబులు శ్రుతిమించితే కఠినచర్యలు

కపిలేశ్వరపురం,న్యూస్‌టుడే: డిసెంబర్ 31 అర్ధరాత్రి 12 గంటలనుంచి మందుబాబులు శ్రుతిమించి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అంగర ఎస్సై బి.రాజేష్‌కుమార్ శనివారం ప్రకటించారు. గ్రామాల్లో అర్ధరాత్రి సమయంలో రహదారులపై ద్విచక్ర వాహనాల మీద ఇద్దరుముగ్గురు కలిసి తిరుగుతూ అల్లరి, హడావిడి చేసి ప్రభుత్వ,ప్రయివేటు ఆస్తులకు నష్టం కలిగించినా, శాంతి,భద్రతలకు ఎటువంటి విఘాతం కలిగించినా చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు.

డ్వాక్రా సంఘాల అభివృద్ధికి కృషి

ద్వారపూడి(మండపేట రూరల్): డ్వాక్రా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ గోసాలసుజాత అన్నారు. ద్వారపూడిలో సామాజిక భవనంలో శనివారం మహిళాసాధికార మిత్రలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచి తొర్లపాటి ఉషశ్రీ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడారు. వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శ్రీపుష్పోత్సవం

అంగర, న్యూస్‌టుడే: అంగరలోని అలివేలు మంగ, గోదాదేవి సమేత వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామికి వైభవంగా శాంతి కల్యాణం, శ్రీపుష్పోత్సవం నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ఆలయ అర్చకులు కె.బాలబాలాజీ ఆచార్యుల అర్చకత్వంలో శుక్రవారం రాత్రి స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అద్దాల మందిరంలో స్వామికి పవళింపు సేవ చేశారు. ఆలయకమిటీ ఛైర్మన్ దాసర లక్ష్మణమూర్తి దంపతులు, ఆలయకమిటీ కార్యదర్శి పెద్దింశెట్టి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.


వైభవ వేంకటేశ్వరస్వామికి అద్దాల మందిరంలో పవళింపు సేవ

అంగరలో పోటెత్తిన భక్తజనం

అంగరలోని శ్రీఅలివేలు మంగ, గోదాదేవి సమేత శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ద్వాదశి సందర్భంగా తెల్లవారు జాము నుంచే స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. గోవింద నామసర్మణతో ఆలయం మార్మోగింది. భక్తుల విరాళాలతో ఆలయ కమిటీ అన్నదాన సత్రంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

శాంతి కల్యాణం

అంగర: అంగరలోని పల్లపువీధి రామాలయంలో శనివారం స్వామివారికి శాంతి కల్యాణం నిర్వహించారు. గీతా పారాయణం ముగింపును పురస్కరించుకుని రామాలయంలో పూజలు జరిపారు.

వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో పూజలు

రాయవరం: మండలంలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ధనుర్మాస ద్వాదశిని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు పూజలు నిర్వహించారు. వైష్ణవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

ఆలయంలో అన్నసమారాధన

రాయవరం: రాయవరంలోని కాపుల రామాలయం వద్ద ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శనివారం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి ఆలయం వద్ద ఏకాహ భజన కార్యక్రమాలు నిర్వహించారు.

వేంకటేశ్వరస్వామికి అభిషేకం

కేశవరం(మండపేట రూరల్): కేశవరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అభిషేక్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు గోవిందనామాలను ఆలపించారు. కోలాటం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

3నుంచి 'శ్రీవారి' దశావతార ప్రదర్శనలు

రాయవరం: రాయవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో 38వ దశావతార ప్రదర్శన ఉత్సవాలు జనవరి 3 నుంచి ప్రారంభం కానున్నాయి. శనివారం శ్రీవేంకటేశ్వర భక్త సంఘ సభ్యులు మాట్లాడుతూ బుధవారం నుంచి 12వ తేదీ వరకు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు

సోమేశ్వరం(రాయవరం), న్యూస్‌టుడే: జిల్లా కమ్మ మహాజన సంఘం, శ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆదివారం ఉపకార వేతనాలను పంపిణీ చేస్తున్నట్లు సంఘ శాశ్వత సభ్యుడు, సహకార సంఘ అధ్యక్షుడు వైట్ల రాంబాబు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు మగాపు చక్రధరణి(సోమేశ్వరం), జాస్తి యోగానంద్ సాయిరాం(లొల్ల)కు ఏటా రూ.10 వేలు చొప్పున నాలుగేళ్లు ఉపకార వేతనాలను ఆ సంఘం అందిస్తుందన్నారు. కమ్మ సామాజిక వర్గంతో పాటు ఇతర వర్గాల్లో ప్రతిభావంతులైన 30 మంది విద్యార్థులకు కాకినాడలోని కంటిపూడి సుబ్బమ్మ కమ్మ మహాజన సంఘ భవనంలో పంపిణీ చేయనున్నారన్నారు. ఆదివారం మధ్యాహ్నం అదే వేదికపై ఎమ్మెల్సీ వి.వి.వి. చౌదరి, గుడా ఛైర్మన్ గన్ని కృష్ణకు సన్మాన సభ నిర్వహిస్తామన్నారు.

మద్యానికి వ్యతిరేకంగా ప్రదర్శన

మండపేట, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరాన్ని మద్యంతో ఆహ్వానించవద్దని కోరుతూ పట్టణంలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చల్లా రవికుమార్ మాట్లాడుతూ మద్యపానానికి దూరంగా ఉండి ఆరోగ్యంగా ఉండాలని, మద్యం మత్తులో విచక్షణ కోల్పోవద్దని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.స్వామిప్రసాద్, గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయకమిటీ సభ్యులకు దాత విరాళం

అంగర, న్యూస్‌టుడే: అంగరలోని అలివేలు మంగ, గోదాదేవి సమేత వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ఓ దాత రూ.30 వేలు విరాళం ఇచ్చారు. అంగర గ్రామానికి చెందిన కొమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, పాపాయమ్మ దంపతులు ఈ విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ కార్యదర్శి పెద్దింశెట్టి రామస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా దాతను కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వాసా కోటేశ్వరరావు, గుడిమెట్ల బసవ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో సమయపాలన పాటించాలి

మండపేట(మండపేట రూరల్), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాలపై ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిషత్తు కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఆయా జన్మభూమి- మాఊరు కార్యక్రమాల్లో సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు నిర్మించిన సీసీ రహదారులు గురించి ఇంజినీరింగ్ శాఖాధికారులు వివరించారు. జనవరి 2న రాయవరం మండలం నదురుబాదలో జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గోసాల సుజాత, మండల ప్రత్యేకాధికారి బాబూరావు, మున్సిపల్ కమిషనర్ కన్యాకుమారి, ఎంపీడీవోలు అబ్రహ్మాం, అడపా వెంకటలక్ష్మి, తహసీల్దార్లు మేకా వెంకటేశ్వర్లు, సాయిప్రసాద్, వి.సీత, రూరల్‌ఎస్సై శివప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

చలనచిత్రాలు ముమ్మిడివరం: **శ్రీ కృష్ణా:** 2 కంట్రీస్, **శ్రీ వెంకటేశ్వరా:** ఎంసీఏ, కాట్రేనికోన: **పరమేశ్వరి:** ఎంసీఏ, తాళ్లరేవు: **దేవిమహల్:** ఎంసీఏ, యానాం: **శ్రీ పద్మ పిక్చర్ ప్యాలస్** ఎంసీఏ, **వీరేశ్వరా:** ఒక క్షణం, అమలాపురం: **శ్రీ వెంకటరమణ(ఏసీ):** 2 కంట్రీస్, **వెంకటరామా(ఏసీ):** జుమంజి, **వెంకట పద్మావతి సినీప్లెక్స్ (వి.పి.సి): స్క్రీన్-1 :** ఎంసీఏ, **స్క్రీన్-2:** జవాన్, **శేఖర్ (ఏసీ)స్క్రీన్-1 :** హలో, **స్క్రీన్-2:** ఎంసీఏ, **రమా(ఏసీ):** ఒక్క క్షణం, **శ్రీ గణపతి:** ఆక్సిజన్

ముమ్మిడివరం

ఆలయ దర్శిని

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నిత్యాభిషేకాలుంటాయి. ఆలయంలో వసతిగదులు అందుబాటులో లేవు. స్వామి వారి నిత్యకల్యాణాలు ఆరు ఖాళీగా ఉన్నాయి. 72 మంది భక్తులు నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. ఆలయానికి రూ.13,990 ఆదాయం సమకూరింది. నిత్యాన్నదాన పథకానికి రూ.7,940 ఆదాయం లభించింది.

బ్యాడ్మింటన్ పోటీల్లో పుదుచ్చేరికి ఏడో స్థానం

యానాం, న్యూస్‌టుడే: ఒడిషా లోని భువనేశ్వర్‌లో ఈ నెల 26 నుంచి 30 వరకు నిర్వహించిన 37వ సబ్‌జూనియర్ నేషనల్స్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంటులో పుదుచ్చేరి క్రీడాకారులు 7వ స్థానం సాధించినట్లు కోచ్ బొట్టా శ్రీనివాస్ తెలిపారు. మొదటి స్థానం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అయిదో స్థానం, కర్ణాటక ఆరో స్థానం సాధించగా పుదుచ్చేరి ఏడో స్థానంలో నిలిచింది. పుదుచ్చేరి సబ్ జూనియర్ జట్టులో యానాం క్రీడాకారులు నలుగురు పాల్గొనడంతో చక్కటి సమన్వయంతో ఆడి ఏడో స్థానంలో నిలిచారు. క్వార్టర్ ఫైనల్స్‌లో తమిళనాడు చేతిలో పుదుచ్చేరి ఓటమి పాలైంది. తర్వాత మహారాష్ట్రతో జరిగిన పోరులో వారిని ఓడించి ఏనిమిదో స్థానానికి పరిమితం చేసింది.

కొంచెం తీపి.. మరికొంచెం చేదు

2017 అవలోకనం..

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతున్నాం. నియోజకవర్గంలో గడిచిన ఏడాది వ్యవసాయపరంగా కొంత ఆశాజనకంగా సాగింది. విద్యాపరంగా నియోజకవర్గం ముందంజలో ఉంది. ఈ ఏడాది చివరిలో ఆక్వాసాగు కొంత ఒడిదొడుకులకు లోనై రైతులకు నష్టం వాటిల్లిన పరిస్థితులున్నాయి. ఈ ఏడాది మొత్తంగా చూస్తే క్రైం రేటు పెరగడం కొంత ఆందోళన కలిగించే అంశం.

పంట దిగుబడులు ఆశాజనకం..

2017 సంవత్సరంలో వ్యవసాయ పరంగా దిగుబడులు కొంత ఆశాజనకంగానే ఉన్నాయి. నియోజకవర్గంలోని ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన, తాళ్లరేవు మండలాల్లో 46,500 ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారు. రబీలో 14.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. ఖరీఫ్‌లో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించారు. కౌలు రైతులకు రుణాల విషయంలో ఎప్పటిలాగే మొండిచేయి చూపడంతో వారు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి తప్పలేదు. ఈ ఏడాది కొబ్బరి ధర పెరగడం రైతులకు ఊరట కలిగించింది. వెయ్యి కొబ్బరికాయలు రూ. 14 వేల ధర పలకడం విశేషం. ఆక్వాసాగు విషయంలో 2016 సంవత్సరంలో కొంత ఒడిదొడుకులు ఎదురయ్యాయి. వనామి రొయ్యలకు తెల్లమచ్చతెగులు వ్యాప్తి చెందడంతో నష్టపోయారు.

నియోజకవర్గంలో పెరిగిన క్రైం రేటు..

ముమ్మిడివరం నియోజకవర్గంలో 2017 అంతకుముందు ఏడాదితో పోల్చితే క్రైం రేటు పెరిగింది.

మండలం	2016లో కేసులు	2017లో కేసులు
ముమ్మిడివరం	107	135
ఐ.పోలవరం	91	124
కాట్రేనికోన	97	63
తాళ్లరేవు	64	74
యానాం	77	75

గ్రామాల్లో చంద్రన్న బాటలు..

గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం విషయంలో నియోజకవర్గంలో అభివృద్ధికి అవకాశం కలిగింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, 14 వ ఆర్థిక సంఘం నిధులు, స్టేట్ ఫైనాన్స్, సీఎస్ఆర్ నిధులు (టైఅప్) భారీగా రావడంతో గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణం పెద్దఎత్తున చేపట్టారు. ఈ ఏడాది చిన్న పంచాయతీలకు (రెండు వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలు) మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇతర గ్రాంట్లు 90:10 శాతం నిష్పత్తిలో కేటాయించడంతో నియోజకవర్గంలోని 60 శాతం గ్రామాలకు రూ. 20 కోట్లకు పైగా సిమెంటు రోడ్ల నిర్మాణానికి అవకాశం కలిగింది. చెత్త నుంచి సంపదను సృష్టించే విధంగా ఎంఎన్ఆర్ఈజీఎస్‌లో అవకాశం ఉండటంతో ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామంలో వర్మికంపోస్టు యూనిట్‌ను ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీ స్వచ్ఛత సంపదను సాధించింది. ఈ ఏడాది నవంబరులో ఆ గ్రామ సర్పంచి దంగేటి వరలక్ష్మి దిల్లీ వెళ్లి అక్కడ ప్రధానమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

పట్టాలెక్కని పర్యాటక రంగం..

కాట్రేనికోన మండలం చిర్రయానంలో రూ. ఏడు కోట్లతో స్వదేశీదర్శన్ పథకంలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి నిధులు విడుదలై రెండేళ్లు గడుస్తున్నా.. ఆ ప్రాజెక్టు పట్టాలకెక్కలేదు. ఐ.పోలవరంలో ఎదుర్లంక వద్ద గోదావరి చెంతనే ఉన్న లంకను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం కాలేదు. తాళ్లరేవు మండలం కోరంగిలో కొంత అభివృద్ధి జరిగింది.



వరికోత యంత్రంతో నూర్పిడి

పదో తరగతిలో సత్తాచాటిన విద్యార్థులు..

2017 సంవత్సరంలో నియోజకవర్గంలో 90 శాతం పదోతరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నాలుగు మండలాల నుంచి 65 మంది ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. ముమ్మిడివరం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జులైలో రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ముమ్మిడివరంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న జగడం జ్యోతి వరల్డ్ మెమోరీ టెస్ట్‌లో జాతీయ స్థాయికి ఎంపికై చైనాలో నిర్వహించిన పోటీలకు వెళ్లి అక్కడ ఉత్తమ ప్రతిభ కనబర్చింది.

దళిత మహిళపై దాడికి నిరసనగా ఆందోళన

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: అయినవిల్లి మండలం చింతల్లంకలో దళిత మహిళ ఎన్.వెంకటలక్ష్మిపై ఓ వ్యక్తి దాడి చేసి హత్యాయత్నానికి ప్రయత్నించడం దారుణమని.. సంఘటనకు నిరసనగా ముమ్మిడివరంలో సీపీఎం, ఆర్.పి.ఐ., దళిత సంఘాల నాయకులు శనివారం ఆందోళన నిర్వహించారు. దళిత మహిళపై దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. .

ఉపాధ్యాయురాలికి సన్మానం

పోలేకుర్రు(తాళ్లరేవు): పిల్లలను విద్యాపరంగా తీర్చిదిద్దేందుకు శ్రమించే ఉపాధ్యాయులకు గ్రామాల్లో ఎంతో ఆదరణ ఉంటుందని ఎంఈవో ఎ.మంగాయమ్మ అన్నారు. మండలంలోని పోలేకుర్రు పంచాయతీ పరిధిలో తోటపేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయురాలు దాసరి కుమారి వరద ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచి మొండి హరిచిన్నారావు అధ్యక్షతన జరిగిన సభలో ఉపాధ్యాయురాలు దాసరి కుమారి వరద, నారాయణమూర్తి దంపతులను సన్మానించారు. పాఠశాల ఛైర్మన్ దడాల బాలరాజు పాల్గొన్నారు.

పటిష్టంగా పోలీసు బందోబస్తు

కాట్రేనికోన: ఆదివారం డిసెంబర్ 31ని పురస్కరించుకుని యువత సహా ఎవరైనా రోడ్లమీద ఎటువంటి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడినా, ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా సహించేది లేదని ఎస్సై దుర్గాశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ . మద్యం తాగి రోడ్లపై అల్లర్లు చేస్తే చర్యలు తప్పవన్నారు. పోలీసు సిబ్బందితో ఎక్కడికక్కడ పెట్రోలింగ్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

పశు వైద్య శిబిరం

పల్లంకుర్రు(కాట్రేనికోన): ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ సౌజన్యంతో పశుసంవర్ధక శాఖ సహకారంతో శనివారం పల్లంకుర్రు పంచాయతీ పరిధి ఐ.చెరువులో ఉచిత పశు వైద్య శిబిరాన్ని మండలాధ్యక్షుడు ఆకాశం సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. దీనిలో భాగంగా 67 మంది రైతులకు చెందిన 163 పశువులకు గర్భకోశ చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోలకోటి దొరబాబు, కె.వి.వి.ప్రవీణ్‌రాజు, శ్రీరామ్, వి.సుబ్బారావు, ఆర్ఎస్ఎన్ రాజు, చక్రవర్తి, సిద్ధార్థ, డి.శివ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విజ్ఞాన భవన్ నిర్మాణానికి భూమిపూజ

యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రాంతానికి చెందిన ఎస్సీ విద్యార్థులతో పాటు అన్ని వర్గాల విద్యార్థులకు పోటీ పరీక్షలకు శిక్షణ కల్పించడంతో పాటు విలువైన గ్రంథాలను ఏర్పాటు చేసే నిమిత్తం రూ. 4.79 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అంబేడ్కర్ విజ్ఞాన భవన్ భావితరాలకు యువతకు బంగారుబాట వేస్తుందని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక నల్లచెరువు జంక్షన్ వద్దగల మత్స్యశాఖ ప్రాంగణం వెనుక డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విజ్ఞానభవన్ నిర్మాణానికి మల్లాడి భూమిపూజ చేశారు. తాను ఎమ్మెల్యేగా పోటీ చేసే సమయంలో ప్రజలకిచ్చిన 128 వాగ్దానాల్లో 53 నెరవేర్చానని, పూర్తి వివరాలను కరపత్రాల ద్వారా తెలియజేస్తానన్నారు. యానాం ప్రాంతానికి చెందిన తాత్కాలిక ఉద్యోగుల జీత భత్యాలు ఇతర సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పుదుచ్చేరికి రూ.3,000 కోట్లు కేంద్రం నుంచి రావాల్సిఉండగా నిధులు విడుదల చేయడానికి ఏరు సహకరించడంలేదన్నారు. ప్రతి నిర్మాణ పని వద్ద ఆ పనులు చేసిన గుత్తేదారు పేరును శిలాఫలకంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మల్లాడి సూచించారు. ఈ సమావేశంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ గుజ్జు గౌరీ సరోజ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిడ్ల చంద్రరావు, పెండెం ప్రకాష్, బడుగు బలరాం, లంక వెంకన్నబాబు బృందం మల్లాడిని సత్కరించారు.



భూమిపూజ చేస్తున్న మల్లాడి కృష్ణారావు

ముమ్మిడివరం



ఫార్మసీ విద్యార్థిని ప్రతిభ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: మండలంలోని కోరింగా ఫార్మసీ కళాశాలలకు చెందిన ఏడిద సూర్య సాయి ప్రవీణ డి.ఫార్మసీలో జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానంను సాధించినట్లు కళాశాల ఛైర్మన్ దున్నా జనార్ధనరావు అన్నారు. ఇండియన్ హాస్పటల్ పార్మాసిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో 69వ ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ సదస్సు నిర్వహించారు. అందులో ప్రవీణ అవార్డు తీసుకుందని తెలిపారు. ప్రవీణ డి.పార్మసీలో 91.57శాతం మార్కులు సాధించిందని పేర్కొన్నారు. శనివారం కళాశాలలో ప్రవీణను వారు అభినందించారు.

వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మల కల్యాణం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మల కల్యాణ మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. జి.వేమవరంలోని స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని సామూహిక కుంకుమ పూజలు చేశారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ నిర్వహించారు.

దాడిచేసిన వారిని శిక్షించాలని ధర్నా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తన ఇంటిపై దాడి చేసి విధ్వంసానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం కలెక్టరేట్ వద్ద మల్లాడి వెంకట చిరంజీవిబాబు కుటుంబంతో కలిసి ధర్నా నిర్వహించారు. కాట్రేనికోన మండలం, దొంతుకుర్రు గ్రామంలో తన ఇంటిని అకారణంగా ధ్వంసం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడికి కాట్రేనికోనకు చెందిన నాయకుడు కారకుడని ఆరోపించారు. దాడికి పాల్పడిన కేసులో 57 మందికి పోలీస్ స్టేషన్‌లోనే బెయిల్ ఇచ్చి పంపారని, వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరంలోని తారా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ విద్యార్థులు మండలంలోని రాణేలంక గ్రామంలో శనివారం పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ విద్యార్థులు గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పీఓ లక్ష్మణస్వామి, ప్రిన్సిపల్ కె.సత్తిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనవరి 2న ప్రాంగణ ఎంపికలు

ముమ్మిడివరం: ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జనవరి 2న హాస్పిర (షషిర్) కంపెనీ 2017-18 డిప్లమో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఆనంద్ బాబు తెలిపారు. జనవరి 2న ఉదయం 8 గంటలకు ఎయిమ్స్ కళాశాల వద్దకు అభ్యర్థులు హాజరవ్వాలని కోరారు.

ఉప్పునీటి బోర్ల తవ్వకంపై ఆందోళన

చెయ్యేరు(కాట్రేనికోన), న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా చెయ్యేరు పంచాయతీ పరిధి జల్లగుంటలో తవ్విన చెరువుల వద్ద శుక్రవారం రాత్రి యంత్రాలతో ఉప్పునీటి బోర్లు వేసేందుకు రైతులు ప్రయత్నించగా గ్రామస్థులు అడ్డుకున్నారు. ఎస్సై దుర్గాశేఖర్‌రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి పనులను నిలుపుదల చేయించారు. శనివారం సుమారు 200 మంది గ్రామస్థులు కాట్రేనికోన పోలీసు స్టేషన్ నుంచి తహసీల్దార్ కార్యాలయానికి గుంపుగా వెళ్లి చెరువుల తవ్వకాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ జహంగీర్ బాషాకు ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సకిలే సూర్యనారాయణ, కృపారక్షణ, నరేష్‌కుమార్, కుటుంబరావు, ఎం.సత్యనారాయణ, నాగాబత్తుల వెంకన్న, యు.వీరనారాయణ, ఎన్.శ్రీనివాసరావు, రవి, భీముడు, నాగవేణి, సత్యవేణి, వందే అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి మా-ఊరుతో సమస్యల పరిష్కారం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు జన్మభూమి మా-ఊరు కార్యక్రమం ద్వారానే పరిష్కారమవుతాయని మండల పరిషత్తు అధ్యక్షురాలు టేకుమూడి అనంతలక్ష్మి అన్నారు. తాళ్లరేవు మండల పరిషత్తు సమావేశ మందిరంలో జన్మభూమి మా-ఊరు అయిదో విడత కార్యక్రమంపై అధికారులు, ప్రజాప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. జనవరి 2న పిల్లంక, గోవలంక 3న ఉప్పంగల, ఇంజరం, 4న లచ్చిపాలెం, సుంకరపాలెం, 5న నీలపల్లి, జార్జిపేట, 6న పి.మల్లవరం, పోలేకుర్రు, 8న తాళ్లరేవు, గాడిమొగ, 9న పటవల, జి.వేమవరం, 10న చొల్లంగిపేట, చొల్లంగి, 11న కోరంగిలో సభలుంటాయని వివరించారు.

ఐ.పోలవరం: జనవరి 2 నుంచి 11 వరకు జన్మభూమి-మాఊరు గ్రామసభలు ఐ.పోలవరం మండలంలో నిర్వహిస్తారని ఎంపీడీవో కేసీహెచ్ అప్పారావు తెలిపారు. 2న తిళ్లకుప్ప, కేశనకుర్రు, 3న ఎదుర్లంక, గుత్తెనదీవి, 4న పాతయింజరం, కొమరగిరి, 5న టి.కొత్తపల్లి, 6న జి.మూలపొలం, జి.వేమవరం, 7న మురమళ్ల, 8న పశువుల్లంక, 9న గోగుల్లంక, 10న భైరవపాలెం, 11న ఐ.పోలవరం గ్రామాల్లో ఉంటాయని ఎంపీడీవో వివరించారు.

2018-19 బడ్జెట్.. రూ.21.50 కోట్లు



ముమ్మిడివరం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం మండల పరిషత్ అభివృద్ధికి అంతా కలిసికట్టుగా కృషి చేద్దామని ముమ్మిడివరం మండలాధ్యక్షుడు పితాని సత్యనారాయణ అన్నారు. ముమ్మిడివరం మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి మండలాధ్యక్షుడు అధ్యక్షత వహించి మాట్లాడారు. మండల పరిషత్‌కు వచ్చే ఆర్థిక వనరులు తక్కువగా ఉన్నా.. స్థానిక శాసన సభ్యుల సహకారంతో అన్ని గ్రామాల్లోనూ అభివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. ఎంపీడీవో డి.రాంబాబు మాట్లాడుతూ 90 రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసి వాటిని వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. జనవరి 2 నుంచి 11 వరకూ నిర్వహించే 'జన్మభూమి-మావూరు' కార్యక్రమంలో అర్హులైన వారు పలు ప్రభుత్వ పథకాలను దరఖాస్తు చేసుకోవచ్చని.. దరఖాస్తులను కూడా జన్మభూమి కార్యక్రమంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అందిస్తామన్నారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రతిరోజూ ఓ అంశంపై అన్ని గ్రామాల్లోనూ జన్మభూమి కార్యక్రమం ఉంటుందని రాంబాబు వివరించారు. తహసీల్దార్ ఎం.వీర్రాజు మాట్లాడుతూ గత జన్మభూమిలో 1126 రేషన్ కార్డులను పంపిణీ చేయగా.. ప్రస్తుత జన్మభూమిలో దరఖాస్తులను బట్టి 597 రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి సిద్ధం చేసినట్లు తెలిపారు. మండలంలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు పంపిణీకి సంబంధించి గతం నుంచీ ఖాళీగా ఉన్న భూములను గుర్తించామన్నారు. ముమ్మిడివరం పట్టణంలో గృహ నిర్మాణానికి సంబంధించి కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరెకరాల భూమిని భూసేకరణకు గుర్తించామని త్వరలోనే ప్రక్రియను పూర్తి చేస్తామని తహసీల్దార్ వివరించారు. ఆక్వా సాగుకు సంబంధించి మండలంలో అధికారికంగా 266.64 హెక్టార్లలో రైతులు సాగు చేస్తుండగా. . అనధికారికంగా 743.68 ఎకరాల్లో ఆక్వాసాగు చేస్తున్నారని, ప్రభుత్వ డీపట్టా భూముల్లోనూ పలు చోట్ల ఆక్వాసాగు జరుగుతున్న పరిస్థితులపై కలెక్టర్‌కు నివేదించామని అక్కడ నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. మండల వ్యవసాయాధికారి వై.మధుకుమార్ మాట్లాడుతూ జనవరి 10 లోపు వరినాట్లు పూర్తి చేయాలని, దీనివల్ల మూడో పంటగా అపరాల సాగుకు అవకాశం ఉటుందని సూచించారు. చాలా గ్రామాల్లో సాగునీటి ఇబ్బందులున్నాయని పలువురు ఎంపీటీసీ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. జనవరి 15 నుంచి వంతులవారీ విధానం అమలుచేయడం ద్వారా సాగునీటి ఇక్కట్లు తప్పించడానికి జలవనరుల శాఖ కృషి చేస్తుందని అధికారులు వెల్లడించారు. చంద్రన్న బీమా పథకంలో క్రాపచింతలపూడి గ్రామంలో ఓ వ్యక్తి ప్రీమియం చెల్లించాడని.. తరువాత అతను మృతి చెందితే పరిహారం అందలేదని ఆ గ్రామ సర్పంచి రాయపురెడ్డి జానకిరామయ్య అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రీమియం చెల్లించినా.. సదరు వ్యక్తి పేరు ఆన్‌లైన్ కాకపోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయని ఐకేపీ ఏపీఎం దివ్య భారతి వివరణ ఇచ్చారు. ఉద్యాన, మత్స్యశాఖ, గృహ నిర్మాణం, విద్యుత్తు, డ్రెయిన్స్, పశుసంవర్ధక శాఖలకు సంబంధించి కొనసాగుతున్న కార్యక్రమాలు.. ప్రభుత్వ పథకాలను ఆయా శాఖల అధికారులు వివరించారు. అనంతరం రూ. 21,50,95,000 లతో అన్ని పద్దుల కింద ఆదాయం రూ. 21,50,49,00 ఖర్చులు చూపుతూ రూ. 46,000 మిగులుతో 2018-19 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను సమావేశం ఆమోదించింది.

బాలికల సంరక్షణకు చట్టాలు అండ

యానాం, న్యూస్‌టుడే: బాలికా సంరక్షణకు అనేక చట్టాలు అండగా ఉన్నాయని, వాటిపై తగు అవగాహన పెంచుకుంటే మానసిక క్షోభకు, ఆత్మన్యూనతకు బాలికలు గురికావాల్సిన పనిలేదని యానాం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సలాది దుర్గా శ్రీనివాస్ అన్నారు. యానాం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కమలా నెహ్రూ బాలికోన్నత పాఠశాలలో బేటీ బచావో - బేటీ పడావో చైతన్య సదస్సులో భాగంగా శనివారం న్యాయవిజ్ఞాన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారత, గృహహింస, బాలికల వేధింపు నిరోధక చట్టం(పోక్సో), బాల్య వివాహాల చట్టాల గురించి దుర్గా శ్రీనివాస్ అవగాహన కల్పించారు. చట్టాలపై తగు అవగాహన ఉంటే సమస్య ఎదురైనపుడు సులువుగా పరిష్కరించుకోవడమే కాక, నిందితలకు తగు శిక్ష చేయించగలుగుతారన్నారు. ఈ కార్యక్రమాన్ని సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతా రామజోగి పర్యవేక్షణలో బేటీ బచావో కార్యక్రమం ప్రతినిధి శ్రీనివాసరావు నిర్వహించారు.

రుద్ర మహాయాగ పూజలు

ఐ.పోలవరం: కేశనకుర్రులోని ఉమాసమేత వ్యాసేశ్వరస్వామి ఆలయంలో శ్రీరుద్ర మహా యాగం పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. తొమ్మిదో రోజు శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజాకార్యక్రమాల్లో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయంలో వేదసభ జరిపారు. యగ ఆచార్యులు యూవని వెంకటరామచంద్రసోమయాజి ఘనాపాఠి ఆధ్వర్యంలో పండితులు వేదసభ నిర్వహించారు.



బీసీ వసతిగృహ భవన కేటాయింపుపై వాగ్వాదం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించిన బీసీ హాస్టల్ భవనం బీసీ వెల్ఫేర్ ఆస్తిగానే ఉంటుందని, తాత్కాలికంగా బీసీ హాస్టల్‌ను ఎన్టీఆర్ వైద్య సేవలకు ఉపయోగించనున్నట్లు జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్-2 రాధాకృష్ణమూర్తి అన్నారు. శనివారం తాళ్లరేవు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో స్థానిక ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులతో జేసీ-2, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు హాస్టల్‌ను సీహెచ్‌సీకి తాత్కాలికంగా బదలాయించే విషయంపై అభిప్రాయాలు సేకరించారు. గాడిమొగ గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు సంగాడి ధర్మారావు భవనాన్ని బీసీ పిల్లల అభివృద్ధికి కేటాయించాలని, తీరప్రాంతాల నుంచి వచ్చిన పిల్లలు తాళ్లరేవులో చదువుతున్నారని, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని హాస్టల్‌ను మార్పు చేయవద్దని తెలిపారు. బీసీ సంఘాల నేతలు బర్రే లక్ష్మీనరసింహరాజు, సంగాని దాసులు భవనాన్ని బీసీల సంక్షేమానికే ఉపయోగించాలని కోరుతూ జేసీ-2, ఎమ్మెల్యేకు వినతి అందజేశారు. జిల్లా బీసీ సంక్షేమాధికారిపై చర్చించి నిర్ణయాన్ని తెలియజేస్తామని జేసీ-2 తెలిపారు. అనంతరం డీసీహెచ్‌ఎస్ రమేష్ కిశోర్ ఆసుపత్రిలో చేపట్టే కార్యక్రమాలపై వివరించే ప్రయత్నం చేస్తుండగా స్థానిక నేతలు మాట్లాడుతూ సీహెచ్‌సీలోనే ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదని, అదనంగా బీసీ హాస్టల్ భవనం ఎందుకని ప్రశ్నించడంతో తెదేపా, బీసీ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం ఇరుపక్షాలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి రోగులు అధికంగా వస్తున్నందున ఎన్టీఆర్ ఆరోగ్య సేవల కోసం బీసీ హాస్టల్‌ను తాత్కాలికంగా బదలాయిస్తున్నామని, ఆసుపత్రిపై అదనపు భవనం నిర్మించే వరకు ఉపయోగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు టేకుమూడి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు మేడిశెట్టి సత్తిబాబు, తాళ్లరేవు ఏఎంసీ ఛైర్మన్ మందాల గంగసూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



తెదేపా, బీసీ సంఘాల నేతల వాగ్వాదం

✦ తాళ్లరేవు సంతపేటలో నిర్మించిన బీసీ హాస్టల్ భవనాన్ని సీహెచ్‌సీకి కేటాయించడం నిబంధనలకు విరుద్ధమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ చొల్లంగి వేణుగోపాల్ అన్నారు. కోరంగి, తాళ్లరేవు ప్రాంతాలలో ఉన్న ఇంజినీరింగ్ విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి వచ్చి అద్దె భవనాలలో ఉంటున్నారని, వారి సమస్యలు అర్థం చేసుకోకుండా ఇటువంటి నిర్ణయాలు చేయడం విరమించుకోవాలన్నారు. ఆదివారం మధ్యాహ్నం తాళ్లరేవు సీహెచ్‌సీ వద్ద జరిగే ఆందోళనకు బీసీలంతా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.



పెద్దాపురం

చలన చిత్రాలు పెద్దాపురం: **లలిత:** 2 కంట్రీస్, **శ్రీలలిత:** ఎంసీఏ, **వీరభద్ర:** ఒక్కక్షణం, **అరుణశ్రీపిక్చర్స్ (శోభ):** హలో, సామర్లకోట: **జయలక్ష్మి కాంప్లెక్స్:** ఒక్క క్షణం, 2 కంట్రీస్, **సత్యకృష్ణ:** ఖాకీ, **విఘ్నేశ్వర :** ఎంసీఏ.

మద్యపానంతో అనర్థాలు

సామర్లకోట, న్యూస్‌టుడే: మద్యపానం అనేక అనర్థాలకు దారితీస్తుందని, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తుందని జనవిజ్ఞాన వేదిక సభ్యులు అన్నారు. నూతన సంవత్సరానికి మద్యం లేకుండా స్వాగతం పలకాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అనేక మంది మద్యం కోసం ధనాన్ని వృథాగా ఖర్చు చేస్తున్నారన్నారు. మద్యపానం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డీఎంవీ.ప్రసాదరావు, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు కెఎంఎంఆర్. ప్రసాద్, యుఎస్ఎన్.రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటస్వామి, సి.వి.కృష్ణమూర్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రాజశేఖర్

'జన్మభూమి'ని విజయవంతం చేయాలి

సామర్లకోటరూరల్, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపీపీ గొడత మార్త, మండల ప్రత్యేకాధికారి రాజశేఖర్ కోరారు. జన్మభూమి గ్రామసభల నిర్వహణకు సంబంధించి స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరం వద్ద మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులతో ప్రత్యేక సమావేశం శనివారం ఎంపీడీవో నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన జన్మభూమి- మాఊరు గ్రామసభలను విజయవంతం చేయాలన్నారు ప్రత్యేకాధికారి రాజశేఖర్ మాట్లాడుతూ జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి గ్రామసభలు జరుగుతాయన్నారు.

స్వచ్ఛత కోసం పాటుపడదాం

పెద్దాపురం, న్యూస్‌టుడే: పట్టణంలో స్వచ్ఛత కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని పెద్దాపురం మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై డ్వాక్రా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించడానికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతపై పరిశీలనకు ఢిల్లీ నుంచి బృందం వస్తుందన్నారు. ఈ బృందం ఇక్కడి పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తుందన్నారు. దాని ప్రకారం కార్పొరేషన్లు, పురపాలక సంఘాలకు నిధులు కేటాయిస్తారన్నారు. సమావేశంలో మేనేజర్ ప్రసాద్, మాజీ వైస్ ఛైర్మన్ సత్యభాస్కరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీద్ రాజు, సీవో శైలజ, ప్రసన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సర్వేపై క్షేత్రస్థాయి శిక్షణ

సామర్లకోటరూరల్, న్యూస్‌టుడే: సామర్లకోట రెవెన్యూ సర్వే అకాడమీలో శిక్షణ పొందుతున్న వీఆర్వోలు, జూనియర్ అసిస్టెంట్లకు క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. జిల్లాకు చెందిన 20 మంది వీఆర్వోలు జూనియర్ అసిస్టెంట్లు, చిత్తూరు, గుంటూరు జిల్లాలకు చెందిన జూనియర్ అసిస్టెంట్లకు ఉండూరు రెవెన్యూ గ్రామాల పరిధిలోని వల్లూరు, మామిళ్లదొడ్డి ప్రాంతాల్లోని పంట పొలాల వద్ద క్షేత్రస్థాయి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్వే అకాడమీ ఇన్‌స్పెక్టరు త్రివిక్రమరావు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఎంతో కీలకమైన సర్వేలోని మెలకువలను తెలుసుకుని ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. రెవెన్యూ అడంగళ్ ఆధారంగా సరిహద్దులు, సర్వే నంబర్లను పరిశీలించడం, జిరాయితీ, ప్రభుత్వ భూములను గుర్తించడం వంటి అంశాలను తెలిపేందుకు క్షేత్రస్థాయి శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్వే ఇన్‌స్పెక్టర్లు ఎం.రంగప్రసాద్, ఓంనమఃశివాయ, బ్రహ్మారావు, రమణమూర్తి, వీఆర్వో రాగాల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

రహదారి పనులు నిలిచిపోతే పట్టించుకోరేం?

ఇంజినీరింగ్ అధికారుల తీరుపై పెద్దాపురం కౌన్సిల్‌లో మండిపాటు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు అధ్యక్షత జరిగింది. మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో ఇంజినీరింగ్ అధికారుల తీరుపై సభ్యులు మండిపడ్డారు. పట్టణంలోని ప్రధాన మార్గమైన రామారావుపేటలో నాలుగు నెలల కిందట రహదారి నిర్మాణ పనులు ప్రారంభించి మధ్యలో నిలిపివేస్తే ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని 7వ వార్డు అధికార పార్టీ కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ ప్రశ్నించారు. పనులు ఆగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కన్పించడంలేదా అంటూ మండిపడ్డారు. పట్టణానికి నడిబొడ్డున, అన్ని వార్డుల ప్రజలకు ఉపయోగపడే ఈ రహదారిలో కంకరతో రోలింగ్ చేసి విడిచిపెట్టారని, దీనివల్ల రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పనులు మధ్యలో ఎందుకు నిలిచిపోయాయని ఇంజినీరింగ్ అధికారులను ప్రశ్నించారు. దీనిపై ఏఈ లోవరాజు సమాధానమిస్తూ ప్రజారోగ్య శాఖ ఎస్ఈ వచ్చి పనులు పరిశీలించారని నూతన విధానంలో రహదారిని చేపట్టాలని చెప్పడంతో పనులు ఆగినట్లు ఆయన వివరించారు. దీనిపై సభ్యులు మాట్లాడుతూ ముందుగా అటువంటివి చేపట్టకుండా ఇప్పుడు ఈ విధంగా పనులు నిలుపుదల చేయడం సరైంది కాదన్నారు. వెంటనే సంబంధిత గుత్తేదారునితో మాట్లాడి పనులు పూర్తి చేయించాలన్నారు. భవన నిర్మాణ అనుమతుల్లో పాత విధానానికి స్వస్తి పలకాలన్నారు. ఏప్రిల్ నుంచి ఆన్‌లైన్‌లో అనుమతుల విధానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ అనుమతులు రెండు నెలలు పడుతుందని దరఖాస్తుదారులు చెబుతున్నారన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో సర్వే నంబర్లను అప్‌లోడ్ చేసిన తర్వాత ప్లాన్ల అనుమతులు ఇవ్వాలని అప్పటివరకు ఇవ్వొద్దంటూ ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. దీనిపై ఛైర్మన్ కల్పించుకుని సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సిబ్బంది ఉన్నందున వారితో సర్వే నంబర్లను రెండు రోజుల్లో అప్‌లోడ్ చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శేషాద్రి, వైస్ ఛైర్మన్ కొరిపూరి రాజు, డీఈఈ రమేష్‌బాబు, మేనేజర్ ప్రసాద్, టీపీవో జి.భాస్కరరావు, టీపీఎస్ రాణి సంయుక్త, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీద్‌రాజు, ఏఈ సుధాకర్, ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులను ప్రశ్నిస్తున్న అధికార పార్టీ కౌన్సిలర్ రాజశేఖర్ (అంతరచిత్రం) మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు

ఎవరేమన్నారంటే...

✦ మున్సిపల్ కార్యాలయానికి బయట రహదారిపై పైపులైనుకు ఎన్నిసార్లు మరమ్మతులు చేయిస్తారని వి.రాజశేఖర్ ప్రశ్నించారు. మరమ్మతులు సరిగ్గా చేయకపోవడం వల్ల తరచూ లీకులు ఏర్పడుతున్నాయని, దీనివల్ల పురపాలక సంఘ నిధులు వృథా అవుతున్నాయని అన్నారు. రాజమహేంద్రవరం నుంచి ప్రజారోగ్యశాఖ ఇంజినీర్లను రప్పించి పైపులైను మరమ్మతులు చేయించాలని సూచించారు.

✦ 22వ వార్డు కౌన్సిలర్ వాసంశెట్టి గంగా మాట్లాడుతూ వేములవారిసెంటర్ నుంచి వెంకటేశ్వరస్వామి గుడి సెంటర్ వరకు రహదారి బాగా గోతులు పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఛైర్మన్ స్పందిస్తూ ఈ రహదారిని సుమారు 35 అడుగుల వరకు విస్తరించడానికి ఇక్కడి వ్యాపారులతో ఇటీవల సమావేశం నిర్వహించి ఒప్పించామన్నారు. రహదారి నిర్మాణానికి టెండర్లు పిలవాల్సి ఉందన్నారు.

✦ 5వ వార్డు కౌన్సిలర్ సింగంపల్లి రవి శంకరరావు మాట్లాడుతూ తన వార్డులో మరిడమ్మగుడి వెనుక రహదారి, మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగా లేదన్నారు. పనులు ప్రారంభిస్తామని చెప్పి మూడు నెలలైందని, ఇప్పటి వరకు ప్రారంభించలేదని అన్నారు. దీనిపై ఛైర్మన్ మాట్లాడుతూ సదరు గుత్తేదారునికి ఇచ్చిన పనిని రద్దు చేసి నామినేషన్ ద్వారా పురపాలక సంఘం ఇంజినీరింగ్ అధికారులు పనులు చేపట్టాలని ఆదేశించారు.

✦ 13వ వార్డు కౌన్సిలర్ కందుల రూప్నీ మాట్లాడుతూ ప్రసన్నాంజనేయనగర్ ప్రాంతంలో తాగునీరు సరఫరాకాక ప్రజలు మూడు నెలల నుంచి ఇబ్బందులు పడుతున్నా ఇంతవరకు లీకులు నివారించలేదన్నారు. దీనిపై ఛైర్మన్ మాట్లాడుతూ ఇంత వరకు లీకులను నివారించకుండా ఏం చేస్తున్నారని ఇంజినీరింగ్ అధికారి సుధాకర్‌ను ప్రశ్నించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

గృహసముదాయాలపై స్పష్టత ఇవ్వాలి

సామర్లకోట కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష కౌన్సిలర్ల డిమాండ్

సామర్లకోట న్యూస్‌టుడే: పట్టణంలో లబ్ధిదారులకు నిర్మిస్తున్న గృహసముదాయాలపై స్పష్టత ఇవ్వకుండా అధికారులు ఇష్టానుసారంగా విధానాలు మార్చుతున్నారని ఇది సరికాదని కౌన్సిల్ ప్రతిపక్ష నాయకులు అన్నారు. శనివారం సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి అధ్యక్షతన జరిగింది. తొలుత ఆవాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమావేశాన్ని ఉదయం ఆలస్యంగా 11.55 గంటలకు ప్రారంభించడంపై ప్రశ్నించారు. కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలో నిర్మిస్తున్న జీప్లస్ 3 గృహ సముదాయాన్ని నిర్మిస్తున్నామని ఆ పనులను ఉపముఖ్యమంత్రి చినరాజప్ప పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారని, అందుకే సమావేశం ఆలస్యమైందన్నారు. అనంతరం బడ్జెట్ అంచనాలపై చర్చించారు. అందరికీ ఇళ్ల కార్యక్రమంలో ఇళ్లు నిర్మిస్తామని చెప్పి కొంతమందికి మంజూరు చేయడం వల్ల వార్డుల్లో సమాధానం చెప్పలేకపోతున్నామని సభ్యులు అన్నారు. జీప్లస్ 2 గృహసముదాయం కడతామని జీప్లస్ 3కి లబ్ధిదారుని వాటా కట్టించుకుని లబ్ధిదారులను మోసం చేస్తున్నారన్నారు. దీనిపై టీపీఎస్‌వో మంజుల సమాధానమిస్తూ గృహసముదాయానికి జీప్లస్ 1, జీప్లస్ 2కి ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం జీప్లస్ 3కి అనుమతి ఇచ్చిందన్నారు. ఊబా జాన్‌మోజేష్ మాట్లాడుతూ సొంత స్థలాలు ఉన్నవారికి గృహనిర్మాణ రుణాలు ఇస్తామని చెబుతున్నారని అనేక మంది దరఖాస్తులు తిరస్కరించారని వారికి ప్రత్యామ్నాయం చూపించాలన్నారు. 6వ వార్డులో రోడ్లు నిర్మించలేదని, గోతులు పూడ్చలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం అత్యవసర సమావేశం అజెండాలో అంశాలపై చర్చించారు. నీలమ్మ చెరువు అభివృద్ధిలో భాగంగా చెరువులోపలి భాగంలో రివిట్‌మెంటు నిర్మాణం నిమిత్తం సింగిల్ టెండరు అజెండాలో పెట్టారని దీనివల్ల మున్సిపాల్టీకి రూ.3 లక్షల నష్టం వాటిల్లుతుందని ఈ అంశాన్ని వాయిదా వేయాలని కౌన్సిలర్ కాళ్ల లక్ష్మీనారాయణ అన్నారు. దీనికి అధికారులు సమాధానమిస్తూ ఆన్‌లైన్‌లో టెండరు పిలిస్తే ఎవరు వేయలేదని కేవలం ఒకే టెండరు వచ్చినందున అభివృద్ధికి ఆటంకం లేకుండా పెట్టినట్టు తెలిపారు.

మిగులు బడ్జెట్ అంచనాలు

సామర్లకోట మున్సిపాల్టీకి 2018-2019 సంవత్సరానికి రూ 6,72,30,611లు మిగులు బడ్జెట్‌గా అంచనాలు వేసినట్టు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి తెలిపారు. 2017-2018 సంవత్సరానికి మిగులు బడ్జెట్ 6,54,84,611లు కాగా దానిని 2018-2019కి ప్రారంభ నిల్వగా చూపించారు. ఈ ఏడాది మున్సిపాల్టీకి రూ. 35,82,81,000లు రాబడి రానుందని అంచనాలు వేసి రూ 35,65,35,000లు ఖర్చు అవుతాదని అంచనా వేశారు.



అధికారులను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష కౌన్సిలర్లు



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ పద్మావతి



వెలుగు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన తాగునీటి బోరు

ఎట్టకేలకు తాగునీటి బోరు ఏర్పాటు

పెద్దాపురం రూరల్, న్యూస్‌టుడే: గత రెండేళ్లుగా ఉపాధి హామీ, వెలుగు కార్యాలయాల్లోని ఉద్యోగులు, సిబ్బంది ఎదుర్కొంటున్న నీటి సమస్యకు పరిష్కారం దొరికింది. ఇక్కడి సమస్యను ఉన్నతాధికారులు, ఉపముఖ్యమంత్రి చినరాజప్ప దృష్టికి తీసుకెళ్లడంతో ఎట్టకేలకు స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలో బోరును ఏర్పాటు చేసి రెండు కార్యాలయాలకు కొళాయి సౌకర్యాన్ని కల్పించారు. వెలుగు ఏపీఎం వేదకుమారి రెండుసార్లు జరిగిన మండల సర్వసభ్య సమావేశాల్లో ఈ సమస్యపై చర్చించారు. కార్యాలయాలకు నీటి సౌకర్యం లేకపోవడంతో సిబ్బంది, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. దీంతో నాయకులు, అధికారులు స్పందించి ఎట్టకేలకు రూ.2 లక్షలతో కార్యాలయం ఆవరణలో బోరును ఏర్పాటు చేయించారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

గాంధీనగర్: భారత విద్యార్థి సమాఖ్య(ఎస్ఎఫ్ఐ) 48వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం పీఆర్ కళాశాలలో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.రాజా, పిఆర్ కళాశాల కమిటీ అధ్యక్షుడు డి.నలినిలు పాల్గొని సమాఖ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శేఖర్ అధ్యక్షత వహించగా, టి.రాజా మాట్లాడారు. అధ్యయనం-పోరాటం నినాదంతో నిరంతరం రాజీలేని పోరాటం చేస్తున్న దేశవ్యాప్త విద్యాసంస్థ ఎస్ఎఫ్ఐ అన్నారు. విద్యార్థులకు అన్ని కళాశాలల్లోనూ ఎన్నికలు నిర్వహించాలన్నారు.

జేవీవీ ఆధ్వర్యంలో అవగాహన

పెద్దాపురం: మద్యం మత్తులో విచక్షణ కోల్పోవద్దంటూ జేవీవీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ సెంటర్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. నూతన సంవత్సరం నుంచి మద్యం జోలికి వెళ్లకుండా కుటుంబ సభ్యులతో హాయిగా గడపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి.అనంతరావు, డి.సత్యనారాయణ, వై.రమేష్, డి.కృష్ణ, ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదుకోవాలి

పులిమేరు(పెద్దాపురం రూరల్), న్యూస్‌టుడే: దివ్యాంగులను ఆదుకోవాలని సర్పంచుల సమాఖ్య మండలి అధ్యక్షుడు కొత్తెం వెంకట శ్రీనివాసరావు(కోటి) అన్నారు. మండలంలోని పులిమేరు శాంతివర్ధన ఆశ్రమంలో శనివారం నిర్వహించిన 'నేషనల్ ట్రస్ట్' ఆవిర్భావ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్వచ్ఛంద సేవాసంస్థలను ఆదర్శంగా తీసుకుని పులిమేరులోని ఆశ్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం శాంతివర్ధన ఆశ్రమ నిర్వాహకుడు వీరబాబు మాట్లాడుతూ 1999 డిసెంబర్ 30న నేషనల్ ట్రస్టును ఏర్పాటు చేశామన్నారు. అనంతరం చిన్నారుల మధ్యలో కేకు కోసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సర్పంచి మొయిళ్ల కృష్ణమూర్తి, వి.కొండారావు, తుమ్మల వీరాస్వామి నాయుడు, కురుమెళ్ల లచ్చన్నదొర, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

మంత్రి నారాయణ

సామర్లకోట, న్యూస్‌టుడే: పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీఎంఏవై, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా గృహ నిర్మాణాలు చేపడుతున్నారని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పలు అన్నారు. సామర్లకోట జగ్గమ్మగారిపేటలో నిర్మిస్తున్న గృహసముదాయాన్ని పరిశీలించేందుకు శనివారం వారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గృహ నిర్మాణాలు మొదలు పెట్టిన 13 నెలల్లో పూర్తి చేసేవిధంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. సామర్లకోటలో 1070 గృహాలు మొదటి విడతగా మంజూరయ్యాయన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన గృహాలు నాణ్యతా లోపంతో ఉండటంతో శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. ముఖ్యమంత్రి షేర్‌వాల్ టెక్నాలజీ, నాణ్యతతో కూడిన గృహాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారన్నారు. సమావేశంలో జేసీ ఎ.మల్లికార్జున, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి, వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అడబాల కుమారస్వామి, భీమేశ్వరాలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, తెదేపా రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్యం చంద్రరావు, కౌన్సిలర్‌లు, మున్సిపల్ ఆర్డీ సాయిశ్రీకాంత్, టౌన్‌ప్లానింగ్ ఆర్డీడీ సాయిబాబు, టిడ్కో ఎస్ఈ శ్రీనివాసరావు, కమిషనర్ వెంకటేశ్వరరావు, తహసీల్దారు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



గృహనిర్మాణాల మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

అతిథిగృహ సముదాయం ప్రారంభం

పెద్దాపురం: పట్టణాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పలు అన్నారు. పెద్దాపురం పట్టణం మరిడమ్మగుడి సమీపంలో మానోజీ చెరువుగట్టుపై పురపాలక సంఘ నిధులు సుమారు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పురపాలక సంఘ అతిథిగృహసముదాయాన్ని శనివారం వారు ప్రారంభించారు. అనంతరం పెద్దాపురానికి కేటాయించిన 108 అంబులెన్స్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు, వైస్ ఛైర్మన్ కొరిపూరిరాజు, వార్డు కౌన్సిలర్ సింగంపల్లి రవిశంకరరావు, ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, ఆర్డీ సాయిశ్రీకాంత్, పట్టణ ప్రణాళిక విభాగం ఆర్డీ సాయిబాబా, మున్సిపల్ కమిషనర్ శేషాద్రి, ప్రాంతీయ వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బొడ్డు బంగారుబాబు, పట్టణ తెదేపా అధ్యక్ష, కార్యదర్శి రంధి సత్యనారాయణ, తూతిక రాజు, ఆత్మ ఛైర్మన్ కలకపల్లి రాంబాబు, ఏఎంసీ ఛైర్మన్ ముత్యాల రాజబ్బాయి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

'తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం'

పెద్దాపురం రూరల్, న్యూస్‌టుడే: తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రజాసమస్యలను పరిష్కరించి అభివృద్ధి దిశగా పయనించడమే పార్టీ లక్ష్యమని ఏఎంసీ ఛైర్మన్ ముత్యాల వీరభద్రరావు(రాజబ్బాయి) అన్నారు. పెద్దాపురంలోని స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రూ.12 లక్షలతో నిర్మించిన మండల పరిషత్తు కార్యాలయం అదనపు గదులను గుడా డైరెక్టర్ ఎలిశెట్టి నానితో కలిసి ఆయన ప్రారంభించారు. టీవీజీ సంస్థకు చెందిన ప్రత్యేక 108 వాహనాన్ని ఆయన ప్రారంభించారు. అందులో భాగంగా ఎంపీడీవో పి.వసంతమాధవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించడం ద్వారా వివిధ అవసరాల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని అన్నారు. పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి అత్యవసర అంబులెన్స్ వాహనాన్ని ఏర్పాటు చేశారని, అదనపు వైద్యుడు వి.వెంకట్రావు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. అనంతరం ఎంపీపీ గుడాల రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఉపముఖ్యమంత్రి చినరాజప్ప కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచుల సమాఖ్య మండలి అధ్యక్షుడు కొత్తెం వెంకట శ్రీనివాసరావు(కోటి), జడ్పీటీసీ సభ్యుడు సుందరపల్లి శివనాగరాజు, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ ఆచంట రాజన్న, జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు కమ్మిల సుబ్బారావు, సర్పంచులు శింగన అరవింద్, కందుల విశ్వేశ్వరరావు, మొయిళ్ల కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఏఎంసీ ఛైర్మన్ వీరభద్రరావు



సాధికార మిత్రలకు శిక్షణ ఇస్తున్న ఏపీఎం వేదకుమారి

సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించాలి

పెద్దాపురం రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాలకు అర్హులైనప్పటికీ ఎలాంటి లబ్ధి పొందని కుటుంబాలను గుర్తించాల్సిన బాధ్యత సాధికార మిత్రలపైనే ఉంటుందని ఏపీఎం వేదకుమారి అన్నారు. పెద్దాపురంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం సాధికార మిత్రలకు నాలుగో రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. అందులో భాగంగా సంక్షేమ పథకాల అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సాధికార మిత్రలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్క సభ్యురాలు ఆయా కుటుంబాలు సంక్షేమ పథకాలను పొందాయా? లేదా? అనే వివరాలను సేకరించి భద్రపరుచుకోవాలన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉందా? పింఛను అందుతోందా? లేదా? అనే వివరాలను సేకరించాలన్నారు. సంక్షేమ పథకాల గురించి తెలియని కుటుంబాలకు పథకాలపై అవగాహన కల్పించాలన్నారు.

రిజర్వు పోలీస్ క్వార్టర్స్‌ను సందర్శించిన ఎస్పీ

కాకినాడ క్రైం: పోలీస్ సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని శనివారం భానుగుడి కూడలిలోని పోలీస్ క్వార్టర్స్‌ను సందర్శించారు. నివాస సముదాయాలలోని సమస్యలను తెలుసుకున్నారు. పరిష్కరించాలని ఆర్ఐని ఆదేశించారు. పాక్షికంగా పాడైన భవనాల మరమ్మతులను చేపట్టాలన్నారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా


సామర్లకోట, న్యూస్‌టుడే: మతగురువును హత్య చేసిన వారిని అరెస్టు చేయాలంటూ సామర్లకోట జామియా మసీదు సంఘం నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎస్.రెహమాన్, మానవ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు నూతలపాటి అప్పలకొండ మాట్లాడుతూ మౌజన్‌ను హత్య చేయడం దారుణమన్నారు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపించాలని, ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దారుకు వినతి పత్రం అందించారు. నిరసన కార్యక్రమంలో మత పెద్దలు, మానవ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

చలన చిత్రాలు
పి.గన్నవరం: **శ్రీబాలబాలాజి** - 2 కంట్రీస్
అయినవిల్లి: **దేవిగణేష్** - ఒక్కక్షణం
అంబాజీపేట: **వీరభద్ర** - ఒక్కక్షణం
పుల్లేటికుర్రు: **కనకదుర్గ** - అదిరింది

పి.గన్నవరం

అంబాజీపేట అరటి మార్కెట్

రకం	గరిష్ఠం	కనిష్ఠం
కర్పూర	190	50
చక్రకేళి	190	70
అమృతపాణి	130	40
పచ్చఅరటి	130	40
కూరఅరటి	130	50





సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

సంక్రాంతికి సీఆర్సీ కబడ్డీ పోటీలు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగకు రావులపాలెం సీఆర్సీ ఆధ్వర్యంలో కోనసీమ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు సీఆర్సీ అధ్యక్షుడు మల్లిడి కనికిరెడ్డి, కార్యదర్శి అశోక్‌రెడ్డి తెలిపారు. రావులపాలెంలోని సీఆర్సీలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జనవరి 14 నుంచి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు కోనసీమ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తామన్నారు. పురుషులు, మహిళల విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పురుషులు అండర్-25, మహిళలు అండర్-20 విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే ఆసక్తి ఉన్నవారు ఆయా మండలాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పీడీలను సంప్రదించాలన్నారు. జనవరి 5న ఆయా మండలాల్లో ఎంపికలు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 98492 56222, 99897 69148కు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మంతెన రవిరాజు, కర్రి సుబ్బారెడ్డి, మల్లిడి ఆంజనేయరెడ్డి, కుడుపూడి శ్రీనివాసరావు, చెక్కల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి జన్మభూమి గ్రామసభలు

మామిడికుదురు, న్యూస్‌టుడే: మండలంలో జనవరి 2 నుంచి 11 వరకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.రామశివాజీ తెలిపారు. గ్రామాల వారీగా వాటి వివరాలను శనివారం ఆయన వెల్లడించారు. 2న పాశర్లపూడిలంక, లూటుకుర్రు, మాకనపాలెం, ఆదుర్రు, 3న కొమరాడ, మామిడికుదురు, ఈదరాడ, పెదపట్నం, 5న అప్పనపల్లి, పాశర్లపూడి, బి.దొడ్డవరం, పెదపట్నంలంక, 6న గెద్దాడ, మొగలికుదురు, 7న 5కె.పెరుగు, 8న కరవాక, గోగన్నమఠం, మగటపల్లి, నగరం గ్రామాల్లో వీటిని నిర్వహించనున్నట్లు తెలిపారు. 11న ఉదయం 11 గంటలకు మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో రుణ మేళా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

అయినవిల్లి(అంబాజీపేట): ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు గంగుమళ్ల కాశీఅన్నపూర్ణ సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలోని సమావేశ మందిరంలో 'జన్మభూమి.- మా ఊరు' కార్యక్రమం నిర్వహణపై శనివారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో బండారు సూరన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వచ్చే నెల 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి- మా ఊరు గ్రామసభలను విజయవంతం చేయాలన్నారు. తొలుత మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మాట్లాడారు.

'జన్మభూమి'ని విజయవంతం చేయాలి

అంబాజీపేట: వచ్చే నెల 2వ తేదీ నుంచి నిర్వహించే జన్మభూమి- మా ఊరు గ్రామసభలకు మండలస్థాయి అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో రావాలని ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాథ్ సూచించారు. దీనికి సంబంధించి శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల వారీగా సభలు నిర్వహించే తేదీలను వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అందరూ కృషి చేయాలన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి: పులపర్తి

నాగుల్లంక(పి.గన్నవరం), న్యూస్‌టుడే: ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అభివృద్ధి సంఘాలు, వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి సూచించారు. ప్రభుత్వాసుపత్రులకు కావలసిన మౌలిక వసతులు కల్పించేందుకు ఆసుపత్రి అభివృద్ధి సంఘాలు పాటుపడాలన్నారు. వీరికి దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నాగుల్లంక పీహెచ్‌సీ అభివృద్ధి సంఘ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం జరిగింది. ఎమ్మెల్యే నారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అభివృద్ధి సంఘ ఛైర్మన్‌గా బోళ్ల సత్యవతి, కన్వీనర్‌గా డాక్టర్ టి.కె.శ్రీనివాస్, సభ్యులుగా డాక్టర్ ఆరుమిల్లి సుబ్బారావు, ఎం.ప్రభాకరరావు, సికిలే డేవిడ్, మన్నె దనలక్ష్మి, డాక్టర్ సి.హెచ్.పుష్పరరావు ప్రమాణం స్వీకారం చేశారు. పీహెచ్‌సీ డాక్టర్ కె.జాషువ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపాతో అభివృద్ధి సాధ్యం..

తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడం ద్వారా నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యపడిందని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. నాగుల్లంకలో శనివారం జరిగిన ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక పి.ఎ.సి.యస్. అధ్యక్షుడు భీమాల సూరిబాబు ఆధ్వర్యంలో సహకార సంఘానికి రూ.40 లక్షల నిధులతో గోదాము నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరి, సర్పంచి సికిలే డేవిడ్, ఎంపీటీసీ సభ్యులు గ్రంధి గంగయ్య, కముజు లక్ష్మీతులసి, తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడు నూకల విశ్వేశ్వరరావు, మండల తెదేపా అధ్యక్షుడు ముచ్చర్ల సాయి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నాగుల్లంక పీహెచ్‌సీ అభివృద్ధి సంఘ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి

అచ్యుత చంద్రబోస్ కుటుంబానికి పరామర్శ..

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పి.గన్నవరానికి చెందిన వ్యాపారి అడ్డగళ్ల అచ్యుతచంద్రబోస్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నారాయణమూర్తి శనివారం పరామర్శించారు. అచ్యుతచంద్రబోస్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరి, సాగునీటి సంఘ అధ్యక్షుడు మేడిది సాయిబాబు, ఆసుపత్రి అభివృద్ధి సంఘ ఛైర్మన్ సుంకర శ్రీరామ్మూర్తి తదితరులు బోస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఫరూక్ హత్య అమానవీయం

రాజమహేంద్రవరంలో మహమ్మద్ ఫరూక్‌ను హత్య చేయటం అమానవీయ చర్య అని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. ఇలాంటి హత్యలను సభ్య సమాజం ఖండిస్తుందన్నారు.

పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలు

ఇరుసుమండ(అంబాజీపేట), న్యూస్‌టుడే: ఇరుసుమండలో పిచ్చికుక్క దాడిలో ముగ్గురు గాయపడ్డారు. గ్రామంలో శనివారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక కూడలి వద్ద సంచరిస్తున్న పిచ్చి కుక్క ఒకటి అటుగా వెళుతున్న వారి వెంట పడడంతో అంతా పరుగందుకున్నారు. అదే సమయంలో అటుగా వస్తున్న వనుము నారాయణరావు అనే స్థానికుడు, పుల్లేటికుర్రుకు చెందిన కముజు బాబూరావు, మరో మహిళ ఆ కుక్క బారినపడి గాయపడ్డారు. సర్పంచి చిన్నం లక్ష్మి, స్థానికులు వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

'వైకాపా పాలనకు ప్రజల ఎదురుచూపు'

అయినవిల్లి(అంబాజీపేట): తెదేపా పాలనలో విసుగిపోయిన ప్రజలు వైకాపా పాలన కోసం ఎదురుచూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కుడిపూడి చిట్టబ్బాయి అన్నారు. అయినవిల్లిలో శనివారం రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నియోజకవర్గ సమన్వయకర్త కొండేటి చిట్టిబాబు అధ్యక్షత వహించగా చిట్టబ్బాయి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి మిండగుదటి మోహన్, మండలశాఖ అధ్యక్షుడు మట్టపర్తి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు గన్నవరపు శ్రీను, కాకిలేటి శ్రీనివాస్, నంబూరి శ్రీరామచంద్రరాజు, గుత్తుల నాగబాబు, వాసంశెట్టి తాతాజీ, కుడిపూడి రామకృష్ణ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కుడిపూడి చిట్టబ్బాయి

పారుదల స్తంభించి.. గట్టు దిగజారి

మధ్యతరహా డ్రైన్లలో స్తంభించిపోతున్న నీరు

మామిడికుదురు, న్యూస్‌టుడే: మధ్యతరహా మురుగు కాలువల్లో అవరోధాలు పెరిగిపోవడంతో నీటి పారుదలకు ఇబ్బందులు వెంటాడుతున్నాయి. మురుగునీరు నదిలో విలీనమయ్యే చోట ఈ దుస్థితి తీవ్రంగా ఉండడంతో రైతులు సంకట పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. సుమారు 450 ఎకరాల వరి చేలు ఆధారపడి ఉన్న బచ్చలబంద కాలువలో తూడు విపరీతంగా పెరిగిపోయాయి. పోటు నీరు వస్తున్నప్పుడు మరింత దుర్భర పరిస్థితులు నెలకొంటున్నాయి. దీనికి సంబంధించిన స్లూయిస్ తలుపులు ఛిద్రం కావడంతో ఉప్పునీరు ఎక్కువగా ఇందులోకి చేరడంతో రైతులు సతమతమవుతున్నారు. దీనిని పంట చేలల్లోకి రానీయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని విన్నపాలు చేసున్నారు. ఇదే డ్రైన్‌పై ఆదుర్రు-లూటుకుర్రు మధ్య ఉన్న వంతెనకు ఇరువైపులా రక్షణ కొరవడడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక్కడ రాకపోకలకు ప్రమాదాలు ఎదురవుతున్నాని గాభరా పడుతున్నారు. వీటిని పూర్తిస్థాయిలో చక్కదిద్దాలని కోరుతున్నారు. వాడ్రేవుపల్లి మురుగునీటి కాలువ వాడబోదిలో విలీనమయ్యే పాశర్లపూడిలంక-లూటుకుర్రు మధ్య మురుగునీరు స్తంభించిపోతోంది. ఇక్కడి వంతెనను ఆధునికీకరించేలోగా తూరలను పారుదలకు అనువుగా చక్కదిద్దాలని రైతులు కోరుతున్నారు. ఆదుర్రు శివారు మోరిపోలం వద్ద జారిపోతున్న డ్రైన్ గట్టును పటిష్ఠం చేసేందుకు చర్యలు చేపట్టాలని రైతులు విన్నవిస్తున్నారు. మండలంలోని నగరం నుంచి మామిడికుదురు వరకు ఉన్న మధ్యతరహా మురుగునీటి కాలువల్లో పలు చోట్ల వ్యర్థాలు పేరుకుపోవడం, తుప్పలు పెరిగిపోవడంతో పారుదల స్తంభించి అవస్థలు పడుతున్నామని రైతులు ఇబ్బందులు ఏకరవుపెడుతున్నారు. పారుదలకు అడ్డంకులు లేకుండా చూడాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని డ్రైనేజీ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వీటికి అవసరమైన మరమ్మతులు చేసేందుకు కార్యాచరణ చేపడతామన్నారు. వీటికి సంబంధించి ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలిపారు.




అధ్వానంగా ఆదుర్రు శివారులో మధ్యతరహా డ్రైన్



బచ్చలబంద డ్రైన్‌పై ఆదుర్రు-లూటుకుర్రు మధ్య వంతెన పక్కన ఏర్పడుతున్న అగాధం

అయినవిల్లి ఆలయ దర్శిని..



❖ సిద్ధివినాయక స్వామి ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున మేలుకొలుపు, సుప్రభాత సేవలుంటాయి. ఉదయం ఆరు గంటల నుంచి లఘున్యాసాభిషేకాలు నిర్వహిస్తారు. ❖ నిత్యలక్ష్మీగణపతి హోమం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. దీనిలో భాగంగా ఆలయ అర్చకుడు అయినవిల్లి సురేష్ మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. ❖ స్వామి వారికి శనివారం 63 ప్రత్యేకాభిషేకాలు జరిగాయి. భక్తులు 800 కొబ్బరి కాయలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ❖ సిద్ధివినాయక స్వామి ఆలయానికి రూ.69,708 ఆదాయం సమకూరింది. నిత్యలక్ష్మీగణపతి హోమంలో 16 మంది భక్తులు పాల్గొని పూజలు చేశారు. 22 మంది కొత్త వాహనాలకు పూజలు చేయించుకున్నారు. ఎనిమిది మంది చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. ❖ నిత్యాన్నదాన పథకం ద్వారా దూర ప్రాంతాలకు చెందిన 735 మంది భక్తులకు ఉచిత భోజన వసతి కల్పించారు.

- న్యూస్‌టుడే, అయినవిల్లి(అంబాజీపేట)

పి.గన్నవరం

వెదజల్లే విధానంతోనే అన్నదాతలకు మేలు

అయినవిల్లి(అంబాజీపేట): ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి సాగులో వెదజల్లే పద్ధతిని అవలంభించాలని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకుడు కె.ఎస్.ఎన్. ప్రసాద్ అన్నారు. యంత్రాల సాయంతో వరి ఊడ్పులు చేపట్టాలని ఆయన సూచించారు. మండలంలోని ఎస్.మూలపొలంలో పొలాలను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక రైతులతో మాట్లాడుతూ వెదజల్లే విధానంతోనే మేలు జరుగుతుందని అన్నారు. దీనివల్ల సాగు వ్యయం తగ్గటంతోపాటు అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంటుందన్నారు. నూరు శాతం రాయితీపై వరి పంటకు కావాల్సిన సూక్ష్మపోషకాలు జింకు, బోరాన్.జిప్సం సరఫరా చేస్తున్నామని తెలిపారు. జనవరి 15వ తేదీ నాటికి రైతులు రబీ వరి నాట్లు పూర్తి చేయాలని కోరారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి కుమార్‌బాబు తదితరులున్నారు.



ఎస్.మూలపాలంలో నేరుగా వెదజల్లిన పొలాన్ని పరిశీలిస్తున్న జేడీఏ కె.ఎస్.ఎస్.ప్రసాద్

సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబర్లు:

పి.గన్నవరం - 80085 74229
అంబాజీపేట - 80085 74178
మామిడికుదురు - 80085 74174

విద్యార్థినికి ఆర్థిక సాయం

ముంగండ(పి.గన్నవరం): ముంగండలో జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధమైన సంఘటనలో బాధిత కుటుంబానికి చెందిన విద్యార్థిని యెరుబండి నందినికి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది అండగా నిలిచారు. ఆమెకు శనివారం రూ.5 వేలు నగదు, దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగాబత్తుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గడువు ముగిసినా.. నాట్లు నత్తనడకే

ముప్పై శాతం దాటని వైనం

న్యూస్‌టుడే, పి.గన్నవరం

ఎట్టి పరిస్థితుల్లోనైనా రబీ వరి నాట్లు డిసెంబరు నెలాఖరుకు పూర్తి చేయాలి. రబీ సీజన్ మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేసేందుకు రైతులు సన్నద్ధం కావాలి... ఇదీ రెండు నెలల కిందట జరిగిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం అధికారికంగా ప్రకటించిన అంశం. రబీలో మొత్తం ఆయకట్టును అనుమతిస్తూ నాటి సమావేశం తీర్మానం చేసి రైతులకు ముందస్తుగానే సమాచారం చేరవేసింది. అయితే ఆ షెడ్యూల్‌ను రైతులు మొదటి దశలోనే అందుకోలేకపోయారు. నియోజకవర్గంలో ఇంత వరకు 30 శాతం ఆయకట్టులో మాత్రమే నాట్లు పూర్తయ్యాయి. మిగిలిన 70 శాతం ఎప్పటికి పూర్తవుతాయో చెప్పడం కష్టమే. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే రబీ వరినాట్లు జనవరి 15వ తేదీ వరకు కొనసాగే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రైతులు పనులు ముమ్మరం చేయకపోతే ఆ సమయం కూడా దాటిపోయే అవకాశముంది. పి.గన్నవరం నియోజకవర్గం పరిధిలోని పి.గన్నవరం మండలంలో 2,883, అంబాజీపేటలో 1,398, అయినవిల్లిలో 3,598, మామిడికుదురు మండలంలో 1,595 వెరశి 9,474 హెక్టార్ల విస్తీర్ణంలో రబీ సాగును అనుమతించారు. దీంట్లో ఇంత వరకు 30 శాతం మాత్రమే నాట్లు పడ్డాయి. వెదజల్లటం, సంప్రదా పద్ధతిలో, యంత్రాలతో నాట్లు వేస్తున్నారు. నేటికీ చాలా చేలకు నీరు పెట్టకుండా దమ్ము చేసేందుకు కొందరు రైతులు ముందుకు కదలని పరిస్థితులు నెలకొన్నాయి. కొంతమంది మాత్రం దమ్ములు చేయడంలో నిమగ్నమయ్యారు. కాగా శివారు ఆయకట్టుకు సాగు నీరు చేరడం ఆలస్యమవుతుందని కొందరు రైతులు అంటున్నారు. జలవనరులశాఖ అధికారులు మాత్రం నిర్దేశిత షెడ్యూల్ మేరకు డిసెంబరులో నాట్లు పూర్తిచేసేందుకు అవసరమైన సాగునీటిని పంపిణీ చేశామని స్పష్టం చేస్తున్నారు. ఇప్పుడే నాట్లు ఆలస్యమైతే పంట చేతికొచ్చే సరికి ఏప్రిల్ 15 వరకు సమయం తీసుకునే అవకాశం ఉంది. సాగునీటి సలహా మండలి వెల్లడించిన ప్రకారం మార్చి 31న కాలువలకు నీటిని నిలుపుదల చేసి తిరిగి జూన్ 1న మళ్లీ విడుదల చేస్తారు. మధ్యలోని రెండు నెలల వ్యవధిలో జలవనరులశాఖ అధికారులు కాలువల పనులు చేయాలని షెడ్యూల్ నిర్ణయించుకుని ఆ దిశగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు



పి.గన్నవరం శివారు రావిపాడు ప్రాంతంలో రబీ చేను దమ్ము చేస్తున్న చిత్రం



మాచవరంలో నాట్లు వేసే స్థాయికి ఎదగని వరి నారుమడి



ముంగండలో దమ్ముకు నోచుకోని పొలాలు

మరో పది రోజుల్లో..

నియోజకవర్గంలో ఇంత వరకు 30 శాతం మేర నాట్లు పూర్తయ్యాయి. జనవరి 10వ తేదీ నాటికి నూరు శాతం నాట్లు పూర్తవుతాయి. నేటికీ నాట్లు వేయని రైతులను నేరుగా వెదజల్లమని చైతన్య పరుస్తున్నాం. రానున్న నాలుగు రోజుల్లో నాట్లలో మరింత ప్రగతి వస్తుంది. క్షేత్ర స్థాయిలో రైతులను కలుసుకుని నాట్లు వేగంగా పూర్తి చేయాలని అవగాహన కల్పిస్తున్నాం.

- బి.నాగకుమార్, ఏడీఏ పి.గన్నవరం

అపరిచిత వ్యక్తుల సంచారంపై సమాచారమివ్వాలి

గంగలకుర్రు అగ్రహారం(అంబాజీపేట), న్యూస్‌టుడే : గ్రామాల్లో అపరిచిత వ్యక్తుల సంచారంపై తమకు సమాచారం అందజేయాలని ఎస్సై పి. వీరబాబు కోరారు. ప్రజలు ఎక్కువ రోజులు ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు వెలితే పోలీసులకు ముందుగా సమాచారం ఇవ్వాలని సూచించారు. గంగలకుర్రు అగ్రహారం పంచాయతీ కార్యాలయం వద్ద మన ఊరు- మన పోలీసు కార్యక్రమం శనివారం రాత్రి జరిగింది. సర్పంచి మట్టపర్తి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, గల్ఫ్ ఏజెంట్లు, ఏటీఎం పిన్ నంబర్ల మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నూతన సంవత్సర వేడుకలు ఆహ్లాదకరంగా జరుపుకోవాలని యువతకు సూచించారు. ద్విచక్రవాహనాలపై సంచరించ వద్దని చెప్పారు. కార్యక్రమంలో దొంగ నాగేశ్వరరావు, మట్టపర్తి వీరవెంకటసత్యనారాయణ, విత్తనాల ఇంద్రశేఖర్, బంధన రాంబాబు పాల్గొన్నారు.

బాలబాలాజీస్వామి వారికి రూ.1.10 లక్షల ఆదాయం

మామిడికుదురు, న్యూస్‌టుడే : అప్పనపల్లి బాలబాలాజీ స్వామి వారి ఆలయానికి శనివారం వివిధ గ్రామాల నుంచి సుమారు 3 వేల మంది భక్తులు విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనేక మంది పవిత్ర వైనతేయ నదిలో స్నానాలు చేసి తలనీలాలను సమర్పించుకున్నారు. అర్చకస్వాములు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలను చేశారు. స్వామి వారికి నిత్య కల్యాణోత్సవం, లక్ష్మీనారాయణ హోమం, పూర్ణాహుతి వేదమంత్రోచ్చారణలతో జరిగాయి. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, వైనతేయ నదీ జలాలతో అభిషేకాలు చేశారు. అధ్యయనోత్సవాలు ఘనంగా ఏర్పాటయ్యాయి. భక్తుల నుంచి టిక్కెట్ల రూపేణా రూ. 1.10 లక్షల ఆదాయం వచ్చింది. సుమారు 1500 మంది భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారని ఆలయ ఈవో పొలమూరి బాబూరావు తెలిపారు.



దాత కుంపట్ల వెంకటరామారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రైతు సంఘం ప్రతినిధులు

'దాత వెంకట రామారావు సేవలు మరువలేనివి'

అంబాజీపేట, న్యూస్‌టుడే : దాత కుంపట్ల వెంకటరామారావు అందించిన సేవలు, ఆయన అందజేసిన విరాళాలు మరువలేనివని బీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల జమ్మీలు అన్నారు. పోతాయిలంకలో బీకేఎస్ కార్యాలయం నిర్మాణానికి వెంకట రామారావు అయిదు సెంట్ల భూమిని ఉచితంగా అందజేశారన్నారు. స్థానిక బీకేఎస్ ప్రాంతీయ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు దొంగ నాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీకేఎస్ నాయకులు ఉప్పుగంటి భాస్కరరావు, నందెపు నాగేశ్వరరావు, నెల్లి పల్లయ్య, నందెపు సూరిబాబు, అడ్డాల గోపాలకృష్ణ, నెల్లి పాపారావు, వెంగలి సుబ్బారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

చలనచిత్రాలు **పిఠాపురం: శ్రీసత్య (ఎ.సి.):** హలో, **శివదుర్గ:** 2కంట్రీస్, **వెంకటేశ్వర:** ఒక్క క్షణం, **అన్నపూర్ణ:** ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి). **కాకినాడ: తిరుమల -** జుమాంజీ, **వీరకమల్-** 2 కంట్రీస్, **ఆనంద్-** 2 కంట్రీస్, **అంజని -** ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్-** ఒక్కక్షణం, **గీత్-** జుమాంజీ(మార్నింగ్ షో, మ్యాట్నీ), టైగర్ జిందాహై(ఫస్ట్ షో, సెకండ్ షో), **దేవీ స్క్రీన్ I-** ఎంసీఏ, **దేవీస్క్రీన్ 2-** ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 3-** 2 కంట్రీస్, **శ్రీప్రియ-** ఎంసీఏ, **పద్మప్రియ -** హలో, **సిఅండ్‌సి I-** ఎంసీఏ, **సిఅండ్‌సి 2-** హలో, **లక్ష్మి -** ఒక్కక్షణం, **సత్యగౌరి -** గృహం.

పిఠాపురం

నీటి వృథాను అరికట్టరూ..

పిఠాపురం రూరల్, న్యూస్‌టుడే: మల్లాం గ్రామంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద మంచినీటి సరఫరా పైపు పగిలి నీరువృథాఅవుతోంది. నెలరోజులుగా నీరు వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. కొళాయిల నుంచి ఒక్కోసారి బురద వస్తోందని, అధికారులు స్పందించి పైపుకు మరమ్మతులు చేయించాలని కోరారు.

కదిలించిన ఈనాడు

- 2017లో ప్రధాన సమస్యల పరిష్కారం
- ప్రజాప్రతినిధులు, అధికారుల చొరవతో ప్రజలకు సౌకర్యాలు

ప్రజల సహకారంతో స్థానిక సమస్యలపై కథనాలు, సచిత్రవార్తలతో అధికారులు, ప్రజాప్రతినిధుల్లో కదలిక తెచ్చింది 'ఈనాడు'. బియ్యం అందని వృద్ధులకు ఆసరాగా..బతుకుదెరువు కోసం వెళ్లిన మహిళకు అండగా నిలిచింది. గ్రామాల్లో తాగునీటి కొరత..వృథా..భయపెడుతున్న విద్యుత్తు తీగలు.. బురదతో నిండిపోయిన రోడ్లు.. రక్షణలేని కల్వర్టులు.. చెరువు ఇలా పలు సమస్యలపై అధికారుల్లో స్పందనతెచ్చి పరిష్కారానికి కృషిచేయడం జరిగింది. 2017లో 'ఈనాడు'లో వచ్చిన కథనాలు.. వాటి స్పందనలు.

–న్యూస్‌టుడే, గొల్లప్రోలు, కొత్తపల్లి

☛ నిర్మాణ పనుల్లో కదలిక

గొల్లప్రోలు పట్టణ నడిబొడ్డున 13 ఎకరాల విస్తీర్ణంతో ఉన్న మొగలి సూర్యుడు మంచినీటి చెరువు గట్టు కోతకు గురై ప్రమాదాలకు నిలయంగా మారింది. రక్షణగోడలేక పలువురు జారిపడి మృత్యువాత పడ్డారు. రక్షణగోడ నిర్మాణానికి ఏడాదిక్రితం రూ. 40 లక్షలు మంజూరైనా పనులు ప్రారంభించలేదు. దీనిపై ఈనాడులో వచ్చిన కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే వర్మ చెరువు చుట్టూ రక్షణగోడ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేశారు.

■ గొల్లప్రోలు మండలంలోని 10 గ్రామాలకు తాగునీరు అందించేందుకు రూ.12 కోట్లుతో నిర్మించిన పథకం ఏడాదికాలంగా ప్రారంభోత్సవానికి నోచుకోని వైనాన్ని వివరిస్తూ ఈనాడులో 'కోట్లు ఖర్చయినా... అందని రక్షితనీరు' అనే శీర్షికన కథనం ప్రచురించింది. స్పందించిన అధికారులు శనివారం మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే వర్మతో ప్రారంభించి, 10 గ్రామాలకు నీటిసరఫరాకు శ్రీకారం చుట్టారు.


ముద్ర పడక... ముద్ద కరవు

☛ వృద్ధులకు ఆసరా

చేతివేలిముద్రలు పడక వృద్ధులకు ఒక నెల బియ్యం ఇవ్వని వైనంపై ఈనెల 19న 'ముద్ర పడక ... ముద్ద కరవు' అనే శీర్షికతో కథనానికి డీఎస్‌వో కృష్ణారావు స్పందించారు. వేలిముద్రలు పడని వృద్ధులకు వీఆర్‌వోల వేలిముద్రలతో బియ్యం పంపిణీ చేయించారు.





☛ తెగిన తీగలు మార్చారు

కొత్తపల్లి గ్రామంలోని ముత్యాలమ్మకూడలిలో విద్యుత్తు తీగలు తెగిపోగా దీనిపై ఈనాడులో వచ్చిన చిత్రవార్తకు స్పందించిన అధికారులు మరుసటి రోజే తెగిన తీగలను తొలగించి కొత్తవి అమర్చారు.

☛ అభాగ్యురాలికి అండగా

రవీంద్రపురం గ్రామానికి చెందిన పొన్నాడ అన్నపూర్ణ అనే మహిళ బతుకుదెరువు కోసం ఓ ఏజెంట్ మాటలు నమ్మి మస్కట్ వెళ్లింది. అక్కడకు వెళ్లినప్పటి నుంచి ఆరోగ్యం క్షీణించడం, యజమానుల చిత్రహింసలతో కుంగిపోయింది. నవంబర్ 24న 'ఊపిరిపోయేలా ఉంది.. ఊరికి రప్పించండి' అనే శీర్షిక ఈనాడులో వచ్చిన కథనానికి స్పందించిన జిల్లా పోలీసు శాఖ బాధితురాలిని మస్కట్ నుంచి క్షేమంగా స్వగ్రామానికి రప్పించింది.


మస్కట్ నుంచి స్వగ్రామం చేరిన మహిళ

☛ ముప్పుతప్పించారు

కొత్తపల్లి మండలంలోని కొత్తపల్లి-నాగులాపల్లి రహదారి మధ్యలో ఉన్న కల్వర్టులకు రక్షణగోడలు లేక వాహనచోదకులు ప్రమాదాలకు గురయ్యేవారు. దీనిపై 'ఆదమరిస్తే ముప్పే' అనే శీర్షికతో కథనం ప్రచురించడంతో స్పందించిన అధికారులు కల్వర్టులకు ఇరువైపులా రక్షణగోడలను నిర్మించారు.

☛ రహదారికి మోక్షం

కొత్తపల్లి మండలంలోని వాకతిప్ప గ్రామంలో రహదారిని సగం వరకు సిమెంటురోడ్డుగా అభివృద్ధి చేసి మిగిలిన సగం మా పంచాయతీ పరిధి కాదని వదిలేశారు. దీనిపై 'సగం మీది..సగం మాది' అనే శీర్షికతో వచ్చిన కథనానికి ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మిగిలిన సగం రోడ్డును అభివృద్ధి చేశారు.

☛ నీటివృథాకు చెక్

కొత్తపల్లి, నాగులాపల్లి గ్రామాల్లో పదుల సంఖ్యలో వీధి కొళాయిలకు మూతల్లేక నిత్యం వేలలీటర్ల తాగునీరు వృథాఅయ్యేది. సచిత్రకథనంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించి రెండు గ్రామాల్లో సుమారు 30 కొళాయిలకు మూతలు అమర్చి తాగునీటి వృథాను అరికట్టారు.



☛ శ్మశానానికి బాట

గొల్లప్రోలు పట్టణంలోని 216 జాతీయ రహదారి నుంచి ఎస్సీపేటకు, శ్మశానానికి వెళ్లే రహదారి బురదతో చాలా అధ్వానంగా ఉండేది. నిధులు మంజూరైనా పనులు చేయని వైనంపై 'ఈనాడు'లో ఆగస్టు నెలలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. రూ.14 లక్షల నిధులతో రహదారిని అభివృద్ధి చేశారు.



☛ గోతులు పూడ్చారు

పిఠాపురం నుంచి వాకతిప్ప వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కొన్ని నెలల క్రితం రహదారి వెంబడి ఆయా ప్రాంతాలలో గోతులు తీసివదిలేయగా ఈనాడు కథనంలో కదలిక వచ్చింది. అధికారులు తక్షణమే పనులు ప్రారంభించి గోతలు పూడ్చేశారు.


గొల్లప్రోలు పోలీసుస్టేషన్‌లో మాట్లాడుతున్న డీఎస్పీ రవివర్మ

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలికే పేరుతో మద్యంతాగి అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేదిలేదని, అటువంటివారిపై కఠిన చర్యలు తప్పవని కాకినాడ డీఎస్పీ రవివర్మ హెచ్చరించారు. శనివారం గొల్లప్రోలు పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేసి సిబ్బందితో సమీక్షించిన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. నూతన సంవత్సర, సంక్రాంతి వేడుకలను కుటుంబసభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని డీఎస్పీ సూచించారు. ఆదివారం రాత్రి పోలీసు సిబ్బందితో రహదారులపై ప్రత్యేకనిఘా కొనసాగిస్తామని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందేలు, పేకాట, గుండాటవంటి జూదాలకు పాల్పడేవారిపై, నిర్వహించేవారిపైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. మద్యంతాగి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదుచేస్తున్నట్లు డీఎస్పీ రవివర్మ వివరించారు.

'మహాసంస్థానాన్ని అభివృద్ధి చేస్తాం'

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం అభివృద్ధి కృషి చేస్తామని ఈవో చందక దారబాబు తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఆలయ ఖ్యాతిని చాటిచెప్పేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని, ఆలయ గురుస్వామి రామస్వామి ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని, వచ్చే నెల 5న హుండీ లెక్కింపు ఉంటుందని ఈవో తెలిపారు.

బకాయిల చెల్లింపునకు నేటితో గడువు పూర్తి

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: పిఠాపురం పురపాలక సంఘం పరిధిలో ఆస్తిపన్ను బకాయిలను వడ్డీలేకుండా చెల్లించేందుకు నేటి సాయంత్రం(ఆదివారం) వరకు అవకాశం కల్పిస్తున్నట్లు కమిషనర్ రామ్మోహన్ తెలిపారు. సెలవు రోజు అయినా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, నీటి, ఖాళీ స్థలం పన్ను బకాయిలు త్వరగా చెల్లించాలని ప్రజలను కోరారు. బకాయిలు సకాలంలో చెల్లించి మున్సిపాల్టీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

రజకుల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: కొత్తగా ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో రజకుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించాలని జిల్లా రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోనేటి రాజు డిమాండ్ చేశారు. శనివారం పిఠాపురం పట్టణంలోని చెలికాని భావనరావు సభాసదన్‌లో పిఠాపురం అధ్యక్షుడు కొజ్జవరపు నాగేశ్వరరావు అధ్యక్షతన సంఘం సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొనేటి రాజు మాట్లాడుతూ 2014 ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రక్షణ చట్టం తీసుకురావాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రతి కుటుంబానికి రాయితీపై రూ.2లక్షల రుణం, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోవాలని , కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పెదపూడి సత్యనారాయణ, సభ్యులు గరగపాటి రమణ, వాడపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

సర్పవరంజంక్షన్, న్యూస్‌టుడే: చదువుకున్న యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చి స్వయం ఉపాధితో మరింత మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డేవిడ్ సుందర్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం కాకినాడ గ్రామీణ మండల పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన సమావేశాన్ని ఎంపీడీవో విశ్వనాథరెడ్డి అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్ సుందర్‌కుమార్ మాట్లాడుతూ సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు సాధారణ కేటగిరీలో రూ. 20 లక్షల వరకు 15 శాతం, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రూ. 75 లక్షల వరకు 35 శాతం, జనరల్ మహిళలకు 25, ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు 45 శాతం పెట్టుబడి రాయితీ అందిస్తున్నామన్నారు. మొదటి తరం పారిశ్రామికవేత్తల కోసం స్థాపించే పరిశ్రమలపై సీడ్ క్యాపిటల్ రాయితీ కూడా ఇస్తున్నట్లు తెలిపారు.


నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ 2018 ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

కొత్త ఆశలతో స్వాగతం

చేబ్రోలు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం పలికారు. పాఠశాల మైదానంలో 2018 అంకెల ఆకారంలో విద్యార్థులు ఒదిగి ప్రదర్శన నిర్వహించారు. 2018 అంకెల్లో ఒదిగిన రంగురంగుల దుస్తులు ధరించిన 500 మంది విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ఈకార్యక్రమాన్ని హెచ్‌ఎం రామారెడ్డి, ఉపాధ్యాయుడు వీరస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

పిఠాపురం

గృహనిర్మాణ సంస్థ ఏఈగా ఏసు వెంకటరత్నం

గొల్లప్రోలు : ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ సంస్థ గొల్లప్రోలు పట్టణ ఏఈగా కొత్తెం ఏసు వెంకటరత్నం నియమితులయ్యారు. శనివారం విధుల్లో చేరిన ఆయన మాట్లాడుతూ గృహాలు మంజూరైన లబ్ధిదారులంతా గృహనిర్మాణ పనులు పూర్తిచేసేలా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో కృషిచేస్తానన్నారు.

అఖండ గోవిందనామ సంకీర్తన

గొల్లప్రోలు : గొల్లప్రోలు పట్టణంలో శనివారం తెల్లవారుజామున అఖండ గోవిందనామ నగర సంకీర్తన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. రైల్వే స్టేషన్ సమీపంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహిళలు శ్రీవారినామ పారాయణం చేశారు. రెండేళ్లుగా గోవిందనామ నగర సంకీర్తన నిర్వహిస్తున్నట్లు దర్శిపూడి వీరరాఘవులు తెలిపారు.

ఎమ్మెల్యే కృషితో ఎక్కువ నిధులు

ప్రశంసించిన మంత్రి యనమల

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పిఠాపురం నియోజకవర్గ ప్రజలు కష్టపడి పనిచేసేఎమ్మెల్యేను ఎన్నుకున్నారని, జిల్లాలో కష్టపడే ఎమ్మెల్యే వర్మేనని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రశంసించారు. గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలు శివారున రక్షితనీటి పథకాన్ని శనివారం ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఇటువంటి ఎమ్మెల్యే ఉండాలని, వర్మను ఎన్నుకున్న ఓటర్లు అభినందనీయులన్నారు. నోరున్న ఎమ్మెల్యే వర్మ అంటూ అభివృద్ధికి అధికనిధులు సాధించారని పేర్కొన్నారు. సభలో మంత్రి యనమల మాట్లాడుతున్న మైకు సరిగా పనిచేయకపోవడంతో మీ ఎమ్మెల్యే స్ట్రాంగ్.. మైకులు మాత్రమే వీక్‌గా ఉన్నాయని చమత్కరించారు. ఎన్నడూ లేని విధంగా ఆద్యంతం ఛలోక్తులతో యనమల ప్రసంగం కొనసాగింది.



కాంగ్రెస్ నాయకురాలు వర్ధినీడి సుజాత, శ్రీనివాసులుకు తెదేపా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే వర్మ

తెదేపాలో చేరిన మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ సుజాత

జిల్లా కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత శనివారం తెదేపాలో చేరారు. గొల్లప్రోలు మండలంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి యనమల రామకృష్ణుడు సమక్షంలో ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పిఠాపురం పురపాలకసంఘం వైస్‌ఛైర్మన్‌గా, ఛైర్మన్‌గా సుజాత గతంలో పనిచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యఅనంతలక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు మడికి సన్యాసిరావు, బర్ల అప్పారావు, బత్తుల చైతన్యరాజేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ అప్పారావు, డీఈఈ చౌదరి, పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాల ఛైర్మన్లు కరణం చిన్నారావు, శీరం మాణిక్యం, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ వినీల్‌వర్మ, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి జ్యోతుల భీముడు, మూడుమండలాల పార్టీ అధ్యక్షులు రాంబాబు, సత్యానందరెడ్డి, గంగాధర్, నాయకులు దేవేంద్రుడు, రాజారావు, ఎంపీడీవో విజయథామస్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పేదలందరికీ గృహాలు

పిఠాపురం పట్టణం: అర్హులైన పేదలందరికీ పక్కా గృహాల నిర్మాణానికి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వర్మ అన్నారు. పిఠాపురం పట్టణంలోని జగ్గయ్యచెరువు ప్రాంతంలో ఏర్పాటుచేసిన గృహనిర్మాణ శాఖ కార్యాలయాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా 45మందికి గృహనిర్మాణ పత్రాలు, 42 మందికి సిమెంటు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ డీఈ సత్యనారాయణ, ఏఈ సోమిరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు బర్ల అప్పారావు, తెదేపా మండలాధ్యక్షుడు గంగాధర్, మండల పరిషత్తు కో ఆప్షన్ సభ్యుడు రామిరెడ్డి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జవ్వాది జోగేశ్వరరావు, ఆత్మ ఛైర్మన్ రాజారావు, సర్పంచులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టుశిక్షణ

పిఠాపురం రూరల్: పిఠాపురం మండలంలోని మల్లాం గ్రామంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే వర్మ దంపతులు ప్రారంభించారు. 40మంది మహిళలకు 30రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపీపీ విజయలత, వైస్‌ఎంపీపీ ఎమ్. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీటి కొళాయి

చేబ్రోలు (గొల్లప్రోలు) : జిల్లాలోని గ్రామాలన్నింటిలో ప్రతి ఇంటికీ కొళాయి ఉండేలా ప్రతిపాదనలు రూపొందించినట్లు, 2021 సంవత్సరం నాటికి ఇంటింటికీ కొళాయి కనెక్షన్ కల్పిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సీహెచ్.అప్పారావు తెలిపారు. గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలు గ్రామంలో శనివారం రక్షితనీటి పథకాన్ని పరిశీలించిన అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్ కల్పించేందుకు రూ. 2,355 కోట్ల నిధులు అవసరమని ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. పైపులైన్ల ఏర్పాటుతోపాటు ట్యాంకుల సామర్థ్యాన్ని పెంచేందుకు సదరు నిధులతో పనులు చేపడతామన్నారు. ఇంతవరకు మనిషికి 30 లీటర్లు ఉన్న లక్ష్యాన్ని 70 లీటర్లకు పెంచేందుకు కృషిచేస్తామన్నారు. విద్యుత్తు కొరత లేకపోవడంతో తాగునీటి సరఫరాలో సమస్యలు పరిష్కారమయ్యాయని, శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా పంచాయతీలు నీటిని సరఫరా చేస్తున్నాయన్నారు.

అర్హులకు పథకాలు అందించాలి

పిఠాపురం రూరల్, న్యూస్‌టుడే: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కృషిచేయాలని పిఠాపురం మండల భాజపా అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీనివాసరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో సుబ్బారావుకు ఆయన వినతిపత్రాన్ని అందించారు. పథకాల అమలులో అధికార పార్టీ నాయకుల జోక్యం కారణంగా నిజమైన అర్హులకు అన్యాయం జరుగుతోందన్నారు.

ఉప్పాడలో ఉచిత వైద్యశిబిరం

ఉప్పాడ(కొత్తపల్లి), న్యూస్‌టుడే: ఉప్పాడ గ్రామంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డా.లక్ష్మీప్రవీణ, డా.క్రాంతికుమార్ వైద్య సేవలందించారు. అమినాబాద్, సుబ్బంపేట, ఉప్పాడ తదితర గ్రామాల నుంచి 149 మహిళలు, 67 మంది చిన్నపిల్లలు చికిత్స చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ సి.హెచ్ వరహాలు, కె.నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

హలో ఈనాడు

సమస్య : గొల్లప్రోలు శెట్టిబలిజపేటలో వీధి కొళాయి చుట్టూ మురుగునీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాలువ ఉన్నప్పటికీ మురుగునీరు ప్రవహించడం లేదు.

- కె.అజయ్‌బాబు, గొల్లప్రోలు

సమాధానం : శెట్టిబలిజపేటలోని వీధి కొళాయిల వద్ద మురుగునీరు నిలవకుండా చర్యలు చేపడతా.

- తిరుమల, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్

–న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:

పిఠాపురం రూరల్	-	80085 65544
గొల్లప్రోలు	-	80085 74197
కొత్తపల్లి	-	97042 53925

2 నుంచి జన్మభూమి గ్రామసభలు

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం, కొత్తగా పింఛన్లు, రేషన్ కార్డుల పంపిణీకి నిర్వహించే అయిదో విడత జన్మభూమి షెడ్యూల్ ఖరారు చేసినట్లు ఎంపీడీవో సుబ్బారావు తెలిపారు. జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు 24 పంచాయతీల్లో సభలు జరుగుతాయన్నారు. ప్రతి రోజు ఉదయం 9గంటల నుంచి 11గంటలు, 11 నుంచి ఒంటి గంట చొప్పున రెండు బృందాలు వంతున రోజుకు నాలుగు గ్రామాల్లో సభలు నిర్వహిస్తారని చెప్పారు. 2వ తేదీన విరవ, భోగాపురం, బి.ప్రత్తిపాడు, 3న గోకివాడ, బి.కొత్తూరు, కోలంక, ఎల్ఎన్‌పురం, 4న ఎఫ్‌కేపాలెం, కుమారపురం, పి. దొంతమూరు, వెల్దుర్తి, 5న మాధవపురం, నవఖండ్రవాడ, జల్లూరు, 6న పి.రాయవరం, పి.తిమ్మాపురం, మల్లాం, 7న రాపర్తి, మంగితుర్తి, 8న విరవాడ, చిత్రాడ, జములపల్లి, నరసింగపురం, కందరాడ గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు జరుగుతాయని ఎంపీడీవో వివరించారు.

గొల్లప్రోలు : గొల్లప్రోలు పట్టణంలో జనవరి 2వ తేదీ నుంచి జన్మభూమి -మాఊరు సభలు వార్డుల వారీగా జరుగుతాయని కమిషనర్ ఎం.రామ్మోహనరావు తెలిపారు. జన్మభూమి కార్యక్రమం నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు వార్డుల వారిగా సభలు ఉదయం, మధ్యాహ్నం నిర్వహిస్తామని, జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఏరోజుకారోజు శాఖలవారీగా ఆన్‌లైన్ చేస్తామన్నారు.

మద్యానికి దూరంగా ఉండాలి



మద్యం తాగొద్దని కోరుతూ పిఠాపురంలో ర్యాలీ

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: పండుగంటే మందు తాగేది కాదని, కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకొనేది. యువత మద్యానికి దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ కోరారు. డిసెంబరు 31, జనవరి 1 వేడుకల్లో మద్యం తాగొద్దని అవగాహన కల్పిస్తూ శనివారం పిఠాపురంలో ర్యాలీ నిర్వహించారు. హద్దుమీరి మద్యం తాగి యువత పండుగ వేళల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, భవిష్యత్తును అంధకారంగా మార్చేస్తున్న మత్తుకు దూరంగా ఉండాలని కోరారు. ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటూ పిల్లలను మంచిమార్గంలో నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరణం విశ్వనాథం, గోవింద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలు: కొత్తసంవత్సరానికి మద్యంతో కాకుండా మంచిపనితో స్వాగతం పలకాలని మద్యపాన వ్యతిరేక ప్రచారసమితి రూపొందించిన పోస్టర్లను గొల్లప్రోలు పీహెచ్‌సీ వైద్యాధికారిణి శ్రావణి ఆవిష్కరించారు. గొల్లప్రోలు పీహెచ్‌సీలో శనివారం సాయంత్రం పోస్టర్లను ఆవిష్కరించారు. మద్యం అనే మహమ్మారిని ప్రజలు పారదోలాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచారసమితి మండల కన్వీనర్ ఏలేటి నానిబాబు, సభ్యులు పాల్గొన్నారు. ఇదేవిధంగా గొల్లప్రోలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు జనవిజ్ఞానవేదిక, మద్యపాన వ్యతిరేక ప్రచారసమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, హెచ్‌ఎం ప్రశాంతి, ఉపాధ్యాయులు నాగసత్యనారాయణ, ఉషారాణి, గణేష్, నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

గొల్లప్రోలు : పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆర్ఎంఎస్ఏ డీవైఈవో సలాది సుధాకర్ శనివారం ఆవిష్కరించారు. గొల్లప్రోలు విద్యాశాఖ మండల మానవ వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఉపాధ్యాయులకు పంపిణీచేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పడాల ఏడుకొండలు, మండల అధ్యక్షుడు కె.శేషారెడ్డి, జిల్లా కౌన్సిలర్లు బొజ్జా మంగారావు, డాక్టర్ మనోహర్, జనరల్ సెక్రటరీ ఓ.రాంబాబు, ఎ.శ్రీలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

చలనచిత్రాలు ఏలేశ్వరం: వెంకటసూర్య - ఎం.సి.ఎ., జయశ్రీ - 2 కంట్రీస్, రౌతులపూడి - మహాలక్ష్మి - ఎం.సి.ఎ., కత్తిపూడి - శ్రీసత్యనారాయణ - ఎం.సి.ఎ., తుని: వీర్రాజు - 2 కంట్రీస్, శ్రీనివాసా - ఎం.సి.ఎ., పాయకరావు పేట: గౌతమ్ - 2 కంట్రీస్, సాయిమహల్ - హలో, సూర్యమహల్ - ఒక్క క్షణం, ఎస్వీసీ శ్రీలక్ష్మి - ఎంసీఏ, కాకరాపల్లి: శ్రీలక్ష్మి - ఎం.సి.ఎ.

ప్రత్తిపాడు

పాఠశాల సముదాయ శిక్షణ

రౌతులపూడి, న్యూస్‌టుడే : రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల గణితశాస్త్ర ఉపాధ్యాయులకు శనివారం శిక్షణ జరిగింది. రౌతులపూడి, తుని, తొండంగి, కోటనందూరు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గణితశాస్త్ర బోధనా పద్ధతులు, మెలకువలను ఉపాధ్యాయులు మిగిలిన ఉపాధ్యాయులతో చర్చించారు.

నలుగురూ హర్షించేలా వేడుకలు జరగాలి



శ్రీనివాసరావు, సీఐ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ఆంగ్ల సంవత్సరాదిని ఇష్టానుసారం ఆహ్వానిస్తే పోలీసులు చూస్తూ ఊరుకోరని ప్రత్తిపాడు సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. మద్యం తాగి వీధుల్లో హల్‌చల్ చేయడం, బైక్‌లపై దూసుకెళ్లడం, రణగొణ ధ్వనులు చేయడం నిషేధమన్నారు. నలుగురూ హర్షించేలా వేడకలు జరగాలే తప్ప ఇతరులను ఇబ్బంది పెట్టడం, నిబంధనలను అతిక్రమించడం కుదరదన్నారు. జనవరి ఒకటిన ప్రశాంతంగా ఉండాలన్నారు. హైవే వెంట, దాబాల వద్ద, ముందస్తుగా గుర్తించిన ప్రదేశాల వద్ద నిఘా ఉంచామని, గ్రామాల్లో నాలుగు బృందాలు గస్తీకి నియమించామని పేర్కొన్నారు.

జనవరి 2 నుంచి 'జన్మభూమి-మాఊరు'

రౌతులపూడి, న్యూస్‌టుడే : శంఖవరం, రౌతులపూడి మండలాల్లో జనవరి 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపీడీవో ఎం.శ్రీను తెలిపారు. పంచాయతీలు వారీగా జరిగే అయిదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో అధికారులంతా హాజరుకావాలన్నారు. ఆయా శాఖలకు సంబంధించి పూర్తి వివరాలతో సభలకు రావాలన్నారు.

శంఖవరం మండలంలో... : 2న మండపం, అన్నవరం గ్రామాల్లో, 3న కత్తిపూడి, వజ్రకూటం. 4న శంఖవరం, ఎస్.జగ్గంపేట, 5న నెల్లిపూడి, కొంతంగి, 6న గవిరంపేట, జి.కొత్తపల్లి, 8న పెదమల్లాపురం, వేళంగి గ్రామాల్లో సభలు నిర్వహిస్తామన్నారు.

రౌతులపూడి మండలంలో... : 2న దిగువశివాడ, గంగవరం గ్రామాల్లో, 3న రాజవరం, ఎం.కొత్తూరు, 4న ములగపూడి, బలరాంపురం, 5న ఎన్.ఎన్.పట్నం, లచ్చిరెడ్డిపాలెం, 6న రాఘవపట్నం, జల్దాం, 7న గుమ్మరేగుల, ఎస్.పైడిపాల, 8న రౌతులపూడి, బంగారయ్యపేట, 9న పి.చామవరం, శృంగవరం, 10న ఎ.మల్లవరం, గిడజాం, 11న పారుపాక, ఎస్.అగ్రహారం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు నిర్వహిస్తామన్నారు.

సారా వద్దు.. అభివృద్ధే ముద్దు

రౌతులపూడి, న్యూస్‌టుడే : సారా రహితంగా గ్రామాలున్నప్పుడే కుటుంబాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని సారా నిర్మూలనకు అంతా సహకరించాలని ప్రత్తిపాడు అబ్కారీ సీఐ ఎం.అరుణకుమారి కోరారు. గ్రామాల్లో సారా తయారీ, అమ్మకాలపై దృష్టిసారించి నిర్మూలనకు ప్రణాళికలు చేపడుతున్నామని ప్రజల సహకారం ఉంటే పూర్తిస్థాయిలో విజయవంతం అవుతాయని అన్నారు. నూతన సంవత్సర, సంక్రాంతి పండుగల నేపథ్యంలో సారా నియంత్రణకు చర్యలు తీసుకున్నామని 'న్యూస్‌టుడే'కు వివరించారు.

ఆ వివరాలు..



ఎం.అరుణకుమారి, అబ్కారీశాఖ, సీఐ, ప్రత్తిపాడు

★ సమస్యాత్మక గ్రామాల్లో సారా తయారీకి సంబంధించి ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నాం. ప్రత్తిపాడు మండలంలో పెదశంకర్లపూడి, పెద్దిపాలెం, లంపకలోవ గ్రామాలు, ఏలేశ్వరం మండలంలో అప్పనపాలెం, కంబాలపాలెం, రౌతులపూడి మండలంలో ఎస్.పైడిపాల, రాజవరం, శంఖవరం గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నాం.

★ సర్కిల్ పరిధిలో ఈ ఏడాది 475 కేసులు నమోదు చేసి 466 మందిని అరెస్టు చేశాం. లక్షా 78 వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 3350 లీటర్ల సారాను, 8,290 కేజీల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకున్నాం.

అబ్కారీశాఖ సీఐ హితవు

★ సంక్రాంతి నేపథ్యంలో సారా వల్ల గ్రామాల్లో ఎటువంటి ఇబ్బంది కలగకుండా నెలరోజులుగా విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నాం. నెలరోజుల్లో 40 వేల లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేసి 350 లీటర్ల సారా, నాలుగు వాహనాలు స్వాధీనం చేసుకున్నాం.

★ సారా తయారీ, అమ్మకాలు, మద్యం గొలుసు దుకాణాలు, అక్రమ మద్యం నిల్వలపై ఎవరైనా సమాచారం ఇవ్వచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. సర్కిల్ పరిధిలో వారు ఫిర్యాదు చేసేందుకు 9440902417 నంబరుకు ఫోన్ చేయవచ్చు.

★ సారా తయారీ, అమ్మకాలు చేసేవారే కాక వాటికి సహకరించే వారు కూడా శిక్షార్హులు అవుతారు. ఇలాంటి వాటికి ప్రజలు దూరంగా ఉంటూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలి.

★ ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేశాం. పదే పదే కేసులు నమోదవుతూ ఉంటే పీడీ చట్టం ప్రయోగిస్తాం. పలువురిపై బైండోవర్ కేసులు నమోదు చేశాం. అనుమానితులకు అవగాహన కల్పించాం.



అబ్కారీ సిబ్బంది ఇటీవల ప్రత్తిపాడు ఉపప్రణాళికా ప్రాంతంలో స్వాధీనం చేసుకున్న బెల్లం ఊట

★ పలువురు మద్యానికి బానిసలై కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. ఇలాంటివారు తమ పిల్లల గురించి ఆలోచించాలి. ఆర్థికంగా కుటుంబాలు నష్టపోతాయి. మద్యం, సారా వల్ల కలిగే అనర్థాలను నిత్యం తెలియజేస్తున్నాం.

★ సారా రహిత సమాజాల స్థాపనలో యువత పాత్ర కీలకం. ఇప్పటికే పలు గ్రామాల్లో యువత సంఘంగా ఏర్పడి సారాపై సమాచారాన్ని ఇవ్వడమేకాక గ్రామాల్లో అనర్థాలను తెలియజేస్తున్నారు. అన్ని గ్రామాల్లోనూ యువత ముందుకు రావాల్సిఉంది.



బహిరంగ మరుగుదొడ్డి కూలగొట్టిన స్థలం

చెత్తకు నిప్పు.. ఆరోగ్యానికి పొగ..

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : పట్టణంలోని 15వ వార్డులో బహిరంగ మరుగుదొడ్డిని కూలగొట్టారు. ఆ స్థలాన్ని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోకపోవడంతో నిరుపయోగంగా మారింది. ఖాళీగా ఉన్న ఈ ప్రాంతంలో చెత్తను, ప్లాస్టిక్ వస్తువులు, పాలిథిన్ సంచులను పడేస్తున్నారు. వాటికి కొందరు నిప్పు పెడుతున్నారు. దాంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారు. నగర పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను తొలగించకపోవడమే సమస్యకు కారణంగా ఉంది.

అంగన్‌వాడీ భవనం నిర్మించాలి



వీర్రాజు, స్థానికుడు

ఖాళీ స్థలంలో చెత్తకు నిప్పు పెట్టడంతో ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. వార్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంను అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ స్థలంలో అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలి. అప్పుడే సమస్యకు పరిష్కారం, అంగన్‌వాడీ కేంద్రానికి భవనం సమకూరుతుంది.

– వీర్రాజు, స్థానికుడు, ఏలేశ్వరం

ప్రభుత్వం విద్యారంగాన్ని కాపాడాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

అన్నవరం, న్యూస్‌టుడే : 'ప్రభుత్వం విద్యారంగం - పరిరక్షణ' అనే అంశంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శంఖవరం మండల మహాసభ శనివారం సత్యదేవా డిగ్రీ కళాశాలలో జరిగింది. మండల అధ్యక్షుడు మణికంఠరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మూర్తి పాల్గొన్నారు. విద్యను కార్పొరేట్‌పరం చేయకుండా ఎస్ఎఫ్ఐ తదితర సంఘాలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి గంగాసూరిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలను నిర్వీర్యం చేయాలని భావిస్తున్నాయన్నారు. ఇందులో భాగంగానే ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తుని డివిజన్ కార్యదర్శి జి.రాము, శివరాజు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అన్నవరం అదనపు ఎస్సై చిరంజీవి

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

రౌతులపూడి, న్యూస్‌టుడే : శంఖవరం మండలం కత్తిపూడి సీతారామా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా నిర్వహించిన నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి అన్నవరం అదనపు ఎస్సై చిరంజీవి హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే నాయకునిగా ఎదిగేందుకు ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. విద్యతోపాటుగా నైపుణ్యాల సాధనపై యువత దృష్టిసారించాలన్నారు. డిగ్రీ స్థాయిలోనే లక్ష్యాన్ని నిర్ధేశించుకుని లక్ష్యసాధనకు నిరంతరం కృషిచేయాలన్నారు. ప్రాథమిక హక్కులను సాధించుకుంటున్నట్టే విధులపై కూడా దృష్టిసారించాలన్నారు. రక్షణ రంగంలో యువత పాత్ర కీలకం. ఆ రంగంలో చేరేందుకు పెద్దఎత్తున ముందుకు రావాలన్నారు. కళాశాల వయసులో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ వంటి అంశాల్లో తలదూర్చి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ సమాజ శ్రేయస్సుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ వీరబాబు, అక్కారావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం తెదేపాతోనే సాధ్యం

రౌతులపూడి, న్యూస్‌టుడే : అభివృద్ధి, సంక్షేమం తెదేపాతోనే సాధ్యమని ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. శంఖవరం మండలంలోని జి.కొత్తపల్లి, గవిరంపేట, పెదమల్లాపురం, వేళంగి గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఇంటింటికీ తెదేపా కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి పర్యటించారు. ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, దానిలో భాగంగా సీసీ రహదారులు, మురుగు నీటి కాలువలు, తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు ట్యాంకులు, అంగన్‌వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తున్నామన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నామన్నారు. నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ, రుణాలు మంజూరు చేస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు సహకరిస్తున్నామన్నారు. పెద్దసంఖ్యలో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ రాష్ట్ర ప్రజల అభిమానాన్ని చంద్రబాబు పొందారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలందరికి తెలియజేసి వచ్చే ఎన్నికల్లో కూడా తెదేపా గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగ, రాజుబాబు, రామారావు, సురేష్, శివ, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీ : శంఖవరం మండలంల జి.కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ఏకరూప దుస్తులు అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేటు స్థాయిలో వసతులు కల్పించి అత్యున్నత విద్యను అందిస్తున్నామన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని, డిజిటల్ తరగతిని ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



జి.కొత్తపల్లిలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వరుపుల, నాయకులు

కొండలరావుకు సత్కారం

రౌతులపూడి: శంఖవరం మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ శనివారం పదవీ విరమణ చేసిన నక్కా కొండలరావును పలువురు సత్కరించారు. ఎంపీడీవో ఎం.శ్రీను, సిబ్బంది, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త పర్వత రాజుబాబు, పర్వత సురేష్, జడ్పీటీసీ సభ్యురాలు బచ్చల గంగ, శంఖవరం సర్పంచి నక్కా అశ్విని, బద్ది రామారావు తదితరులు పాల్గొని కొండలరావు సేవలను కొనియాడారు.

ప్రత్తిపాడు

నియోజకవర్గంలో నేడు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ఏలేశ్వరంలో ఆదివారం ఉదయం వాసవీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరుగుతుంది. మధ్యాహ్నం లింగంపర్తి గ్రామంలో నూతనంగా వాసవీ క్లబ్ ఏర్పాటు కార్యక్రమం నిర్వహిస్తారు.

★ ఏలేశ్వరం మండలంలోని లింగంపర్తిలో ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావుతో పెద్దనాపల్లి తెదేపా నాయకులు భేటీ అవుతారని నాయకులు తెలిపారు.

లారీలతో కాలుష్య సమస్యలు

రౌతులపూడి, న్యూస్‌టుడే : మండలంలోని క్వారీలు, క్రషర్‌ల నుంచి రాయిని సరఫరా చేసే లారీల వల్ల కాలుష్య సమస్యలు తలెత్తుతున్నాయని శనివారం రాత్రి బంగారయ్యపేట సమీపంలో లారీలను అడ్డగించారు. కాలుష్య సమస్యలేకాక రహదారికి ఇరువైపులా పంటలు నష్టపోతున్నాయన్నారు. లారీలకు సంబంధించిన ప్రతినిధులు నిరసనకారులతో మాట్లాడారు.

జన్మభూమి సభలను జయప్రదం చేయాలి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : మండలంలో జరిగే జన్మభూమి సభలను సమష్టిగా విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎస్.వెంకటాచలం కోరారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో మండల పరిషత్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. జనవరి 2 నుంచి 10 వరకూ మండలంలోని 20 పంచాయతీల్లో జరిగే కార్యక్రమం వివరాలను తెలిపారు. ప్రతి గ్రామంలోనూ జరిగే గ్రామసభల నిర్వహణపై సూచనలిచ్చారు. గ్రామస్థులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొనేలా చూడాలన్నారు.



పారుపాకలో షెడ్డు దశలోనే నిలిచిన పనులు

ఘన వ్యర్థాల నిర్వహణ ఎప్పుడో..?

రౌతులపూడి, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చెత్తతో సంపద సృష్టి కేంద్ర నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. గ్రామాల్లో సంపూర్ణ స్వచ్ఛత నెలకొల్పడమే ప్రధాన ఆశయంగా మండలంలో రౌతులపూడి, పారుపాక గ్రామాలను ఘన వ్యర్థాల నిర్వహణకు ఎంపిక చేశారు. రౌతులపూడిలో స్థల సమస్య కారణంగా పనులు ప్రారంభం కాకపోగా పారుపాకలో పనులు ముందుకు కదలడం లేదు. దాంతో చెత్త నుంచి సంపద సృష్టించవచ్చనే ప్రభుత్వ ఆశయం ముందుకు సాగడం లేదు. అనుకున్నది అనుకున్నట్లు జరిగితే పరిశుభ్రతతోపాటు పంచాయతీలు ప్రగతి సాధిస్తాయనడంలో సందేహం లేదు. దశల వారీగా ప్రతి పంచాయతీలో ఈ కేంద్రాల నిర్వహణ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అయితే మొదటి దశలోనే ప్రారంభమైన పనులే ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా కనిపించడం లేదు. ఉపాధి హామీ నిధులు వెచ్చిస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఈ విషయమై దృష్టి సారించి చెత్తనుంచి సంపద కేంద్రాలు ప్రారంభించాలని అంతా కోరుతున్నారు.



టిప్పరు, కారు ఢీకొన్న దృశ్యం

రోడ్డుప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ప్రత్తిపాడు సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఎస్సై అశోక్ వివరాల ప్రకారం.. హైదరాబాదు నుంచి విశాఖ వెళ్తున్న కారు, ప్రత్తిపాడు సమీపంలోని పుత్రచెరువు కూడలి వద్ద హైవే నుంచి ఊళ్లోకి వస్తున్న టిప్పరు ఢీకొన్నాయి. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న విశాఖకు చెందిన రొంగల శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. ప్రత్తిపాడు సీహెచ్‌సీలో చికిత్స చేయించినట్లు ఎస్సై చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



క్షతగాత్రుడు శ్రీనివాసరావు

రమణ మార్గంలో సమాజ ఉన్నతి

▶ రాచపల్లిలో ఘనంగా మహర్షి జయంతి ▶ వేలాదిగా తరలివచ్చిన జనం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : మహర్షులు, మహనీయుల జీవితాలు, సందేశాలు సమాజ ఉన్నతికి మార్గాలని పలు పీఠాల స్వామీజీలు ఉపదేశించారు. మండలంలోని రాచపల్లి శ్రీరమణ సేవాశ్రమంలో మహర్షి 138వ జయంతి వైభవంగా జరిగింది. ఆ సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక సభలో కృష్ణా జిల్లా శ్రీవిద్యాపీఠం స్వామీజీ శ్రీవాసుదేవానందగిరి, శ్రీకాకుళం జిల్లా ఆనందాశ్రమం వ్యవస్థాపకులు శ్రీనివాసానంద సరస్వతి, తోటపల్లి శాంతిఆశ్రమం మాతాజీ శ్రీవినమ్రానంద సరస్వతి, ఉత్తరకాశికి చెందిన స్వామీ సూర్యభాస్కరేంద్ర సరస్వతి, వంగలపూడి శ్రీసద్గురు సేవాశ్రమం మాతాజీ శ్రీనిర్విశేషానందగిరి శ్రీలలిత గీతా అరమం మాతాజీ శ్రీవిజ్ఞానానందగిరి తదితరులు ప్రసంగించారు. రమణమార్గంలో పయనిస్తే ప్రతి వ్యక్తి తనపై తనకు అవగాహన, నమ్మకం కలుగుతుందని సమాజ ఉన్నతికి ఇదే మార్గమన్నారు. సభకు గీతాజ్ఞానయజ్ఞ సమితి అధ్యక్షులు గోరస సుబ్రహ్మణ్యాచార్యులు అధ్యక్షత వహించారు. రాచపల్లి సర్పంచి బుద్ధరాజు రామలక్ష్మి, చంటిరాజు దంపతులు భగవాన్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు రామానందబ్రహ్మచారి, ఆశ్రమ గౌరవాధ్యక్షులు కోస్టల్ ఇండియా డవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్మన్ జీవీఆర్ శాస్త్రి, మినర్వా అధినేత డి.వి.ఎస్.రమేష్ తదితరులు ప్రసంగించారు. స్కందదేశికాశ్రమం స్వామీజీ లక్ష్మణానంద బ్రహ్మచారి సుప్రభాత సేవతో కార్యక్రమాలు మొదలయ్యాయి. సేవాశ్రమాన్ని ఎమ్మెల్సీ సోము వీర్రాజు సందర్శించారు. ఇలాంటి కార్యక్రమాలు సంస్కృతిని, ఆధ్యాత్మిక, ధార్మిక జీవనానికి ప్రేరణ ఇస్తాయన్నారు. 20 వేల మంది వరకు రాగా.. వారికి నిర్వాహకులు అన్నప్రసాదాన్ని అందించారు. ఆశ్రమ ప్రతినిధులు అల్లూరి సత్యనారాయణరాజు, గోరస దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పెద్దాపురం డివిజన్ శ్రీసత్యసాయి సేవాసంఘం సభ్యులు భక్తులకు సేవలందించారు.



ఆధ్యాత్మిక సభా వేదికపై స్వామీజీలు



జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు



మహర్షి మందిరాన్ని దర్శించిన భక్తజనం



జె.అన్నవరంలో సమావేశమైన ఎంపీడీవో రత్నకుమారి, ఈవోపీఆర్డీ తదితరులు

గ్రామాల్లో అధికారుల బృందం పర్యటన

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏలేశ్వరం మండలస్థాయి అధికారులు శనివారం పలు గ్రామాల్లో పర్యటించారు. ఎంపీడీవో రత్నకుమారి, ఈవోపీఆర్డీ ద్విభాష్యం శ్రీనివాసరావు, కార్యాలయ అధికారి సత్యనారాయణమూర్తి తదితరులు జె.అన్నవరం, లింగంపర్తి, భద్రవరం, మర్రివీడు, తూర్పులక్ష్మీపురం, రమణయ్యపేట, సి.రాయవరం తదితర గ్రామాలను సందర్శించారు. జనవరి రెండో తేదీ నుంచి నిర్వహించే జన్మభూమి-మా ఊరు సభలపై ప్రజలకు తెలియజెప్పాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పలు పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని వారు ఆదేశించారు

ఆటలతోనే చదవాలి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ఏ విద్యాసంస్థ అయినా చదువులతోపాటు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని మాజీ క్రీడాకారుడు, లయన్స్ ప్రతినిధి పంతం సూరిబాబు అన్నారు. మినర్వా విద్యాసంస్థల్లో శనివారం జరిగిన క్రీడోత్సవాల ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు నిర్వహించిన క్యాంప్ ఫైర్‌లోనూ లయన్స్ మాజీ అధ్యక్షుడు ఏడిద రెడ్డినాయుడు తదితరులతో కలిసి ఉత్సాహంగా గడిపారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. డి.వి.ఎస్.రమేష్, అవినాష్, రాజబాబు, ఆనందజోషి, హరిబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.



చిన్నారి క్రీడాకారులకు బహుమతుల అందజేత



మహిళలతో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

ప్రజా సంక్షేమమే నగర పంచాయతీ లక్ష్యం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : పట్టణంలోని 9వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శనివారం ప్రజాప్రతినిధులు శ్రీకారం చుట్టారు. ఎస్ఎఫ్‌సీ, ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధులు రూ.5.81లక్షలతో సిమెంటు రహదారుల నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ శిడగం కన్నారావుతో కలిసి ఛైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ ఛైర్మన్ పైల సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నగర పంచాయతీ పాలకవర్గం పనిచేస్తోందన్నారు. వీధి దీపాలు, కాలువల ఏర్పాటు తదితర సమస్యలను వార్డుల్లో పలువురు మహిళలు ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు వివరించి పరిష్కరించమని కోరారు. కౌన్సిలర్లు సుంకర రాంబాబు, గొడత చంద్ర, గొడుగు నాగేంద్ర, భజంతుల మణి, తెదేపా నాయకులు బూర్లె సత్తిబాబు, కడింశెట్టి వాసు, నాగేశ్వరావు, రమేష్ పాల్గొన్నారు.

పారా లీగల్ వలంటీర్ల సేవలకు ప్రశంస

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : సేవా కార్యక్రమాల నిర్వహణలో పారా లీగల్ వలంటీర్లు ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి శ్రవణ్‌కుమార్ అన్నారు. వలంటీర్లు దాడిశెట్టి వీరబాబు తదితరుల చొరవతో అభివృద్ధి చేసిన ఏలేశ్వరంలో లింగవరం కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రాంగణాన్ని శనివారం ఆయన పరిశీలించారు. పాఠశాలను దత్తత తీసుకుని వలంటీర్లు సదుపాయాలు సమకూరుస్తున్నారు. పాఠశాలలో చిన్నారులకు ఆట వస్తువులు, క్రీడా సామగ్రిని జడ్జి చేతులమీదుగా అందజేశారు. కొద్ది సేపు విద్యార్థులతో కలిసి ఆటల్లో పాల్గొన్నారు. ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని చూసి దాతలను అభినందించారు. ఆసుపత్రి ప్రాంగణం వెనుక పెరిగిపోయిన తుప్పలను తొలగించే పనులను పరిశీలించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో సమావేశమయ్యారు. ర్యాగింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలన్నారు. చదువే లక్ష్యంగా కృషి చేస్తే అనుకున్నది సాధించడం సులభమని జడ్జి అన్నారు. కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి ఎ.వి.రమణ, ప్రిన్సిపల్ సునీత, వలంటీరు దాడిశెట్టి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



రక్త దాన శిబిరాన్ని సందర్శించిన జడ్జి శ్రవణ్‌కుమార్, వైద్యాధికారి రమణ

'ఊరకొండ క్వారీని స్థానిక కార్మికులకు లీజుకివ్వాలి'

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : మండలంలోని చినశంకర్లపూడిలో ఊరకొండ నల్లరాయి క్వారీని గ్రామానికి చెందిన కార్మికులకు లీజుకివ్వాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఏరియా కమిటీ సమావేశం డిమాండ్ చేసింది. ఆ గ్రామంలో శనివారం జరిగిన సమావేశానికి చినబోయిన సత్యనారాయణ అధ్యక్షత వహించారు. లిబరేషన్ రాష్ట్రకమిటీ అధ్యక్షుడు ఏగుపాటి అర్జునరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. గ్రామీణ కార్మిక వ్యవస్థ ఉపాధి కార్యక్రమాలతో బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. సమావేశంలో 9 మందితో కూడిన స్థానిక కమిటీని, కార్యదర్శిగా కండవల్లి నూకరాజును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. లిబరేషన్ నేతలు మానుకొండ లత్సబాబు, రేచుకట్ల సింహాచలం తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజమహేంద్రవరంలో జరిగిన హత్యోదంతాన్ని ఖండిస్తూ లిబరేషన్ శ్రేణులు ప్రదర్శన నిర్వహించి కూడలిలో దిష్టిబొమ్మను దహనం చేశాయి. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు.



రాజమహేంద్రవరం గ్రామీణం

చలనచిత్రాలు **కుమారి:** ఎంసీపీఏ, **అనుశ్రీ సినిమాస్:** ఒక్కక్షణం, **రంభ:** 2కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీరావా, **మేనక:** జుమాంజి, **స్వామి:** హలో, **అశోక:** ఎంసీపీఏ, **గీతాఅప్సర:** ఎంసీపీఏ, **శివజ్యోతి:** 2కంట్రీస్, **నాగదేవి:** జవాన్, **సూర్యాప్యాలెస్:** ఒక్కక్షణం, **సూర్యమినీ:** జుమాంజీ, **రాజా:** ఎంసీపీఏ, **వీఎస్‌మహల్:** ఎంసీపీఏ. కడియం: **విజయ:** ఒక్కక్షణం, **వెంకట సూర్య:** ఎంసీపీఏ, ధవళేశ్వరం: **మురళీకృష్ణ:** 2కంట్రీస్,

వేడుకల్లో అత్యుత్సాహం వద్దు

అర్బన్ ఎస్పీ రాజకుమారి



ఆనంద్‌నగర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు శ్రుతిమించకుండా ప్రశాంతంగా ఆహ్లాదకరంగా చేసుకోవాలని అర్బన్ ఎస్పీ బి.రాజకుమారి సూచించారు. నగరంలో సెక్షన్ 30 అమల్లో ఉందని, ద్విచక్రవాహన ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించాదని సూచించారు. ఈ మేరకు శనివారం న్యూస్‌టుడేతో మాట్లాడారు. మైక్‌లు వినియోగంపై షరతులకు లోబడి నడుచుకోవాలన్నారు. వేడుకల్లో భాగంగా అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుటుంబ పెద్దలు, తల్లిదండ్రులు తమ ఇంట్లో యువకులు, విద్యార్థులు ఇష్టానుసారం రోడ్లపై తిరగకుండా బాధ్యత తీసుకోవాలని కేసుల్లో ఇరుక్కుంటే వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని తెలిపారు. గతంలో జరిగిన ప్రమాదాలు, మరణాల దృష్ట్యా బైకులు వేగంగా నడపడం, సైలెన్సర్లు తీసి తిరగడం, జాయ్‌రైడింగ్ గుంపులు గుంపులుగా తిరుగుతూ ద్విచక్రవాహనంపై వెళ్లేవారిని లాగుతూ శుభాకాంక్షలు చెప్పడం వంటివి చేయరాదన్నారు.

తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నూతన సంవత్సర వేడుకల్లో అపశ్రుతులు చోటుచేసుకోకుండా ప్రతి కూడలిలోనూ పోలీసు బందోబస్తు, బ్రీతింగ్ ఎన్‌లైజర్లతో తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదుచేసి ఆ వాహనాన్ని తాత్కాలికంగా సీజ్ చేసి వాహన చోదకుడిని న్యాయస్థానంలో హాజరుపరచడం జరుగుతుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి పోలీసులకు చిక్కిన వారి వివరాలను ఆధార్‌కార్డు ద్వారా పరిశీలనలో పెట్టడం జరుగుతుందన్నారు. పాస్‌పోర్టు, ఆధార్ కార్డుల వివరాలకు కేసు వివరాలు జతచేయడం జరుగుతుందన్నారు.

మద్యం దుకాణాలకు రాత్రి 12, బార్లకు 1 గంట వరకు అనుమతి

ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక అనుమతి ప్రకారం. . మద్యం దుకాణాలు రాత్రి 12 గంటల వరకు, బార్లను రాత్రి 1 గంటకు కచ్చితంగా మూసివేయాలని, లేనిపక్షంలో సీజ్‌చేయనున్నట్లు స్పష్టం చేశారు. హోటళ్లు, బార్ల వద్ద అల్లర్లు జరగకుండా భద్రత కోసం సిబ్బందిని ఎవరికి వారు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గొడవలు జరిగితే సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు 'ఈనాడు పెళ్లిపందిరి.నెట్' వధూవరుల ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

దానవాయిపేట, న్యూస్‌టుడే: ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులాల అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించవచ్చు.

ఈనాడు ఆఫీస్, డో.నం:6-5-5, భానుటవర్స్, శ్యామలా థియేటర్ ఎదురుగా, రాజమహేంద్రవరం. ఫోన్: 8008551135. రిజిస్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు/వరుడుల Biodata, ID Proof (Aadhar/Voter ID/Driving Licence/Passport) & Photo తప్పక వెంట తీసుకురాగలరు లేదా మా WhatApp Number: 9100058122 కు పంపగలరు. నిరంతరం ప్రత్యక్ష సేవలు, సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు సైతం లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్లు www.eenadupellipandiri.net వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.



అంగన్‌వాడీ సిబ్బందికి గ్యాస్ స్టవ్‌ను అందిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఏవీవీ రమణ, ఆళ్ల ఆనందరావు తదితరులు

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి చర్యలు

ధవళేశ్వరం (రాజమహేంద్రవరం నగరం), న్యూస్‌టుడే: చిన్నారులకు ఆటల ద్వారా విద్యను అందించే అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన సహాయాన్ని అందించడానికి ప్రయత్నిస్తున్నామని ధవళేశ్వరం పంచాయతీ కార్యదర్శి ఎ.వి.వి.రమణ అన్నారు. పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు కిట్లను పంచాయతీ నిధులతో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది వంట చేయడానికి కనీస సామగ్రి లేక పడుతున్న ఇబ్బందులను గుర్తించామని, సుమారు రూ.1.5 లక్షలతో వంట సామగ్రి, గ్యాస్‌పొయ్యి, కుర్చీలను అందించామన్నారు. తెదేపా జిల్లా కార్యదర్శి ఆళ్ల ఆనందరావు మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది మరింత మంది చిన్నారులను కేంద్రాలకు తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, సత్యనారాయణ, సుబ్బారావు, ఏకబాబు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిలో భాగంగా ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ పేర్కొన్నారు. సీతానగరం మండలానికి చెందిన నాగంపల్లి గ్రామానికి చెందిన అడపా గణేశ్వరరావుకు మంజూరైన ట్రాక్టర్‌ను ఎంపీ శనివారం ఆయన నివాసం వద్ద అందించారు. మొత్తం రూ.5.61 లక్షలు ఖరీదు చేయగా, ప్రభుత్వ రాయితీ రూ.1.50 లక్షలు వర్తించింది.

ల్యాండ్‌లైన్ రాత్రివేళ కాలింగ్ సమయంలో మార్పు

దేవీచౌక్, న్యూస్‌టుడే: జనవరి 1వ తేదీ నుంచి బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ ఉచిత రాత్రి కాలింగ్ సమయంలో మార్పు చేసినట్లు ఏజీఎం సి.హెచ్.శివభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి 9 నుంచి ఉదయం 7 గంటలకు బదులుగా రాత్రి 10.30 నుంచి ఉదయం 6 గంటల వరకు మార్పు చేశామన్నారు.

వైద్యుల నిర్లక్ష్యం వల్లే క్షతగాత్రుడి మృతి

ప్రభుత్వాసుపత్రి వద్ద బంధువుల ఆందోళన

రాజమహేంద్రవరం నేరవార్తలు: వైద్యుల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతిచెందాడని ఆరోపిస్తూ అతడి బంధువులు రాజమహేంద్రవరంలోని ప్రభుత్వాసుపత్రి వద్ద శనివారం సాయంత్రం ఆందోళనకు దిగారు. ఈ మేరకు మృతుడి బంధువులైన కప్పల విజయచైతన్య, అంబటి కిషోర్ వివరాలు తెలిపారు. ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామానికి చెందిన చీలి చినబాబు(29) శనివారం ఉదయం కూలిపని కోసం ఆటోలో రావులపాలెం వెళుతున్నాడు. ఆటో లొల్ల వంతెన వద్ద బోల్తాపడింది. ఈ ప్రమాదంలో చినబాబు తలకు తీవ్రగాయం కాగా, మరో ప్రయాణికుడు వారా చినబాబుకు కూడా గాయాలయ్యాయి. ఇద్దరినీ స్థానికులు అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రిలో చేరిన తరువాత వైద్యులు పట్టించుకోలేదని, కొందరు అందుబాటులో లేరని వారి ఆరోపణ. స్కానింగ్, మందులు కోసం బయటకు వెళ్లడం, అప్పటికే సమయం మధ్యాహ్నం 3.30 గంటలు కావడంతో తీవ్ర రక్తస్రావమై చినబాబు పరిస్థితి దిగజారి మాట్లాడలేని స్థితికి చేరడంతో న్యూరాలజీ వైద్యుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతలో చినబాబు అచేతన స్థితికి చేరడంతో నర్సుకు విషయం చెప్పగా ఆమె వచ్చి అత్యవసర విభాగంలోకి మార్చి కృత్రిమ శ్వాస అమర్చారని, ఈ లోగా వచ్చిన వైద్యుడు, ఆసుపత్రి సిబ్బంది వైద్యం చేస్తున్నట్లుగా హడావుడి చేసి చినబాబు మృతిచెందినట్లు తెలిపారని బంధువులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి అత్యవసర విభాగ ద్వారం వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు. మూడో పట్టణ ఎస్సై వాసా వెంకటేశ్వరరావు, ఏఎస్సై ప్రసాద్, సిబ్బంది ఆసుపత్రి వద్దకు చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పారు. జరిగిన సంఘటనపై ఉన్నతాధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసుకోవాలని సూచించడంతో ఆందోళనకారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.



ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న బంధువులు, (అంతర చిత్రం) మృతిచెందిన చీలి చినబాబు

రాజమహేంద్రవరం గ్రామీణం

నిన్నటి రైతుబజారు ధరలు

దానవాయిపేట: టమాట: 10, తెల్లవంకాయలు: 20, నల్ల వంకాయలు: 20, గులాబీవంకాయలు: 20, దొమ్మేరు వంకాయలు: 24, బెండకాయలు: 28, పచ్చిమిర్చి: 24, కాకరకాయలు 24, బీరకాయలు: 26, క్యాబేజి 16, క్యారెట్: 44, దొండకాయలు: 22, బంగాళాదుంపలు: 10, ఉల్లిపాయలు: 33 నుండి 37, గోరుచిక్కుళ్లు 24, చిక్కుళ్లు: 24, బీట్‌రూట్ 26 నుండి 30, అల్లం: 34.

ఆస్తి పన్ను చెల్లింపునకు ప్రత్యేక కౌంటర్లు

నేడు

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: వడ్డీ లేకుండా ఆస్తి పన్ను చెల్లించడానికి ఈనెల 31వ తేదీతో గడువు ముగుస్తుండడంతో ఆదివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్నులు చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ విజయ్‌రామరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వడ్డీ లేకుండా పన్ను చెల్లించేందుకు ఈ ఏడాది రెండో అర్ధ సంవత్సరం మాత్రమే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రద్దీని దృష్టిలో పెట్టుకుని అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యుత్తు బిల్లులకూ అవకాశం...

దేవీచౌక్: రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని విద్యుత్తు బిల్లుల చెల్లింపు కౌంటర్లు ఆదివారం కూడా తెరిచే ఉంటాయని డీఈ ఎస్.రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని సెక్షన్ కార్యాయాలు, ఈఆర్‌వో కేంద్రాలు, మీ సేవా కేంద్రాల్లో విద్యుత్తు బిల్లులు స్వీకరిస్తారన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొవ్వొత్తుల ర్యాలీ

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: లాలాచెరువు ప్రాంతంలోని ఓ ప్రార్థనా మందిరంలో మహ్మద్ ఫరూక్‌ను హత్య చేయడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శాసనమండలి విప్ షరీఫ్, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. కోటగుమ్మం నుంచి డీలక్స్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. తెదేపా నాయకుడు కురగంటి సతీష్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, కడలి రామకృష్ణ, కురగంటి ఈశ్వరి, మజ్జి పద్మ, ఆదిరెడ్డి వాసు తదితరులు పాల్గొన్నారు.



కోటగుమ్మం కూడలిలో కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న శాసనమండలి విప్ షరీఫ్, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులు

అందరి భాగస్వామ్యంతోనే పర్యావరణ పరిరక్షణ

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకే సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నామని ఎస్పీఎఫ్ డీజీ మాది ప్రతాప్ అన్నారు. ప్రత్యేక రక్షక దళం ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. రాజమహేంద్రవరం ఓఎన్జీసీ బేస్‌కాంప్లెక్స్ నుంచి ఏలూరు వైపు సాగేయాత్రకు ఓఎన్జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అసెట్‌మేనేజర్ డీఆర్ఎం.శేఖర్ శనివారం జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కాలుష్యరహిత సమాజాన్ని నిర్మించాలంటే అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. శేఖర్ మాట్లాడుతూ ఇటీవల తమ సంస్థలో నిర్వహించే స్వచ్ఛ పక్షోత్సవాల్లో పర్యావరణంపై అవగాహన కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈ ర్యాలీలో ఎస్పీఎఫ్ సిబ్బందితో పాటు, ఓఎన్జీసీ సిబ్బంది, కేంద్రీయపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సరీలను సందర్శించిన ప్రముఖులు

కడియం న్యూస్‌టుడే: కడియం పల్ల వెంకన్న నర్సరీని తెలంగాణ మాజీ డీజీపీ అనురాగ్ శర్మ శనివారం కుటుంబ సభ్యులతో సందర్శించారు. నర్సరీ రైతు పల్ల సుబ్రహ్మణ్యం పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. నర్సరీలో లభ్యమయ్యే వివిధ రకాలైన మెక్కలను గురించి వివరించారు. ఈ సందర్భంగా అనురాగ్‌శర్మ మాట్లాడుతూ నర్సరీని సందర్శించడం చాలా ఆనందగా ఉందన్నారు. ఇక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా ఉందని, కొత్త సంవత్సరం సందర్భంగా పూలతో చేసే వివిధ రకాల అలంకరణలను ఆయన పరిశీలించారు. సత్యదేవా నర్సరీని ఆర్ఎస్ఎస్ ప్రచారక్ ఆలే శ్యామ్‌కుమార్ సందర్శించారు. నర్సరీ రైతు పుల్లా వీర వెంకటరావు రచించిన పచ్చదనం-వృక్షసంపద బ్రోచర్‌ను శ్యామ్‌కుమార్ విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని, అవి మనకు ప్రాణధారమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీధర్, గోపీశ్రీనివాస్, యేసు, పుల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతో ఆరోగ్యం

ధవళేశ్వరం (రాజమహేంద్రవరం నగరం), న్యూస్‌టుడే: వ్యక్తిగత శుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సాధ్యమవుతుందని పడాల సూర్యప్రసాద్ అన్నారు. ధవళేశ్వరంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో శనివారం పడాల ఛారిటబుల్ ఫౌండేషన్, పద్మపూజిత ఫౌండేషన్‌లు సంయుక్తంగా విద్యార్థినులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినులు అవగాహనలేక మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. విద్యార్థినులు అడిగిన పలు ప్రశ్నలకు నిపుణులు సలహాలు, సూచనలను అందించారు. అనంతరం 430 మంది విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్‌లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయదుర్గ, సంస్థల నిర్వాహకులు మోహన్ మధు, త్రినాధ్, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

ధవళేశ్వరం (రాజమహేంద్రవరం నగరం), న్యూస్‌టుడే: ధవళేశ్వరం ఇందిరాకాలనీలో శనివారం రాత్రి నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, దయ తదితర బోధనలు అనుసరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా రూరల్ కోఆర్డినేటర్ ఆకుల వీర్రాజు, స్థానికులు పాల్గొన్నారు.

✦ ధవళేశ్వరంలోని వృద్ధాశ్రమంలో శనివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు. అక్కడి వారికి చీరలు, దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమంలో గోపాల కృష్ణ మాధవ్, ఎన్.రాజు, కాగిత రాయప్ప తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో కేకు కోస్తున్న మంత్రి జవహర్

రాజమహేంద్రవరం నగరం

‘పార్కింగ్ సమస్యలను పరిష్కరించాలి’

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ: నగరంలో వ్యాపార దుకాణాలకు పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దాస్యం ప్రసాద్ అన్నారు. సీతమ్మ పేటలోని సంఘ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పండుగల నేపథ్యంలో మెయిన్ రోడ్డు, కోటగుమ్మం, తాడితోట, దానవాయిపేట ప్రాంతాల్లో వస్త్ర దుకాణాల వద్ద పార్కింగ్‌కు స్థలం లేదన్నారు. దీనివల్ల అటువైపు వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఈ సమస్య గురించి కమిషనర్ విజయ్‌రామరాజు, అర్బన్ ఎస్పీ రాజకుమారిని కలిసి వివరిస్తామన్నారు.

వైద్యుల నిర్లక్ష్యం వల్లే క్షతగాత్రుడి మృతి

రాజమహేంద్రవరం నేరవార్తలు: వైద్యుల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతిచెందాడని ఆరోపిస్తూ అతడి బంధువులు రాజమహేంద్రవరంలోని ప్రభుత్వాసుపత్రి వద్ద శనివారం సాయంత్రం ఆందోళనకు దిగారు. ఈ మేరకు మృతుడి బంధువులైన కప్పల విజయచైతన్య, అంబటి కిషోర్ వివరాలు తెలిపారు. ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామానికి చెందిన చీలి చినబాబు(29) శనివారం ఉదయం కూలిపని కోసం ఆటోలో రావులపాలెం వెళుతున్నాడు. ఆటో లొల్ల వంతెన వద్ద బోల్తాపడింది. ఈ ప్రమాదంలో చినబాబు తలకు తీవ్రగాయం కాగా, మరో ప్రయాణికుడు వారా చినబాబుకు కూడా గాయాలయ్యాయి. ఇద్దరినీ స్థానికులు అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రిలో చేరిన తరువాత వైద్యులు పట్టించుకోలేదని, కొందరు అందుబాటులో లేరని వారి ఆరోపణ. స్కానింగ్, మందులు కోసం బయటకు వెళ్లడం, అప్పటికే సమయం మధ్యాహ్నం 3.30 గంటలు కావడంతో తీవ్ర రక్తస్రావమై చినబాబు పరిస్థితి దిగజారి మాట్లాడలేని స్థితికి చేరడంతో న్యూరాలజీ వైద్యుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతలో చినబాబు అచేతన స్థితికి చేరడంతో నర్సుకు విషయం చెప్పగా ఆమె వచ్చి


మృతిచెందిన చీలి చినబాబు

ప్రభుత్వాసుపత్రి వద్ద బంధువుల ఆందోళన

అత్యవసర విభాగంలోకి మార్చి కృత్రిమ శ్వాస అమర్చారని, ఈ లోగా వచ్చిన వైద్యుడు, ఆసుపత్రి సిబ్బంది వైద్యం చేస్తున్నట్లుగా హడావుడి చేసి చినబాబు మృతిచెందినట్లు తెలిపారని బంధువులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి అత్యవసర విభాగ ద్వారం వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు. మూడో పట్టణ ఎస్సై వాసా వెంకటేశ్వరరావు, ఏఎస్సై ప్రసాద్, సిబ్బంది ఆసుపత్రి వద్దకు చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పారు. జరిగిన సంఘటనపై ఉన్నతాధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసుకోవాలని సూచించడంతో ఆందోళనకారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.


ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న బంధువులు

అందరి భాగస్వామ్యంతోనే పర్యావరణ పరిరక్షణ


సైకిల్ తొక్కుతున్న డీఎంఆర్ శేఖర్, ప్రతాప్ తదితరులు

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకే సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నామని ఎస్పీఎఫ్ డీజీ మాది ప్రతాప్ అన్నారు. ప్రత్యేక రక్షక దళం ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. రాజమహేంద్రవరం ఓఎన్జీసీ బేస్‌కాంప్లెక్స్ నుంచి ఏలూరు వైపు సాగేయాత్రకు ఓఎన్జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అసెట్‌మేనేజర్ డీఆర్ఎం.శేఖర్ శనివారం జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కాలుష్యరహిత సమాజాన్ని నిర్మించాలంటే అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. శేఖర్ మాట్లాడుతూ ఇటీవల తమ సంస్థలో నిర్వహించే స్వచ్ఛ పక్షోత్సవాల్లో పర్యావరణంపై అవగాహన కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈ ర్యాలీలో ఎస్పీఎఫ్ సిబ్బందితో పాటు, ఓఎన్జీసీ సిబ్బంది, కేంద్రీయపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: లాలాచెరువు ప్రాంతంలోని ఓ ప్రార్థనా మందిరంలో మహ్మద్ ఫరూక్‌ను హత్య చేయడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శాసన మండలి విప్ షరీఫ్, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. కోటగుమ్మం నుంచి డీలక్స్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. తెదేపా నాయకుడు కురగంటి సతీష్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, కడలి రామకృష్ణ, కురగంటి ఈశ్వరి, మజ్జి పద్మ, ఆదిరెడ్డి వాసు తదితరులు పాల్గొన్నారు.


కోటగుమ్మం కూడలిలో ర్యాలీ చేస్తున్న తెదేపా నాయకులు

ల్యాండ్‌లైన్ రాత్రివేళ కాలింగ్ సమయంలో మార్పు

దేవీచౌక్, న్యూస్‌టుడే: జనవరి 1వ తేదీ నుంచి బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ ఉచిత రాత్రి కాలింగ్ సమయంలో మార్పు చేసినట్లు ఏజీఎం సి.హెచ్.శివ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి 9 నుంచి ఉదయం 7 గంటలకు బదులుగా రాత్రి 10.30 నుంచి ఉదయం 6 గంటల వరకు మార్పు చేశామన్నారు. వినియోగదారులు ఈ మార్పును గమనించాల్సిందిగా ఆయన కోరారు.

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, ‘ఈనాడు పెళ్లిపందిరి.నెట్’ వధూవరుల ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

దానవాయిపేట, న్యూస్‌టుడే: ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులాల అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించవచ్చు.

ఈనాడు ఆఫీస్, డో.నం:6-5-5, భానుటవర్స్, శ్యామలా థియేటర్ ఎదురుగా, రాజమహేంద్రవరం. ఫోన్: 8008551135. రిజిస్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు/వరుడుల Biodata, ID Proof (Aadhar/Voter ID/Driving Licence/Passport) & Photo తప్పక వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Number: 9100058122 కు పంపగలరు. నిరంతరం ప్రత్యక్ష సేవలు, సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు సైతం లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్లు www.eenadupellipandiri.net వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.

ఆస్తి పన్ను చెల్లింపునకు ప్రత్యేక కౌంటర్లు

నేడు

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: వడ్డీ లేకుండా ఆస్తి పన్ను చెల్లించడానికి ఈనెల 31వ తేదీతో గడువు ముగుస్తుండడంతో ఆదివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్నులు చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ విజయ్‌రామరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వడ్డీ లేకుండా పన్ను చెల్లించేందుకు ఈ ఏడాది రెండో అర్ధ సంవత్సరం మాత్రమే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రద్దీని దృష్టిలో పెట్టుకుని అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యుత్తు బిల్లులకూ అవకాశం..

దేవీచౌక్: రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని విద్యుత్తు బిల్లుల చెల్లింపు కౌంటర్లు ఆదివారం కూడా తెరిచే ఉంటాయని డీఈ ఎస్.రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని సెక్షన్ కార్యాయాలు, ఈఆర్వో కేంద్రాలు, మీసేవా కేంద్రాల్లో విద్యుత్తు బిల్లులు స్వీకరిస్తారన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో బిల్లులు చెల్లించాల్సిందిగా ఆయన కోరారు.

రాజమహేంద్రవరం నగరం

చలనచిత్రాలు **కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సినిమాస్:** ఒక్కక్షణం, **రంభ:** 2 కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీరావా, **మేనక:** జుమాంజి, **స్వామి:** హలో, **అశోక:** ఎంసీఏ, **గీతాఅప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** 2 కంట్రీస్, **నాగదేవి:** జవాన్, **సూర్యాప్యాలెస్:** ఒక్కక్షణం, **సూర్యమినీ:** జుమాంజి, **రాజా:** ఎంసీఏ, **వీఎస్‌మహల్:** ఎంసీఏ.

వేడుకల్లో అత్యుత్సాహం వద్దు

అర్బన్ ఎస్పీ రాజకుమారి



ఆనంద్‌నగర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు శ్రుతిమించకుండా ప్రశాంతంగా ఆహ్లాదకరంగా చేసుకోవాలని అర్బన్ ఎస్పీ బి.రాజకుమారి సూచించారు. నగరంలో సెక్షన్ 30 అమల్లో ఉందని, ద్విచక్రవాహన ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించాదని సూచించారు. ఈ మేరకు శనివారం న్యూస్‌టుడేతో మాట్లాడారు. మైక్‌లు వినియోగంపై షరతులకు లోబడి నడుచుకోవాలన్నారు. వేడుకల్లో భాగంగా అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుటుంబ పెద్దలు, తల్లిదండ్రులు తమ ఇంట్లో యువకులు, విద్యార్థులు ఇష్టానుసారం రోడ్లపై తిరగకుండా బాధ్యత తీసుకోవాలని కేసుల్లో ఇరుక్కుంటే వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని తెలిపారు. గతంలో జరిగిన ప్రమాదాలు, మరణాల దృష్ట్యా బైకులు వేగంగా నడపడం, సైలెన్సర్లు తీసి తిరగడం, జాయ్‌రైడింగ్ గుంపులు గుంపులుగా తిరుగుతూ ద్విచక్రవాహనంపై వెళ్లేవారిని లాగుతూ శుభాకాంక్షలు చెప్పడం వంటివి చేయరాదన్నారు.

తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నూతన సంవత్సర వేడుకల్లో అపశ్రుతులు చోటుచేసుకోకుండా ప్రతి కూడలిలోనూ పోలీసు బందోబస్తు, బ్రీతింగ్ ఎన్‌లైజర్లతో తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదుచేసి ఆ వాహనాన్ని తాత్కాలికంగా సీజ్ చేసి వాహన చోదకుడిని న్యాయస్థానంలో హాజరుపరచడం జరుగుతుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి పోలీసులకు చిక్కిన వారి వివరాలను ఆధార్‌కార్డు ద్వారా పరిశీలనలో పెట్టడం జరుగుతుందన్నారు. పాస్‌పోర్టు, ఆధార్ కార్డుల వివరాలకు కేసు వివరాలు జతచేయడం జరుగుతుందన్నారు.

మద్యం దుకాణాలకు రాత్రి 12, బార్లకు 1 గంట వరకు అనుమతి

ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక అనుమతి ప్రకారం.. మద్యం దుకాణాలు రాత్రి 12 గంటల వరకు, బార్లను రాత్రి 1 గంటకు కచ్చితంగా మూసివేయాలని, లేని పక్షంలో సీజ్‌చేయనున్నట్లు స్పష్టం చేశారు. హోటళ్లు, బార్ల వద్ద అల్లర్లు జరగకుండా భద్రత కోసం సిబ్బందిని ఎవరికి వారు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గొడవలు జరిగితే సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిలో భాగంగా ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ పేర్కొన్నారు. సీతానగరం మండలానికి చెందిన నాగంపల్లి గ్రామానికి చెందిన అడపా గణేశ్వరరావుకు మంజూరైన ట్రాక్టర్‌ను ఎంపీ శనివారం ఆయన నివాసం వద్ద అందించారు. మొత్తం రూ.5.61 లక్షలు ఖరీదు చేయగా, ప్రభుత్వ రాయితీ రూ.1.50 లక్షలు వర్తించింది.

తుని

మంత్రి ప్రకటనపై డీఎడ్ విద్యార్థుల హర్షం

తుని, న్యూస్‌టుడే : 2016-18 విద్యాసంవత్సరంలో ఉన్న డీఎడ్ అభ్యర్థులకు టెట్, డీఎస్సీల ప్రవేశానికి అవకాశం కల్పిస్తామని విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు హామీ ఇవ్వడంపై డీఎడ్ చదువుతున్న విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. తాము నిరసన ప్రదర్శనలు చేసి ప్రభుత్వానికి తమ సమస్యలు తెలియజేయడంతో స్పందించినందుకు ఆనందం వెలిబుచ్చారు.

చలనచిత్రాలు తుని: **వీరరాజు** - 2 కంట్రీస్, **శ్రీనివాసా** - ఎంసీఏ, పాయకరావుపేట: **గౌతమ్** - 2 కంట్రీస్, **సాయిమహల్** - హలో, **సూర్యమహల్** - ఒక్క క్షణం, **ఎస్వీసీ శ్రీలక్ష్మి** - ఎంసీఏ, కాకరాపల్లి: **శ్రీలక్ష్మి** - ఎంసీఏ.



కార్యక్రమంలో మాట్లాడుతున్న తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు శేషగిరిరావు

వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చాలి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే : వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చాలని, అందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వారికి అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు పోల్నాటి శేషగిరిరావు సూచించారు. తుని సబ్ డివిజన్ వ్యవసాయశాఖ కార్యాలయంలో శనివారం మామిడి, జీడిమామిడి రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో విస్తారంగా ఉన్న మామిడి జీడిమామిడి తోటల ద్వారా సాధించిన ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలకు ఎగమతి చేయడం విశేషమని, దానికి అనుగుణంగా నాణ్యమైన ఉత్పత్తులను సాధించేందుకు రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఏడీహెచ్ గోపీకుమార్, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ రామ్మోహన్, శాస్త్రవేత్తలు చలపతిరావు, భానుమూర్తి, హెచ్‌వో రమేష్, తెదేపా నాయకులు యనమల శివరామకృష్ణన్, వివిధ పంచాయతీలకు చెందిన సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

ప్రతి రైతూ భూసార వివరాలు తెలుసుకోవాలి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రతి రైతూ తమ భూమిలో సారాన్ని తెలుసుకోవాలని, అందుకు తప్పనిసరిగా మట్టి పరీక్షలు నిర్వహించేందుకు వ్యవసాయశాఖ చేపడుతున్న మట్టి నమూనాల సేకరణకు సహకరించాలని ఏవో అరుణ్‌కుమార్ కోరారు. ఈ ఏడాది తుని మండల పరిధిలో 1,131, తొండంగి మండలం పరిధిలో 1,570, కోటనందూరు మండలంలో 1,100 మట్టి నమూనాల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. ఆ మేరకు శనివారం ఎంపీహెచ్‌ఈవోలు కొలిమేరు, వల్లూరు, చామవరం గ్రామాల్లో భూసార పరీక్షలు నిర్వహించేందుకు జియోట్యాగింగ్ విధానం ద్వారా మట్టి నమూనాలను సేకరించారు. ఫిబ్రవరి చివరి నాటికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి సూక్ష్మ, స్థూల పోషకాల లోపాలను తెలిపేలా భూసార పరీక్ష పత్రాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో బంగారురాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

తుని గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని ఎస్.అన్నవరం జడ్పీ పాఠశాలలోని విద్యార్థులకు సరస్వతి విద్యా సేవా సమితి సభ్యులు శనివారం దుస్తులు పంపిణీ చేశారు, భగవాన్ రమణ మహర్షి 138వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు గొర్రెల శివరామకృష్ణ, ధన్యంరాజు సత్యసాయి, అడప వేణుగోపాల్, స్థానిక తెదేపా నాయకులు వంగలపూడి శ్రీనివాసరావు, బుజ్జి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సాధికార మిత్రల శిక్షణ

తొండంగి : మూడు రోజులనుంచి మండల కేంద్రమైన తొండంగి, ఎ.కొత్తపల్లి గ్రామాల్లో ఏపీఎం సత్తిబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న సాధికార మిత్రల శిక్షణ శనివారంతో ముగిశాయి.

నూతన కార్యవర్గం ఎన్నిక

తుని, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ తుని డివిజన్ కొత్త కార్యవర్గం ఎన్నిక జరిగింది. యూటీఎఫ్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించిన డివిజన్ మహాసభల్లో అనేక అంశాలపై చర్చించిన నాయకులు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించారు. టా సందర్భంగా జిల్లా కార్యదర్శి టి.రాజా సమక్షంలో అధ్యక్షుడిగా వి.చక్రధర్, కార్యదర్శిగా జి.రాములను ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో 10 మంది సభ్యులు, 8 మంది ఆఫీస్ బేరర్స్‌గా వ్యవహరించనున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా...

✦ 'ఈనాడు' కథనాలకు అధికారుల స్పందన

✦ ఈ ఏడాది కాలంలో జరిగిన పనులు ఇవీ..

ప్రజలకు సౌకర్యాల కల్పనే లక్ష్యంగా 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టిసారించడంతో ఎంతో మేలు చేకూరింది. మరో పక్క గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని సమస్యలపై 'వాట్సాప్' వేదికగా ప్రచురితమైన వాటిని తక్షణం పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపుతుండడంతో వసతులు సమకూరాయి. దాంతో ఆయా ప్రాంతాల వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

–న్యూస్‌టుడే, తుని గ్రామీణం, తొండంగి, కోటనందూరు

పోలవరం కాలువ నిర్వాసితులకు న్యాయం జరిగింది

తుని మండలంలో..

పోలవరం కాలువ నిర్మాణంలో భాగంగా తొలగించనున్న కుమ్మరిలోవ కాలనీలో ఇళ్లు కోల్పోతున్నవారికి నష్టపరిహారం జాబితాను అధికారులు విడుదల చేశారు. జాబితాలో లోపాలను గుర్తించి ఫిబ్రవరి 15వ తేదీన పరిహారమా... పరిహాసమా' శీర్షికతో ప్రచరితమైన కథనంపై అధికారులు స్పందించిన తక్కువ నష్టపరిహారం ప్రకటించిన బాధితులకు తిరిగి ఇంటి కొలతలను ఆధారం చేసుకుని పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టారు. దాంతో కాలనీలోని సుమారు 50 మందికిపైగా న్యాయం జరిగింది.

✦ లోవ దేవస్థానంలోని అవకతవకలపై ప్రచురితమైన 'దోచుకున్నదంతా దాచుకో', 'లోవ అభివృద్ధి పనులకు గ్రహణం'.. శీర్షికతో ప్రచురితమైన కథనాలపై రూ. కోట్ల బకాయిలు వసూలుకు చర్యలు తీసుకొన్నారు. సుమారు రూ. 60 లక్షలు వరకు బకాయిలు వసూలు చేశారు. దాంతోపాటు దేవస్థానంలోని రెండో మెట్ల మార్గం పనులు పైపులైను ఆధునికీకరణ పనులు ప్రారంభించారు.

✦ చామవరం నుంచి తొండంగి వరకు సుమారు రూ.6కోట్లతో నిర్మిస్తున్న రహదారి పనులు పూర్తికాకుండానే రోడ్డు ధ్వంసం అవుతుందనే కథనంపై స్పందించిన అధికారులు పాడైన రహదారికి తిరిగి మరమ్మతులు చేపట్టారు.



రక్షిత మంచినీరు దరిచేరనుంది

కోటనందూరు మండలంలో...

సుమారు రూ. 25కోట్ల వ్యయంతో 84 గ్రామాలకు తాగునీరు అందించేందుకు మండలంలోని అల్లిపూడి గ్రామంలో నిర్మిస్తున్న రక్షిత మంచినీటి పథకం పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రాజెక్టు తీరుపై ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించి పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. దాంతో కొత్త సంవత్సరంలో ఈ గ్రామాలకు తాగునీరు అందించే అవకాశం ఉంది.

✦ మండల పరిధిలోని రహదారులు కొన్ని దశాబ్దాలకాలంగా ఛిద్రం కావడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారని ప్రచురితమైన కథనాలపై అధికారులు స్పందించి సుమారు రూ. 3కోట్ల వ్యయంతో కోటనందూరు, కొత్తకొట్టాం, అల్లిపూడి పాతకొట్టాం, అల్లిపూడి ఎల్‌డీపేట గ్రామాలను కలిపే రహదారులు నిర్మించారు.



✦ పాఠశాల్లోని సమస్యలపై ప్రచురితమైన కథనాలపై దాతలు స్పందించి వారికి వసతులు కల్పించేందుకు ముందుకు వచ్చారు. దాంతో కోటనందూరు, కేఈ చిన్నయ్యపాలెం, కొత్తకొట్టాం, కేఎస్ కొత్తూరు తదితర గ్రామాల్లోని విద్యార్థులకు వసతులు మెరుగుపడ్డాయి.

రహదారులు మెరగుపడ్డాయి

తొండంగి మండలంలో..

మండల పరిధిలో రహదారులు పాడైపోవడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారని ప్రచురితమైన కథనాలపై అధికారులు, నాయకులు స్పందించి సుమారు రూ. 1.20కోట్ల వ్యయంతో జిల్లేడుపాడు-కృష్ణాపురం, పెరుమళ్లపురం-రావికంపాడు తదితర రహదారులు నిర్మించారు.

✦ బెండపూడి గ్రామంలోని తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే సమస్యపై ఇచ్చిన కథనానికి అధికారులు స్పందించి సుమారు రూ.5కోట్ల వ్యయంతో రక్షిత తాగునీటి ట్యాంకు నిర్మిస్తున్నారు.

✦ అంగన్‌వాడీ భవనాలు అద్దె ఇళ్లల్లో నిర్వహిస్తున్నారనే కథనంపై 10 అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాల నిర్మాణ పనులు చేపట్టారు. దీంట్లో ఆరు భవనాలు పూర్తి కావడంతో చిన్నారులకు వసతులు మెరుగుపడ్డాయి.



కాలువలు మెరుగుపడ్డాయి..

తుని పట్టణంలో

పట్టణంలోని జీఎన్‌టీ రోడ్డులో ఉన్న మీసేవా కేంద్రం మేడపై కొత్తగా రూ.20లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం రెండేళ్ల గడిచినా ప్రారంభానికి నోచుకోలేదని 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు పురపాలక ఛైర్మన్ స్పందించి ఈ ఏడాది ఉగాది పండుగ రోజున పాఠకులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

✦ పలు ప్రాంతాల్లో ఖాళీ ప్రదేశాల్లో తుప్పలు, మురికి పేరుకుపోవడంతో కాలుష్యభరిత వాతావరణంలో చుట్టుపక్కల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని పలు కథనాలు ప్రచురించగా అధికారులు స్పందించి ఖాళీ స్థలాల యాజమానులకు శ్రీముఖాలు ఇచ్చి సుమారు 30కిపైగా స్థలాలను శుభ్రం చేయించి మట్టితో పూడ్చారు.

✦ పలు వార్డుల్లో కాలువలు, దుస్థితిలో ఉన్నాయని ప్రచురితమైన కథనాలకు స్పందించి వార్డుకు సుమారు రూ.10లక్షల చొప్పున కేటాయించి కొత్తగా కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టారు.



యువతకు స్వామి వివేకానంద ఆదర్శం

తుని, న్యూస్‌టుడే : స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా యువత ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్ కోరారు. పట్టణంలోని సినిమా రోడ్డులోని వివేక డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వివేకానంద చెప్పినట్లు యువతీయువకులు శక్తివంతులైతేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. పురపాలక ఛైర్మన్ యినుగంటి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చైతన్యంతో ప్రజల్లో అవగాహన పెంచి ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలు కాలువలు, రహదారులపైనా వేయకుండా చూడాలన్నారు. సీఐ శ్రీనివాస్, పురపాలక కమిషనర్ వెంకట్రావు, రాజా, బాలికల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు లక్ష్మణ్, నూకరాజు తదితరులు మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల్లో, పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. వివేక డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ తమ విద్యార్థులు గతేడాది నవంబరు 22 నుంచి ఇప్పటివరకూ 107 మందికి అత్యవసర సమయాల్లో రక్తదానం చేశారు. సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగించడానికి ఛారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.



బహుమతులు పొందిన విద్యార్థినులతో నాయకులు, అధికారులు

నోడల్ అధికారుల నియామకం

కోటనందూరు, న్యూస్‌టుడే : విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో విద్యాశాఖకు సంబంధించిన అంశాలపై చర్చించడం, సమాచారం అందించేందుకు ఎంఈవో శ్రీనివాస్ మండలంలోని 16 పంచాయతీలకు ప్రధానోపాధ్యాయులను నోడల్ అధికారులుగా నియమించారు. అల్లిపూడికి ఎ.బాలసుబ్రహ్మణ్యం, కోటనందూరుకు పీవీవీ సత్యనారాయణ, కాకరాపల్లికి ఎం.వరలక్ష్మి, కేపమల్లవరానికి ఎర్రాపాత్రుడు, జగన్నాథపురానికి ఎల్వీరమణ, భీమవరపుకోటకు ఎన్.మురళీకృష్ణ, అప్పలరాజుపేటకు వి.వెంకటేశ్వరరావు, బిళ్లనందూరుకు ఎంవీ శేఖర్, ఇండుగపల్లికి టీవీ రమణలను నియమించామన్నారు. టీజేనగరానికి సీహెచ్ రాజబాబు, బొద్దవరానికి డీవీఎల్ఎన్ ప్రసాద్, కేఈచిన్నాయిపాలెంకు ఏవీఎస్ ప్రకాశరావు, ఎల్డీపేటకు చెక్కా నాగేశ్వరరావు, కేవోఅగ్రహారానికి పి.విజయకుమారి, పాతకొట్టానికి వీఎల్ రాజేంద్రప్రసాద్, కొత్తకొట్టానికి బి.వరప్రసాద్‌ను నియమించామన్నారు. వీరంతా ఆయా గ్రామాల్లో జరిగే జన్మభూమి కార్యక్రమాల్లో విద్యాశాఖ తరపున హాజరవుతారని ఆయన తెలిపారు.

తుని

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

తుని, న్యూస్‌టుడే : పట్టణంలోని వీరవరపుపేటలో ఉన్న ఉపకేంద్రంలో పలు మరమ్మతులు కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11.30 వరకు 11-30 వార్డుల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రాజశేఖర్ తెలిపారు. ప్రజలు, వ్యాపారులు గమనించి సహకరించాలన్నారు. 1-10 వార్డులకు మండలంలోని చామవరం ఉపకేంద్రం నుంచి ఇబ్బంది లేకుండా యథావిధిగా సరఫరా జరుగుతుందన్నారు.


కేపస్‌కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో పరిశీలిస్తున్న అధికారులు

ఆనందలహరి పాఠశాలల్లో సౌకర్యాల పరిశీలన

కోటనందూరు, న్యూస్‌టుడే : మండలంలో ఆనంద లహరి విద్యా విధానం అమలుకు ఎంపికైన పాఠశాలలను సర్వశిక్షా అభియాన్ నియమించిన మాస్టర్ కోచ్ ఏఆర్ సత్యప్రసాద్‌తో కూడిన అధికారుల బృందం పరిశీలించింది. శనివారం కేపస్‌కొత్తూరు, భీమవరపుకోట గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఈ బృందం పరిశీలన చేసింది. పాఠశాలను ఈ విధానం అమలుకు అనుగుణంగా తీర్చిదిద్దడంతోపాటు సౌకర్యాల కల్పన, విద్యార్థుల వివిధ అంశాలకు సంబంధించిన పలు విషయాలను పరిశీలించారు. సత్యప్రసాద్ మాట్లాడుతూ సర్వశిక్షా అభియాన్ ఆదేశాల మేరకు పిఠాపురం, గొల్లప్రోలు, రౌతులపూడి, కోటనందూరు, తుని, తొండంగి మండలాల్లోని పరిశీలన చేసి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్నారు. కార్యక్రమంలో నోడల్ సీఆర్పీ బాబ్జీ, ఉపాధ్యాయులు ఇందు, సన్యాసిదేవుళ్లు పాల్గొన్నారు.

బీసీ సంఘాల నాయకుల సమావేశం

తుని : పాతబజారులో ఉన్న వేంకటేశ్వరస్వామివారి దేవస్థాన కల్యాణ మండపంలో బీసీ సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఐక్యవేదిక ద్వారా కమిటీని ఎన్నుకోవాలని, సంఘాలన్నింటినీ పటిష్టపరచడానికి కార్యాచరణ సిద్ధం చేయడం, ఏ సమస్యలు వచ్చినా ఐక్యవేదిక నాయకులు చర్యలు తీసుకుని ముందుకు నడిపించేలా చేసుకుందామని అధ్యక్షుడు పక్కుర్తి గోవిందరావు ఆధ్వర్యంలో నాయకులు నిర్ణయించారు.

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

తుని, న్యూస్‌టుడే : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సాంఘికశాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎస్.వెంకటేశ్వర్లు పాఠశాల సముదాయ సమావేశం ప్రారంభించి పలు అంశాలు వివరిరంచారు. తుని, తొండంగి, కోటనందూరు, రౌతులపూడి మండలాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకోవడంతోపాటు, బోధనా పద్ధతులు తెలుసుకుని భావోద్వేగాలపై శిక్షణ.. అనే అంశంపై రాసిన పుస్తకంపై సమీక్షించారు.

పాఠశాలల్లో ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

తుని పట్టణం, న్యూస్‌టుడే : ఆంగ్ల సంవత్సరాది 2018ని ఆహ్వానిస్తూ పలు పాఠశాలల్లో శనివారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. లయోలా పాఠశాలలో విద్యార్థులు ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించి కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. కరస్పాండెంట్ దండెం రామకృష్ణ, ప్రిన్సిపల్ రామచంద్రరావు, ఏవో మధు, హెచ్‌ఎం కృష్ణల చేతుల మీదుగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

● రవీంద్రభారతి స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాణిక్యాలరావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేసి కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ వేదికపై కార్యక్రమం నిర్వహించారు. జోనల్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్, డీన్ ఊర్వశి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీకి చర్యలు

తుని, న్యూస్‌టుడే : 2018 జనవరి నెల పింఛన్ల పంపిణీకి చర్యలు తీసుకున్నామని పురపాలక కమిషనర్ ఎ.వెంకట్రావు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 1-15 వార్డులకు జనవరి 1న, 16-30 వార్డులకు 2వ తేదీన ఆయా పంపిణీ కేంద్రాల్లో అందిస్తామన్నారు. ఆయా కేంద్రాల్లో తీసుకోని వారు 3వ తేదీన కార్యాలయంలో పొందవచ్చునన్నారు.

'న్యూస్‌టుడే'తో పట్టణ సీఐ శ్రీనివాస్

చెడు అలవాట్లకు బానిస కావొద్దు

తుని, న్యూస్‌టుడే: యువత చెడు అలవాట్లకు బానిసై తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని పట్టణ సీఐ వి.శ్రీనివాస్ సూచించారు. సమయం వృథా చేసుకోకుండా చదువుకుని ఉన్నత స్థితికి చేరడానికి ప్రణాళిక చేసుకోవాలని, చెడు స్నేహాలు, ఆలోచనలతో భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన్నారు. గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకుని తల్లిదండ్రుల కలలను సాకారం చేసేలా ప్రయత్నించాలని హితవుపలికారు. 2018 ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా డిసెంబరు 31 అర్ధరాత్రి వేడుకల్లో ఏవిధమైన అపశృతి జరక్కుండా ప్రశాంత వాతావరణంలో వేడుక జరుపుకునేలా ప్రజలు కూడా సహకరించాలని కోరారు. 'న్యూస్‌టుడే'తో ఆయన మాట్లాడుతూ పలు విషయాలు వివరించారు.


వి.శ్రీనివాస్

✦ పురవీధుల్లోని అన్ని దుకాణాలు ఆదివారం రాత్రి ఎట్టి పరిస్థితుల్లో 10.30 గంటలకు మూసివేయాలన్నారు. అబ్కారీ శాఖ నుంచి మద్యం దుకాణాలకు ప్రత్యేక అనుమతి లభించడంతో అవి రాత్రి 12 గంటల వరకూ ఉంటాయన్నారు.

✦ గతేడాది జరిగిన పలు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని రైల్వేస్టేషన్ సెంటర్ నుంచి శ్రీనివాసా థియేటర్ వరకూ ఉన్నా ఫ్లైఓర్ వంతెనపై రాత్రి 12 గంటల నుంచి రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నామన్నారు.

✦ యువత పరిమితికి మించి వాహనాలపై ఎక్కినా, మద్యం తాగి వాహనాలు నడిపినా. కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి కూడలిలో పోలీసు సిబ్బందితో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

✦ వీధుల్లో ఆడపిల్లలు, మహిళలు ముగ్గులు పెట్టేటపుడు, ఇళ్ల వద్ద ఉన్నప్పుడు అటుగా వాహనాలపై వెళుతూ ఎవరైనా ఇబ్బంది పెట్టినా ఈవ్‌టీజింగ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

✦ ఎవరైనా సమావేశాలు, మైక్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నా తప్పనిసరిగా పోలీసుల అనుమతి ముందుగానే తీసుకోవాలన్నారు.

✦ ఎక్కడా, ఏవిధమైన అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని, ఒకవేళ అలా జరుగుతూ ఉన్నా, అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినా ప్రజలు 100, 253333 నంబర్లకు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వవచ్చునన్నారు.

కౌన్సిల్ సమావేశంలో రెండు తీర్మానాలు

తుని, న్యూస్‌టుడే : పురపాలక సంఘ కార్యాలయంలో ఛైర్మన్ యినుగంటి సత్యనారాయణ అధ్యక్షతన శనివారం కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించి రెండు అంశాలను తీర్మానించారు. ప్రధానంగా 1996లో పట్టణానికి రక్షిత తాగునీటి సరఫరాలో భాగంగా మండలంలోని కుమ్మరిలోవకు చెందిన బోకం అప్పలనాయుడు కుటుంబ సభ్యులకు చెందిన 75 సెంట్ల భూమిలో నాలుగు బోర్లు తవ్వారు. అప్పట్లో స్థల యజమాని తమ కుటుంబంలో ఒకరికి శాశ్వత ప్రాతిపదికన పురపాలక సంఘంలో ఉద్యోగం కల్పించాలని కోరగా, నాటి కౌన్సిల్ ప్రభుత్వ అనుమతులకు లోబడి చర్యలు తీసుకోవడానికి తీర్మానించింది. ఆ తర్వాత సదరు భూయజమాని కుటుంబ సభ్యులు ఉద్యోగం ఇప్పించాలని కోర్టును ఆశ్రయించగా అనేక వాదోపవాదాలు జరుగుతూ వచ్చాయి. ఈ నేపథ్యంలో మరోసారి కోర్టు పురపాలక సంఘానికి ఆదేశాలు జారీ చేసి కౌన్సిల్ ఏ నిర్ణయం తీసుకుంటుందో స్పష్టం చేయాలనడంతో ఈ అత్యవసర సమావేశంలో చర్చించారు. దాంతో కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించే వీలు లేనందున ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూసేకరణ చేయడానికి తీర్మానించారు. దాంతోపాటు ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దోమల నివారణకు రెండు ఫాగింగ్ మిషన్లు కొత్తగా రూ.1.14లక్షలతో కొనుగోలు చేయడానికి నిర్ణయించారు. జన్మభూమి కార్యక్రమాల్లో కౌన్సిల్ సభ్యులు తప్పకుండా హాజరు కావాలని ఛైర్మన్ సూచించారు. సమావేశంలో కమిషనర్ ఎ.వెంకట్రావు, డీఈ కనకారావు, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు సత్యనారాయణ, కౌన్సిలర్లు మళ్ల గణేష్, రాపేటి సూరిబాబు, కొండవీటి రాధిక, బోడపాటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సదస్సులకు అధికారులు సిద్ధంగా ఉండాలి

తొండంగి, న్యూస్‌టుడే : జనవరి రెండో తేదీ నుంచి జరిగే జన్మభూమి సదస్సులకు అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన సమాచారంతో సిద్ధంగా ఉండాలని ఇన్‌ఛార్జి ఎంపీడీవో భీమేశ్వర్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఆ నేపథ్యంలో జన్మభూమి సదస్సులకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేశారు. 2న వేమవరం, 3న ఎ.కొత్తపల్లి, పైడికొండ, కొమ్మనాపల్లి, 4న దానవాయిపేట, కృష్ణాపురం, ఏవీ నగరం, పెరుమాళ్లపురం, 5న పీఈ చిన్నాయిపాలెం, రావికంపాడు, బెండపూడి, గోపాలపట్నం, 8న పైడికొండ, యర్రయ్యపేట, తొండంగి, కోదాడ, 9న సీతారాంపురం, పీ అగ్రహారం, 11న శృంగవృక్షం గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.


భీమేశ్వర్ (ఇన్‌ఛార్జి ఎంపీడీవో)

విజయవంతం చేయాలి

తుని గ్రామీణం: జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామస్థాయి జన్మభూమి కమిటీ సభ్యులకు మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పోల్నాటి శేషగిరిరావు సూచించారు. జన్మభూమి కమిటీ సభ్యులతో శనివారం సాయంత్రం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరుల నిరసన

తుని, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరంలో మసీదు మౌజన్(చిన్న గురువు)ను దారుణంగా హత్యచేసిన ఘటనపై తుని పట్టణ పరిసర ప్రాంతాల ముస్లిం సోదరులు నిరసన తెలిపారు. మెయిన్‌రోడ్డులోని జామియా మసీదు నుంచి శనివారం సాయంత్రం ర్యాలీ నిర్వహించి, గొల్లప్పారావు సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి ఐక్యత చాటారు. ఆ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పవిత్రమైన మసీదు ప్రాంగణంలోనే ఇలాంటి చర్యలకు పాల్పడటం ఏమాత్రం క్షమించరానిదన్నారు. తక్షణం పోలీసులు బాధ్యులను అరెస్టు చేసి, మరోసారి ఇలాంటి ఘటనలు జరక్కుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జీఎన్‌టీ రోడ్డు మీదుగా తహసీల్దారు కార్యాలయానికి చేరుకుని అధికారులకు వినతి ప్రతం అందించారు. కార్యక్రమంలో మసీదు కమిటీ ప్రతినిధులు, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పురవీధుల్లో నిరసన ప్రదర్శన చేస్తున్న ముస్లిం సోదరులు

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

తుని పట్టణం: పట్టణంలోని ఏవీఎస్ టీచర్స్ హోంలో యూటీఎఫ్ క్యాలెండర్‌ను, డైరీ, జీవో పుస్తకాలను పురపాలక కమిషనర్ వెంకట్రావు, ఎంఈవో గీతాదేవి చేతుల మీదుగా ప్రారంభించారు. జనవరి 11, 12 తేదీల్లో యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో టీచర్స్ ఒలింపిక్స్ జరుగుతాయని ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనాలని రాష్ట్ర కౌన్సిలర్ అప్పలనాయుడు కోరారు. సత్యనారాయణ, రమణ, నగిరేష్, రామకృష్ణ, శివరామకృష్ణ, గిరి, బాపన్న, నాయుడు పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకలు సిద్ధం

తుని గ్రామీణం : చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీకి సిద్ధం చేశామని ఎంఎస్‌వో మూర్తి తెలిపారు. తుని మండలంలో 26,610 మందికి, తొండంగి మండలంలో 19,470 మందికి, కోటనందూరు మండలంలో 10,932 మంది తెలుపు రంగు రేషన్‌కార్డులు కలిగినవారికి అందించనున్నామని తెలిపారు. సరకుల నాణ్యతలో లోపాలుంటే స్థానిక రెవెన్యూ అధికారులకు తెలియజేయాల్సిందిగా ఆయన సూచించారు.

రాష్ట్రస్థాయికి నమూనా ఎంపిక

తుని గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని జగన్నాథగిరి గురుకుల ఆశ్రమ పాఠశాల విద్యార్థి అన్నపూర్ణ తయారు చేసిన జియోబ్యాగ్ నమూనా రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డి.ఎస్.ఎస్.శంకరరావు తెలిపారు. శనివారం కాకినాడలో నిర్వహించిన జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో నమూనాను ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. పాఠశాలలోని సీహెచ్ సాయిదీప్తి తయారు చేసిన జియో బోర్డుకు ద్వితీయ స్థానం దక్కిందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన సైన్సు టీచర్లు ఆశాలత, కె.సత్య, ఎ.భారతి, ఎల్.చిట్టితల్లిని ఎంఈవో గీతాదేవి అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీల అందజేత

తొండంగి, న్యూస్‌టుడే : ప్రతి పంచాయతీ నుంచి రూ.5వేలు విలువ చేసే వస్తువులు ఆయా పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఇవ్వాలని ఇటీవల ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలొచ్చాయి. ఆ నిధులతో కొనుగోలు చేసిన కుర్చీలు, కుక్కర్లను శనివారం అంగన్‌వాడీ కార్యకర్తలకు తుని మార్కెట్‌యార్డు ఛైర్మన్ యనమల కృష్ణుడు అందించారు. యడ్ల బేతాళుడు, నరహరశెట్టి సూర్యప్రకాష్, మురాలశెట్టి సత్తిబాబు, పక్కుర్తి నూకరాజు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.